(*c*) The distribution of the Nitrogenous fertilisers (Ammonia Sulphate, Urea, Ammonium Sulphate Nitrate and Calcium Ammonium Nitrate) has been entrusted to the Co-operatives on monopely basis in the entire Andhra area, while in the Telangana area only Ammonium Sulphate has been entrusted to the Co-operatives for monopoly distribution. Incareas where no Co-operative Societies have either come forward to under take distribution or where the existing Societies do not function, the stocks are taken delivery and distributed by Agricultural Department through Government Depots . The distribution of stocks by the Co-operative Societies and the Agricultural Department is made in accordance with the arrangements ordered by the Govern. ment in their G. O Ms No 1156, Agriculture, dated 9th June 1961

(శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ :—రసాయనిక ఎరువులలో రకరకాల ఎరువులు ఉన్నవి. అమ్మోనియం సల్ఫేటు గాక, మిగతా సోడియం నైట్రేట్ మొదలైనవి అమ్ముడు కాకుండ కో-ఆపరేటివ్ సంస్థలలో నిలవ ఉంటున్నవని ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? దానిమీద ఏమి చర్యలు తీసుకొన్నారు ?

(శ్రీ) ఏ. బలరామిరెడ్డి :— ఆ complaint అన్ని సంస్థలనుంచి లేదు. ఆ ఎరువుల వాడకానికి కొందరు రైతులు అలవాటుపడలేదు. రాష్ట్రం మొత్తం మీద చూస్తే అన్ని ఎరువులు బాగా వాడబడుతున్నవి.

(శ్రీ) వి (శ్రీ)కృష్ణ :—గుంటూరు డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీకి వచ్చిన కోటాలో—distribution orders issue చేయకపోవటంవల్ల నిలవఉంచున్నది. Interest చండుగ, capital rotate కాకుండ ఉన్నది కాబట్టి emergent గా orders issue చేయమని కోరటం జరిగింది. చర్యలు తీసుకొన్నారా ?

(శ్రీ) ఎ. బలరామిరెడ్డి :— Distribution ఆలస్యం చేయకూడదని కలెక్టరుకు పదేపదే వ్రాస్తున్నాము. 15రోజుల క్రిందట ప్రత్యేకంగా D O. వ్రాశాము—ఎరువులు చేరిన ఒక నెలలోపల distribution కావాలని, లేకపోతే ఆలస్యంచేసిన ఆఫీసర్సు పైన చర్యతీసు కొంటామని D.O. వ్రాయటం జరిగింది.

(శ్రీ) భావన్నారావు :— అమ్మోనియమ్‌సల్ఫేట్, కాల్షియమ్ నైట్రేట్, యురియా—కో-ఆపరేటివ్ సొసైటీస్‌కు సప్లయ్ చేస్తున్నారు. అందరికీ అమ్మోనియంసల్ఫేటు కావాలని తీసుకుపోతున్నారు. తిరిగి అమ్మోనియం సల్ఫేటు వచ్చేవరకు రసాయనిక ఎరువులు కొన్ని సొసైటీస్‌లో నిలవ ఉండి పోతున్నవి. ఒక నెలరోజులలో జిల్లాపరిషత్తులు, సమితులు ఇచ్చిన పర్మిట్ ప్రకారం తీసుకోకపోతే ఆ సొసైటీలు free market లో ఆ ఎరువులను అమ్ముకొనుటకు పర్మిషన్ ఇస్తే బాగుంటుంది. అది ఆలోచిస్తారా ?

(శ్రీ) ఎ. బలరామిరెడ్డి :—ఖర్చుకాని పరిస్థితులు ఉంటే ఉత్తర్వులు issue చేయటానికి ఆలోచిస్తాము. కాని ఇప్పుడు అటువంటి నిల్వలు వుండుటలేదు. ఒక నెలరోజులలో రైతులు తీసుకుపోతున్నారు.

(శ్రీ) టి. కె ఆర్. శర్మ (కర్నూలు) :— 1962–63 కు ఏర్పాటుచేసిన కోటాలో ఈ 4 నెలలలో ఎంత భాగం వచ్చింది ?

(శ్రీ) ఎ. బలరామిరెడ్డి :—1962—63 సం॥లో 4 లక్షల టన్నుల ఎరువులు రైతులకు సరఫరా చేయాలని ఒక phased programme కేంద్ర ప్రభుత్వానికి పంపాము. వారు షుమారు 2,75 వేల టన్నుల ఎరువులు వెంటనే allot చేశారు. గత సంవత్సరముకంటే ఈసంవత్సరం సప్లయ్ బాగున్నది. Package programme క్రింద 8 వేల, 9వేల టన్నుల అమ్మోనియం సల్ఫేటు distribute చేయటానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. గుంటూరు జిల్లాలో 4 వేల టన్నుల అమ్మోనియం సల్ఫేటు అక్కడ ఉండే పొగాకు ప్రాంతానికి ప్రత్యేకంగా distribute చేయమని, ఆ ఎరువులు గవర్నమెంటు డిపోస్ ద్వారా distribute చేయమని చెప్పారు ఒక వెయ్యి టన్నులు గుంటూరు జిల్లాకు రావటం జరిగింది. రాష్ట్రం అంతటా ఎరువుల పరిస్థితి బాగున్నది.

(శ్రీ) యల్. లక్ష్మణదాసు (పాత పట్నం) .—(శ్రీ)కాకుళం, విశాఖపట్టణం జిల్లాలకు కావలసిన ఎరువులు 40 లక్షల రూపాయలవి సమితులు, పరిషత్తులు సరిగా distribute చేయకపోవుటవలన నిలవయున్నది. విశాఖపట్టణంలో

రూల్సుకు వ్యతిరేకంగా free గా అమ్మేశారు. శ్రీకాకుళం జిల్లాలో 17 లక్షల రూపాయల ఎరువులు నిల్వఉన్నవి సక్రమంగా ఇప్పటినుంచి ఇస్తే రైతులుబాగా రెండు మాసాలలో ఉపయోగించటానికి అవకాశం ఉంటుంది. మార్కెటింగ్ సొసయిటీస్‌కు విపరీత మైన నష్టాలు రాకుండ ఉంటాయి. 50 వేల రూపాయలు వడ్డీరూపములో శ్రీకాకుళం మార్కెటింగ్ సొసైటీకి నష్టం వచ్చింది. వాటి release కు ఏదైనా తేలిక మార్గం ఆలోచించి ప్రభుత్వం ఏర్పాటుచేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—ప్రభుత్వం వల్ల ఏ ఆలస్యంలేదు. కలెక్టర్సు అందరికీ, ఉత్తర్వులు ఇస్తున్నాము. రైతులు కొనకపోతే నిలవయున్నాయేమో ఆ పరిస్థితి నాకుతెలియదు. అటువంటి పరిస్థితి గవర్నమెంటు దృష్టికి తెస్తే ఆలోచిస్తాము కాని ఎరువుల స్టాక్ పెట్టలేదని complaints వస్తున్నది. దాని దృష్ట్యా అన్ని జిల్లాలో స్టాకు ఉన్నవి. కొరతలేదు.

UNEMPLOYMENT AMONGST THE EDUCATED

617—

*617 Q —*Sri P Rajagopal Naidu (Put by Sri Ramachandra Rao Deshponde)* :—Will the hon Minister for Labour and Transport be pleased to state :

(*a*) whether a sample survey is being conducted to study the incidence of unemployment amongst educated people in the State and

(*b*) if so, whether the survey has been completed

The Minister for Labour and Transport (*Sri B. V. Gurumuthy*

(*a*) No Sir ;

(*b*) Does not arise

UNIVERSITY EMPLOYMENT BUREAU AT WALTAIR

618—

*627 Q —Sri P Rajagopal Naidu (Put by Sri Ramachandra Rao Deshpande) —Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(*a*) Whether a University Employment Bureau has been started at Waltair ;

(*b*) whether there are proposals with the Government to establish such Bureau in Osmania and SriVenkateswaraUniversities ;and

(*c*) if so, when they will be started ?

Sri B. V Gurumurthy—(*a*) *Yes, Sir* ;

(*b*) and (*c*) Yes, Sir There are proposals to set up Bureanx at the Osmania University Hyderabad during 1962-63 and at the Venkateswara University Tirupathi during 1963-64

UNEMPLOYMENT SITUATION IN GREATER HYDERABAD

619—

*687 Q—*Sri P Rajagopal Naidu (Put by Sri Ramchandaer Rao Deshpande)* :—Will the hon Minister for Labour and Transport be pleased to state ,

(*a*) the schemes drawn up so far to solve the unemployment situation in Greater Hyderabad

(*b*) whether they are being implemented , and

(*c*) if so, the number to home employment was provided so far ?

Sir B V Gurumurthy —(*a*) (*b*) & (*c*) A statement is placed on the Table of the House

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE.

MEASURES TAKEN TO TACKLE UNEMPLOYMENT IN GREATER HYDERABAD

The Regional Employment Exchange, Hyderabad is functioning in the heart of the twin-cities of Hyderabad and Secunderabad since 1945 to cater to the needs of Employers and Employment Seekers.

Two Sub-Officers of the Exchange are functioning at Secunderabad and Musheerabad to provide registration and renewal of registration facilities to persons residing in these areas.

To help and guide the educated persons in the choice of careers, Vocational Guidance Section has been opened at the Exchange.

With a view to studying in trenbs Employment Market, an Employment Market Information Unit is also attached to the Exchange

To assist the University students in the choice of their future professions, it is proposed to open an University Employment Bureau during 1962-63 at the Osmania University, Hyderabad

The Regional Employment Exchange, Hyderabad secured the following placements.—

1957-58	..	2,605
1958-59	.	2,811
1959-60	..	3,677.
1960-61	..	4,651.
1961-62	..	5,873.

A Departmental Committee has been constituted for the amelioration of unemployment situation in the cities of Hyderabad and Secunderabad by providing financial assistance in the shape of loans to existing Small Scale and Cottage Industrial Units to create additional employment by starting new Units on Co-operative basis to provide training facilities, and by establishing departmental units with the specific object of providing employment opportunities. During the year 1960-61, Rs 5 82 lakhs as loans and Rs. 1 55 lakhs as grant were sanctioned to 27 Co-operative Societies and Individuals to create additional employment opportunities to 876 persons During the year 1961-62, an amount of Rs 2 99 lakhs was placed at the disposal of the Andhra Pradesh State Financial Corporation for disbursement to individuals and Co-operatives under the terms and conditions o the State Aid to Industries Act A provision of Rs 10 lakhs has been made in the Budget Estimates 1962-63 for this scheme.

Two sets of schemes relating to unemployment relief have been submitted by the Muslim Wakf Board to the Government for consideration with necessary details and financial implications The Unemployment relief scheme envisages the provision of employment to 1,200 unemployed persons through necessary technical and semi-technical training in various industries, vocations and professions. The duration of training will be from 3 to 6 months Training will be imparted at centres especially opened for this purpose and through apprentice ship in existing industrial and other units Trainees will be given stipend ranging from Rs 15 to Rs 50 per month according to the nature of industry during the period of training This scheme involves an outlay of Rs 2,55,000 which means that the expenditure will only be Rs 210 per capita.

The Board's decision is to run all the schemes on secular line by reserving 15 per cent for communities other than Muslims.

Government after careful consideration of the scheme of the Wakf Board has decided to sanction an amount of Rs. 1.5 lakhs towards the grant to the Andhra Pradesh Wakf Board for implementing the unemployment scheme in the cities of Hyderabad and Secunderabad subject to the condition that the amount sanctioned shall be made available out of the provision of Rs 10 lakhs ear-marked in the budget for unemployment relief in the cities of Hyderabad and Secunderabad and that two nominees of Government should be co-opted by the Executive Committee to be formed by the Walkf Board for organisation and implementation of the schemes, and that the periodical reports once in a quarter shall be submitted to Government by the Executive Committee, on the progress of the implementation of the scheme.

This scheme contemplated the provision of training facilities in technical and semi-technical courses in various crafts, trades and industries with a view to equip unemployed persons in the cities with necessary technical ability and skill for earning their livelihood. A Committee has been constituted for the implementation of the said scheme consisting of six members including two nominees of Government as follows .

(1) Dr Syed Abdul Latif	..	.. Chairman.
(2) Sri Shahbuddin Ahmed Khan		.. Member.
(3) Sri Syed Ali Raza	..	.. Member.
(4) Sri Ali Masthan	..	.. Member.

Government Nominees :

(1) Director of Industries & Commerce.

(2) Deputy Secretary, Home (In-charge of Endowments).

LABOUR UNIONS.

620—

*114 Q—*Sri G. C. Kondaiah* (Nellore) :—Will the hon. Minister for Labour & Transport be pleased to state :

(*a*) whether the Government propose to appoint a High-power Committee to go into the affairs of receipts and expenditure of labour unions in the State ; and

(*b*) whether there is any proposal to bring in a legislation to control the working of the unions ?

Sri B V. Gurumurthy :—(*a*) No, Sir ;

(*b*) No, Sir.

SHORT NOTICE QUESTION AND ANSWERS.

REMOVAL OF HUTS OF POOR PEOPLE.

620—A

S. N Q No. 2262-D —*Sri M. Pitchaiah* (Payakaraopeta) :—Will the hon. Minister for Buildings and Highways be pleased to state :

whether it is a fact that the orders have been issued to remove the huts of poor people by the side of Trunk Road at Payakaraopeta in Visakhapatnam District ?

The Minister for Buildings and Highways (*Sri Mir Ahmed Ali Khan*) :—Yes, Sir

Sri M Pitchayya :—The hut dwellers by the side of the Trunk Road at Payakaraopeta have been staying there since 20 years, and these huts proved harmful neither to the traffic nor to the public by creating any inconvenience. On the other hand, this is rainy season, and the implementation of the eviction orders would mean rendering these poor people homeless and jobless Hence will the hon. Minister be pleased to consider and pass stay orders at least till the end of the rainy season ?

Sri Mir Ahmed Ali Khan :—If the orders have not already been carried out, I will stay the orders till the end of monsoon, *i.e.*, October 1962.

Sri Vavilala Gopalakrishnayya :—When the huts were constructed beyond the avenues, I think they would cause no obstruction to the traffic. In such a case, why should not the Government allow the huts to remain there ?

Sri Mir Ahmed Ali Khan :—The huts were on the margin of the national Highway and they should be removed, because there was obstruction not only to the traffic but they were in the heart of the Payakaraopeta town But in view of the point raised by the hon. member that in rainy season it would be difficult for the people if they were evicted, and in view also of the fact that there are not only huts but pucca tea shops etc., to be removed, I think there is no harm if two or three month's time is given That is what I have promissed if orders issued were not already carried out.

MESSAGE FROM THE COUNCIK

re : THE ANDHRA PRADESH APPROPRIATION (NO. 4) BILL, 1962.

Mr. Speaker –I have to announce to the House that I have received the following message from the hon. Chairman, Legislative Council:

" In accordance with rule 174 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith a copy of the Andhra Pradesh Appropriation (No. 4) Bill, 1962 (L.A Bill No. 18 of 1962) which was passed by the Legislative Assembly at its sitting held on the 28th July 1962 and transmitted to the Legislative Council for its recommendations, duly signed byme and state that this House has no recommendations to make to the Legislative Assembly in regard to the said Bill.

CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE.

re. FAMINE CONDITIONS IN ANANTAPUR.

Mr Speaker.—There is one matter under Rule 74 of which Sri Anthony Reddy and five other hon. Members have given notice. Now, Sri P. Anthony Reddy will speak.

**Sri P Anthony Reddy* :—(*Anantapur*) :—Mr. Speaker, Sir, it is with some sort of diffidence that I call the attention of the Government for the fifth time to the fact that drought conditions are prevailing in Anantapur District for 5 years consecutively. I have a sort of diffidence because of a fear that most of the members of this august House may not believe that such things happen in our State. Hyderabad is wet not in the sense of the Prohibition Act : Hyderabad town, for the last two or three weeks, has been wet ; but Anantapur District is still dry for last four or five weeks, not a drop of rain has fallen in that district This state of affairs has brought some sort of dist couragement and resignation on the part of the ryots of the district. Usually in this District, rainfall is about 22" per annum and the shortage of rainfall year after year is not much. It ranges from 16" to 22" of rain. But the most awkward thing is that the rainfall is very often uneven Last year, most of the rain fell during the month of May, when the people usually begin to sow their crop. During the months of July and August, there was not rain at all, so that seeds sown completely withered and dried, with the result that there was neither fodder for cattle nor food for people. This state of affairs is mainly due to certain natural conditions of the area. We are in the rain shadow region of south-west monsoon. Towards the west of this region, we have Western Ghats which obstruct the monsoon clouds and make them fall as rain only towards the western portion of the mountains A few clouds that escape these western ghats naturally pass through this area, but as there is usually very strong breeze and as there are no obstructions in the form of mountains or big forests, they freely pass through this area without raining, and thus the drought conditions are prevailing in that area year after year.

Now the Government should do something. I have to be very grateful to the Government for having started relief works for the last two or three years ; but these relief works may not do much for

lieving the poverty of the people in the area, or for removing famine conditions year after year What I wish is that immediately the Government must start relief works—they are absolutely necessary; but beyond this, Government must prepare a long-range policy by which the dependence on the vagaries of the monsoon is not made much some methods may be found out by which in times of drought, villagers, especially agricultural population, may depend on some source of water, for which there is only one solution, and that is, irrigation wells For the past few years, Government have been very liberal in granting subsidies for digging irrigation wells, but they must adopt a wider policy and see that wherever natural subsoil water can be tapped that must be done, and every ryot must be given a chance to dig a well and bring under cultivation 2 or 3 acres Mere digging of wells will not help; Government must also try to see that priority is given to the supply of power electric power to these wells Unless these two things are done, relief to this area will be almost nil.

The Minister for Revenue (Sri N Ramachandra Reddy) —Sir, the Government are fully aware of the drought conditions prevailing in Anantapur District continuously for the last five years and they have been extending adequate timely relief to the people in the affected areas by way of (1) remission of dry assessment, (*ii*) postponement of collection of land revenue and loans (both arrears and current), (*iii*) sanction of relief road works, (*iv*) additional allotment of funds for Minor Irrigation works, Taccavi loans, New Well subsidy loans etc As regards the relief works in particular an allotment of about Rs 22 2 lakhs was sanctioned for the various relief works in the District during 1961-62. For 1962-63 Government sanctioned the following allotment for expenditure as specified below

(1) Rs 3 lakhs (Rupees three lakhs only) for expenditure on spill-over road works and execution of new relief road works

(2) Rs 1, 50,000 (Rupees one lakh and fifty thousands only) for completing the minor irrigation works selected for execution during the year 1961-62.

(3) Rs. 5,000 (Rupees five thousands only) towards the expenditure on the railway freight and other incidental charges for the import of fodder.

(4) Rs 10,000 (Rupees ten thousands only) towards the expenditure on the transport and accommodation of agricultural labourers to the Tungabhadra High Level Canal Work spot

(5) Rs. 50,000 (Rupees fifty thousands only) towards expenditure on deepening of drinking water wells.

(6) Rs. 10,000 (Rupees ten thousand, only) for expenditure towards the payment of railway freight and other incidental charges on the supplies of Milk Powder from the T.C.M. authorities and U.N.C.I.F. authorities.

(7) A lumpsum grant of Rs. 15,000 from the Prime Minister's National Relief Fund to the victims of the drought.

2. The followng normal Departmental works have been put into execution for absorbing the unskilled labourers.

(*i*) High Level Canal Works

(*ii*) Special Repairs to P.W.D. Tanks.

(*iii*) Soil conservation programme (taken up in 6 taluks)

(*iv*) Special Minor Irrigation Works as part of famine relief.

This apart, the spill-over road works of 1960-61 and 1961-62 which have not yet been brought to a safe stage of utility are being continued and 44 new road works were also sanctioned to provide employment to labour. In all, 82 spill-over works and 38 fresh works are now in progress.

3. A special report on season and crop conditions in the district for the fortnight ended 15-7-1962 obtained from the Collector reveals the following facts;

An amount of 398 9 M Ms of rain has been received throughout the district. This rain is not, of course, adequate for completing, successfully sowings of Mungari crops. Tillage is completed in Kadiri. Kalyandrug and Rayadrug taluks and is in progress in other taluks. Mungari sowings are completed in Rayadrug, Kalyanadrug taluks and parts of Kadiri taluk and are in progress in other taluks Mungari sowings are delayed in general for want of adequate rains. The conditions of standing crops are generally fair except in Rayadrug taluk where the early sown mungari crops are showing signs of fading for want of rains.

It may, however, be mentioned that all the Collectors have been asked to bring with them necessary details about the crop and seasonal conditions when they attend the Conference here in the first week of August and the Government will then review the position of crop and seasonal conditions obtaining in each district in consultation with the Collectors and Board of Revenue and take such steps as are considered necessary to meet any deteriorating situation.

BUSINESS OF THE HOUSE

* (శ్రీ) పి సుందరయ్య (గన్నవరం) —అధ్యక్షా, select committee report శాసన సభలో ప్రవేశ పెట్టేటప్పుడే మాకు information యివ్వవలసింది అని చెప్పాను. Select committee లో పూర్తిగా యివ్వలేదు. ఇప్పుడైనా యివ్వక పోయినట్లయితే debate లోగాని, amendments వచ్చేటప్పటికి గాని ఈ బిల్లును గురించి సరైన సూచనలు సమగ్రంగా చేయడం సాధ్యం కాదని విన్నవించాము. ఆ రోజు కొంత information మీరు table మీద పెట్టిస్తాము అన్నారు. అది ఏమి జరగలేదు. Select Committee ముందు మంత్రిగారు

వాగ్దానం చేసిన information కూడ మాకు యింత వరకు supply చేయలేదు. అది కూడ మీ దృష్టికి తీసుకువస్తున్నాము. కనీసం యివ్వాళ మధ్యాహ్నమునకు కొంత, సాయంకాలానికి కొంత యిస్తే amendments వచ్చేటప్పటికి అయినా మేము చూసుకొనే దానికి వీలు ఉంటుంది లేకపోతే గ్రుడ్డి మనిషి పనిచేసే రకంగా మా పరిస్థితి వస్తుంది. Betterment levy charges 47 ప్రాజెక్టుల క్రింద notify చేశారు 11 ప్రాజెక్టుల క్రింద fix up చేసినారో వాళ్ళ దగ్గర ఉన్న information supply చేయదలచుకుంటే అరగంట కంటె ఎక్కువ పట్టదు.

మిస్టర్ స్పీకర్ —ఆ list ఉన్నదా మీ దగ్గర ?

(శ్రీ) పి. సుందరయ్య —నా దగ్గర ఉన్నది. Hand written notes ఉన్నది. They cannot be made out.

మిస్టర్ స్పీకర్ —List తయారు చేసియివ్వండి I will pass it on to the Revenue Minister and request him to supply that information if not by today afternoon at least by evening That may require at least 5 or 6 hours I will try to get the information before the evening session, otherwise, at least before the evening Whatever information they can get, I will ask him to take immediate steps to collect that information and distribute it

(శ్రీ) పి. సుందరయ్య —ఆ list యిప్పుడు యిస్తాను

మిస్టర్ స్పీకర్ —ఆ list యిస్తే వారికి పంపిస్తాను. సాధ్యమైనంత త్వరలో ఆ information అంతా తెప్పిస్తాను.

(శ్రీ) పి. సుందరయ్య —నెల రోజుల క్రితం తాలూకా వారీగా wet land, dry land ఎంత extent, ఎంత rate assessment అడిగాము. అది irrigated dry కి అడిగాము, irrigated wet కు అడిగాము. Sources ను బట్టి అడిగాము కొన్నిటికి ఆయకట్టు యిచ్చారు కొన్నిటికి ఆయకట్టు యివ్వలేదు. Assessment యివ్వ లేదు Select Committee ఉన్నంత కాలం రోజుకు కొంత అయినా వచ్చేది. Select Committee అయిపోయిన తరువాత శాసన సభకు యివ్వమంటే ప్రయత్నం చేస్తాము, Select Committee అయిపోయింది కాబట్టి ఎందుకు అనే వాదన వచ్చినది కాని యిది అవసరం అవుతుందని చెప్పాము. అది వారి దగ్గర ఉన్నది 20 వేల పేజీల పుస్తకం అది తెచ్చిపెట్టి reference కోసం కావాలంటే చూసుకోమన్నారు. Tabulate చేసియిస్తే చూసుకోగలము 20 వేల పేజీలు ఉన్నది. అవన్నీ మాకు యిస్తే మేము తంటాలు పడేవాళ్ళం. ఒక్కటే copy ఉన్నది యింటికి యచ్చే దానికి వీలు లేదు. ఇక్కడికి వచ్చి చూసుకోమంటే మాకు అయ్యేవని కాదు. ఆ detailed information సాయంత్రానికి యివ్వకపోయినా amendments వచ్చే టప్పటికి చాల relevant గా ఉంటుంది అందుచేత అది తప్పకుండా యిప్పిం చాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ —ఆ list దయచేసి యివ్వండి.

Now, the House will resume discussion on the Land Revenue Additional Assessment Bill.

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH LAND REVENUE (ADDITIONAL ASSESSMENT) BILL, 1962. (AS REPORTED BY THE SELECT COMMITTEE)

*పి. పనసరామన్న (అనపర్తి) —అధ్యక్షా, నిన్న నేను కొంత వరకు వివరించాను. ఈ assessment tax వేయడంలో సక్రమమైన పద్ధతి అవలంభించడం లేదు. వాడావిడిగా తీసుకురావడం న్యాయం కాదు ఎందువల్ల యింత ఆతృతతో తీసుకురావలెనో అర్థం కాకుండా ఉన్నది ఈ రోజున ప్రజాస్వామిక ప్రభుత్వం నడుస్తున్నదని చెప్పుకోవడం ఒకటుంటున్నది. అటువంటప్పుడు ప్రజలయొక్క అభిప్రాయాన్ని వివరించడానికి అవకాశాన్ని ఎందుచేత యివ్వడం లేదో అర్థం కావడం లేదు. ఈ రోజున ప్రతిపక్షం ప్రజలయొక్క అభిప్రాయానికి ఏ stage లో నైనా, select committee stage లో నైనా లేక select committee చేసిన సవరణలన్నా ప్రజలయొక్క అభిప్రాయానికి పంపించడానికి అవకాశం యివ్వండి. ఉత్పన్నమవుతున్న పరిస్థితి పేపర్‌లలో చూసినప్పుడు, నిన్నటి ప్రదర్శన చూసినప్పుడు ప్రజలలో ఎటువంటి అసంతృప్తి ఉన్నదో కనబడుతూనే ఉన్నది అటువంటి పరిస్థితులలో ప్రజలయొక్క అభిప్రాయం పూర్తిగా తెలుసుకొని దీనిని చట్టం క్రింద తీసుకురావడం మన అందరియొక్క బాధ్యత. ప్రజలయొక్క అభిప్రాయాన్ని సావకాశంగా వినండి. ప్రతిపక్షం యిచ్చే సూచనలను సక్రమంగా అమలు జరపడానికి ప్రయత్నించండి అని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజున ప్రజలమీదపడే భారాన్ని గురించి ఒక్కసారి ఆలోచించండి నిన్న ఒక సభ్యుడు "దేవుడు కూడా యీ ప్రదర్శనాన్ని హర్షించలేదు. అందువల్లనే వర్షం తెప్పించడు"కూడా అన్నారు. అదేవిధంగా ప్రజలయొక్క దురదృష్టాన్ని దేవుడు కూడా కాపాడలేడని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజలయొక్క అభిప్రాయాలను గుర్తించాలి అని మరొకసారి కోరుతున్నాను. 'మేము భరించలేమని ఎంత చెప్పినప్పటికి వినిపించుకోకుండా మాపైవేస్తున్నారు. ఇది సక్రమమైన పనికాదు అని లక్షలాది ప్రజలు మొత్తుకుంటున్నారు. ప్రదర్శనలు చేస్తున్నారు. విజ్ఞప్తులు పంపుకుంటున్నారు. కనీసం 1500 రూపాయలు సంవత్సరానికి ఆదాయం వచ్చే దానిపైన అయినా యీ భారంపడకుండా చేయండి ఆపైన వచ్చే వారికి ప్రోగ్రెడ్ పద్ధతిని అవలంబించండి అని సూచిస్తున్నాను. ఇది జాగ్రత్తగా ఆలోచించవలసిన సూచన అని మనవిచేస్తున్నాను. హడావుడిగా దీనిని చట్టంచేసెయ్యడం మాత్రం సవ్యమైన పద్ధతికాదు. అందుచేత దీనిని ప్రజాభిప్రాయం కోరడానికి పంపడమో, తిరిగి ఎంకరల సెలెక్టు కమిటీకి పంపి ఆలోచించడమో చేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను. ఈ రోజున ఒకటి, రెండు స్టాంపర్డ్ ఎకరాలున్న వారి పరిస్థితి ఏమిటి? వారిపై ఒక రూపాయిగాని, రెండు రూపాయలుగాని, ఎంతపడినప్పటికి అది అదనంగా పడడమే అవుతుంది. ఎందుకంటే-వారికి వ్యవసాయంపై వచ్చే ఆదాయం కుటుంబ పోషణకు సరిపోడంలేదు. అందుచేత అతను మిగిలిన కాలంలో వ్యవసాయ కూలిగా వుండవలసి వస్తోంది. దీనిని దృష్టిలో పెట్టుకొని

ఏరకంగానైనాసరే వారిపై భారం పడకుండా వుండే పద్ధతిని అవలంబించకుండా వుండడం మంచిదని విజ్ఞప్తిచేశాను కనీసం 50 రూపాయలు లోపుగా పన్ను కట్టేవారిపై అయినా యీ అదనపు భారంలేకుండా ఆలోచించండి అదీ సాధ్యం కాదనుకుంటే 25 రూపాయలు కట్టేవారిపై అయినా యీ అదనపు భారం పడకుండా చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రస్తుతం విధిస్తున్న పన్నును కట్టుకొనడానికే వారు అప్పులు చేయవలసి వస్తున్నవి ప్రభుత్వం నియమించిన కమిటీలు సేకరించిన లెక్క ప్రకారం రోజు రోజుకు రైతుల అప్పులు పెరిగి పోతున్నాయి. ప్రభుత్వం యిచ్చే అప్పులనుకూడా తీర్చుకోలేక బకాయిపడి పోతున్నారు. కనుక ప్రజలు చెప్పేది ఏమిటో ఒకసారి వినండి పునర్విచారణ చేయండి అని విజ్ఞప్తిచేస్తూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య(సత్తెనపల్లి)—అధ్యక్షా, ఈ సందర్భములో నానియోజక వర్గములోని 14 గ్రామాలకు చెందిన ప్రజలు 8805 సంతకాలతో రెవిన్యూ మంత్రిగారికి సమర్పించమని పెటిషన్స్ యిచ్చారు వాటిని తమ ద్వారా వారికి అందజేస్తున్నాను. ఈ బిల్లు సెలెక్టు కమిటీకి వెళ్లింది సెలెక్టు కమిటీనుండి వచ్చేప్పటికి కొంత ఆశాజనకంగా వుంటుందని అంటాము. కాని అటువంటిది చివరకు నిరాశమాత్రమే మిగులుతున్నది. ఇది శ్రేయోరాజ్యంగా కనబడడంలేదు స్వశ్రేయోరాజ్యంగా కనబడుతున్నది. ప్రజలశ్రేయస్సు ఎవరికి పట్టినట్లు కనబడడంలేదు. పన్నులు అదనంగా ఎందుకు వేయవలసి వస్తున్నదో తెలుపుతూ మూడు కారణాలను చెప్పారు. ప్రభుత్వానికి అవసరంగావుంది డబ్బు కావాలిఅన్నారు ధరలు పెరిగినవి అన్నారు ధరలు వివిధంగా పెరిగాయో రెండు మూడు ఉదాహరణలు యిస్తే సరిపోతుందనుకుంటాను. 1942 వ సంవత్సరంలో 8 రూపాయలువుంటే యిప్పుడు 24 రూపాయలు అయింది, చింతపండు రెండున్నర అణాలువుంటే యిప్పుడు పద్ధాలుగణాలు అయింది. ధరలు యీవిధంగా పెరిగాయి తప్ప ప్రభుత్వం అనుకునేవిధంగా మాత్రం పెరగ లేదని మనవిచేస్తున్నాను.

ప్రతిసారి అనంతరామన్ కమిటీ సిఫార్సులను ఉదహరిస్తున్నారు. మరి main గా చెప్పింది ఏమిటి? 612వ పేజీచూడండి. ఇప్పుడున్న Net produce ఖర్చులకుపోగా మిగిలిన దానిపై percentage ప్రకారం నిర్ణయించమన్నారు దీనిని వారు ఒప్పుకుంటే ఎక్కువగా బాధపడవలసి వచ్చేదికాదు. దీనిని పరిశీలించ వలసివుంది. అంతేగాక, ప్రభుత్వం యింకోవాదన తీసుకువస్తున్నది మేము పన్ను తగ్గించము, నూటికి నూరుశాతాన్ని 75 శాతం చేశాము అంటున్నారు. ఇది కళ్లనీరు తుడవడానికి చెబుతున్నారు! దీనికి సంతోషించమంటారు జనాన్ని మధ్యపెట్టడంతప్ప యిది న్యాయమైన వాదనకాదని మనవిజేస్తున్నాను లాలు ప్రజలు తమ అభిప్రాయాన్ని చెప్పుకునే అవకాశమే యివ్వకుండా ఎందుకు దీనిని చేయవలసి వస్తున్నదని అడుగుతున్నాను ప్రజలకు చూస్తే ఎందుకెందుకు

ఆభయంవున్న ప్రభుత్వం బ్రతకగలదో ప్రజలకదలచుకుంటే ప్రజలవద్దకు వెళ్ల మనండి మొన్ని ఎల్క్షన్సులోనే యీ విషయం వారికి చెప్పివుండవలసింది ప్రజలకు ఒప్పించి చెయవచ్చునుగదా ఇంత పిరికితనంగా ఎందుకు వ్యవహరించ వలసివస్తున్నది, యిది ఏమి ప్రజాస్వామ్యమని అడుగుతున్నాను. సెలెక్టు కమిటీకి పంపించారు Information యివ్వకుంటే యిస్తానేమో ఏమీలేకుండా ఒక గదిలో పెట్టి రహస్యంగా చేయించినట్లు అనిపిస్తున్నది ఎంతసేపు పట్టినా పట్టకపోయినా ప్రాయించడానికి కోరికోకి తీసుకెళ్లి చన్ని సంతకం పెట్టించినట్లుగా అనిపిస్తున్నది. ఇటువంటి పద్ధతులు అవలంభిస్తుంటే యిది డెమోక్రసీ అనుకోవాలో, డెమొనా క్రసీ అనుకోవాలో అర్థంకాపడం లేదు. ప్రజల హక్కులు సవైపోయాయి? పర్సంటేజ్ లగించమన్నారు, ఎవరికి లగ్గించారు? లెక్కల ప్రకారం కృష్ణా జిల్లాలో 566 పర్సంటు, వెస్ట్ గోదావరి, యీస్ట్ గోదావరి జిల్లాలలో 570 పర్సంటు పెరిగింది. గుంటూరుజిల్లాలో 400 పర్సంటు పెరిగింది. ఎప్పుడూ కరువు ప్రాంతంగా నిర్ణయమయిన వినుకొండ తాలూకాలో 150 పర్సెంటు పెరిగింది. కరువుప్రాంతమని చెప్పుకొనే కర్నూలు జిల్లాలో 560 పర్సెంటు పెరిగింది. కర్నూలు జిల్లాకు చాల ప్రాముఖ్యతవున్నది. ఆలిండియా కాంగ్రెసు ప్రసిడెంటు, మన ముఖ్యమంత్రిగారు, తరుచుకూడ కర్నూలు జిల్లానుంచి వస్తూనవుంటే, అందు వల్ల కర్నూలు జిల్లాకు 560 పర్సెంటు పెరుగుదల ప్రజలు చేపను. గుడపు జిల్లాలో 560 పర్సెంటు, ముఖ్యమంత్రిగారి స్వగ్రామంవున్న అనంతపురం జిల్లాలో 600 పర్సంటు పెరుగుదల వున్నది ఈ విధంగా పెంచుకుపోతున్న పరిస్థితులలో యిక తెలంగాణా స్థితి చెప్పతరంకాదు, తెలంగాణాలో యిటువంటి వున్న పరిస్థితులలోనే మార్పు తేవాలని అనుకున్నారు అందువల్ల బేసిక్‌గా ఆలోచించాలి ప్రభుత్వంవారి బ్యూరో ఆఫ్ స్టాటస్టిక్స్ అండ్ ఇన్ స్టిట్యూట్ యారు చేసిన అంకెలు స్టాండర్డు కావని ఆర్థిక మంత్రిగారు చెప్పిన తరువాత యింకా అ డిపార్టుమెంటును ఎందుకు వుంచారో నాకు అర్థం కావడంలేదు. రద్దు అనుకుంటే ఆడిపార్టుమెంటునే ఎత్తేయాలి, లేకపోతే వారి ఫిగర్సును ఒప్పుకోవాలి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థలు యిస్తున్న స్టాటిస్టిక్సును, ఫిగర్సును రిజక్ట్ చేసే ప్రభుత్వం వుంది అంటే యిదివారు కన్వీనియన్స్ కోసం వేసే ఆర్డ్యుమెంటు తప్ప యింకొకటి కాదు. కాస్ట్‌ఆఫ్ ప్రొడక్షన్ పెరుగుతుంన్నది, ప్రయోజనం తగ్గుతోంది అంటే తప్పు అంటారు. అయితే, ఎవరుచెప్పినది నిజం? పన్నులు వేయడానికి రెవెన్యూ డిపార్టుమెంటువారు చెప్పినదే నిజమా? ఎంత ప్రతిఘటన చేసినా లేదు అంటున్నారు ప్రతిఘటన రెండు రకాలుగా వుంటుంది. పన్నులు ఎప్పుడైనా వేయవలసిందే, కాదని ఎవరూ అనరు. పన్నులు ఎవరిమీద వేస్తున్నారు? ప్లానింగుకోసం ఖర్చు చేస్తామంటున్నారు. మహాలనాబిస్ కమిటీ రిపోర్టు వచ్చింది ఉన్నవారికే యింకా ప్రోగుచేయడం అవుతోంది. సోషల్ స్టేటస్ ఎట్లా మారిపోయిందో అర్థంఅవుతోంది. మనం సోషలిజానికి పోతున్నామో సోషయిజానికి పోతున్నామో నాకు తెలియడంలేదు. జనాన్ని శోషలో పెట్టే పద్ధతిలో పెడుతున్నాము కాని సోషలిజానికి పోవడం లేదు.

ఈ బిల్లులోని ముఖ్యమైన విషయాలు మూడవ క్లాజులో ప్రారంభమైనాయి. డెఫినిషనులో ఏమీ లిబరల్ గాలేదు. లా డిపార్టుమెంటు స్థితి అయోమయంగావుంది. ఉదాహరణకు, ఒక సందర్భంలో ఒక విషయం లా డిపార్టుమెంటుకు రిఫిరెన్సుకు పంపిస్తేతప్పఅన్నారు రెండవసారి అదేకేసు, అదేరెఫరెన్సు పంపిస్తెకరెక్ట్అన్నారు. సమన్వయం చేసుకోవడంలో ఏది కరెక్టు అంటే రెండూకూడ కరెక్టే అనే పద్ధతి వచ్చింది. అందువల్ల, ఏ నిమిషంలో ఏ డెఫినిషను యిస్తారో వారికి తెలియదు. ఈ బిల్లులో రేపు ఏ మార్పు వచ్చినప్పటికీ రావచ్చు, మనం చెప్పలేని స్థితిలో వున్నామిు. స్టాండర్డు అసెస్మెంటు యిపవరకే వేశాము ఈనాడు ఎంతవరకు పన్ను వడ్డదో చెప్పగలరా? దేనికి ఎంత అన్వయం అయితే ఎంత వస్తుందో చెప్పగలరా?. మున్సబు, కరణాలకే తెలియాలి తప్ప యిక్కడ ఎవ్వరికీ తెలియదు మైసూరు బడ్జటులో ఒక టాక్సు వేశారు. 30, 40 వేలు వస్తుంది అన్నారు. అది మోటారు టాక్సు. తీరా వేసిన తరువాత ఒక కోటీ 60 లక్షలు వచ్చిందిట. ఈ పన్నులవల్ల 5 కోట్లు వస్తుంది అంటున్నారు ఇదివరకు కమర్షియల్ టాక్సు వేసినప్పుడు ఎంతోరాదు, 20, 30 లక్షల కంటే ఎక్కువరాదు అన్నారు తీరా మొత్తం కోటి రూపాయలు వచ్చినట్లు తేలింది. అట్లాగే సర్చార్జి వేస్తే ఎంతో రాదు అన్నారు మొదట తక్కువ అంకే చూపిస్తారు, కాని ఎక్కువగా వస్తుంది ప్రజలమీద టాక్సు వేయకుండా ఎట్లా బ్రతుకుతాము అంటున్నారు నిజమే, నేనుకూడ ఒప్పుకుంటాను. ప్లానుకోసం 100 వర్సంటు పెంచుమని చెబితే మన ప్రభుత్వం ఎంత పెంచింది? 200 వర్సంటు పెంచేసింది ఎక్కాలలో మనకు ఎందో ఎక్కం తప్పితే రెండోదిలేదు. వంద వర్సంటుకాదు, 75 వర్సంటు పెంచాము, మినిమం అర్ధ రూపాయి వేశాము అన్నారు. తగ్గించినందుకు సంతోషమే రూపాయి అనేది అర్ధ రూపాయిచేసి చూడండి, మేము ఎంత వుదారంగా చేశామో అంటున్నారు. అసలు వుంచదలచుకున్నది అర్ధ రూపాయే, ప్రజలముందు రూపాయి వేశారు వారు కాస్త గల్లంతు చేసేటప్పటికి అర్ధ రూపాయికి తగ్గించామన్నారు ఇది ప్రజలను మభ్యపరచడానికి చేస్తున్న పని తప్ప మరొకటి కాదు రాయలసీమ ప్రాంతంలో రెండణాలు వుండేదానికి ఎంత అవుతుందో ఆలోచించాలి సెస్సులు తీశేశామన్నారు. బాగానే వున్నది. జిల్లాబోర్డుల సెస్సు తగ్గిస్తామన్నారు అది ఎట్లా యిస్తారో లేదు. బయట పజిశేషన్ చేస్తున్నది ఎవరు, వెస్ట్ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలవారు మాత్రమే వున్నారు, తక్కినవారెవ్వరూ పజిశేషన్ చేయలేదు అంటున్నారు రెవిన్యూ మంత్రిగారు బ్రిటిష్ సామ్రాజ్యంకూడ యీ మాత్రే అన్నది. స్వాతాజ్యం కోరినవారు ఎవరయ్యా అంటే గుంటూరు జిల్లాలోని 1500 మంది రాజకీయ ఖైదీలు, పశ్చిమ గోదావరి జిల్లాలో శిబిరాలు పెట్టితే వెళ్ళినవారు వెయ్యి మందితప్ప తక్కినవారంతా మా గవర్నమెంటును ఒప్పుకుంటున్నారు కదా అన్నారు. పొలిటికల్ కాన్షస్‌నెస్ వున్నచోటనే ఎస్సర్‌టీవ్ వాయిస్ వుంటుంది. కాని నిద్ర మేల్కొనేటప్పటికి చాల పైము పట్టుతుంది. విశ్వనాధంగారు అప్పడప్పుడు ప్రశ్నలు వేస్తుంటే సంజీవరెడ్డిగారు యిమ్మీడియేట్‌గా

రియాక్ట్ అవుతారు, తక్కినవారికి రియాక్ట్ అయ్యేటప్పటికి మీరు రెండవ ప్రశ్నకు వెడుతూంటారు. అందువల్ల సెన్సిటివ్‌నెస్ వున్నవారికే అర్థం అవుతుంది. థిక్‌స్కిన్ కలవారికి అర్థం కాదు భాష వున్నవాడికే అర్థం అవుతుంది, సామాన్య భాష-ఊన్నావాడికీ అర్థంకాదు నిన్న 15-20 వేలమంది జనం వచ్చినట్లు మీరు వినే వుంటారు. వారు అట్లా ఏజిటేషన్ చేయవద్దు అని వర్షంకూడ వచ్చింది అని లక్ష్మణదాసుగారు చెప్పారు. కాని వర్షం రావడం శుభసూచకం పూలవర్షం కురిస్తే ఆనందభాష్పాలు, మహోత్తరమైన వర్షం కురిస్తే ఏడుపు ప్రజలు యింతమంది వచ్చారని ముఖ్యమంత్రిగారు వానలో ఒక్కడకు వచ్చి నందుకు వారికి మా థాంక్స్. ఈ పన్నులబాధ పడలేక ఆ దేవుడుకూడ ఏడవ డం మొదలుపెట్టాడు, అదే మహోత్తర వర్షంగా వచ్చింది తిరుపతి వెంకటేశ్వ రుడు మలయంమీద వచ్చి, యిక్కడ మారుతం తగిలేటప్పటికి వర్షించాడు ఆ వెంకటేశ్వరుడైనా ప్రజలను రక్షిస్తాడేమో అనుకుంటే అది లేదు.

ఇందులో షెడ్యూలు ఒకటి యిచ్చారు లెక్క ప్రకారం చూస్తే ఇది ఇరేషనల్‌గా వుంది దీనికి బేస్ అగుపడడం లేదు. కృష్ణ, గోదావరి, కడం, పెన్న regular sources కలిగి గ్యారంటీ ఉన్న ఆయకట్టుగల ప్రాంతాలలో దొండపాడు చూపించారు. అత్మకూరు చెరువు గుంటూరు జిల్లాలో ఉంది. దానిలో నీరు వస్తుంది, ఇసుక కూడా వస్తుంది. 8 నెలల sources క్రింద వేశారు దానిలో దొండపాడు చెరువుంది. అందులో నీరు రాదు కాని అది చెరువే. ఇవి ఎట్లా ఉందంటే మిలిటరీలో ఒక సామెత ఉంది " The doctor says you are dead therefore you are dead " అదే విధ ముగా-The Revenue Department says there is water, therefore there is water అంటారు. Classification అట్లా వస్తుంది. అందువల్ల యిప్పటికైనా మించినదిలేదు పూర్తి డెమోక్రసీలో విశ్వాసం కలిగిన కాంగ్రెసు పెద్దలున్నారు. ఇంకా ఫ్యూడలిజమును కొగలించుకునే పద్ధతా, లేక ఆయూబుఖాన్ నడుపు తున్న బేసిక్ డెమోక్రసీ పైన విశ్వాసం ఉందా ప్రజాస్వామ్యంమీద నమ్మకం కలి గినవారు కనుకనే ధైర్యంగా ఎలక్షన్లకు వెళ్ళి వోట్లు సంపాదించారు. గెలి చారు. ఆ విశ్వాసం పోవలసిన అవసరం లేదు. ఇంత చర్చ జరిగింది కనుక ప్రజాభిప్రాయం కోసం పంపినా మించిపోయిందిలేదు. రేపటినుంచి effect యివ్వమంటున్నారు కావలిస్తే retrospective యివ్వవచ్చు. ఇదివరకు sur-charge వేసినప్పుడు retrospective effect యిచ్చారు. అయిదు సంవత్సరాల తరువాత యిప్పుడు commercial crops పన్ను లెక్కలు surcharge లెక్కలు వేసి వసూలు చేస్తున్నారు 5 సంవత్సరాల ప్లానులో డబ్బు చూపిస్తే చాలు ఈ పన్నులు వేస్తున్నాం, ఆ రోజు వోట్లు యిచ్చారు, ఈ రోజు యివ్వండి అని ప్రజలను అడగడానికి ధైర్యం ఎందుకు లేదు? అందు వల్ల ఈ బిల్లును-నిజంగా అంటే unparliamentary అవుతుందేమో తెలియదు, అంటే బాగుండదు. అందు వల్ల ఈ బిల్లును వాపసుతీసుకొని జాగ్రత్తగా cold storage లో రివిన్యూ డిపార్టు మెంటులో పెడితే రాబోయే తరాలవారు " మా పూర్వులు ఇంత అమోఘంగా

పనిచేశారు'' అనుకోడానికి వీలుంది. ఇది రహస్యంగా ఉంచాలిగాని బయట పెట్టడానికి వీలులేదు. ధైర్యం ఉంటే ప్రజాస్వామ్యంమీద ప్రజల మీద విశ్వాసం ఉంటే ప్లానింగు నడవాలంటే ఆ ప్లానింగు ప్రయోజనం పొందే జనానికి యీ బిల్లును చూపించాలని అడుగుతున్నాను. అందు వల్ల refer చేయాలని కోరుతున్నాను.

(శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) —అధ్యక్షా, సెలెక్టు కమిటీ స్థాయి దాటిన తరువాత యీ బిల్లు తిరిగి శాసన సభలో ప్రవేశ పెట్టబడినది. అనేక మంది చర్చలు చేశారు సెలెక్టు కమిటీలో జరిగిన చర్చలు, సమాలోచనలు వాటి తీరుతెన్నుల మీద రకరకాల వ్యాఖ్యానాలు విమర్శలు జరిగాయి. నిజమే. అందులో పెచ్చు కాలాన్ని వినియోగించి చర్చించే సావకాశం లేక పోయినప్పటికీఉన్న ఆరుసిటింగులలోనుచాలవరకువివరంగా పుణ్ణంగా వీలయినంత ఎక్కువ వివరాలతో చర్చించడానికి అవకాశం కలిగింది. శ్రీ గోపాలకృష్ణయ్య గారు అన్నారు సెలెక్టు కమిటీ రిపోర్టువచ్చిన తరువాత ఏదయినా మార్పు జరుగుతుందను కొంటే, చెప్పుకోదగ్గదిలేదని వారి మాటల సారాంశము నిజమే. వారు ఆశించిన అంతగా మార్పులు పూర్తిగా లేకపోయినా జరిగిన మార్పులను పరిశీలన చేయాలికదా, సెలెక్టు కమిటీలో నిజానికి కొంతవరకు హర్షించతగ్గ, చెప్పుకోతగ్గ మార్పులు జరిగి కొంత relief కలిగింది, కొన్ని సౌకర్యాలు ఏర్పడ్డాయి అని చెప్పడానికి అవకాశం ఉంటుంది ఎందుకంటే సెస్సులు తగ్గించాలని అనుకోడం వల్ల సుమారు 14౩ లక్షల రూపాయలు ప్రజలనుంచి వసూలు చేయవలసిన మొత్తం తగ్గిపోయింది. అదేరకంగా minimum 0-8-0కి తగ్గించినందువల్ల యిదివరకు ఆశించిన మొత్తంలో 71 లక్షల రూపాయలవరకు యీనాడు లభించే అవకాశం పోతోంది. శ్రీ గౌతు లచ్చన్నగారు మాట్లాడుతూ యీనాడు 20 ఎకరాలలోపు ఉన్న ఆయకట్టు కలిగిన చెరువుల క్రింద ఉన్న భూమిపై పన్ను తగ్గించారు దానికి 12 రూపాయలు రేటు పెట్టారు గాని చాల తక్కువ భూమికి అనగా 35 వేల చెరువులలో ౩ వేల చెరువులకు కూడా వారు కల్పించిన కలుగుతుందని చెప్పడం, సెలక్టు కమిటీలో జరిగిన మార్పులవల్ల కొంత relief కలిగిందని చెప్పడంలో ఆశ్చర్యం లేదు అందులో అనుమానం లేదు. అయితే యింతకన్న సమగ్రమైన, అదనమైన, అధికమైన వివరాలు యిస్తే యింతకన్న ఒప్పుకొనడానికి అవకాశం ఉండేదో, మరికొంచం తీవ్రంగా కాదనడానికి వీలుండేదో దృక్పథం మీద ఆధారపడి ఉన్నది. ఉన్న వివరాలతో సాధ్యమయినంతవరకు కూలంకషంగా చర్చించిన పిమ్మట చేసిన నిర్ణయాలు మనదగ్గర ఉన్నవి పరిశీలన చేయవలసిన పరిస్థితి ఉన్నది. నిజానికి సెలెక్టు కమిటీకి వెళ్ళివచ్చిన తరువాత ముఖ్య సూత్రాలను దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది. సెలెక్టు కమిటీకి refer చేసిన ప్రాథమిక సూత్రం, fundamental idea ను కాదని వాదన తీసుకవస్తే ఏ సెలెక్టు కమిటీ కూడా సరిగా function చేయడం కష్టం. ఇది సామాన్యమైన పార్లమెంటరీ సాంప్రదాయమని నాకు తెలిసినంతవరకు అనుకుంటున్నాను. ఒక చట్టాన్ని refer చేసిన fundamental idea ను కాదంటే చర్చల ఫలితం ఏరకంగా ఉంటుందో

ఊహించవచ్చు. పన్నులు పెంచడం పనికిరాదని అనుకుంటే అది వేరే సంగతి. ఎంత పెంచాలని నిర్ణయిస్తే ఎవరిమీద పెంచాలో దానిని గురించి ఆలోచించవచ్చు. కానీ కూడా పెంచడానికి వీలులేదని (శ్రీ) గౌతు లచ్చన్నగారు చెప్పారు. (శ్రీ) కె. యల్. నరసింహారావుగారు మాటలాడిన సందర్భంలో మనం కోరిన ఫలితాన్ని యివ్వలేదను కోవడం దృక్పథంలో ఉన్న పరిస్థితి అని పించక తప్పదు. ఇందులో వారు యిచ్చిన సవరణలున్నాయి ఉదాహరణకు 100 % ఉన్నది ఒక చోట 75 % ఉండాలని, ఒకచోట 55 % ఉండాలని, ఒకచోట 40 % ఉండాలని సవరణలు చేయడం జరిగింది అంటే అర్థం ఏమిటి? ఏదో ఒక స్థాయిలోపెంచి అంతకుమించి పెరగకుండా ఉంటే బాగుంటుందని అందరు అంగీకరించినదే కదా. అయితే ఏదో ఒక నిర్బంధంవల్ల మేము యిదికూడా యివ్వకపోతే అదే విధముగా పన్నులు ఉండి పోతాయని సవరణలు యిచ్చామని చెప్పడానికి కూడ సావకాశం ఉంది. పరిస్థితుల ఒత్తిడివల్లనే ప్రభుత్వం కానీయండి ప్రతిపక్షం వారని ఎవరైనా పన్నుల విషయాలు అంగీకరించడానికి కారణం అనే ఈ రోజు ప్రజలమీద పన్నులు పెంచే పూచీ ప్రభుత్వం తీసుకొన్న తరువాత లాభం ఏమి వస్తుందనే విషయంకూడా ఆలోచించాలి నిజానికి యిది ఎవరికీ సంతోషకరమైన పూచీ కాదు. ఎవరికయినా కష్టమయిన పని, నిష్టురమైన పని నింపలను విమర్శలను ఎదుర్కొనవలసి ఉంది. ఉన్న పరిస్థితుల ప్రచారంవల్ల లాభం రాంగా వేయవలసి వస్తుందేమోనని ఆలోచన చేసుకోవలసిన అవసరముంది సెలెక్టు కమిటీలో ఒక మూరు నేను సూచనచేయడం జరిగింది వ్యవసాయ రంగంమీద పన్ను వేయాలనీ, ఎన్నికోట్లు వేయాలనే దాని మీద అంగీకరించి నట్లయితే ఎవరిమీద ఏ మేరకు వేయాలి, ఏ రూపంలో వసూలు చేయాలి అనే విషయాలు సంబంధించిన విషయాలు. వాటిపై ఏకాభిప్రాయానికి రావలసి వుంటుంది. అందుచేత ప్రధానంగా ప్రాథమికంగా ఉన్న ముఖ్య సూత్రం మీద ఏకాభిప్రాయానికి రావడం మంచిదని సూచించడం జరిగింది. ఆ ధోరణిలో చర్చలు కొనసాగడం లేదు. ఈ సందర్భంలో (శ్రీ) విశ్వనాథంగారు ఒక మాట చెప్పారు. ఎంత వసూలు చేస్తాం అనే ప్రశ్న ఏముంది ఎంత యివ్వగలుగుతారనే ఆలోచన చేయండి అన్నారు నిజమే అది కూడా చాల చక్కని సూచన. కాదనడం కష్టం అందులో ఉన్న బాధ్యతను commitmtent ను దృష్టిలో పెట్టుకోవాలి కదా (శ్రీ) విశ్వనాథంగారు అప్పుడు శాసన సభలో లేకపోయినా రెండు, మూడు పంచవర్ష ప్రణాళికలు నిర్ణయించుకోడంలో పరిగ్రహంగా అంగీకరించాము. ప్రణాళికకు 105 కోట్ల రూపాయలు కావాలని కోరుకున్నాం. 15 కోట్ల రూపాయలు gap ఉంది అనుకున్నాం. 88 కోట్ల రూపాయలు interim resouces ద్వారా పన్నులను పెంచడం ద్వారా Committirent ను meet కావాలనే నిర్ణయానికి రావడం జరిగింది. (శ్రీ) నాగిరెడ్డిగారు మాటలాడుతూ ఎన్నికల ముందు ఎందుకు చెప్పలేదు, భయపడ్డారు, తరువాత తెస్తున్నారు ఏమి బాగుందని అడిగారు వారు అడిగిన దానిలో ఒక రకమైన సబబు కూడా లేకపోలేదు. మరికొంచెం ఆలోచించినట్లయితే యీ అనిపించే సబబు

అంతగా ఉన్నట్లు తోచదు. ఎన్నికల పూర్వం పాసయిన ప్రణాళిక ఎన్నికల ముందు మనం తీసుకొన్ననిర్ణయం ప్రకారం 88 కోట్ల రూపాయలు ప్రజలనుంచి పన్నులరూపంలో వసూలు చేయాలి. యింకా 15 కోట్ల రూపాయలు gap కూడా ఉంది అది కూడా వసూలు చేయడం మనవిధి కనుగ వేస్తున్నాం ఏ మేరకు వేస్తున్నాం అనేది వివరాలకు సంబంధించిన విషయం. ప్రత్యేకించి పన్నుల ప్రస క్తి ఎన్నికల ముందే ఉంది-ప్రజలకు తెలుసును-సందేహం లేదు శ్రీ లచ్చన్నగారు స్వతంత్ర పార్టీకి సంబంధించిన నాయకులు ప్రణాళిక అంటే పనికిరాదని ప్రణాళికా బద్దమైన పురోగమనం కోసం ప్రయత్నం చేయని ఒక రాజకీయ సూత్రానికి సంబంధించిన వారు, వారు చెప్పవచ్చు.

శ్రీ జి. లచ్చన్న:- ప్రణాళిక అంటేనే మాకు పనికిరాదన్న మాట సరై నది కాదు. రెండవది సరైనదే!

శ్రీ బి. శ్రీరామమూర్తి:- మొదటిది రెండవది ఒకే అర్థంతో వాడాను' ప్రణాళికాబద్దమైన పురోగమనానికి పూనుకొని పార్టీకి సంబంధించిన ఏ ఒక్కరైన ఈ రకమైన సూత్రాలను అంగీకరించడంలో సబబు ఉంటుందితప్ప ప్రణాళిక కావాలని కోరిన మనం, అందులో ఖర్చు చేయదలచుకున్న మొత్తాన్ని కేటాయించుకున్న మనం, ఆ మొత్తం ఏ రకంగా వస్తుంది అనేది యోచన చేయనలసిన పూచీ, బాధ్యత మనపై ఉంది. ఒకప్పుడు సుమారు 600 కోట్ల రూపాయలవరకు రాష్ట్రంలో ఖర్చుకావాలని నిర్ణయం తీసుకున్నాము. ఇంత మొత్తం మనం సేకరించడం కష్టంకాబట్టి దానిని తిరిగి తగ్గించడానికి చేసినప్రయత్నంవల్ల 482 కోట్ల రూపాయల ప్రణాళికతో కేంద్రం వద్దకు పోతే 305 కోట్లు మాత్రమే అయినది కత్తిరింపులు పోయినతరువాత. అనుకొన్న 600 కోట్లు పోయి ఆఖరుకు 305 కోట్లు మనం పెట్టుకున్నపుడు అనుకున్న పనులనైనా మనం చేసుకోవాలి కదా! మనం అనుకున్న పనులు ఎన్నో మనం మానుకున్నామని తెలుసు, ఎన్నో ముఖ్యమైన కార్యరంగాలలో మనం వెనుక బడ్డామని కూడా తెలుసు. ఈ 305 కోట్ల ప్రణాళికనైనా మనం అమలుచేయాలి కదా! దానిని అమలుచేయడానికి కావలసిన శక్తి, ధనం సంపాదించడానికి పూనుకోవాలి కదా! ప్రయత్నం చేయాలి కదా! పదే పదే ప్రణాళికలను పెంచాలని కోరుకున్న మనం దానిని అమలు చేయడానికైనా కావలసిన శక్తి, స్థోమతు సంపాదించడానికి మార్గం ఏమిటో చూడాలి కదా! క్రిందటి శాసనసభ సమావేశంలో చాలామంది మిత్రులు, నేను కూడా సూచించడం జరిగింది 1961-62 లో మన ప్లాన్ phasing ప్రకారం 53 కోట్లు ఖర్చు కావలసి ఉంది, కాని 48.54 కోట్లు మాత్రమే ఖర్చు చేసాము. 1962-63 లో 57 కోట్లు ఖర్చు చేయవలసి ఉంది కాని 49.97 కోట్లే ఖర్చు చేసాము అంటే రెండు సంవత్సరాలలోను సుమారు 11½ కోట్లు రూపాయలు చేయవలసిన ఖర్చు మనం చేయలేకపోయాము. రాబోయే మూడు సంవత్సరాలలో ఈ రకంగా మనం ఖర్చు చేయవలసి ఉంటుంది. మనం అనుకున్న ఖర్చు చేసేందుకు కావలసిన స్థోమతు కల్పించడానికి కావలసిన ప్రొవిజన్ ఏదైనా ఉంటే యోచన చేయవలసి ఉంటుంది. భూమి మీద ఎంతవరకు వేయాలో యోచన చేయ

వచ్చును. 88 కోట్ల రూపాయలు పన్నులు ద్వారా తేవాలన్నపుడు, gap 15 కోట్ల వరకు ఉన్నపుడు గవర్నమెంటు మొత్తం 58 కోట్ల రూపాయలు సంపాదించవలసిన అవసరం ఉంది. వ్యవసాయ రంగంమీద 10 కోట్లు వేయాలా, 20 కోట్లు వేయాలా అన్నది ఆలోచించుదాము. ఇతర రంగాలలో ఇతర వృత్తులలో ఉపాధులలో ఉన్న వ్యక్తులవద్ద సంస్థలవద్ద ఏ రూపంలో మనం తెచ్చుకోవాలో మనం నిర్ణయం చేసుకోవలసిన అవసరం ఉంది. మన ఎదురుగా ఉన్న సమస్యను ఎదుర్కొనక తప్పదు, ఎంత ఇబ్బంది అయినా ఎదుర్కొనక తప్పదు మనవద్ద రెండురకాలైన సమస్యలున్నాయి. ఒకటి పన్ను పెంచితే ప్రజలకు ఇష్టం ఉండదు, అలజడి ఉంది, ఆందోళన ఉంది; అసంతృప్తి ఉంది—నిజమే, కాచనడంలేదు ఒకరు గట్టిగా అరిచారు; ఒకరు అంత వరకు అరువలేదు అనేదికాదు. ఒక ప్రాంతంవారు ముందుకు వచ్చారు, మరొక ప్రాంతంవారు ముందుకు రాలేదు-అది నేను ఆక్షేపణ చేయడానికి వీలులేదు. అన్ని ప్రాంతాలలో అసంతృప్తి ఒకే మాదిరిగా ఉంటుంది. కొన్ని ప్రాంతాలలో తీవ్రంగా ఉండవచ్చు అందులో సందేహంలేదు. మరొక పరిస్థితిని కూడా దానితో చూడాలికదా! ఈ ప్రాంతానికి కావలసిన సౌకర్యాలున్నాయా? కాలువలు, రోడ్లు, పారశాలలు, ఆసుపత్రులు—ఇవన్నీ కావాలనే ఒక రకమైన తపనతపన ఉంది, ఆకాంక్ష ఉంది ఆరకంగా నిత్యం పెరుగుతూండే కోరికలను తీర్చుకోవాలి. ఒక రకమైన తృష్ణ ఉంది, ఆ తృష్ణను తీర్చుకోవాలి. ఈ అవసరాలను గుర్తించక పోతే ఆందోళనకు జవాబుదారీ ఎవరు? సమాధానం చెప్పవలసిన పూచీదారు ఎవరు? ప్రభుత్వం చేయవలసిన కర్తవ్యం ఏమిటో ఆలోచించవలసి ఉంటుంది. ఇటుప్రక్క పన్నులు వేసిన కారణంగా వచ్చిన అసమ్మతి; ఇంకొక ప్రక్క పన్నులు వేయకుండా ఉన్న మొత్తంతోనే పరిపాలన సాగించాలంటే stagnant economy అయ్యే పరిస్థితి అభివృద్ధి కుంటుపడితే second plan లో వచ్చిన tempo ను maintain చేయలేని పరిస్థితిలో పరిపాలన కొనసాగించితే ప్రజలలో వచ్చే అసంతృప్తి ఆందోళన తట్టుకోగలిగిన పరిస్థితి ఏరకంగా ఉంటుందో మనం చెప్పడం కష్టం. ఒక నిర్ణయం తీసుకున్నాము పురోగమనం సాధించాలని, అభ్యుదయం కావాలని, సత్వరంగా కావాలని కోరుకుంటున్నాము. తాతలనాడు మాదిరిగా రెండుమూడు తరాలు తరువాత ఫలితం వస్తుందంటే సంతృప్తిపడే వారెవ్వరూ లేరు ఈవేళ మనకు కలుగబోయే ప్రయోజనం ఏమటి అని ప్రతి ఒక్కరు ఆలోచిస్తున్నారు 1947 వ సంవత్సరంలో స్వతంత్రం వస్తే 1967 వ సంవత్సరానికి సుమారు 20 సంవత్సరముల కాలం, అంటే ఒకతరం కాలం అవుతుంది. ఈతరం కాలంలో మనకంటిఎదుట కావలసిన కోరికలు ఎంతవరకు నెరవేరాయనేది ప్రశ్న అందులో అసంతృప్తి ఏర్పడితే దానిని తట్టుకోలేని దుస్థితి దేశం మొత్తం మీద వ్యాపించడానికి సావకాశం ఉంటుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి పూనుకోవాలని మాత్రమే చెబుతున్నాను. మనం ఈరోజు చేసే ఖర్చు చూసుకుందాము Agriculture sector లో వచ్చే నాలుగు సంవత్సరాలలో సంవత్సరానికి 5 కోట్లు వసూలు చేస్తే 20 కోట్లు మాత్రమే వసూలు అవుతుంది

58 కోట్లలో 20 కోట్లు పోతే 38 కోట్లవరకు పై రంగాలనుంచి తెచ్చుకోవాలి. 20 కోట్లు మాత్రమే వేస్తున్నప్పటికి అసలు వేయవచ్చునా, లేదా? ఎవరిమీద వేయాలి? మూడవ ప్రణాళికను పరిశీలించి చూద్దాము. Agriculture programmes క్రిందఖర్చు మొత్తంఖర్చులో 23 96 % వరకు ఉంటుంది. ఇరిగేషన్ మీద 24 99 % వరకు ఉంటుంది. Power మీద 21.79 % వరకు ఉంటుంది. 70 % వరకు మూడవ ప్రణాళికలో వ్యవసాయ రంగంమీద ఖర్చుచేయడానికి నిర్ణయమైనట్లు విస్పష్టంగా బోధపడుతుంది. అధిక మొత్తం వ్యవసాయంపై ఖర్చు చేయాలని నిర్ణయం తీసుకున్నపుడు, అదనంగా వచ్చే మొత్తంకూడా agriculture sector మీదనే ఖర్చుచేయవలసి ఉంటుంది మొత్తం ఖర్చులో land revenue నుంచి వస్తున్నది చాలా తక్కువ వారినుంచి వసూలుచేసిన దానికంటె ఎక్కువే ఖర్చుచేయడానికి పూనుకుని పనిచేస్తున్న విషయం ఈ సందర్భంలో జ్ఞాపకం చేసుకోవాలి ఉదాహరణకు practical గా నేను ఒక గ్రామాన్ని తీసుకుని చూచాను. మా జిల్లాలోని గ్రామాన్నే తీసుకున్నాను. Land revenue ద్వారా అక్కడ 5 వేలు వసూలు అవుతుంది. అందులో సెస్సులక్రింద రు. 1,668 లు పోతాయి. రు. 1,100 లు గ్రామోద్యోగులకు పోతుంది. రు 700 లు per head 4 అణాలు చొప్పున పంచాయితీకి పోతుంది. అదేరకంగా సమితికి తల ఒక్కింటికి 30 నయా పైసల చొప్పున పోతుంది. అది రు 840 లు అవుతుంది. రు 4,308 లు వరకు ఈ రకంగా మొత్తంనుంచి పోతుంది. 5 వేలలో ప్రభుత్వానికి మిగిలేది 693 రూపాయిలు మాత్రమే. రు 693 లు ఆదాయంవస్తే కనిస అవసరాలు చూచుకున్నా 8 మంది టీచర్లున్నారు—వారికి రు 7,680 లు సంవత్సరానికి ఖర్చు అవుతుంది. అదేరకంగా మైనర్ ఇరిగేషన్ టాంక్సు 8 ఉన్నాయి. 5 సంవత్సరాలకు ఒకసారి మరమ్మతు చేయాలనుకున్నా రు 1,500 లు చెఱువుకు ఖర్చు అవుతుంది. సంవత్సరానికి రు 2,400 లు వరకు ఖర్చు అవుతుంది. అంటే సంవత్సరానికి 10 వేలవరకు గ్రామంలో పెట్టాలి. అక్కడికి వైద్య సౌకర్యంలేదు; ఇతర సదుపాయాలు లేవు. కేవలం అక్కడ ఉన్న ఉపాధ్యాయులతో కలుపుకున్న ఖర్చు మాత్రమే. అందుచేత ఒక గ్రామంనుంచి వచ్చినఆదాయం ఆ గ్రామానికే ఖర్చుచేస్తే సరిపోతుందనే సూత్రం ఎంతమాత్రం నిజమైనదికాదు. అదనంగా ప్రతి గ్రామంలోను ఖర్చు చేయడానికి పూనుకోవలసిన పరిస్థితి ఉంది. Agriculture sector లో పన్నులు పెంచే సందర్భంలో మిత్రులు కొన్ని అంకెలను చెప్పడం జరిగింది. Productivity పెరిగింది కాబట్టి పన్ను వేస్తున్నామని చెప్పిన దానిపై productivity పెరుగలేదు, ఏ రకంగా పన్ను వేస్తారని ప్రశ్నించడం జరిగింది. ఇది పరిపైన దృక్పథమే—నిజానికి productivity పెరక్కపోతే, పెరిగిందని ఊహించి ఆఊహాను ప్రాతిపదిగ్గా తీసుకుని పన్ను బిగించినట్లయితే రైతు ప్రాణంమీదకు వస్తుంది. మూడవ ప్రణాళికలో 5 వ పేజీలో ఇచ్చిన అంకెలను చూస్తే yield of various crops చూపించారు. Rice క్రింద 1951-52 లో production 941 lb. అయితే 1958-59 లో 1,116 lb అని చెప్పారు. బజ్రాకూడా 290 lb. నుంచి 474 కు పెరిగింది. జ్వార్ 808 lb. నుంచి 492 lb. కు పెరిగింది. మొగాసు, వేరు

కానగ అట్లాగే పెరిగాయి. వాటిని బట్టి productivity పెరుగలేదని అనుకోవడం కష్టమైన విషయం

*శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) — గౌరవ సభ్యులు productivity పెరిగినదని లెక్కలు చెప్పారు. విజయనగరము ప్రాంతములో గత పది సంవత్సరాలనుంచి ఎకరానికి ఎంతపంట ఎక్కువ అయినదో చెప్పగలరా ?

శ్రీ బి శ్రీరామమూర్తి — General గా పెరిగినదని ఎప్పుడయితే చెప్పానో అప్పుడు అది మా ప్రాంతానికి సంబంధించి అసత్యమని అనుకోవడము లేదు. వారి ప్రాంతానికి సంబంధించి అసత్యము అనుకొన్నట్లయితే అంత మాత్రాన general conclusion అసత్యము అని అనుకోవలసిన అవసరంలేదని సూచిస్తూ తక్కిన విషయాలలోకి పోతున్నాను. మొదటి ప్రణాళిక కాలము 1951 లో 40 10 లక్షల టన్నులు అదనముగా పండించాలని నిర్ణయం తీసుకొన్నాము ఈ target చాలావరకు fulfil అయినది అని అనుకొన్నాము 1955-56 నాటికి 54 21 లక్షల టన్నులవరకు ఉత్పత్తి పెరగాలని అనుకొన్నాము During Second Plan Period 16.43 లక్షల టన్నుల ధాన్యము అదనంగా పండించాలని నిర్ణయం తీసుకొనడం జరిగింది అధికముగా పంట పండుతున్నపుడు లేదని చెప్పవలసిన అవసరం లేదు. అయితే ఏ మేరకు పన్ను వేయాలి అనేది మనము నిర్ణయము చేసుకొందాము అది వేరు విషయము అదనముగా పండ లేదనే వాదములో సత్తువలేదు అని చెప్పక తప్పదు ఈ సందర్భములో సుందరయ్యగారు ఒక chart ను ఇందులో include చేయడము జరిగింది. ఇది వారు ప్రత్యేకించి సృష్టించిన chart కాదు. గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ దానిని గురించి చెప్పడం జరిగింది. ఇవి గవర్నమెంటు తరపున Bureau of Statistics నుంచి వచ్చిన అంకెలుమాత్రమే. ఇందులో ఏ రకమైన అసత్యము లేదు. అయితే ఎవరినుంచి ఈ అంకెలు వచ్చినవి అనేది ఒకటి ఇవి ఎంతవరకు నిజము అనేది ఇంకొకటి ఇవి తప్పు అయినట్లయితే ఈ తప్పు అంకెలు ఇచ్చిన మనిషిమీద తీసుకొనే చర్య ఏమి ? ఇవి ఎంతవరకు నిజమో పరిశీలన చేయక తప్పదు. శ్రీకాకుళం జిల్లాలో ఒక ఎకరము net income రు. 76 68 నయా పైలు వుంటే పశ్చిమగోదావరి జిల్లాలో రు 28.90 నయా పైలు వుంది. పశ్చిమగోదావరి జిల్లాకన్న శ్రీకాకుళం జిల్లాలో అత్యధికముగా ఆదాయము వస్తున్నది అన్నట్లయితే అది ఎంత సత్యదూరమో గోవిందరావుగారికి తెలుసు. ఈ విషయములో ఏ రకమయిన అనుమానము పడవలసిన అవసరంలేదు. తూర్పు గోదావరి జిల్లా విషయము చూసుకొన్నా శ్రీకాకుళంలో వస్తున్న net income హెచ్చుగా వున్నట్లు వారు చెప్పారు అది సరియైనది కాదనే దానిలో అనుమానము లేదు. ఆ అనుమానము మాకుమాత్రమే కాదు, వారికికూడ లేదు. ఇవి సరికావని వారుకూడ అనుకొన్నారు. నేను ఎందుకు మనవి చేస్తున్నాను అంటే సుందరయ్యగారిచ్చిన minute of dissent లో ఇలా వుంది. "From our own experience we have worked out the costs of the following categories of land on the basis of one plough unit of 10

acres." In conclusion it is stated "From all these tables it can be seen that the net income per acre in the firs category of land is about Rs 250/ to Rs 300/, Rs 150/ to Rs 200/ on second category and Rs. 50 to Rs 100/ on the third category"

(Mr. Deputy Speaker in the Chair)

(శ్రీ) పి. సుందరయ్య — గౌరవ సభ్యులు ఇంకొక సభ్యులు ఇచ్చిన minute లో నుంచి quote చేసినపుడు సక్రమముగా quote చేస్తే అర్థము వుంది. కాని ఆ రీతిగా కాకుండా ఏదో distort చేస్తూ quote చేయడము న్యాయముకాదు. Director of Economical and Statistical Burow ఇచ్చిన దానిలో భూమియొక్క ఖరీదు, దానిమీద వడ్డీ, supervision విలువ కట్టారు. ఆ రెంటిని మినహాయించి చూపించిన net income కు మేము చూపించిన దానికి తేడా ఏమీ లేదు ఏమైన తేడావుంది అంటే personal labour exclude చేయ బడి వుంది. మా మాగాణిలో personal labour include చేయబడివుంది. గౌరవ సభ్యులు వారి వాదము వారు చెప్పవచ్చు కాని నేను దానిని బలపరిచినట్లు తప్పుగా vote చేయడము న్యాయముకాదు

(శ్రీ) బి. శ్రీరామమూర్తి — క్షమించాలి. Misquote చేసినది ఏమిలేదు. మొదటితరహా భూమికి ఎకరానికి net income రు 250/ ల నుంచి రు. 300/ ల వరకు వుంటుందని, రెండవతరహా భూములకు రు 150/ ల నుంచి రు. 200/ ల వరకు వుందని, ఇంకొక తరము భూమికి రు. 50/ ల నుంచి రు. 100/ ల వరకు వుందని వారు పేర్కొన్న అంకెలు అని మనవి చేస్తున్నాను. ఇంకొకటి చెప్పే దురుద్దేశము ఏమీలేదు ఇందులోవున్న అంకెలను ప్రాతిపదికగా తీసుకొన్న పక్షములో సుమారు ఒకరకమయిన భూమికి రు. 350/ ల వరకు ఆదాయము వస్తుందనే విషయాన్ని అర్థము చేసికోవలసి వస్తున్నది. Government Seed Farms కావాలని కోరుకొన్నప్పుడు ఎకరానికి రు. 200/ లు, రు 300/ లు ఇస్తున్నాము కొన్ని జిల్లాలలో ఎకరం భూమి కూడ దొరకని పరిస్థితి వున్నదనేవిషయము తెలిసినదే. ఈ అంకెలను ఆధారముగా తీసుకొన్నప్పటికి maximum net income రు 300/ లు వస్తుంది. అటువంటిచోట్ల పన్ను 20 నుంచి 26 రూపాయలవరకు వుంది. నెస్ఫుల రూపములో రు 7/ లు కలుస్తే మొత్తము కు 33/ లు అవుతుంది. అంటే పదవవంతు పన్ను వేస్తున్నట్లుగా అర్థము అవుతున్నది Net income లో కొంత భాగము మాత్రమే పన్నుగా తీసుకోవాలని గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. అయితే ఇంతవరకు వుండాలనే అభిప్రాయములో వున్నవాణ్ణికాను. ఇప్పుడున్న రు 20/, 26/ లు తగ్గాలని నా తాలూకు స్పష్టమైన అభిప్రాయము అది రు. 18/ నుంచి రు. 24/ ల వరకు వుంటే బాగుంటుందని నా ఉద్దేశము. రు 9.15 వున్నది రు. 7/ లకు తగ్గాలని నా అభిప్రాయము. 20 ఎకరాల ఆయకట్టు కల్గిన తుంటలను మినహాయిస్తున్నారు. అది 30 ఎకరాలు అని చేయ డము మంచిదని నా ఉద్దేశము. Graded tax విషయము. ప్రత్యేకించి ఇది ఒక

ముఖ్యమైన సూత్రానికి సంబంధించినది విశ్వనాథంగారు సెలక్టు కమిటీలో చెప్పినట్లు సామ్యవాద సూత్రాలకు అనుకూలముగా వుంది అని చెప్పుకొనడానికి అవకాశము వుంటుంది, ఆదాయాలనుబట్టి బరువు పడుతుంది. అందులో ఏరకమైన సందేహంలేదు. అదనముగా పన్నువేశాము కాబట్టి surcharge వేయకూడదని నిర్ణయం తీసుకొన్నాము. తీసివేసిన పన్నులు బాగావున్నవి అని అనుకొంటు నామా లేదా. మనము తీసివేసిన పన్నులు సబబు అని అనుకొన్నపుడు మనము ఒక నిర్ణయము తీసుకోవాలి. కొత్తపన్నులు వేయడానికి వీలులేదని అంటే మన ప్రణాళిక ఏమి అవుతుంది, పురోగమనము ఏమి అవుతుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — తీసివేసిన పన్నులను గురించి చెప్పడం లేదని అంటున్నారు ఈ Act ను వాపసు తీసుకోమని అంటే ఏమవుతుంది. Status quo వుంటుంది

శ్రీ బి. శ్రీరామమూర్తి.—Status quo వుంటుందని చెప్పారు. పన్ను పెంచకూడదనే అభిప్రాయము వుంది. అది మంచిదనే అనుకొంటే దానిని నేను కూడ అంగీకరిస్తాను. దానిని గురించి వ్యాఖ్యానించవలసిన అవసరము లేదు. Graded tax ఇందులోవున్న సమస్య పరిష్కరించలేని సమస్య అవుతుందేమో! దానివల్ల fragmentation జరుగుతుంది. 100 ఎకరాలున్న వ్యక్తి, 200, 300 రూపాయల శిస్తు కడుతున్న వ్యక్తుల దగ్గరనుంచి పొందుతామనుకొన్న ఆదాయము పొందలేని పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల ఏదయితే ఆదాయం వస్తుందని అనుకొన్నామో అది రాకుండాపోతుంది. మూడవ ప్రణాళికలో సుమారు 10 లక్షల ఎకరాలవరకు consolidate చేయాలని నిర్ణయము తీసుకొన్నాము Fragmentation తల ఎత్తితే దానిని ఏరకముగా అరికట్టడానికి వీలుఅవుతుంది. దానికి సుందరయ్యగారు ఒకరకమైన సూచన చేశారు. ఒక కుటుంబములోని తల్లి, తండ్రి, అన్న, తమ్ముడు, దగ్గర బంధువులు విడిపోయినప్పుడు వారి వారి పేరునవున్న భూమిని క్రోడీకరించే మొత్తము అది అంతా ఒక కుటుంబముగా భావించి దానిమీద పన్నువేయాలని వారి తాలూకు సూచన. ఈ పద్ధతి ఉత్తర ప్రదేశ్‌లో వుందని చెప్పారు. అది మంచిదని వారు చెప్పవచ్చు. అది సాధ్యము కాదని నేను అనుకొంటాను. అందుచేత graded tax కావాలనే సూత్రాన్ని అంగీకరిస్తూ అందులోవున్న practical difficulties పోవడానికి మంచిమార్గము ఏదైన పరిశీలించాలని మనవిచేస్తున్నాను ప్రస్తుత పరిస్థితులలో ఈ పన్నుభారము పడకతప్పదు. కాబట్టి నేను ముందు ఉదహరించినట్లు కొంచెము తగ్గించడము మంచిదని మనవిచేస్తూ శలవుతీసుకొంటున్నాను.

श्री रामचन्द्रराव देशपाडे। (नारायनखेड) —अध्यक्ष महोदय। सेलेक्ट कमेटी की रिपोर्ट के साथ जो अधिक मालगुजारी का बिल हमारे सामने आया हुआ है उसके संबन्ध में मै कुछ मुख्य मुख्य बाते कहना आवश्यक समझता ह । किसी बिलके सेलेक्ट कमेटी जाने का उद्देश्य यह होता है कि उस बिल के संबन्ध मे कुछ अच्छी सूचनाअें हमारे सामने आये। ताकि हम यह देख सके कि क्या वह विधयक कानून बन सकता है या नही और यदि उसको कानून बना दिया जाये तो उसके क्या परिणाम होगे। सेलेक्ट कमेटी से जो बिल हमारे सामने आया हमें कहना कि वह किसी प्रकार अच्छा नही है और न वह उतेजक है। मै खास खास धाराओ के आधार पर इस बात को स्पष्ट करना आवश्यक समझता हू। धारा ३ मे यह बतलाया गया है कि इस विधयक पर पहली जूलाई १९६२ से अमल होगा। लेकिन खेद की बात है कि इस बिल के संबन्ध मे कोअी विशेष कमेटी ने विचार नही किया है। इस बिल के उद्देश्यो मे यह बतलाया गया है कि लोगोका उत्पादन बढ गया है, भूमि के स्थर बढ गये है और साथ ही साथ किसानो पर अनेको प्रकार के पन भी बढ गये है। मै कहू गा कि इस बारे मे जबतक कोअी योग्य कमेटी विचार करके यह तैय न करे कि लोगो का उत्पादन बढ गया है, भूमि के स्थर बढ गये है हमे लोगों पर पन बढादेने का निर्णय लेलेना उचित न होगा। और इसी लिये इस बिल को एकदम पहली जूलाई १९६२ से लागू करदेना भी ठीक न होगा। मेरी यह सूचना है कि इस सबन्ध मे एक कमेटी का निर्माण किया जाये जो इस बात की जाच पडताल करे कि क्या वास्तवमे काश्त करने वालो का उत्पादन बढा है, क्या भूमि की कीमते बढ गई है। काश्तकार के पास काश्त की लागत जाने के बाद क्या बाकी बचता है और वह सरकार को उसमे से कितना टेक्स दे सकता है। और जब तक अैसी कमेटी की रिपोर्ट पेश न हो इस बिल पर अमल रोक देना चाहिये। और उसके बाद उस कमेटी के विचार के अनुसार इस कानून मे परिवर्तन लाना आवश्यक होगा।

इसके बाद मे एक और बात की ओर ध्यान आकर्षित करना चाहता हूं। इस बिल में एक शेडूल जनतरी दी गई है जिसमे सिचाअी के साधनो के अनसार धाराअे दी गई है। इसमें बहुत से अैसे है जिनके लिये assured source of water supply नही है। इसमे यह भी बतलाया गया है कि Nizam sagar with all its fed tanks. जिस समय इरिगेशन का डिमेड आया था उस समय भी मै ने यह कहा था कि निजाम सागर की आयु ही अब दस वर्ष के अन्दर बाहर की रह गई है उसकी वाटर केपेसिटी कम होती जारही है। अब वहा हालत यह है कि निजामाबाद ही मे धान की आबो काश्त के लिये पानी हर ताल्लुके को रोटेशन से दिया जाता है। एक सीजन मै एक ताल्लके को दिय जाता है तो दूसरे सीजन मे दूसरे ताल्लुके को। किसी जगह आठ महीने पानी मिलने का भरोसा नही। लेकिन अैसी भूमियो पर भी टेक्स अधिक कर दिया गया है यह किसी प्रकार योग्य नहीं है। अैसे बहुत से उदाहरण है। इस लिये मेरी सूचना है कि अैसी भूमियो को जिन्हे साल भर

पानी मिलने की गेरेनटी नही है इस जनतरी से निकाल दिया जाये और केवल ऐसी ही जमीनो को इस जनतरी मे शरीक किया जाय जिनको सिचाई के साधनो से साल भर पानी मिलने की गेरेनटी है। और इस में भी अनुसर अनुसार परिवर्तन करने का अधिकार रखा जाये तो ठीक होगा।

इसके बाद क्लाज ४ मे रेन फेड टेक्स के सबन्ध मे यह बतलाया गया है कि ऐसे टेक्स जिनका अयाकट २० एकर से कम है उनपर केवल ५० प्रतिशत की बढोती होगी। लेकिन मैंसमझता हू ऐसी बात कहकर लोगो को भूलभुलैयो मे डालना है। आप कह तो रहे है कि हम लोगो को यह कनसेशन देरहे है लेकिन मै पूछता हू ऐसे २० एकर से कम अयाकट वाले टेक्स कितने है। और इस प्रकार इससे कितने लोगो को लाभ होगा। ऐसी भूमियो को तो आबी मे ही पानी कम पडता है फिर तबी का प्रश्न ही वहा कैसे पैदा होता है। मै कहूगा कि ऐसी बात कहना लोगो और जिरात करने वालो की आखों मे धूल झोकने के सिवा कुछ नही है। मै कहूगा कि बिल मे इस प्राविजन को बढाकर २० एकर की बजाये १०० एकर किया जाये तो इसमें कुछ अर्थ हो सकता है। और आप यह कह सकते है कि हमने आबी तबी दोनों सीजन्स के लिये सुविधा दी है।

इसके बाद एक और बात मै बहुत खेद के साथ सभा की दृष्टि मे लाना चाहता हू। पूछना चाहता हू कि आखिर हमारी यह विधान सभा किस लिये बनी है। इसी लिये कि हम कानून बनाये रूल्स बनाये। लेकिन खेद के साथ कहना पडता है कि सैलेक्ट कमेटी से जो रिपोर्ट आयी है अमेंडेड बिल के क्लाज ७ मे (Power to make rules) में यह बतलाया गया है कि सरकार को रूल्स बनाने का पूरा अधिकार होगा। यह रूल्स हाउस मे रखे जायेंगे और हाउस को अधिकार होगा कि इसको स्वीकार करे या अस्वीकार करे या इसमे परिवर्तन करे। लेकिन इसके साथ ही एक मजेदार बात यह भी कही गई है कि किसी रूल को यदि हाउस रद्द करने का निर्णय ले और यदि वह रूल पहले ही कार्यान्वित हो चुका हो तो उसकी लीगेलिटी या वैधेय या अवैधेय होने के सबन्ध मे कोई प्रश्न नहीं उठाया जासकेगा और वह समझा जायेगा कि वह वैधेय ही है। ऐसी सूरत मे मैं यह समझता हू कि यह हमारी विधान सभा के अधिकारो पर आक्रमण है, इस आक्रमणकारी प्रविजन को इस बिल से निकाल देना ही ठीक होगा। और रूल्स बनने के बाद जब तक उनको विधान सभा स्वीकार न करे उसपर अमल नही किया जाना चाहिये।

इसके बाद क्लाज ११ मे The powers to remove difficulties. में इस लबोकि कार्यान्वित करने मे जो कठनाइयां होगी तो उनको दूर करने क अधिकार भी

सरकार ही को दिया गया है। समझ मे नही आता कि आखिर हमारी यह विधान सभा किस लिये बैठी है इसके ३०० सदस्य जो चुनकर आये है क्या वे किसी काम के नही है। जब पूरा अधिकार सरकार ही को देदिया जाये तो आखिर यह विधान सभा किस काम के लिये है। मै कहूगा कि इस प्रकार के प्राविजन रखने से इस सभा के अधिकार और प्रिविलेजेस पर आक्रमण होता है। जब विधान सभा कोअी कानून बनाती है तो उस सबन्ध मे वह हर चीज पर सोच विचार के लिये है।

एक और मजेदार बात यह है कि इस बिल के स्कोप मे जो बात नही है वह भी सेलेक्ट कमेटी के सुझावो मे आजाती है। सेलेक्ट कमेटी का यह काम होता है कि बिल के जो क्लाज है उन ही पर विचार करके उनपर अपने सुझाव दे लेकिन यह बडी अजीब बात है कि लोकल सेस के सबन्ध मे ओरिजनल बिल मे कोअी बात नही कही गई है। सेलेक्ट कमेटी ने अपनी रिपोर्ट मे कहा है कि तेलगाना मे जो लोकल सेस चार आने पाच आने था उसको हम आठ आने कर रहे है। यह अैसी बात है जिसका बिल के स्कोप मे कोअी रेफरेस नही है। इस लिये इसमे कोअी परिवर्तन करना सेलेक्ट कमेटी के अधिकार स बाहर है। मै कहूगा कि लोकल सेस पहले जैसे थे उनको वैसे ही रखना चाहिये। इस प्राविजन को इस बिल से अलग करदिया जाये तो ठीक होगा। ड्राइ लेडस के सबन्ध मे यह कहा गया है कि उनपर टेक्स १०० प्रतिशत बढाने की बजाये हम उसको ७५ प्रतिशत कर दिये है। यह दोबारा लोगो को धोका देने की कोशिश है। सेलेक्ट कमेटी की रिपोर्ट आने के बाद . . . .

मिस्टर डिप्टी स्पीकर —"धोका" ठीक शब्द नही है। आप यह शब्द इस्तेमाल न कीजिये।

श्री रामचन्द्रराव देशपाडे —मै क्षमा चाहता हू। यह लोगो की आंखो मे धूल झोंकने का प्रयत्न है यह कहा जारहा है कि हम केवल ७५ प्रतिशत इजाफा कर रहे है। मै उदाहरण देकर बतलाऊगा। हमे जो स्टेटिसटिक्स दिये गये है उनसे मालूम होता है कि हमारे पास ८ आने या उससे कम बारा की जमीने भी है जो मै समझता हू हजारो और लाखो एकर है। हमारे पास तीन आने और चार आने से कम पन के आराजियात की फेरिस्त नही बतलाअी गई है लेकिन जहा तक मेरा ज्ञान है अैसी बहुत सी जमीने है। उनपर ८ आने टेक्स लगा दिया जाये तो इजाफा १०० फीसद या उससे भी अधिक होजाता है। फिर अैसी सूरत मे इजाफा ७५ फीसद कहना गलत है। इस लिए जैसा कि आप कहते है ७५ फीसद ही इजाफा रखना ज्यादा अच्छा होगा। उसी प्रकार बिल मे सुधार कीजाये तो ठीक होगा।

* (శ్రీ విజయ రంగారావు (మెట్‌పల్లి) — అధ్యక్షా! ఎప్పుడు పన్నులు పెంచినా వాటికి వ్యతిరేకంగా నిరసన తెలుపడం వాటిని ప్రతిపక్షాలు అవకాశంగా తీసుకోవడం మన దగ్గర మామూలుగా జరిగే విషయమే. ఇంతవరకు

రకరకాలైన పన్నులుండుటవలన సామాన్య రైతులకు ఆ లెక్కలు తెలియక కేవలం పట్వారీల దాక్షిణ్యంపై ఆధారపడవలసి వచ్చేది. ఇప్పుడు ఈ బిల్లువల్ల రైతులు ఆ బాధలనుండి విముక్తిని పొందుతారు. 79 water sources క్రింద కొద్దిగా పన్నులను పెంచి కొంతమొత్తాన్ని ప్రభుత్వం పొందదలచుకొన్నది. ప్రభుత్వం ఎన్నో క్రొత్తప్రాజెక్టులను కట్టించుచున్నది. వాటికయ్యే ఖర్చులో ప్రజలనుండి కొంత మొత్తాన్ని పొందుటలో అన్యాయంలేదు. ప్రాజెక్టుల క్రింద ఉన్న భూముల ఫలసాయానికి, నీటి వనరులు లేనిచోట్ల వచ్చు ఫలసాయానికి ఎంతో తేడా ఉన్నది కృష్ణా, గోదావరి, నిజాంసాగర్ లాంటి మంచినీటి వనరులు కలిగిన భూములమీద కొంత పన్నును పెంచించి పోచంపాడు, శ్రీశైలం లాంటి ప్రాజెక్టులకు వినియోగించడం చాలా సమంజసమైన విషయం Slab system కాక graded system మంచిదని చాలామంది అభిప్రాయపడుతున్నారు కాని ఆచరణలో అది అంత తేలికైన పనికాదు తరాలను నిర్ణయించునది గ్రామకరణాలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గాన ఆ స్థాయిలో అంత నిజాయితీ ఉండుట కష్టమని నేను అభిప్రాయపడుతున్నాను. వెనుక హైదరాబాదురాష్ట్రంలో ఇలాంటి levy వసూలు చేయు సందర్భంలో Patel, Patwary లు ఎక్కువ తక్కువ వసూలు చేయడం జరిగింది. అందువల్ల ప్రభుత్వం ఆశించిన ఫలితం దక్కలేదు. ప్రభుత్వం ఎంతో ఇబ్బందికి గురియైనది. కాన gradation system ఎంత మంచిదయినా అది గ్రామస్థాయిలో ఆచరణలో సరిగా అమలు జరపడం అంత సులభమైన విషయం కాదు. అందువల్ల ఈ slab system తప్ప మరి గత్యంతరం లేదని మనవి చేస్తున్నాను, కృష్ణా, గోదావరి డెల్టాలలోని భూములకు, నల్గొండ కరీంనగర్ జిల్లాలోని భూములకు చాలా తేడావున్నది. ఇక్కడ రైతులు వారివలె కష్టించి పనిచేసినా ఆదాయంలో ఎంతో తేడా ఉన్నది. వందల కోలది ఎకరాలు తెలంగాణాలో ఉన్నవారు తమ పిల్లలకు చదువు చెప్పించుకోలేని స్థితిలో ఉన్నారు. కాన ఇలాంటి రెండురకాల భూములను సమానంగా చూడడం న్యాయంకాదు. Schedule తో చేర్చిన 79 నీటి వనరులు కలిగిన భూములపై పన్నులు పెంచుటను నేను సమర్థిస్తున్నాను.

*శ్రీ ఎమ్. సుబ్బారెడ్డి (నంద్యాల):—అధ్యక్షా! ఈ స్వరూపంలో వచ్చిన బిల్లును కూడ ప్రతిఘటిస్తున్నాను కాని ఒక విషయంలో ప్రభుత్వాన్ని అభినందించవలసి ఉన్నది. రైతులు ఇంతవరకు అనుభవిస్తున్న ఇబ్బందులను గమనించో లేక additional assesment ను రాబట్టుకొన ఉద్దేశించో కొన్ని చట్టాలను ఉపసంహరించుకుంటున్నారు. అవి ఇంతవరకు చాలా అన్యాయాలకు, అక్రమాలకు దారితీసినవి. సర్చార్జి revenue assesment పై వేయాలా? Commercial taxes కల్పిన తర్వాత వేయాలా? లేక cess add చేసిన పిదప వేయాలా? అను విషయం ఇంతవరకు చాలా మందికి తెలియదు. నేను ఒక

రైతు కుటుంబం నుండి వచ్చిన వాడనుకాన ఆకష్టాలు నాకు తెలుసు కరణాలు తెలిసిన వారిమీద ఒక విధంగాను, తెలియని వారిమీద మరోక విధంగాను వేస్తూ వచ్చారు. నేను చదువుకున్న వాడినైనా ఇంతవరకు నేను ఎంత కట్టాలో తెలియదు. వారు ఎంత అంటే అంతే ఇవ్వాలి లేనిచో భూములు, పనిముట్లు జప్తు చేసుకోబడుతవి. ఇందుకు ప్రభుత్వం గతనెలలో చేసిన ఘటనలు ఘోరంగా ఉన్నవి నేను ఎంత చెల్లించాలో తెలుపవలసిందని రెవెన్యూ అధికారులను అడిగాను, కాని ఇంతవరకు దానికి సమాధానం రాలేదు అందువల్ల ఈ చట్టాలను ఉపసంహరించు కొనుట చాలా సంతోషాన్ని కలిగిస్తున్నది అయితే ఇప్పుడు ప్రవేశ పెట్టిన చట్టం చాలా ఘోరంగా ఉన్నది. నీటి Sources ను బట్టి భూములను నాలుగు తరాలుగా విభజిస్తున్నాను. Shedule లో మొదటి క్లాజు క్రింద specify చేసినవి మొదటి క్యాటగిరి దానిలో specify చేయనివి రెండవ క్యాటగిరి. 20 ఎకరాలు తక్కువ ఆయకట్టు కలిగిన చెర్వుల క్రింది భూములు మూడవ క్యాటగిరి. spring channels, అడ్డ కాల్వలు క్రింది భూములు మూడవ క్యాటగిరి క్రిందికి వస్తవి. ఏ గ్రామంలో ఏ సోర్సు క్రింద ఎంతభూమి ఉన్నది, అన్నది ప్రభుత్వ రైతులకు తెలిసే పద్ధతిలో తయారు చేయాలి. లేకపోతే ఈవివరాలు రైతులకు తెలియక, అధికార్లు ఎంతపన్ను వేస్తే అంత ఇచ్చుకోవలసివస్తుంది. ఫష్టుసోర్సు క్రింద, రెండవ సోర్సు క్రింద ఎంత ఉన్నది వివరాలు రైతులకు అందించాలి. ఇక మూడవరకం భూముల విషయమై, కలెక్టరు యిష్ట ప్రకారం, as notified by the District Collector in the District Gazette అని అంటున్నారు. ఆవిధంగా సర్వాధికారం యిచ్చినట్లయితే గుంటల మీద, గుట్టల మీద కూడ వారిష్ట ప్రకారం వేస్తారు అలాగాక specify చేయాలని కోరుతున్నాము. ప్రతి గ్రామంలో తరిభూములు నాలుగురకాలు ఉన్నదంటే, ఒక్కొక్క రకం క్రింద ఎంత భూమి ఉన్నది, వాటికి ఎంతెంత పన్ను పడుతుంది మొదలైన, వివరాలన్నీ షెడ్యూలులో చేర్చాలని మనవి చేస్తున్నాను. వాటికి Land assessment ఎంత ? Additional Assessment ఎంత ? మొదలైన వివరాలు రైతులకు తెలుపవలసిన అవసరం ఉన్నది. ఈ రకమైన వివరాలతో ఒక పుస్తకం తయారుచేసి, రైతులకు యివ్వవలసి ఉన్నది. ఈ తరాలయొక్క వివరాలు, వాటి క్రింద ఏ ఏ భూములు వస్తవి మొదలైనవి, ఎప్పుడో notify చేస్తామంటే, దానివల్ల ఎన్నో అక్రమాలు జరిగే ప్రమాదం ఉన్నదని ప్రభుత్వం గ్రహించవలసి ఉంటుంది. ఇక మా నియోజకవర్గానికి సంబంధించినంతవరకు షెడ్యూలులో 85 ప్రాజక్టులు ఉన్నవి, కొల్లిమాగుల రిజర్వాయరు అని అంటారు దానిని. Grow more food campaign క్రింద 10 లక్షల రూపాయలతో కట్టినది. 10 లక్షలు ఖర్చుపెట్టినా, అందులో నీళ్లచుక్క ఎప్పుడూ ఉండదు మూడునెలలలో అందులోకి వచ్చిన నీరు ఇంకిపోతుంది. ప్రభుత్వాధికార్లు దాని క్రింద ఆయకట్టుగా, పాణెంచెర్వు క్రింది ఆయకట్టును చూపెడుతున్నారు. దీని క్రింద 150 ఎకరాల తరి మాత్రమే ఉంది. ఆ చెరువు ఎప్పుడో కృష్ణదేవరాయల కాలంలో త్రవ్వినది. ఆ చెరువు క్రింద single wet ఎంత? double wet ఎంత

మొదలైన విషయాలన్నీ Settlement Register లో ఉంది ఇప్పుడు ఆ చెరువును ఆయకట్టుక్రింద చూపెడుతూ ప్రజలను మభ్య పెడుతున్నారు. అలా చూపించి Additional Assessment వసూలు చేయడం మంచిదికాదు. ఈ విషయంలో మంత్రిగారు, జిల్లా కలెక్టరుకు వ్రాసి నిజం తెలుసుకోవచ్చు.

డిప్యూటీ స్పీకర్ — పైములేదు త్వరగా ముగించండి.

(శ్రీ) యం. సుబ్బారెడ్డి :— అధ్యక్షా! ఇదే ఈ బిల్లుపై మొదటిసారిగా మాట్లాడడం. అందుకని నాకు ఎక్కువ పైము యివ్వాలని కోరుతున్నాను. ల్యాండు సీలింగు బిల్లులో తరములను ఒక విధంగా విభజించారు. ఈ బిల్లు 4వ సెక్షనులో 3, 4, 5 క్లాజులలో ఒక విధంగా విభజించారు. 6, 7 క్లాజులు మరో రకంగా ఉన్నది. Fertility, Productivity ని చూచుకొని ఈ అసెస్ మెంటు జరుగలేదు. ఈ బిల్లును ల్యాండు సీలింగు ఆక్టు ప్రకారము పరిశీలించి చూచినట్లయితే, ఇది రాజ్యాంగానికి విరుద్ధమని కూడ చెప్పవలసి ఉంటుంది...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— పైము అయిపోయింది. కూర్చోండి.

(శ్రీ) పి. పర్వతరెడ్డి (పెద్దవూర) — అధ్యక్షా! ఈ బిల్లుమీద చాల మంది గౌరవ సభ్యులు మాట్లాడేరు. ఈ బిల్లు సెలెక్టుకమిటీ నుంచి వచ్చేముందు పెద్ద మార్పులు జరుగుతవని ప్రజలు ఆశించారు. కాని చాల స్వల్ప మార్పులు మాత్రమే జరిగినవి. ఈ బిల్లులో ఒక షెడ్యూలును యిచ్చి, అందులో 79 నీటివనరుల లిస్టు ఒకటి యిచ్చారు. ఈ లిస్టులో కృష్ణా, గోదావరి డెల్టా ఆయకట్టులతోబాటు, అనేక చిన్న వాగులక్రింద ఉన్న భూములను కూడ చేర్చారు. ప్రాజక్టు అన్న పదం ఉంది కాబట్టి అన్ని భూములకు ఒకే పద్ధతితో పన్నులు వేయడం న్యాయం కాదు నల్లగొండ జిల్లాకు సంబంధించి, ఈ లిస్టులో 6, 7 ప్రాజక్టులు యిచ్చారు ఆసిఫ్‌నగరం, పాలిగవరారం, పెండ్లిపాకల, ఊటుకూరి భీమనపల్లి, మూసి మొదలైనవి. సాధారణంగా పెండ్లిపాకల, భీమనపల్లి ప్రాజక్టులు వర్షాలవల్ల నిండే చెరువులు. వాటికి ప్రధానమైన జీవనదులు లేవు. దాని క్రింద భూములకు ఈ షెడ్యూలు ననుసరించి 26, 27 రూపాయలు పన్నులు వేయుట న్యాయం కాదు ఒక్కొక్కప్పుడు రెండు సంవత్సరాలవరకు కూడ నీరులేక ఎండిపోతూ ఉంటుంది. అలాగే ఆసిఫ్‌నగరం పాలిగవరారం ప్రాజక్టులు కూడ నీరులేక ఎండిపోతూ ఉంటాయి. వీటిని 8 నెలల సోర్సు క్రింద చేర్చి 26 రూపాయల రేటు విధించడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. ఇంతవరకు ప్రాజక్టు క్రింద ఉండే భూములకు 10, 12 రూపాయలకంటె ధరలు లేవు. ఒక్కసారిగా రు. 24, 26 లు పెరుగుదల అంటే, ఎంత పెచ్చు భారమో ఊహించనక్కర్లేదు. ఈ విధంగా పన్నులు పెంచుట న్యాయం కాదని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. అయితే యిందులో ముఖ్యంగా భీమునిపల్లి ప్రాజెక్టును, ప్రాజెక్టు క్రింద పరిగణించకూడదు. ఆ ప్రాంతమంతా కరువుప్రాంతం కాబట్టి ఆ ప్రాజెక్టును

అక్కడ నిర్మించారు. ఆ ప్రాజెక్టు క్రింద 1,880 ఎకరాలు ఆయకట్టు వుందని చెప్పారు. గాని కేవలం 760 ఎకరాలు మాత్రం సేద్యం అవుతున్నది. ఈ కొంచెము భూములుకూడా ప్రతిసంవత్సరం ఎండిపోవడం, శిస్తు రెమిషన్ యివ్వడం జరుగుతున్నది అందుచేత దీనిని project క్రింద పరిగణించి ఎకరాకు రు 22 నుంచి రు. 28 లు వరకు శిస్తు పెంచడం సరికాదు అని అందుచేత యీ విషయాన్ని రెవెన్యూమంత్రి పునఃపరిశీలించాలని కోరుతున్నాను. Select Committee లో యీ భూముల విషయమై మార్పులుచేయాలని కోరబడినది. గాని మంత్రిగారు ఎప్పుడో ఎవరో కలెక్టరుగారు పంపిన లిస్టులను ఆధారం చేసుకొని యీ శిస్తు విధించారు ఇది కేవలం వర్షాలమీద ఆధారపడినటువంటి project. ఈ ప్రాజెక్టు క్రిందనున్న భూములను 8 నెలలు water sources వున్న భూములుగా పరిగణించి 1 వ కేటగరీలో చేర్చినారు. కాబట్టి దానిని 2 వ కేటగరీలో చేర్చవలసినదిగా నేను మనవిచేస్తున్నాను ఇకపోతే దిండిప్రాజెక్టు వుంది ఆ ప్రాజెక్టులో ప్రతిసంవత్సరం నీరు ఎండిపోవడం జరుగుతున్నది. దాదాపు 2 నెలల క్రిందట నీరు వదిలితే 16 గ్రామాలకు మాత్రం నీరు పైపై అవుతుంది. ఇంకా కడసరి గ్రామాలు 4, 5 వుండిపోతూనే వుంటాయి. ఆ గ్రామాలకు సేద్యం చేసుకోడానికి నీరు అందదు. నేను మొన్నను నా నియోజక వర్గానికి వెళ్లిన సందర్భంలో నాకు తెలిసింది ఏమంటే యీ ప్రాజెక్టులో 15 రోజులుమాత్రం నీరు వుందని. అటువంటి ప్రాజెక్టును యీ schedule లో చేర్చి రు. 28 లు వరకు శిస్తురేటుమ నిర్ణయించారు ఇదివరకు ఆ భూములపై ఉన్న పన్నుపై నూటికి నూరు శాతము కాకుండా యింకా పెంచుగా ప్రస్తుతం పన్నులు పడబోతున్నవి ఈ విషయాన్ని మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. ఇంతకుముందు యిక్కడ 6 రూపాయల నుంచి 12 రూపాయలవరకు rate ఉండేది. చవటభూములు పనికిరాని భూములపై రూ 6 లు వరకు రేటు వుంది. ఇప్పుడు యీ schedule లో వివరించిన దాననిబట్టి యిది 20 రూపాయల వరకు పెరుగుతుంది. అంటే 300% పెరుగుతుందన్నమాట. అందుచేత ఆ భూములను యీ schedule నుండి మినహాయించాలని కోరుతున్నాను. రైతులు యింత పన్నులభారాన్ని మోయలేరనికూడ మనవి చేస్తున్నాను ఆవిధంగనే యింతకుముందు రు.12 లు శిస్తు వున్నదానిని యిప్పుడు రు 24 లు కు పెంచారు. ఈ భూములను 8 నెలలు water sources వున్నవిగా పరిగణించారు. ఇది అన్యాయం. కాబట్టి యీ భూములను 2 వ తరగతి క్రింద చేర్చాలని కోరుతున్నాను. అదేవిధంగా మారేపల్లి, ఊటుకూరు చెరువులు వర్షాలురాకపోతే ఎండిపోతాయి. కలెక్టరుగారు యిచ్చిన రిపోర్టు ప్రకారము వాటిని ప్రాజెక్టుక్రింద చేర్చారుగాని యివి ప్రాజెక్టు క్రిందకురావు. అందుచేత యీ విషయాన్నికూడా పునరాలోచించాలని మనవిచేస్తున్నాను. అంతేకాదు తెలంగాణాలోను ముఖ్యంగా నల్లగొండ జిల్లాలలోనూ 10 నుంచి 12 రూపాయలకంటె ఎక్కువలేని శిస్తులను యీనాడు 20 నుంచి 28 రూపాయలవరకు పెంచారు. అసలు వాటికి water sources ఎక్కడ ఉన్నాయి ?

వుంటె ఎన్నాళ్లు వాటికి నీరు supply అవుతోందన్న విషయాలను సమగ్రంగా పరిశీలించడానికి కొంతకాలము తీసుకొన్నాసరే, ఒక కమిటీని వేసి సరైన లెక్కలు సేకరించి ఈ శాసనాన్ని రూపొందిస్తే రైతాంగానికి ఇబ్బందిలేకుండా ఉంటుందేమోనని నేను అభిప్రాయపడుతున్నాను. వీటన్నింటిని major sources క్రింద లెక్కకట్టి పన్ను విధించితే రైతాంగం యిబ్బందులకు గురికావలసి వస్తుందని నేను మనవిచేస్తున్నాను. 2 వ category క్రింద 2 నెలలు నీరు సప్లై అయ్యే ప్రాంతాలనుచేర్చి 9 రూపాయలు నుంచి 15 రూపాయలవరకు పెంచారు. ఈ రకం భూములపై నల్లగొండ జిల్లాలో రు 6 లు నుంచి 12 రూపాయల వరకు వుండేదని చెప్పాను. ఈ భూముల సారాన్నిబట్టి నైజాంకాలంలో వాటిపై దాదాపు 10 రూపాయలవరకు maximum విధించారు వాటిలో ఒక్క చెరువుకూడా minimum rate క్రిందకు రాకుండా 15 రూపాయలకుపోయే ప్రమాదం వుంది. అందుచేత యీ రకం భూములను 3 వ తరగతి భూముల క్రింద చేర్చి వాటిపై శిస్తు 12 రూపాయలకు మించకుండా వుండేటట్లు చేయాలని కోరుతున్నాను అసలు పన్నులను (ఇప్పుడువున్న వాటిని) పెంచడమే సరియైన పద్ధతికాదు. అందులో ప్రభుత్వం చేసిన చెరువుల classification సరిగ్గాలేదు. కాబట్టి రైతాంగంపై హెచ్చుగా పన్నులభారం పడబోతున్నది. కాబట్టి యీ విషయంపై పునరాలోచన చేయమని కోరుతున్నాను. ఇక మెట్ట భూములు సంగతి పరిశీలిద్దాము సెలెక్టు కమిటీలో 25 నయాపైసలు మాత్రం తగ్గించి నూటికి నూరుశాతం కాకుండా 75 శాతం మాత్రం పెంచుతున్నామని ప్రభుత్వం చెప్పుతున్నది. అసలు 25% పెంచినా చాలా ఎక్కువగానే పన్నుభారం పడుతుందని నేను అభిప్రాయ పడుతున్నాను ఏడిచినవారి కళ్లు తుడవడానికి యీవిధంగా 25% తగ్గించినంత మాత్రాన ప్రభుత్వం రైతాంగానికి చూపిన ఆత ఏమీలేదు. ఎందుచేతనంటె యీపన్నుల విధానమువల్ల కొన్నికొన్ని భూములపై 200%, 300% పన్నులభారం పడబోతున్నప్పుడు 25% మాత్రం తగ్గించా నంటె రైతులకు కలిగే ప్రయోజనము ఏమీవుండదు. 25 ఎకరాలు అంతకంటె తక్కువ మాత్రం సాగవుతుండే చెరువులను మినహాయించామని ఒక లిస్టును మాకు supply చేశారు. గాని 100 ఎకరాలవరకు సాగవుతుండే చెరువులను యీ మినహాయింపు క్రిందకు తీసుకురావాలని కోరుతూ, అధ్యక్షా మీరు నాకు యిచ్చిన యీ అవకాశానికి నా ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

*శ్రీ జి. గంగారెడ్డి (ముధోల్) —అధ్యక్షా, నిన్నటినుంచి యీ బిల్లుపై చాలమంది గౌరవ సభ్యులు చర్చిస్తున్నారు. అంతేకాకుండా సభలు, ఊరేగింపులు కూడా ఎక్కువగా జరుగుతున్నాయి. పన్నులను యిప్పుడు వున్నతీరులోనే వుంచాలనీ, వాటినే మాత్రం పెంచకూడదని సభ్యులు కొందరు అంటున్నారు. గాని నాకు తెలిసినంతవరకు యీ ఊరేగింపులు సభలు పన్నులు బొత్తిగా వేయ కూడదని జరిగినట్లుగా లేదు. ఈ రోజే యిక్కడ ఒక బహిరంగ సభ జరిగింది. ఆ సభకు వచ్చిన వారిలో పన్నులు చెల్లించే రైతులు రూపాయి వంతులో 0-240 వంతు (1/8) కూడాలేదు. నేను ఆవిధంగా వచ్చినవారిని కొందరిని

కలుసుకొని అడిగినాను. మీకు భూములు ఉన్నాయా? అంటె 'లేవని' చెప్పారు. మరి మీరంతా యిక్కడకు ఎందుకు వచ్చారు? అనికూడా అడిగాను. మా ఊళ్లలో చాలా కట్టుదిట్టాలున్నాయి. లీడర్లు చెప్పిన మాట వినకపోతె చాకలి మంగలి అంతా boycot చేస్తారు, అందుచేత వచ్చామని, చెప్పారు. కొంతమంది రైతులుకూడ వచ్చారు వారినికూడ అడిగాను. మేము 2 రూపాయలు కంటె ఎక్కువ పన్ను కట్టలేదు అని చెప్పారు. అప్పుడు కొత్తగావేసే పన్నువల్ల యింకొక రు 1-0-0 లేక రు 2-0-0 లు పడుతుంది. మొత్తం 4 రూపాయలు కంటె ఎక్కువగా పన్ను తగలదు అని చెప్పారు. 'మేము యిక్కడికి రావడానికే 16, 17, రూపాయలు ఖర్చయింది'. ఇంత ఖర్చు చేసినప్పుడు ఆ మాత్రం పన్ను చెల్లించలేమా? అనికూడా అన్నారు. 'మా లీడర్లు అంతా రమ్మంటె వచ్చాం, అని చెప్పారు ఈ విధంగా నేను enquiries చేస్తే ఎవరుకూడ యీ పన్నులు ఎక్కువగా పడుతున్నాయనే ఆందోళన కనబరచలేదు. పన్నులు మనము పెంచుకోంటేనే మన గ్రామాలలో మన పిల్లలకు కావలసిన విద్యా సౌకర్యాలు కలుగుతాయి. నిజంగా మనము యిచ్చే ఒక గ్రామ పన్ను. ఆ గ్రామంలో వున్న ఇద్దరు Teachers కే సరిపోదు. ఇంతకంటె శి రెట్లు ఎక్కువవేసినా ఫరవాలేదు. ప్రభుత్వమును నడిపే యంత్రాంగం (Machinary) బాగా పని చేయడం లేదని అందుచేత అనేక యిబ్బందులున్నాయని నాతో మాట్లాడిన రైతులు చెప్పారు అందుచేత బీదవారిపై ఎక్కువగా పన్నులు వేస్తున్నారని వారియందు దయతో కొందరు చేసిన ప్రసంగాలు ఏమంత బాగాలేవు నేను బహిరంగంగా యీ విషయాలన్ని అడిగి తెలుసుకున్నాను,

మిస్టర్ డిప్యూటీస్పీకర్ —మీరు సెలెక్టు కమిటీ యిచ్చిన రిపోర్టుపై మాట్లాడితే బాగుంటుంది

శ్రీ జి గంగారెడ్డి —అలాగే అందుచేత సెలెక్టు కమిటీ రిపోర్టులో సూచించిన రీతిగా పన్నులు పెంచకపోతె మన ప్రణాళికా కార్యక్రమము ముందుకు నడువదు పన్ను భారంలేనిదే ప్రభుత్వము నడవదు. పన్నులు ఎక్కువ అయినాయి. ఎక్కువ అయినాయి అని అనడం తప్పితే, నిజంగా పన్ను అంత ఏమి ఎక్కువ కాలేదు. పూర్వ పరిస్థితులలో ఇప్పటి పరిస్థితులను పోల్చి చూసుకున్నప్పుడు, ప్రస్తుతం ప్రతి గ్రామములో ప్రజలకు ఎన్నో సౌకర్యాలు కల్పించ బడ్డాయి. నిన్న ఒక గౌరవ సభ్యులు 'మేత కొద్ది పాలు వస్తాయి' అన్నారు. నిజమే, మేత లేకుండా పాలు ఎలా వస్తాయి? అలాగే పన్నులు లేకుండా ప్రజలకు సౌకర్యాలు ఎలా సమకూర్చబడుతాయి. కొంతమంది గౌరవ సభ్యులు 10 రూపాయల లోపు పన్నును మినహాయించాలని చెప్పారు. ఈనాడు Commercial Tax విషయం వచ్చినప్పుడే పల్లెల్లో పట్వారీలు, 15 ఎకరాలకు మిరపచెట్లు వెడితే రెండు ఎకరాలు అని వ్రాస్తున్నారు—15 ఎకరాలి

కంటే ఎక్కువ ఉన్న భూమిమీదనే పన్ను వేయాలంటే, తెల్లవారేసరికి అందరి భూములుకూడా 15 ఎకరాలకంటే తక్కువ అయిపోతాయి. అప్పుడు ఈ పన్ను ఎవరిమీద వేయాలి? ఒక కుటుంబములోని అందరు సభ్యులు ఉన్న భూమినంత పంచుకొని, ఇతరులకు మిగులకుండా చేశారనేది Ceiling Bill అనుభవము ద్వారా తేలిందన్నారు—అందుకని అట్లా చేయడం మంచిదికాదు. బీద బిక్కు అనే ప్రాతిపదికపై పన్ను వేయబడుటలేదు. భూమిపైననే పన్ను వేస్తున్నారు—ఏ రాజు పరిపాలనలో ఉన్నప్పటికికూడా భూమిమీద పన్ను ఉన్నదనే సంగతి అందరికి తెలుసు. పంటపైన పన్ను వేయాలికాని గుంటపైన వేయకూడదని మరికొందరు అన్నారు. మరి ఆ పంటల లెక్కలు తీయడానికి ఉద్యోగులు కావాలి. మరి ఇప్పుడున్న ఉద్యోగులే సరిగా లెక్కలు తీయడం లేదని గౌరవసభ్యులు చెప్పుతున్నారు. అందుకని భూమిమీదనే పన్నువేస్తే బాగుంటుంది. అప్పుడు బీదరైతు, పెద్దరైతు అనే భేదం వుండదు. కొంత మంది వ్యాపారం చేసుకొనే వరకు కొన్ని భూములున్నాయి. ఒక వకీలుకు రెండు ఎకరాల భూమి వుంది బాగా practice జరుగుతుంది. మరి ఆయనకు శిస్తు వద్దంటే సాధ్యమా? ప్రజలనుండి అయితే డబ్బు ఖర్చు అవుతుంది. కాని ఖజానాలో మాత్రం చేరడం లేదు. ప్రణాళికలు సక్రమంగా నిర్వహించబడుటకు సరైన కట్టుదిట్టములు చేయాలనే దృష్టితో ప్రభుత్వము తమ అనుభవాన్ని బట్టి ఈ బిల్లు తయారు చేసింది. ఈ పన్ను ఏమంత భారంగాలేదు. నా నియోజక వర్గములోని రైతులు పన్నులు సరైన పద్ధతిలోనే వేశారని అన్నారు. ఇంక ఇప్పుడు వేసేదానికంటే మూడింతలు ఎక్కువ వేసినట్లయితే, పెద్ద పెద్దవారు భూములు సాగుచేసుకోలేక, పన్నులు కట్టుకోలేక, వాటిని విడిచిపెడితే కష్టపడే వారికే అవి దొరుకుతాయన్నారు ఈ బిల్లు తీసుకొని రావడంవల్ల తెలంగాణాలోని ఆస్మాన్‌తరి అనే భూములకు కొంత మేలు కల్గింది. ఈ పన్ను భారం మోయలేమని రైతులు అనడంలేదు ఈ పన్ను నాలుగు కల్లు ముంతల ఖరీదు కంటే ఏమి ఎక్కువ వుండదని గ్రహించిన విజ్ఞానవంతులైన రైతులు ఉన్నారు. ఇక్కడికి మొన్న వచ్చినవారిలో అనేకమంది మిల్లులలో పనిచేసేవారు, కూలీ చేసుకొని బ్రతికేవారు ఉన్నారు. పన్నులభారం ఎక్కువ అయిందని, వచ్చిన వారిలో, నిజంగా 100కి 75 మందికూడా లేరని మనవిచేస్తున్నాను.

శ్రీ టి రంగారెడ్డి (ఆరుమూరు)—అధ్యక్షా! ఈ బిల్లును బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను Select Committee లో చాలా విషయాలు సవరించబడ్డాయి. ఇంకా కొన్నివిషయాలు ఉన్నాయి. వాటిపైన దీర్ఘంగా ఆలోచించి రైతులకు కొన్ని సౌకర్యాలు కలుగజేస్తే బాగుంటుందని నా అభిప్రాయం నిజాం కాలములో ఈ ప్రాంతములో ఒక ప్రాజెక్టు కట్టాలంటే, అది remunarative గా వుంటుందంటేనే, దానికి sanction దొరికేది లేకపోతే sanction లభించేది కాదు. అందుకని ఎక్కువ ఆయకట్టు చూపించబడేది దానినిబట్టే శిస్తులు వసూలుచేసేది ఉదాహరణకు నిజాంసాగర్ తీసుకోండి. నిజానికి దానిక్రింద ఒక లక్ష 80 వేల ఎకరాలు సేద్యం అయ్యే

దుంచే, రెండు లక్షల 75 వేల ఎకరాల సాగు అవుతుందని ఒక exaggerated figure చూపించారు ఈ ప్రాజెక్టుక్రింద సేద్యం బాగాజరుగుతుందని maximum శిస్తులు వేశారు చిన్నచిన్న గుట్టలనుకూడా wet lands గా classify చేసి విస్తీర్ణం ఎక్కువ చూపించి, అధికలాభం వస్తుందని exaggerated figure చూపి sanction తీసుకున్నారు ఇప్పుడు నిజాంసాగర్ నే గాకుండా దానిక్రింద వున్న చిన్నచిన్న చెరువులను, కుంటలను 'A' classలో పేర్కొన్నారు దీనివల్ల ఏమిచిక్కులున్నాయో చెప్పదలచుకున్నాను మొట్టమొదటినుండి వర్షాకాలములోకూడా నిజాంసాగర్ కాలువలవల్ల దానిక్రిందవున్న Non-perennial చెరువులు నింపబడుట లేవు Perennial Zone వేరు. Non-perennial Zone వేరు. సాధారణంగా వర్షాకాలంలోNon-perennial చెరువులకు నీరు సప్లయిచేయబడదు Nizamsagar క్రింద Second crop కొరకు నీరు సప్లయి చేయబడుతుందనే ఉద్దేశముతో ఈ చిన్న చిన్న చెరువు లన్నింటిని ఈ scheduled లో చేర్చారు వీటి క్రింద పంటలు పండే అవకాశములేదు నిజాంసాగరు ఉన్నంత మాత్రాన నిజామబాదు జిల్లా చాలా సారవంతమైనదని, Delta ప్రాంతాల్లోకంటేకూడా ఇక్కడ ఫలసాయం కొంచెము ఎక్కువగానే ఉంటుందని, అందుకని ఇవి రెండు సమానమని అనుకోవడం కొంతవరకు బొరపాటే ఇది న్యాయంకాదు, ధర్మంకాదు. నిజామబాదు జిల్లాలో average production 800, గుంటూరు జిల్లాలో average production 1800 పైగా వుంటుందని చూపించారు. ఈ తేడా 50%, 60% కంటెకూడా ఎక్కువగా వుంటుంది. ఒక ప్రాంతమునుండి ఇంకొక ప్రాంతానికి ఎకరానికి average yeild లో కూడా 100 రూపాయలనుండి 200 రూపాయల వరకు ఆదాయంలో తేడా వుంటుంది. Zonal system introduce చేయడంవల్ల ఆదిలాబాదునుండి (నిజామాబాదు, కరీంనగరంనుండి అయినప్పటికి) కేరళకు ధాన్యం పంపునప్పుడు, (చిత్తూరునుండి కేరళకు ధాన్యం పంపునప్పుడు), చిత్తూరునుండి ఆదిలాబాదుకువుండే frieght advance చిత్తూరు రైతులకు దొరుకుతుంది. ఈ zonal system వల్ల, సామాన్యంగా ఒక ఎకరాకు వంద రూపాయలైనా ఉంటుంది అయితే ఇటువంటి పరిస్థితులను నునం దృష్టిలో వుంచుకొని ఏ ప్రాంతపు భూములు ఏవిధంగా నిర్ణయించుకోవాలి అనేది దీర్ఘంగా ఆలోచించి మనం సవరించాలని నేను కోరుతున్నాను ఏమైనా చిక్కులు practical గా ఉంటె ఉండవచ్చు వాటిని ఏ విధంగా సవరించాలని మనం ఆలోచించవలసి యుంటుంది రెండవది, నిజాంసాగర్ క్రింద ఉన్న భూములలో విపరీతంగా పెట్టుబడి పెట్టితే దాంట్లో కలుపు మొక్కలు ఎక్కువ వస్తాయి. అది సులభంగా మనం చేయలేము. ఆ sub soil చాలా hard rocky moram ఉన్నటువంటిది అక్కడ preliminary operations చేసేటప్పుడు జంతువులు గాని, మనుష్యులుగాని వారి రెక్కలన్నీ రక్తమయమైపోతాయి. అంత కష్టంగా ఉంటుంది. అటువంటి పరిస్థితులు ఉండే ప్రాంతాలు చాలా ఉన్నాయి. కాని B C soil లో మట్టుకు చాలా అనుకూలంగా operations

అన్నీ జరుగుతాయి. కనుక ఒక జత, 2 జతలు పశువులు సామాన్యంగా రెండు సంవత్సరాల కొకతూరి చస్తూ ఉంటాయి. Cost of Cultivation దినదినానికి అనేక విధాలుగా పెరిగిపోతున్నవి అక్కడ డెల్టా areas లో, కృష్ణా, గోదావరి నుంచి నీళ్ళు పారిస్తారు ఆ భూములలో అలూరియల కుళ్లు వస్తుంది ఆ కుళ్లువల్ల ఆ భూములయొక్క సారం విపరీతంగా పెరిగి పోయి 2, 3 సంవత్సరాలకు 3, 4 అంగుళాలు ఆ కుళ్లంతా చేరిపోయి, అది అమ్ముకుంటె 200, 300 రూపాయలు వచ్చేటటువంటి పరిస్థితులుకూడా ఉన్నాయి. అటువంటి భూమిలో 30 బస్తాల చొప్పున పండుతుంది. అటువంటి భూమి, మరి 8, 10 బస్తాలు పండే భూమి ఈ రెండు సమానము అనుకోవడం మంచిది కాదని నేను అనుకొంటున్నాను అయితే ఈ marginal crops ఏవై తేవున్నాయో వాటి విషయంలో 8, 10 బస్తాలు పండే భూమికి, 20, 30 బస్తాలు పండే భూమికి చాలా తేడా ఉన్నది అసాధారణ seasonal conditions వచ్చిన కూడా 20, 25 బస్తాలు వచ్చినవాళ్లకు, 4, 5 బస్తాలు తక్కువ పండినా వాళ్లకు గిట్టుబాటు ఉంటుంది ఖర్చులుపోను కొద్దో గొప్పో మిగులుతుంది కాని, 6 బస్తాలు, 8 బస్తాలు పండేవాళ్లకు సామాన్యంగా మిగులు అనేది ఉండదు వాళ్లు అప్పులపాలు కావలసియుంటుంది. అటువంటప్పుడు, ఇటువంటి major project నిజాంసాగర్ క్రింద ఉన్న భూములన్నీ 'A' class sources క్రింద వ్రాయడం పొరబాటు. ఎందుకంటె ఒక లక్ష ఎకరాలు అక్కడ సేద్యం చేసే పరిస్థితి లేదు. ఈ విషయం experts అందరూకూడ ఒప్పుకుంటున్నారు ఇటువంటి పరిస్థితులలో, సామాన్యంగా ఈ perenniel zone ను వేరే విడదీసి non-perenniel zone ను వేరే విడదీసి, non-perenniel zone క్రింద ఇటువంటి భూములు చేర్చడం న్యాయంగా ఉంటుంది ఇది ప్రాజెక్టు area క్రింద రాదు. ఆ చెరువులలో వేసంగిన నీళ్లులేక అక్కడ పశువులు, మనుష్యులు త్రాగడానికి నీళ్లు కావాలని, వాటిలో నీళ్లు నింపబడుతున్నాయి. అటువంటివి, వర్షాకాలములో కూడా నీరు నిండక ఉన్నటువంటి పరిస్థితులలో, ఆ భూములన్నికూడా ప్రాజెక్టు క్రింద ఉంటాయి అనుకొంటె చాలా పొరబాటు అని మనవి చేస్తున్నాను. దానివల్ల అక్కడవాళ్లకు discretionery powers ఉంటె, దానితో ప్రజలను బాధించేటటువంటి అవకాశము ఉంటుంది కాబట్టి perenniel zone ను వేరే విడదీసి, non-prenniel zone ను వేరే విడదీసి ఈ non-perenniel zone లో కూడా వర్షాకాలంలో ఏవైతే నింపబడతాయో దానికి ఒక విధంగా చేసి, వర్షాకాలములో నింపబడక వేసంగిలో నింపబడేవి ఒక విధంగా చేస్తే అది న్యాయంగా, ధర్మంగా ఉంటుంది. రెండవది, ఈ నిజాం సాగర్ వంటి పెద్ద ప్రాజెక్టుక్రింద ఆరంభదశలో ఆ కాలవలుకూడా complete చేయలేదు. ఎందుకంటె 2 లక్షలు 80 వేలు ఎకరాలు complete గా develop అవుతుందికదా, కాబట్టి ఇప్పుడే ఎందుకు ఖర్చుపెట్టాలని ఆ పర్వత ప్రాంతాలలో ఆ bottle neck అన్నీ అట్లాగే వదిలిపెట్టేశారు. ఎందుకంటే 1 లక్ష, 2 లక్షలు develop అయ్యేటప్పటికి చూచుకొందాము, అప్పుడు

త్రవ్వుకోవచ్చుఅని వాటిని అసంపూర్తిగా అట్లే వదిలిపెట్టేశారు. ఆపర్వత ప్రాంతాలు త్రవ్వాలంటే లక్షలకొలది డబ్బు కావాలని ఇంత పెద్దఖర్చు ఇప్పుడు పెట్టుకోకూడదని అప్పుడు ఆ ప్రభుత్వము ఆపని ఆపడం మంచిదని ఆపివేసింది. ఇప్పుడు పరిస్థితి ఏవిధంగా అవుతున్నదంటే, నిజాంసాగర్ లో నీళ్లు లేవనికాదు గాని, క్రిందికి నీళ్లు రావడానికి వీలులేకుండా ఉన్నది అక్కడక్కడ rocks ఉండడంవల్ల ఆ canals ను విశాలం చేయలేదు. ప్రభుత్వము అప్పుడు ఆరంభ దశలో ఆవిధంగా దానిని వదలిపెట్టేశారు, ఖర్చులు తగ్గించుకోడానికి. నేటి దశలలో ఏ ప్రాంతమైతే నిజాంసాగర్ క్రింద పారాలని అనుకొంటున్నామో ఆప్రాంతములో పారలేదని, ఆ saturation point వచ్చిందని మనప్రభుత్వంవారు చెప్పుతున్నారు. అటువంటి పరిస్థితులలో, ఆకాలవలను త్రవ్వి, వాటిని repair చేసి, విశాలంచేసి నీరు ఇచ్చినట్లయితే, ఈ మెచ్చుపన్నులు ప్రజలు సంతోషంగా భరిస్తారు కాని నీళ్లు ఇవ్వకుండా, ఈ ప్రాంతము ఇంత పెద్ద ప్రాజెక్టుక్రింద ఉన్నదని ఆ category క్రింద తీసుకోవడం న్యాయంకాదు ఆకాలవలన్నికూడా repair చేసే స్థితిలో ఒకసారి పంట పోయినాకూడా, దానికి సిద్ధంగా ఉన్నాము. ఆయేటి కాలవలన్ని విశాలము చేయించాలి. అందుచేత నేను అనేది, ఇది నిజాంసాగర్ అయినంత మాత్రాన, దానిక్రింద ఉన్న పరిస్థితులన్నీ డెల్టా area లో ఉన్నట్లుగా ఉన్నాయని అనుకోడానికి వీలులేదు. కాబట్టి ఈ ప్రాంతమునుగురించి ప్రభుత్వము ప్రత్యేకంగా ఆలోచించాలి. ఇప్పుడు దీనిక్రింద tail end వరకు నీరు అందడంలేదు వర్షం కురిస్తే నీరు అక్కడికి వస్తుంది, లేకపోతేలేదు. నిజాంసాగర్ క్రింద పరిస్థితి ఇట్లా ఉన్నప్పుడు, మిగతా చోట్ల పరిస్థితి ఎట్లా ఉంటుందో నేను చెప్పనవసరంలేదు.

(శ్రీ ఎస్. శాగయ్య (అమ్మనబ్రోలు):—అధ్యక్షా, మన భావి సంతతుల అభివృద్ధి కొరకు ఈ ప్రణాళికలు వేస్తున్నాము, వాటి అవసరం ఉన్నది. భారతదేశ వ్యాప్తంగా గాని, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా గాని చూచినప్పుడు, అనేక లోట్లు ఉన్నాయి. విద్యాభివృద్ధి లేదు, వ్యవసాయాభివృద్ధి లేదు, రుణ సౌకర్యాలు లేవు, వీటన్నిటి కొరకు మనము తప్పనిసరిగా ఈ పన్నులు వేయాలి పన్నులు లేనిదే, డబ్బులేనిదే ఏమీ చేయలేని పరిస్థితిలో ఎవరిని కూడా సంతృప్తి పరచలేము. రెండవది డిమాండు, అవసరాలు పెరుగుతున్నాయి. కనుక ఈ వేళ పన్నులు వేసి, డబ్బు సేకరించి ప్రజలకొరకు ఖర్చు పెట్టి, తద్వారా ప్రజల శక్తి స్థోమతను, ఆర్థిక వనరులను పెంచి మనం ఒక సుస్థిరమైన రాజ్యాన్ని, శాంతిని నెలకొల్పాలని మనం చెప్పుతున్నాము. ప్రణాళికలు అమలు జరుపుటకు పన్నులు రూపేణ డబ్బు వసూలుచేసి అందులో ఎక్కువ భాగము రైతాంగానికి ఖర్చు పెట్టాలని మనము చెప్పుతున్నాము. ఇది వాస్తవమా? ఎంత వరకు వారికి మనము ఖర్చు పెడుతున్నాము. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఉండే రైతాంగానికి తక్కువ వ్యవసాయం చేస్తూ తక్కువ భూముల కలిగిన రైతాంగానికి సౌకర్యాలు ఎంత వరకు ఇస్తున్నాము, వారు ఎంత వరకు ఈ ప్రణాళికల ద్వారా లాభ పడుతున్నారు అనేది మనము పరిశీలించాలి.

తరువాత ఈ వేళ రైతాంగం మీద పన్నులు వేయకపోతే, ప్రజలలో అధిక సంఖ్యాకులుగా ఉండేటటువంటి ఈ రైతులకు మేలు చేసేదానికి వారికి సౌకర్యాలు కలుగజేసే దానికి ఎట్లా డబ్బు సేకరించి ఎట్లా ఖర్చు పెట్టవలసియుంటుం దనేది కూడా ఉన్నది కాని రైతుల మీద అచ్చంగా ఈ పన్నుల భారమేనా పడుతున్నది ఈవేళ రైతు మోస్తున్నది ఈ మాత్రమేనా అనేది కూడా పరిశీలించాలి ఇవన్ని పరిశీలించినప్పుడు వాస్తవమైన విషయాలు ఏమిటి? ఈవేళ నూటికి 60 మంది, 70 మందిగా ఉన్న రైతాంగం యొక్క పరిస్థితి ఏమిటి, అందులో చాలి చాలని భూములు కలిగి సేద్యం చేస్తున్న రైతాంగం పరిస్థితి ఏమిటి? నిజంగా వారికి మిగులుతూ ఉంటే, వారి పరిస్థితి బాగు పడుతూ ఉంటే వారి దగ్గర నుంచి తీసుకొనడంలో ఎవరికి ఏ మాత్రం అభ్యంతరం లేదు. దానిని బలపరచడానికి, స్వపక్ష, పరపక్ష భేధాలు లేకుండా అందరుకూడా సిద్ధంగా ఉన్నామని నేను మొట్టమొదట్లో మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ వేళ వ్యాపార పంటలలో, పొగాకు తీసుకొందాము పొగాకు పరిస్థితి ఏమిటి? దాన్ని గురించి మార్చి సెషనులో కూడా నేను చెప్పాను. మొట్ట మొదట 1, 2 వారాలలో, ఒక రకంగా ధరలు ఉంటాయి ఆ తరువాత ధరలు పెరిగిపోతూ ఉంటాయి. ధరలకు స్థిరత్వం లేదని చెప్పు తున్నాను. అటువంటి పరిస్థితులలో రైతాంగం కష్టపడి పండించి సంపాదించుకొన్న కొద్ది పంట విలువ కూడా ఈ విధంగా జల్లిలో నిళ్లులాగా హరించి పోతున్నది, అనేది మనము గుర్తించాలి. రెండవది ఈ వేళ సాగు జాస్తి అయి, ముదురు పంటలు తగ్గిపోతున్నాయి వర్షం సరిగా లేక, గుంటూరు జిల్లాలో ఓంగోలు వంటిమెట్ట తాలూకాలలో వర్షాధారం కూడా సరిగా ఉండదు. కాబట్టి ముదురు పంటలు పోతున్నందువలన, పైరు పంటల మీదనే రైతులు ఎక్కువగా ఆధార పడుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో రైతులు తమ బిడ్డలను చదివించు కోవాలి, మళ్లీ సేద్యం ఖర్చులు భరించాలి, తమ కుటుంభ ఖర్చులుకూడా భరించ వలసి యున్నది ఈ పరిస్థితులలో, రైతాంగానికి co operative basis మీద చాలా తక్కువగా రుణసౌకర్యాలు కలుగ జేస్తున్నారు. ఆ స్వల్ప సహాయం కూడా మధ్య తరగతి రైతులకు అందడం లేదు. ఈ వేళ గ్రామాలలో సొసైటీలు ఉన్నాయి. అవి ఒక group చేతులలో ఉండడం వల్ల, ఆ group లో ఉన్న వారి కొంత మందికే ఈ రుణ సౌకర్యాలు అందు తున్నాయి. ఇవాళ విపరీతమైన వడ్డీరేట్లు గ్రామాలలో ఉన్నవి. రెండు రూపాయల నుంచి పది రూపాయల వరకు వడ్డీరేట్లు ఉన్నవంటే ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు నాగులపురపాడు, లింగంగుంట నుంచి డబ్బు తెచ్చుకొని చెల్లిస్తూ ఉంటాము. రెండు మూడు మాసాలకే వడ్డిఅంతా recover చేస్తూంటారు. ఈ వడ్డి రేటు సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో కాదు మూడు నాలుగు మాసాలలో మార్చినాటికి అంతా చెల్లించకపోతే మళ్లీ రుణసౌకర్యాలు కలుగవు. పంచాయతీలో ప్రణాళికలు, సమితుల ద్వారా కొంత డబ్బు, కేటాయించి గ్రామిణ ప్రాంతాలకు ఖర్చు పెట్టుతున్నాము-అన్నారు. 1958 లో నేను

ప్రాజెక్టు వచ్చినప్పుడు రెండు మూడు రోడ్లు—కరవడిరోడ్డు మొదలైనవి వేశాము. దాదాపు 10 సంవత్సరాలు గడుస్తోంది అవి ఇవాళ ధ్వంసం అయిపోయినవి వాటికి facilities ఉన్నవా? సమితుల ద్వారా ఏమైనా వాటా అందుతోందా అంటే బి డి ఓ గారు చెప్పారు—ఇప్పుడు రెండవ స్టేజిదాటి పోయాము; మొదటి రెండు స్టేజిలలో అవకాశాలున్నవి గనుక ఎన్నిపనులయినా శాంక్షన్ చేశాము, మిగిలిన వాటికి తరువాత funds నుంచి allot చేశాము. ఇవాళ అటువంటి అవకాశాలు లేవు కాబట్టి పరిమితంగా చేసుకునేట్లు ఆలోచించాలంటున్నారు. ఆరోడ్ల మీద గ్రావెల్, మెటల్ అంతాపోయి గుంట్లు పడినవి. పంచాయితీ భరించి చేసుకోవాలంటే గ్రామంలోని రోడ్లే భరించలేనప్పుడు ఊరి వెలపలరోడ్డు ఏమి బాగుచేస్తుంది? ఎన్నో పత్యక్ష పరోక్షపన్నులు రైతాంగం చెల్లిస్తున్నది అవస్నీ కాకుండ ఇవాళ గరళంలాగా ఈ అధిక శిస్తు వేస్తే ఏ విధంగా మింగి భరించగలరు? రైతులు ప్రభుత్వం, అంతా కలిసి చిలికితే బంగారు పంటలు పండుతున్నాయి ధరలు వస్తున్నాయి, కాదనుట లేదు దానికి తగిన ఖర్చులు కూడ ఉన్నందున, రైతుకు ఏమీ మిగులుట లేదు. ఒంగోలు తాలూకాలో చెరువులు మూడు నాలుగు పర్యాయాలు నిండితేగాని పండవు ఇంతవరకు వర్షము లేక నీరులేదు. నారు పోయలేదు. గత సంవత్సరం నవంబరు ఆఖరుకు నీరు అయిపోయింది డిసెంబరు ఆఖరువరకు నీరు ఉంటేగాని లాభంలేదు. జనవరి 14 నాటికి కోతలు వస్తాయి. ఎప్పుడు నీరువస్తే అప్పుడు గూడ వేసుకొని రెండెకరాలు, మూడెకరాలు చేసుకుంటే గాని నేద్యంసాగదు. అక్కడ నీరు పుష్కలంగా లేనందువల్ల దుక్కిని మురగేయటానికి వీలులేనందువల్ల చదును చేయటానికి వీలులేనందువల్ల ఎప్పటికప్పుడు తిరిగేసి మొక్కగుచ్చి నీరు పెట్టితే కలుపు పెరుగుతోంది కుంటకు 1 మనిషిని పెట్టితేగాని కలుపు తీయటానికి వీలులేదు ఈ విధంగా అక్కడ పరిస్థితి ఉంటే ఇంకా ఏవిధంగా రైతాంగం అధిక శిస్తు భారం మోస్తుందో ఆలోచించాలి. ఇవాళ ప్రణాళికల ద్వారా అమృతం సృష్టిస్తామని చెబుతున్నారు అమృతంకాదు, గరళం రైతులకు మింగిస్తున్నాము అంతా మార్పుచేసి సోషలిస్టు సమాజం స్థాపించదలచుకుంటే ఇవాళ గ్రామాలలో రైతాంగం ఎలాంటి పరిస్థితులలో ఉన్నదీ ఆలోచించాలనీ, ఇప్పుడు ఈ అధిక పన్ను వేయుట ఉపసంహరించాలని ప్రభుత్వానికి తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి మల్లిఖార్జునరావు — అధ్యక్ష మహోదయా, గౌ॥ రెవిన్యూ మంత్రి గారు మొదట శాసనసభలో ప్రవేశపెట్టిన చట్టానికీ, ఈ సెలెక్టు కమిటీ రిపోర్టుకు చాలా వ్యత్యాసం ఉన్నది. ప్రథమంలో ఈ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు సభ్యులు వివిధ అభిప్రాయాలు ఇచ్చారు. ప్రతిపక్షాలనుంచి, కాంగ్రెసునుంచి ఎన్నోవిషయాలు వైన ఎంతో విమర్శ జరిగింది సెలెక్టు కమిటీలో ఈ విషయాలన్నీ కూలంకషంగా చర్చించి ఈ పన్నులకు సంబంధించిన 3 వ క్లాజు, 4 వ క్లాజు చాలవరకు సవరణ చేశారు, చాలవరకు సభ్యుల అభిప్రాయం మన్నించారనేది చెప్పవచ్చును. ముఖ్యంగా సరైన జలాధారం లేని రైతులకు, మెట్టభూములు రైతులకు చాలవరకు

సౌకర్యాలు సెలెక్టు కమిటీ రిపోర్టులో చూపించబడినవి దానికి ప్రభుత్వానికి, సెలెక్టుకమిటీవారికి ధన్యవాదాలు చెప్పాలి అయితే ఎంత సమగ్రంగా విచారించినా ఇంకా ఇవాళ పరిస్థితినిబట్టి చూస్తే కొన్ని లోపాలు ఉన్నవని చెప్పకతప్పదు క్లాజు 3 లో మెట్ట భూములపైన నూటికి నూరుపాళ్లు మార్చి 75% పన్నులు పెంచామన్నారు. కనీసం 50 నయాపైసలు పన్ని వేస్తున్నామని చెప్పారు. Maximum తెలుపలేదు ఇవాళ తెలంగాణా ప్రాంతంగాని, ఆంధ్ర ప్రాంతంగాని మెట్టభూములపైన 16 న. పైసలనుంచి 18¾, 4 రూపాయల వరకు పన్ను ఉన్నది Maximum పెట్టకపోతే 75% ప్రకారం పెంచితే, 4 రూపాయల పన్నుకు బదులు, 7 రూపాయల పన్ను పడుతుంది. ఇది మెట్టభూముల విషయంలో భరించరాని సమస్యగా ఉంటుంది. మన దేశంలో మెట్టభూములు సారవంతమైనవి కాదు. మెట్ట పంటలు జొన్న, రాగి, సజ్జ పంటలు లాభదాయకంగాలేవు. బావులు తీసుకొని వ్యాపార పంటలు పండిస్తే తప్ప మెట్ట భూములపైన రైతు చాల కష్టముగా జీవిస్తున్నాడు. మెట్ట భూములమీద పన్ను విషయంలో పునరాలోచించాలని అభిప్రాయపడుతున్నాను 75% ను 50% చేస్తే బాగుంటుందని సూచన చేస్తున్నాను. Maximum 3 రూపాయల వరకు చేస్తే బాగుంటుంది. లేకపోతే 75% వల్ల రైతుకు లాభం కలగదు.

క్లాజు 4 లో సవరణ తెచ్చారు సబ్-క్లాజు ఒకటి చేర్చి 20 ఎకరాల లోపు నీరు యిచ్చే చెరువుల క్రింద శిస్తు భారం నూటికి నూరుపాళ్లు పడకుండ ఏర్పాటు చేశారు కాని 20 ఎకరాల బదులు 30 ఎకరాలు నిర్ణయిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. పల్లె ప్రాంతాలలో నీటి వనరులు లేని చిన్నచిన్న కుంటలు ఎక్కువగా ఉన్నవి. 30 ఎకరాలవరకు పరిమితి పెట్టుకుంటే ఆ ప్రాంతాల రైతులకు చాల relief గా ఉంటుంది. ఆకాశవాయి, మానావారి భూములు మెట్టగా చేర్చారు దీనివలన అడవి ప్రాంతాలలో కోయలు, లంబాడీల భూములకు అధిక పన్ను పడదు సెలెక్టు కమిటీవారు ఈ ముఖ్యమైన మార్పు తెచ్చినందుకు ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను. ఒకటవ తరగతికి చెందిన భూములపై చాలా పన్నుభారం పడుతుందని చాలా మంది సభ్యులు శాసనసభలోపలా, బయటాకూడ వ్యక్తపరుస్తున్నారు. కొంతవరకు పన్నుభారం పడుతున్నమాట నిజమే. షెడ్యూల్‌లో చేర్చబడిన ఒకటవతరగతికి చెందిన నీటి వనరులలో వాస్తవంగా ఎనిమిది మాసాల వరకు నీరు ఉండటంలేదని చెప్పినారు అందువల్లనే సెలెక్ట్ కమిటీలో ఒక సవరణ చేసినారు. అటువంటిది ఎక్కువైనా ఉంటే దానిని గురించి పునరాలోచించటానికి అవకాశం కల్పిస్తూ ఒక సవరణ చేసినారు. కాబట్టి అది ఇక ఎప్పటికీ ఆలోచించరాని సమస్యగా మాత్రంలేదు. ఎనిమిది మాసాలకన్నా తక్కువగా నీరు ఉన్న నీటి వనరులు షెడ్యూల్‌లో చేర్చబడిఉంటే, వాటి విషయంలో తిరిగి హౌస్ ముందుకు సవరణ తీసుకువచ్చి సరిదిద్దుకోటానికి అవకాశం ఉంటుంది కాబట్టి అదంత ప్రమాదకరమైంది కాదని నేను అభిప్రాయ పడుతున్నాను. మంత్రిగారు ప్రారంభోపన్యాసంలో చెప్పినట్లు పన్నులు వేసినపుడు దేశంలో

కావలసినంత అందోళన ఉంటుంది. అందోళన లేవదీసేవారు ఉంటారు. అనేక రాజకీయ ప్రయోజనాలు ఆశించి, కొందరు యీ అవకాశాన్ని తీసుకొని ప్రజలలో అందోళన లేవదీస్తారు అయితే మనం ఆ ఆందోళనను లెక్కలోకి తీసుకొని మనం చేస్తున్న కార్యక్రమాలు ఆపకూడదు. మనం నిర్వహించ వలసిన ప్రణాళికలు పెరిగినవి. దేశాభివృద్ధి కార్యక్రమాలు హెచ్చుగా అమలు జరుప వలసి ఉన్నది అందుకు మనకు ఆదాయం కావాలి. ఏదో రకంగా డబ్బు సంపాదించాలి-అన్నది సభ్యులందరూ అంగీకరిస్తున్నటువంటి విషయమే. డబ్బు ఎట్లా సంపాదించాలన్నది ఆలోచించ వలసిన విషయము కొందరు ధనవంతులపైన పన్ను ఎక్కువ వేయండి, పేదవారిపైన పన్ను తగ్గించండి అంటున్నారు. ధనవంతులపైన పన్ను వేయటం మంచిదనేది సూత్రప్రాయంగా అందరూ అంగీకరిస్తారు. అయితే ఏ పద్ధతిలో వేయాలి? మన రాష్ట్రంలో ఎంత మంది ధనవంతులు ఉన్నారు? వారిపైన వేస్తే మనం ఎంత డబ్బు సంపాదిస్తాము? మన రాజ్యాంగ నిబంధనలకు లోబడి మనం ఎంతవరకు ధనవంతులనుండి పన్ను రాబట్ట గలుగు తాము అన్న దానిని గురించి నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తే ప్రభుత్వం వాటిని గురించి తప్పకుండా ఆలోచిస్తుంది అంతేగాని ధనవంతులపైన పన్ను వేయండి అని ఊరికే ప్రచారరూపంలో చెప్పినంత మాత్రమున ప్రయోజనంలేదు. పేదవారిపైన మోయలేని పన్ను భారం పడుతున్నదని ఎంతో అందోళనతో మాట్లాడుతున్నారు నాలుగెకరాల మెట్ట, ఒకటి రెండు ఎకరాల మాగాణీ భూమి గలవారు గ్రామాలలో ఎక్కువమంది ఉన్నారు వారు నిజంగా పేదవారే అయితె, యీ బిల్లువల్ల వారిపైన మోయలేని భారం పడుతుందని నేను భావించటంలేదు 16 నయాపైసలున్న పన్ను, 20 నయాపైసలు ఉన్న పన్ను ఎనిమిదణాలు అవుతుంది. ఆపైన పదణాలు, పన్నెండణాలు, రూపాయి ఈ విధంగా పెరుగుతుంది గనుక, దానివల్ల ప్రళయం వచ్చినంత ప్రమాదం ఏమీ జరగదని మనవి చేస్తున్నాను గ్రామాలలో చిన్న కుంటలక్రింద కేవలం మానవ శ్రమతో చేసుకొనే ఆకాశవాయితరి, మానే వారితరి భూములలో, పల్లె కాల్వల క్రింద ఉన్న భూములలో (అవి తరి భూములయినప్పటికీ) మెట్ట పన్నుయే ఉంటుంది. ఇదివరకు ఆకాశవాయి భూములపై మాగాణీ పన్ను ఉండేది. అది నిజంగా రైతులు భరించలేని భారంగా ఉండేది. తర్వాత అది సవరించినారు కాబట్టి ఆ బరువు తీరిపోయింది గ్రామాలలో చాల వరకు కోయలు, లంబాడీలు సాగుచేస్తున్నటువంటి ఆకాశవాయితరి భూములపైన పన్నుల భారం అధికంగా ఉండదని నేను భావిస్తున్నాను అయితే యీ భూమిశిస్తు హెచ్చింపు బిల్లుకు వ్యతిరేకంగా ఇటీవల సభలు ఊరేగింపులు జరుపుతూ అందోళన చేస్తున్నారు. అవి ఏదో కొన్ని పార్టీల ప్రయోజనాల కొరకు చేయబడుతున్నవి వరంగల్ జిల్లాలో అచ్చటచ్చట వందమంది జనం (జనగాంలో మాత్రం వెయ్యిమంది జనం) ఊరేగింపులు జరిపి, ఆయాపార్టీలవారు తమఅభిప్రాయాలు వ్యక్తపరచుకొన్నారు. మనకు స్వరాజ్యం వచ్చి 15 సంవత్సరాలైనప్పటికీ మన గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి జరగకుండా, పాఠశాలలు, రోడ్లు, నీటి వనరులు పెంపు కాకుండా

ఉన్నట్లయితే ప్రజలు విసుగు చెందుతారు. నిజంగా తిరుగుబాటు చేస్తారు. ప్రతిపక్షంవారు ప్రభుత్వం ఇంకా పెచ్చుగా గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరపాలని, ప్రణాళికలను నిర్వహించాలని, పట్టుబట్టి ఆందోళన చేస్తే మాలాంటి వారు అందుకు వారితో సహకరించటానికి ఎలాంటి ఆక్షేపణ ఉండదు. ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని చెబుతూ, ప్రభుత్వం చేస్తున్న ఖర్చులను విమర్శిస్తున్నప్పుడు ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విషయంలోకూడ ప్రతి పక్షం సాపరస్యధోరణితో వ్యవహరిస్తే బాగుంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను ప్రభుత్వం చేసే ఖర్చుల విషయంలో ప్రతి పక్షం ఇంకా ఎక్కువ పట్టుపట్టవలసి ఉంది. నీటి వనరుల కొరకు, గ్రామీణ ప్రజల సౌకర్యాల కొరకు, విద్యకొరకు పేదవారిని ఉద్ధరించటం కొరకు ప్రభుత్వ ఆదాయాన్ని వినియోగిస్తున్నారా? లేక ఉన్నతవర్గాల వారికోసం ఖర్చు పెడుతున్నారా? అన్నది పరిశీలించి విమర్శ చేయాలని కోరుతున్నాను.

శ్రీ సి బాలిరెడ్డి (పులివెందల) —అధ్యక్షా, ఈ భూమి శిస్తు పెంచింపును నేను వ్యతిరేకించటమేగాక, చాలా ఆందోళన కూడ చెందుతున్నాను. మా ప్రాంతంలో రైతాంగం యీ బిల్లు వ్యతిరేకిస్తూ ఏ విధంగా ఆందోళన చెందుతున్నారో అవగాహన చేసుకొందామని నేను ఇక్కడ యీ బిల్లుపై సెలక్ట్ కమిటీ సమావేశాలు జరుగుతున్నప్పుడు మా ప్రాంతం వెళ్లాను. భూమి శిస్తు పెంచింపుకు రైతాంగం చాలా ఆందోళన చెందుతున్నారు ఈ బిల్లు గురించి నన్ను అడిగారు. "సెలక్ట్ కమిటీ వేశారు, అందరూ పరిశీలిస్తున్నారు. కొద్దో గొప్పో మార్పు రావచ్చును" అని చెప్పాను. ఈ బిల్లులో — సెలక్ట్ కమిటీ స్టేజ్‌లో — మార్పులు చేయబడతాయనే విశ్వాసంతో రైతాంగానికి మేము కొన్ని వాగ్దానాలు చేయక తప్పలేదు సెలక్ట్ కమిటీ స్టేజ్‌లోకూడ రైతులపై పడే పన్నుల భారాన్ని ఏ మాత్రం తగ్గించకుండానే విపరీతంగా పన్ను పెంచింపచటం జరిగింది. ఎం. ఎల్ ఏ ల నుండి మంత్రుల వరకు — అధ్యక్షునితో సహా — అందరం రైతు కుటుంబాల నుండి వచ్చినవారమే వాస్తవానికి యీ బిల్లు వల్ల రైతాంగానికి ఏవిధంగా మేలుకలుగుతోందన్నది ఆలోచించాలి మనం శాసన సభలో కూర్చుని ఉపన్యాసాలు చేయటం తప్ప, రైతాంగానికి ఏమాత్రం మేలు చేయటం లేదని చెప్పవలసి ఉంది "లాండ్ పైన పన్ను వేస్తే, ఏమంత ఎక్కువ కాదు, అది రైతులు భరించలేరా?" అని అడుగుతున్నారు. అసలు రైతులు భరించ గలుగుటంటి పన్ను ఏదైనా ఉన్నదా అడుగుతున్నాను. ఒక్క లాండ్ రెవిన్యూయే కాదు ప్రతి టాక్స్ రైతు చెల్లించవలసివస్తున్నది సేల్సుటాక్స్ ఉంది రైతు పలుగుకొంటే సేల్సు టాక్స్‌కడుతున్నాడు. ప్రభుత్వం వేసే పన్నులన్నీ రైతు భరించవలసివస్తున్నది అని నా నమ్మకము. రైతు భూమిని నమ్ముకొని ఉన్నాడు. అటువంటి రైతుపై భూమి శిస్తు పెంచి రైతాంగాన్ని రెచ్చగొట్టి వాళ్లు విప్లవ కారులయ్యేటట్లుగా యీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని నేను భావిస్తున్నాను. రైతులు విప్లవకారులైతే —బ్రాచు పాము తోక తొక్కితే బుస్సుమని లేచినట్లు— విజృంభించి విప్లవంలేవదీస్తారు వారివిప్లవం చల్లారేది ఎవరని అందరికీతెలిసినటువంటి

విషయమే. రైతును బాధిస్తే, రైతు కంటతడిపెడితే యీ రాజ్యాలు ఉండవు "ఎలక్షన్స్ ముందు మేము పన్ను తగ్గిస్తామని చెప్ప లేదు" అన్నారు. పది రూపాయలు తక్కువ శిస్తు చెల్లించే వారిచే పన్ను లేకుండా చేస్తామన్నారు. ఎలక్షన్స్‌కు ముందు యీ ప్రభుత్వం పన్నులు పెంచిస్తామని చెప్పలేదు. నేను మెట్ట ప్రాంతం నుండి వచ్చాను మెట్ట భూములపై నూటికి నూరుపాళ్లు కాదు గాని, నూటికి 75 పాళ్లు శిస్తు పెంచిస్తామని చెప్పారు. మెట్ట భూములపై శిస్తు పెంచటం నాకు ఆశ్చర్యంగా ఉంది. మెట్ట ప్రాంతాల భూములకు ఎలాంటి నీటి ఆధారం లేదు నాకు చాల విచిత్రంగా ఉన్నది. అందులో మెట్ట ప్రాంతాలకు ఎలాటి ఆధారం లేదు. వర్షాలు లేవు. ఎక్కడ నుంచి అయినా కాలువలు వస్తాయా అంటే అదీలేదు. జొన్న అన్నంతిని బ్రతుకుతున్నాము కొంతమంది లెక్కలువేశారు Statistical bureau అనండి, యితర్రా అనండి ఎన్నో లెక్కలు చూపించారు. నేను స్వానుభవ పూర్వకంగా చెపుతున్నాను ఒక ఎకరా మెట్ట భూమి ఈ రోజు 1000 రూపాయలు పెట్టికొంటే 60 రూపాయలు వడ్డీ అవుతున్నది. సేద్యపు ఖర్చు 10 రూపాయలు అవుతున్నది విత్తనపు ఖర్చు 3½ రూపాయి. మణుగు విత్తుతాము. వేరుసెనగకాయ వేస్తే 8½ మణుగు వేరుసెనగ కాయ కొంటే, విత్తనానికి ఎక్కువ దర ఉంటుంది, దాదాపు 28 రూపాయలు అవుతుంది. అవి ఒలిచి వేసేదానికి ఒక రూపాయి అవుతుంది, విత్తనం చల్లేందుకు 3 రూపాయలు కనీసం వేసుకున్నాము. కలుపు తీసేందుకు 10 రూపాయలు వేసుకున్నాము. అది చాల తక్కువ అన్నీ కలిపితే దాదాపు 285 రూపాయలు ఖర్చు అవుతున్నది. ఎవరు ఎన్ని statistics చెప్పినప్పటికీ 25 మణుగులకంటె మా ప్రాంతంలో వేరు సెనగ పండడం లేదనే సంగతి అందరికీ తెలుసు. కరువు రాకముందుకూడ 20, 30 మణుగులు పండుతున్నది. మణుగు 6 రూపాయలవంతున అమ్మినప్పుడు 150 రూపాయలు ఆదాయం వస్తున్నది కొంతమంది చెప్పవచ్చు. ఖర్చులు 285 రూపాయలు అయినపడు ఆదాయం 150 రూపాయలు ఉంటే 130 రూపాయలు నష్టం వస్తున్నది రైతు ఎట్లా భరిస్తున్నాడు? ఈ నష్టంతోనే బ్రతుకుతున్నాడా అని కొంతమంది ప్రశ్నించవచ్చు కుటుంబంలో ఉండే 10 మంది రాత్రింబవళ్లు కష్టంచేసి ఈ నష్టం పూడ్చుకొని కూలీ చేసుకొని బ్రతికే పనిగా ఉన్నది అటువంటప్పుడు పన్నులు ఎక్కిస్తామని, అధికంగా పండిస్తామని ఈమధ్య రిపోర్టులో చెపుతూ ఉన్నారు. పూర్వం 2 మణుగుల శెనగ కాయలు వేస్తే 70 80 మణుగుల శెనగకాయలు అవుతూ ఉండేవని పెద్దలు చెపుతూ ఉంటారు, ఇప్పుడు రానురాను సారమంతా తగ్గిపోయి—నేను చెప్పేది మెట్ట భూముల గురించి మాత్రమే 25 మణుగులకు దిగినాయి అటువంటప్పుడు యింకా ఎక్కువ పన్ను వేసి వారికి ఉండే ఉత్సాహాన్ని తగ్గిస్తే ఏ విధంగా రైతు ఈ పన్నులు చెల్లించుకోగలడో ఊహకే చాల దూరంగా ఉన్నది. రైతు ఎక్కువ పన్నులు కట్టాలంటే—అతని స్థితి యింకా దుర్భరంగా ఉంటుందని నేను విన్నవించుకుంటున్నాను·

*(శ్రీ కె. రంగదాస్ (కొల్లాపూర్) —అధ్యక్షా, భూమిశిస్తు పెంచింపు విషయంలో సెలక్టు కమిటీ చేసిన సిఫారసులను బట్టి కొన్ని విషయాలు సభముందు

ఉంచారు. మొత్తంమీద పన్నులు అధికం చేసేటప్పుడు రైతులేకాదు ఏ వర్గం వారు అయినా కాస్త బాధ పడడం సహజం అందరూ బాధపడినట్లుగానే రైతులుకూడ యిప్పుడు బాధ పడుతున్నారు. చిన్న రైతుకు, పెద్ద రైతుకు పన్నులు చెల్లించడంలో భేదం ఉండవచ్చుగాని భారం మాత్రం కనబడడంలేదు. అయితే ప్రభుత్వం తాను నిర్వహించదలచుకున్న ప్రణాళికను సక్రమంగా నిర్వహించాలంటే డబ్బు అవసరం. అందుకొరకు యితరత్రా యింతకుముందు వేయబడిన పన్నులేగాక భూమిపై కొంత పన్ను విధించాలని తలపెట్టింది ఆ సందర్భంలోపే ఈ ప్రాంతపు రైతులు ఏ విధంగా భరించగలుగుతారు అనే సంగతి తుణ్ణంగా విమర్శించలేదు అని చెప్పేదానికి నేను విచారిస్తున్నాను. మెట్ట విషయంలో 75% పెంచాలి అన్నారు మెట్ట అన్నప్పుడు దాదాపు 8 రూపాయలు ఎకరాకు పన్ను చెల్లిస్తున్న మెట్ట, 2 అణాలు, 4 అణాలు, 8 అణాలు, 10 అణాలు చెల్లిస్తున్న మెట్టకూడ దానిలో చేరుతాయి 2 అణాలు, 4 అణాలు చెల్లిస్తున్న మెట్ట 8 అణాలకు వచ్చి ఆగి మళ్ళీ 75% అంటే 6 అణాలు పెంచబడి 14 అణాలు అవుతుంది. 2 అణాలు చెల్లిస్తున్న భూమికి ఒకే పర్యాయం 14 అణాలు భరించాలంటే చాల ఎక్కువగానే రైతును తోస్తుంది వర్జీనియా పొగాకు, మిర్చిపంటలు, పసుపు పండించే పొలాలు 6 రూపాయలు, 8 రూపాయలు భరిస్తున్నప్పుడు వాటిపైకూడ బహుశః 75% యిప్పుడు పడవచ్చు. వారుకూడ బాధ పడుతున్నారు 1000 రూపాయలు గడించే పెద్దరైతు బాధ పడుతున్నాడు పన్ను చెల్లించలేని దుస్థితిలో ఉన్న పేదరైతుకూడ బాధ పడుతున్నాడు. మొత్తంపైన అందరు రైతులు కోరేది పన్ను పెంచు కాకూడదు అని. ఈ విషయంలో గౌరవసభ్యులుకూడ కొంత ఉదారంతో ఆలోచించాలి ప్రభుత్వానికి చక్కని సలహాలు యివ్వాలి. పన్ను ఏ భూములు అయితే పెంచుగా భరించగలు తాయో ఆ భూములపైన వేస్తూ, పెంచుగా భరించజాల నటువంటి భూములపైన నిర్వీర్యమైన ఆయా ప్రాంతాలపైన తగ్గించేందుకు చక్కని సలహాలు యిస్తారని, ప్రభుత్వం దానిని అంగీకరించవలెనని ప్రార్థిస్తున్నాను. తరి భూముల విషయంలో 1, 2, 3 categoriesఏర్పాటు చేశారు. 3వ category లో 3 నుంచి 12 రూపాయలవరకు పెట్టారు. 20 ఎకరాలు ఆయకట్టు కలిగిన కుంటలకు మాత్రమే ఆ విధంగా విధించారు P W. D. వారి పుణ్యమా అని 100 ఎకరాలు ఆయకట్టు కలిగిన చెరువులకు కూడ 3 పర్యాయములు నీళ్ళు వచ్చినా అలుగులు పారినది ఒక్కసారి మాత్రమే ఒక hobby crop కూడ కానటువంటి దుస్థితిని కలుగచేశారు చెరువులు ఎప్పుడూ తెగకుండా శాశ్వతంగా ఉండేటట్లు అలుగులు మాత్రం తెంచి పారేశారు ఈ స్థితిలో 6 నుంచి 12 రూపాయలవరకు యివ్వగలిగిన కుంటలు 20 ఎకరాలలోపే పెట్టేదానికంటే కనీసం 50 ఎకరాలు ఆయకట్టు కలిగిన కుంటలకు అయినా 6-12 రూపాయలమధ్య పన్ను విధించేటట్లు చేయవలసిందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను Local cess విషయంలో తెలంగాణాకు 4 అణాలు అని, ఆంధ్రకు 6 అణాలు అని పెట్టారు చాల పెంచుభారం యిది, రూపాయికి 4 అణాలు తెలంగాణా

వాళ్లు భరించడం అంటే చాల కష్టం, తెలంగాణాకు 20 నయా పైలు, ఆంధ్రకు 30 న. పైలు ప్రకారం local cess విధిస్తే బాగా ఉంటుందని నా మనవి ఈ బిల్లును గురించి తర్జన భర్జనలు కొన్ని రోజులుగా రాష్ట్రమంతటా జరుగుతున్నాయి వ్యతిరేక పక్షంవారికి ప్రభుత్వంమీద యిది ఒక అవకాశం దొరికింది మొత్తంమీద elections తరువాత యింతటి ఆయుధం ఏ రూపంగా కూడ దొరకకుండా ఉండేది, ఆ ఆయుధాన్ని మన ప్రభుత్వంవారు ఈ రోజు వారికి యిచ్చారు. దానిని ఊతగా తీసుకొని ప్రభుత్వంమీద విరుచుకు పడుతున్నారు. తాలూకాలో, జిల్లాలో processions తీసి ఏదో చేయాలని అనుకుంటున్నారుగాని విశాలాంధ్రలో ప్రకటిస్తున్న విధంగా మాత్రం వేల ప్రజలుగాని, నూర్ల ప్రజలుగాని పోవడం లేదు తాలూకా కేంద్రాలలో నలుగురు, అయిదుగురు పోతారు. తాసిల్దారుకు మహజర్లు యిస్తారు. 200, 300 మంది వచ్చారనుకుంటాను. మొత్తంమీద ఈ గొడవ అసెంబ్లీలో ఉన్న మనకు ఎంత అయితే పట్టిందో, రైతులకు, ప్రజలకు అంత పట్టినట్లుగా తోచదు. ఇంకా challenges చేస్తూ కొందరు గౌరవ సభ్యులు విసురుతున్నారు గ్రామాలకు వెళ్ళటమే కష్టం, గ్రామాలనుంచి తిరిగి రావడమే కష్టం, భగవంతుడుకూడ కాపాడలేడు అని అంటూ ఉంటారు బహుశః అవి గౌరవ సభ్యులు వాడవలసిన పదములు కావేమో. తామే ప్రజా ప్రతినిధులు, తామే ప్రజలలోనుంచి ఊడిపడినవారు, మిగతా వాళ్ళు ఎట్లాగో వచ్చిన వాళ్ళు అనుకోవడం పొరపాటు. మీరు కూడా తోడి సభ్యులను ద్వేషిస్తూ మాట్లాడడం వలన, సమస్యా పరిష్కారం అవుతుందని నేను అనుకొనడంలేదు. భగవంతుడు రక్షించినా రక్షించక పోయినా తనంతట తనను రక్షించుకోగలవాడు తన ప్రక్క సభ్యుడు అనే విషయం గుర్తించవలసిందిగా కోరుతున్నాను ప్రభుత్వంవారు నూటికి నూరు పాళ్లు అన్నారు కొన్నిచోట్ల యిది 300, 400 పాళ్లకు కూడా వెడుతుందని సభ్యులు కొందరు చెప్పారు. Maximum and minimum ఏర్పాటు చేశారు కాబట్టి ఆ పెచ్చు తగ్గులు వస్తాయనుకుంటాను. ఏ ఏ ప్రాంతాలలో దీనిని భరించగలరో, ఏ ఏ ప్రాంతాలలో భరించలేరో ప్రభుత్వానికి సూచిస్తే, ఆయా ప్రాంతాలను రక్షించడానికి ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నిస్తుంచని ఆశిస్తూ, యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ విరల్ రెడ్డి (నరసపూర్):—అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ అడిషనల్ అసెస్‌మెంట్ బిల్లుపై యింతవరకు చర్చ జరిగింది దీనిలో ప్రతిపక్ష సభ్యులు ఎన్నో నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు, ఆతరువాత, సెలెక్టు కమిటీకి పంపారు సెలెక్టు కమిటీలో సుందరయ్యగారు చేసిన నిర్మాణాత్మకమైన సూచనలన్నీ త్రోసిపుచ్చారు. ఇప్పుడు మనం సెలెక్ట కమిటీ రిపోర్టుపై చర్చిస్తున్నాం. సెలెక్టు కమిటీ కొంతవరకు తగ్గించినది అయితే దీనివలన రైతులపై ఏమైనా భారం తగ్గుతుందా, అని యోచిస్తేమాత్రం ఏమాత్రం తగ్గదని మనవిజేస్తున్నాను. నిన్న కొంతమంది మిత్రులు 'పన్నువద్దు

అని ప్రదర్శనలు చేస్తున్నారు' అని విమర్శించారు పోసీ 'పన్ను కావాలి, మాపై యిది విధించండి' అని ఒక ప్రదర్శన వారు తీసుకువస్తే బాగుంటుందని సూచిస్తున్నాను దీనిపై ప్రజాభిప్రాయం తెలుసుకుంటే బాగుండేది సోషలిస్టు తరహా సమాజాన్ని నిర్మించేదిగా యీ విధానంలేదు. ధనికులు, భూస్వాముల ఆస్థులపై ఏమీ పన్ను వేయడంలేదు. సోషలిస్టు తరహా సమాజ స్థాపనకు వ్యతిరేకంగా యిది వెడుతున్నది

సెలెక్టు కమిటీలో దీనిని 75 % కు పెంచారు అట్లాగే షెడ్యూలులోని 4వ సెక్షనులో మొదటి కాటగిరీలో 20 నుండి 26 కు పెట్టారు ఇది ఒక పంట పండితే, రెండు పంటలు పండితే 30 నుండి 39 రూపాయలవరకు అన్నారు. ఇందులో మాత్రం పూర్వానికి యిప్పటికి రెండు రూపాయలు తగ్గించారు రెండవ క్లాజులో మొదటి పంటకు 9 రూపాయలనుండి 15 రూపాయలవరకు పెట్టారు రెండవ పంటకు రు 13 50 నయాపైసలనుండి రు 22.50 నయాపైసల వరకు పెట్టారు. మూడవ క్లాజులో 20 ఎకరాలకంటే తక్కువగా వుంటే మొదటి పంటకు 6 నుండి 12 రూపాయలవరకు రెండవ పంటకు 9 నుండి 12 రూపాయలవరకు పెట్టారు. ఇది సెలెక్టు కమిటీయొక్క రిపోర్టు. దీనివలన వచ్చే తేడాలను మనవిచేస్తాను మెదక్ జిల్లాలోని రామనపల్లి మూడవ షెడ్యూలులోని మొదటి కాటగిరీలో ఏర్పాటు చేశారు. పూర్వం మొదటి పంటకు 12 నుండి 14 రూపాయలు, రెండవ పంటకు 16 నుండి 21 వరకు వుంది. ఇప్పుడు 20 నుండి 26 రూపాయలవరకు, 30 నుండి 39 రూపాయలవరకు యీ బిల్లువలన అవుతుంది. ఇంకొక విషయం ప్రత్యేకంగా రెవిన్యూమంత్రిగారి దృష్టికి తీసుకురావాలి మునిసిపాలిటీ వేరేపన్ను వేస్తున్నది ఒక ఎకరానికి అదనంగా 40 రూపాయలవరకు పడుతున్నది. అంటే, ఆ ప్రాంతంలో, రైతు 60 నుండి 66 రూపాయలవరకు యివ్వవలసివస్తుందన్నమాట అది మొదటిపంటకు. రెండవపంటకు 70 నుండి 79 రూపాయలవరకు యివ్వవలసి వస్తుందన్నమాట అదేవిధంగా మహబూబ్‌నగర్, రామనపల్లి ప్రాంతాలగూర్చి యోచించండి అక్కడ ప్రాజెక్టులక్రింద వచ్చే మట్టిపల్ల అనేలు పంట ఏమీ పండదు. దీనిని దృష్టిలోకి తీసికొనవలసివుంది. రెవిన్యూమంత్రిగారు చెప్పినట్లుగా యిప్పుడేమీ పన్ను తగ్గడంలేదు మెదకు జిల్లా నర్సాపూర్ తాలూకాలో చాలా జాగీరు గ్రామాలున్నాయి అది వారికి తెలిసిన విషయమే అక్కడ యిదివరకే విపరీతంగా పన్నులు వేస్తూ వచ్చారు. పూర్వం చెరువులక్రింద కమ్మిలో కమ్మి రు. 6-50 పైసలు వుండేది ఎక్కువలో ఎక్కువ రు. 12.50 పైసలవరకు వుండేది. ఇది మొదటి పంటకు రెండవ పంటకు రు. 9.42 పైసల నుండి రు. 27.86 పైసలకు వుండేది. ఈ బిల్లువలన మొదటిపంటలో ఏమీ లాభపడరు. రెండవ పంటలో మాత్రం కాస్త తగ్గుతుంది. సారవంతమైన భూములు జాగీరు పాయిగాలుగా వున్నప్పుడు విపరీతంగా దారాలు వేశారు. ఎకరానికి 30-35 రూపాయల వరకు వేశారు. ఇప్పుడు కమ్మి అయితే 2, 3 రూపాయలు అవుతుందేమో సారవంతమైన భూములు, చెరువుల

క్రింది భూములు ఎక్కువగా ధనికులకే వుంటాయి మా కుటుంబానికి సంబంధించి మాకు దో ఫసలీకి 26 రూపాయలు అవుతుంది రేపు 2శ రూపాయలు చేస్తే 2, 3 రూపాయలు తగ్గితే తగ్గవచ్చు ఈ విధంగా పెద్ద పెద్ద ఫామిలీలుగలవారికే తగ్గుతుంది. బీదరైతులకు, మధ్యతరగతి రైతులకు తగ్గడంలేదు. దీనిని గురించి మంత్రిగారు చాల జాగ్రత్తగా ఆలోచించాలి.

20 ఎకరాలకంటే ఎక్కువ వున్నా, కమ్మీ వున్నా పాయిగా జమీను లున్నప్పుడు ఎక్కువలో ఎక్కువ రు 6-40 లు వేశారు ఎక్కువలో ఎక్కువ రు. 9-42 లు, కమ్మీలో కమ్మీ రు 6-42లు వుంది ఇప్పుడు యీ బిల్లువల్ల 2, 3 లేక 4 రూపాయలు కూడ పెరిగతే పెరగవచ్చు. ప్రతిపక్షంనుంచి సుందరయ్యగారు చాల నిర్మాణాత్మకమైన సూచనలు కూడ చేశారు. ప్రభుత్వం వారు. వాటిని త్రోసేశారు రైతులపైన 2-3 రూపాయల భారమే పడుతుంది అంటున్నారు. కాని, అట్లాకాదు మానర్సపూర్ దగ్గర పాయిగా గ్రామాలు, జాగీరు గ్రామాలు వున్నాయి అక్కడ శిస్తుభారం విపరీతంగా వున్నది. ఇప్పుడు యింకా పెంచుతున్నారు 20 రూపాయలు కట్టేవారు 30 రూపాయలు కట్ట వలసిన పరిస్థితి వస్తుంది.

శ్రీ ఎం రామగోపాలరెడ్డి (మైడారం) — అధ్యక్షా, నేను పది పాయింట్స్‌పై పది నిమిషాలు మాత్రమే మాట్లాడతాను ఇప్పుడు రూపొందించిన బిల్లు అన్నిటికంటె చిన్నబిల్లు ఇందులో 12 క్లాజులు మాత్రమే వున్నాయి. అందులో శిస్తు వసూలుకు సంబంధించినవి మూడు క్లాజులు వున్నాయి. 5 కోట్లు లేక 10 కోట్ల రూపాయల ఆదాయం పొందాలని ప్రభుత్వం నిశ్చయించుకున్నది. ఇది చాల చిన్నబిల్లు అయినా, చాల ప్రమాదకరమైన బిల్లు. విపులంగా తయారు చేయాలంటే కొంత సమయం కావాలి. ప్రభుత్వం తొందరగా యిట్లా తెస్తోంది. నేను అసలు చట్టం లేకుండానే వసూలుచేసేయమంటాను. ఇంగ్లాండులో అన్‌రిజెన్ కాన్‌స్టిట్యూషన్ వున్నది చానిననుసరించే వారి పరిపాలన సాగుతున్నది. ఆ విధంగా మనంకూడ చట్టాలు లేకుండా పన్నులు వసూలుచేసినా ఫరవాలేదని మనవిచేస్తున్నాను. ఈ బిల్లు తెచ్చినందువల్ల, కాంగ్రెసువారి చిత్తశుద్ధిని శంకించడం జరుగుతోంది బ్రిటిషువారితో 90 సంవత్సరాలు పోరాటం చేసింది కాంగ్రెసు. తరువాత సంస్థానాధీశులను ఖతం చేశారు తరువాత జాగీర్దార్లను ఊడగొట్టారు. జమీందారీలను పోగొట్టారు తరువాత, భూములమీద సీలింగ్సు తెచ్చారు. ఇన్‌కం టాక్స్, సేల్స్‌టాక్స్, సూపర్ టాక్స్, ఎక్సైండిచర్ టాక్స్, డెత్ డ్యూటీ - ఇటువంటివన్నీ పెట్టారు ఈ విధంగా వేసి, భూమిపై పన్ను ఎందుకు పెంచుతూ పోతున్నారో విచారించవలసి యున్నది, ఇట్లా పెంచడంలో అసలు వారి ఉద్దేశం ఏమిటి ? 5 కోట్ల రూపాయలు అంటే మన మొత్తం ఆదాయంలో 4 పర్సంటు. నాలుగవశాతం ఆదాయానికి యింత ఆందోళన బయలుదేరింది, దీనికి కారణం ఏమిటి ? బయట అల్లకల్లోలం, ఆందోళన జరుగుతోంది. అల్లకల్లోలం లేదని మంత్రిగారు అనవచ్చు నిన్న వచ్చిన ప్రొసెషన్‌లోని వారంతా కూలీలు అంటున్నారు. కాని వారంతా కూలీలుకాదు, నాకు తెలుసు. ఒక్క నిజామాబాద్

జిల్లా భోదన్ నుంచే 400-500 మంది రైతులు వచ్చారు వారందరినీ కూలీలని అవమానపరచడం భావ్యంకాదు. ఉన్నది వున్నట్లు ఒప్పుకోవాలి. ఇదంతా అయిన తరువాతకూడ, మేము పెంచుతాము అని ప్రభుత్వం అంటే కాదనేవారు ఎవరున్నారు? ఒక కాల్ అటెన్షన్ నోటీసు వస్తుంది ఒకాయన నల్లగా వుందంటే, యింకొకాయన తెల్లగా వుంది అంటారు ఇది పరిపాటి అయిపోయింది మెజారిటీ వుందని వారు పాస్ చేసుకుంటామనవచ్చు దానికి అభ్యంతరం లేదు. కాని, పెద్దెత్తున ప్రజాందోళన వున్నప్పుడు ఏమీ లేదని అనడం మాత్రం ఉచితం కాదు. ఈ విషయంలో మాకు ఒక్కరికే మనసు నొచ్చుతోంది, కాంగ్రెసు వారికి నొచ్చుటలేదు అనడానికి కూడ వీలులేదు. ఉర్దూలో ఒక సామెత వున్నది.

سارے جہاں کا درد ہمارے جگر میں ہے۔

మాకు కష్టంగానే వున్నది, కాంగ్రెసువారిలోని ప్రతి ఒక్కరికి కూడ చాల కష్టంగా వున్నది. అయితే వారికి పార్టీ విప్, సాంప్రదాయం వున్నాయి. డిసిప్లిన్ వున్నది వారు మాట్లాడినప్పుడల్ల ఒకటి విదితమవుతుంది. మాటకు మాట ఎదురు వేయాలని అల్లా మాట్లాడుతున్నారు కాని అంతకంటే ఏమీ లేదు తేనెటీగ పువ్వుల రసం త్రాగి వెంటనే తేనే తెచ్చినట్లు, ఆవులకు మేత వేస్తే వెంటనే పాలిచ్చినట్లు-టాక్సు యిస్తే వెంటనే ప్రజలకు అన్ని సౌకర్యాలు యిచ్చేస్తామంటున్నారు ఇప్పుడు నాగార్జున సాగర్ కట్టుతున్నారు. దానికి ఆరంభంలో 91 కోటిరూపాయలు అని అంచనా ఇప్పుడు రు 146 కోట్లు కావచ్చునట. కట్టిన చెరువు తెగిపోతే మళ్లా కట్టవచ్చు. కొంత డబ్బు వృధా కావచ్చు కాని మొత్తం ఆదాయం తిరిగి వస్తోంది. గత 200 సంవత్సరాల నుంచీ పరాయి ప్రభుత్వం గ్రామాల నుంచి వచ్చిన ఆదాయాన్ని అంతా ఎక్కడ ఖర్చు చేశారు? ఎవరు తిన్నారు? ఇది అంతా పట్టాల అభివృద్ధికి వెచ్చించారు. ఒక కుటుంబంలో నాలుగు మంది వుంటే నలుగురినీ సమానంగా ఆదాయం తెమ్మంటే ఎట్లా? ఒకడు డాక్టరు అవుతాడు. ఇంకొకడు ఇంజనీరవుతాడు. మరొకడు ఏ వకీలో అవుతాడు. అందరిమీద సమానంగా టాక్సు వేస్తామని తక్కువ ఆదాయం వచ్చే వారిమీద కూడ వేసినట్లయితే, అది మోయలేని భారమయి, అతని మెడలు విరుగుతాయి. అయితే, కాంగ్రెసుకు వ్యతిరేక పక్షాలు బలపడాలనే అభిప్రాయం వున్నదా? ప్రతిపక్షాలు బలహీనంగా ఉన్నాయి. బలవత్తరంగా చేయాలి అని కొందరు అప్పుడప్పుడు చెబుతూ వుంటారు ఆ ఉద్దేశంతోటే యివన్నీ చేస్తుంటే అది మంచిదికాదు ఇక్కడ యిప్పుడు ప్రతిపక్షం చాల బలంగా వుంది. ఇంతకంటె ఎక్కువబలం ప్రతిపక్షానికి ఇస్తే కాంగ్రెసుకు ప్రమాదమని చెబుతున్నాను. పన్నులు వేయడంలోని ఉద్దేశం ప్రతిపక్షాలను బలిష్టం చేయాలని కాదు, కో-ఆపరేటివ్ ఫార్మింగ్ చేస్తామని అనవచ్చు పన్నులు ఎక్కువ వున్నందువల్ల రైతులు భూములను వదలుకొని వెళ్ళిపోతారు. పూర్వకాలంలో రైతు శిస్తు మోయలేక భూములు వదలుకున్నారు. జమీందారులు, దేశముఖులు, దేశాయ్‌లు తయారయ్యారు రైతులు భూములు వదలుకొనిపోతే కో-ఆపరేటివ్ ఫార్మింగు చేయవచ్చుననేది వున్నది అదే ఉద్దేశం అయితే

స్పష్టంగా చెప్పాలి సెంటరు నుంచి కొంత ఒత్తడి వున్నది. సెంటరులో రైతులకు వ్యతిరేకమైన పాలసి నడుస్తున్నది సెంటరుతో రైతులకు అనుకూలమైన పాలసీ వుంటే మన దేశంలో అసలు తిండి కొరతే వుండదు. రైతు సానుభూతి పరుడైన పంజాబురావ్ దేశముఖ్‌ను ప్రభుత్వం నుండి తీసేశారు. ఆయన పేరే ఎక్కడా వినపడడంలేదు మన ముఖ్యమంత్రి సెంటరు ఆదేశం ప్రకారం నడిచేవాడు వున్నది వున్నట్లు చెబుతాడు నిన్న పెద్ద వర్షంలో రైతు సముదాయంలోకి వచ్చి యీ మాటే చెప్పారు సెంటరు పన్నులు వేసుకుంటే యింకా కొంచెం హెచ్చుగా డబ్బు యిస్తానంటోంది అందువల్ల పన్నులు వేస్తున్నాను అన్నారు రైతులు ప్రభుత్వానికి చెల్లించేది ఒక్క భూమి శిస్తే కాదు 5 ఏండ్ల లోపల 50 కోట్ల రూపాయల పరోక్ష పన్నులు వేశారు ఇప్పుడు 18 కోట్ల పరోక్ష పన్నులు వేస్తున్నారు. ఇవన్నీ రైతులు భరించేవే. బీదవారు భరించేవే క్రింది వారిని మీదికు తీసుకోపోవాలి గాని, మీదివారికోసం భయపడవలసిన అవసరంలేదు మూడు మోటారు కార్లున్న వారికి ఒక మోటారు కారు వుండే స్థితివస్తే ఫరవాలేదు. కాని బీదవారి స్థితిమాచి, వారిమీద కాస్త దయ దలచాలి. భూసారానికి శిస్తుకు ఏమీ సంబంధంలేదు నీరు వస్తే భూమి పండుతుందా? నా నియోజక వర్గంలో బండ్లవాగు ప్రాజెక్టు వున్నది దాని క్రింద 800 ఎకరాలు వున్నది ఆ నీరంతా తీసుకుపోయి యింకో గ్రామానికిచ్చుకున్నా మాకేమీ భీతిలేదని నేను సవినయంగా మనవి చేస్తున్నాను మహబూబ్‌నగర్‌లో చర్లసాగర్ వున్నది దానివలన పంట రావడంలేదు. చర్లసాగర్ ప్రాజెక్టు క్రింద 880 ఎకరాలున్నాయి ఆ భూమి దామోదరరెడ్డిగారనే వారిది అటువంటి వారే భూమిని వదలుకోడానికి తయారుగా ఉన్నారు. భూసారాన్ని బట్టి శిస్తు వేయాలి కాని, భూసారాన్ని విడిని నీరు యిచ్చినంత మాత్రాన పంట పండుతుందనుకోవడం చాల పొరపాటు. నిజాంసాగర్ ప్రాజెక్టువల్ల 30 సంవత్సరాల తరువాత భూమి పంటకు వచ్చింది. నీరు రాగానే భూమి పంటకు రాదు. మంత్రి గారు భూమిమీద పన్ను వేయదలచుకుంటే ఆ భూమి నుంచి పది పంటలైనా తీసినతరువాతనే వేయాలి కొత్తగా నీరు వచ్చినటువంటి వాటికి అదనపు రేటు వర్తింప చేయకూడదు. నీరు వచ్చినంత మాత్రాన పంటపండుతుందనుకోవడం సరైనదికాదు. ఈ నాడు 100 శాతం పన్నులు పెంచారు లోకంలో వంద శాతం పని ఎవరైనా ఎప్పుడైనా చేశారా? జీతగానికి వంద పర్సంటు జీతం ఎప్పుడైనా పెంచారా? రైతులకు వంద పర్సంటు సౌకర్యాలు ఎప్పుడైనా యిచ్చారా ఒక్కసారి? ఎవరికీ వంది పర్సంట్ ఒక్కసారి చేసిన పాపాన మీరుపోలేదు. గభాలున వంద పర్సంటు పన్ను మాత్రం రైతులమీద వేయడానికి సిద్ధపడుతున్నారు. రైతులు నోరులేనివారా? నోరు లేనివారికికూడ యీ నాడు మంచి నాయకులు దొరుకుతున్నారు. దేశభవిష్యత్తు చీకటిలోపడి పోతోందని మనవి చేస్తున్నాను. ప్రజాభిప్రాయానికి బిల్లును పంపలేదు ఎన్ని ఉపన్యాసాలు ఎన్ని రకాలుగా చెప్పినా ప్రజాభిప్రాయానికి పంపితే ఏమిపోయింది? ఈ సంవత్సరం వర్షాలు

తుందేమో అనిపిస్తోంది, ప్రభుత్వానికి తెలియక చేసారని నమ్ముతున్నాను, నేను నెల్లూరు నుంచి contest చేసి రావడం సంభవించినా ఆత్మకూరు నియోజక వర్గానికి సంబంధించిన వాడ్ని, ఆత్మకూరు సిస్టమ్ అన్నది ఏమిటో నాకు తెలుసు. మూడునాలుగు చెరువుల నీరు నష్టపోకుండా చేయాలని ఆందోళన చేసిన వారిలో నేనూ ఉన్నాను, సిస్టమ్ రాలేదు కాని సిస్టమ్ వచ్చినట్లు ప్రభుత్వరికార్డుల లోనికి వచ్చింది. వచ్చిన ప్రమాదం అదే, బొగ్గేరు అనేది river కాదు. నాలుగైదు మైళ్లనుంచి వచ్చేవాగును అనకట్ట కట్టి క్రిందకు drop పోకుండా వాటిని ఆపి ఆత్మకూరు చెరువును రిజర్వాయరుచేసి వాసిలి tank కు ఇస్తే బాగు పడుతుందేమో అని 20 సంవత్సరాల క్రితం చెప్పకున్నాము. ఆ సిస్టం రాలేదు కాని లెక్కల్లో చేర్చారు. ఆ చెరువుక్రింద ప్రతిసంవత్సరం పంట దెబ్బతింటోంది. నా స్వంత గ్రామమైన వాసిలిని అందులో కలిపారు, నేను స్వార్థంతో మాట్లాడుతున్నానని మీరు అనుకోకుండావుంటే మా చెరువు ఎప్పుడు గట్టారో మాకు తెలియదు అలుగులలో పేరుకుపోయింది మట్టి సంవత్సరానికి ఆరునెలలు అదేపనిగా వర్షం కురిసినా, అదేపనిగా అలుగులు పారినా, మూడు నెలల నీళ్లు మాకు రావు. అది అక్కడ వున్న tank system దానిని ఒకటవతరంక్రింద కలిపారు. రైతులు విసుగెత్తి నాలుగు లక్షలు ప్రోగుచేసుకుని - నేనే దగ్గరవుండి ప్రోగు చేయించాను—40 H P ఇంజన్లు పెన్నమీద పెట్టుకుని, పెన్న నీటిని చెరువులో పెట్టుకుని నాట్లు వేసుకోవలసిన గతి రైతులకుంటే, దానిని షెడ్యూలులో కలిపారంటే ఆశ్చర్యం వేస్తుంది మోపాడు రిజర్వాయరు గురించి చెప్పారు నాకు తెలుసు. నాలుగు సంవత్సరాలకు ఒకసారి పంటలు పండటంలేదు ఆ రిజర్వాయరును ఎత్తు చేయాలని perennial నీటి సప్లయి చేయాలని రైతులు అడుగుతున్నారు. కందుకూరు నియోజకవర్గంలో బొన్నలూరు tank అన్నారు. మిత్రులను అడిగితే బొన్నలూరు tank క్రింద సాగే లేదని చెప్పారు అది షెడ్యూలులో ఎట్లా కలిసినదో అర్థంకాలేదు. ప్రభుత్వం తెలియక చేసివుండాలని అభిప్రాయపడుతూ షెడ్యూలునుంచి మినహాయించాలని కోరుతున్నాను. తరువాత ఎప్పుడయినా పెన్న నది నీటిని add చేయగలిగితే చేస్తే అప్పుడు షెడ్యూలులో కలుపుకొంటే అభ్యంతరం లేదు తరువాత యింకొక ప్రమాదం వున్నది. పెన్ననుంచి గవర్నమెంటు త్రవ్వించిన కాలువ కాదు. పెన్ననుంచి నెల్లూరు జిల్లాలో రైతులు సొంతంగా త్రవ్వుకొని రిపేర్లు చేసుకుని పాడించుకున్న కాలువలు ఉన్నాయి వాటికి ప్రభుత్వం కానీ డబ్బు ఏ సంవత్సరం కూడా ఖర్చుపెట్టదు. అయినాసరే వాటిని అన్నిటినీ చేర్చి విడవలూరు స్కీమ్ అన్నారు. రైతులు వారంతట వారు తోడుకుని సేద్యం చేసుకునేదానిని తీసుకుని ఆ విధముగా అనభం పరమ అన్యాయమైనదని అంటే తొలగించమని కోరుతున్నాను. వాటినికూడాలగించాలని ఆందోళన చేస్తే నీటి తీరువ క్రింద తొలగించారు. గవర్నమెంటు నీటి సప్లయి చేయడంలేదు కాబట్టి రైతులు సొంతంగా ఖర్చు పెట్టి త్రవ్వుకున్న కాలువలకు నీటి తీరువ వేయడమే అన్యాయం అనుకుంటే షెడ్యూలులో కలపడం చాల అన్యాయం, ఆ రకంగా

తొలగించవలసినదని మనవి చేస్తున్నాను తరాలవరకు 14 తరాలు ఉన్నప్పుడు వేస్తున్న రేటు భూమి లక్షణాన్నిబట్టి వేస్తే 14 తరాలు బాధాకరముగా ఉండవు Slump చేసి మొత్తం చేసి బాధించడం బాధాకరమైన సమస్య అని ఆ దృష్టితో ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం taken over estates లో క్రోత్రియం గ్రామాలలో ఇనాం గ్రామాలలో 1928 లో ఎప్పుడో సెటిల్మెంటు చేసిన రేటు 1961 లో సెటిల్మెంటు చేసి పెంచారు. వాటికి వీటికి కలిపి రెండింటి మీద ఒకే రకంగా రేటు వేయడం సరియైనది కాదు 1961–62 లో పెంచిన రేటు 200–300 వంతున పెంచుకొని దానిని మరల basic గా పెంచడం న్యాయం కాదు. పోయిన సంవత్సరమే 200–300 వంతు పెంచిన దానిని మరల నూటికి నూరు పెంచడం న్యాయంగా కనిపించడం లేదు. ఇవన్నీకూడా ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని recent గా పెంచినది కాక 1928 సెటిల్మెంటు రేట్లను basic గా తీసుకొని 100 % వేసినా నష్టంరాదు, ఆ విధముగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. మెట్టరేట్ల విషయం మా జిల్లాలో 20 తరాలు రెండణాల నుంచి మూడు రూపాయలవరకు ఉన్నవి. ఒక అర్ధ రూపాయి తగ్గించా లన్నది సంతోషించ తగిన విషయమని చాల మంది సభ్యులు చెప్పారు అర్ధ రూపాయి minimum అన్నప్పుడు చాల వంతులకు పడుతుంది. ఈ విషయంలోకూడా తరాన్ని బట్టి ఆలోచించినట్లయితే మనం శిస్తు వేస్తున్న రాబడిని తగ్గించకుండానే తరాన్నిబట్టి నానిరకం భూమికి తక్కువగాను మంచి భూమికి పెచ్చు శిస్తు పెట్టుకునే న్యాయ సూత్రాన్ని ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను. నెల్లూరు జిల్లాకు సంబంధించినంతవరకు అక్కడ ఇంతవరకు బహ్మాండమైన ప్రాజెక్టులు చేసిన పాపాన ప్రభుత్వం పోలేదు. నెల్లూరు జిల్లాలో P. W. D tanks అన్ని పెన్న నదిని మినహాయిస్తే వానమీదనే ఆధారపడవలసిన tanks. వానమీద ఆధారపడిన వాటి classification ఏ రకముగా చేస్తారో అర్థం కావడం లేదు. Classification లో జాగ్రత్త పడకపోతే చాల ఉపద్రవం ఉంది. నెల్లూరు జిల్లాకు సంబంధించినంతవరకు 3,40,000 ఎకరాలవరకు మాగాణి క్రింద సాగు ఉన్నది. షెడ్యూలులో కలిపిన దానిని చూస్తే 1½ లక్షల ఎకరాలు షెడ్యూలులో చేరుతాయి. 5 వ తరంనుంచి 14 తరం వరకు లెక్కవేస్తే దాదాపు రెండు లక్షల ఎకరాలుంటాయి. ఈ రెండు లక్షలు షెడ్యూలులో కలుపుకొని మొదటి తరం క్రింద 20 రూపాయలు పెంచితే 300 % రెట్లు 400 % రెట్లు పెరుగుతుంది. ఆ విధముగా కాకుండా 9 రూపాయలు 15 రూపాయలవరకు పెంచితే 100 %, 150 % అవుతుంది, దానిని apply చేసినప్పుడు డిస్క్రిపాన్సీ లేకుండా తరాల వ్యత్యాసం సవరించినట్లయితే ప్రజలకు న్యాయం జరుగుతుంది. భూమియొక్క క్వాలిటీనిబట్టి వేశారుగాని ఇష్టం వచ్చినట్లు గ్రుడ్డిగా వేయలేదు అనే అభిప్రాయం తీసుకొనిరావడానికి వీలవుతుంది. దానిని కూడా ఆలోచించి అవసరమైతే సవరణ అయినా తెచ్చి సవరణలు తేవడానికి ఆలస్యం ఉంటే జనవరినుంచి కలెక్షను అంటున్నారు కనుక నవంబరు సెషనులోనే దానిని పెట్టుకుంటు అటువంటి సవరణలు తెచ్చినచో బాగుంటుంది. రాబడి తగ్గించనక్కరలేదు. పన్నులను

విత్‌డ్రా చేసుకో నక్కరలేదు. సవరించి న్యాయమైన పద్ధతిలో introduce చేయాలని మనవి చేస్తున్నాను

(శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి)—అధ్యక్షా, Land Revenue Additional Assessment Bill కు సంబంధించినంత వరకు అనేక మంది సభ్యులు మాటలాడారు ప్రభుత్వ పక్షంలో ఉన్నా, ఇప్పుడే మాటలాడిన శ్రీ కొండయ్య గారు కూడా అనేక సమస్యలను గురించి చెబుతూ దీనిని నవంబరు సమావేశంలో తీసుకుంటే బాగుంటుందేమో, ఆలోచించ వలసిన అంశాలు చాలా ఉంటాయి కాబట్టి తరువాత సెషనులో ఎందుకు తీసుకో కూడదని చెప్పారు. వారి అభిప్రాయంతో దానిమేరకు పూర్తిగా endorse చేస్తున్నాను. నేను సెలెక్టు కమిటీలో కూర్చున్నప్పుడు మాకు యిచ్చిన information తగినటువంటి పద్ధతిలో రాలేదు. ఏరోజు కారోజు అక్కడ మీటింగులు జరుగుతూ యిచ్చిన information రాత్రి వంటిగంట వరకు చూసినప్పటికీ పొందిక లేకుండా అనేకమయిన తప్పుడు లెక్కలు అనేక సందర్భాలలో కనిపించాయి సరియైన పద్ధతిలో ఆలోచించడానికి అవకాశం లేని పరిస్థితిలో యింత hustle చేయవలసిన అవసరం ఏమిటో మరొకసారి ప్రభుత్వాన్ని ఆలోచించమని దీనిని ఏదో ప్రతిపక్షం చెబుతోంది కాబట్టి ఏమయినా సరే అన్నమాట ప్రకారముగా వెనక్కు వెళ్ళ కూడదని ప్రతిష్టవైపు ఆలోచించే కన్న దీనివల్ల వచ్చే రిఫర్కషన్సు, సాధకబాధకాలు రైతాంగం ఏవిధముగా బాధపడుతుందో సమగ్రంగా ఆలోచించిడం మంచిది. ఒకవైపు గోలపెడుతున్నప్పటికీ చాలమందికి తెలియదు అనుకుంటే ప్రజలు గగ్గోలు, క్షోభ పడితే అది చాల తీవ్రమయిన అశనిపాతంగా తయారవుతుంది. లక్షల మంది సంతకాలు పెట్టి యిచ్చినా ఆలోచించడానికి అవకాశం లేకుండా తొందరగా చేయాలన్న పద్ధతి యిప్పటికయినా విడనాడమని మరొకసారి విజ్ఞప్తిచేస్తున్నాను. ఇంతకుముందు హిందూ చక్రవర్తులు పరిపాలనచేశారు. తరువాత మొగలాయీ పాదుషాలు పరిపాలన చేశారు. అప్పటి పరిస్థితిలో అసిస్మెంటు వసూలు చేశారోలేదో తెలియదు. నేను చరిత్రకారుడనుకాను గాని బ్రిటిషువారు వచ్చిన తరువాత క్రమపద్ధతిలో పెట్టడానికి ప్రయత్నం చేస్తూవచ్చారు వారి దోపిడి ఒకవైపు సాగుతున్నప్పటికీ క్రమపద్ధతి తేవడానికి ప్రయత్నం చేశారు. 1802 సంవత్సరం నుంచి పర్మనెంటు సెటిల్మెంటు మొదటి సారిగా చేశారు. వాటికి కొన్ని తరాలుపెట్టి భూమి ఆదాయమును దృష్టిలో పెట్టుకున్నారు. ఈ నాడు తెస్తున్న బిల్లు ఏ scientific basis మీద ఉందిా భూమిపంట ఎంత, సారం ఎంత తరాలు ఏవి అనే scientific basis ఎగురగొట్టి యీ రోజు తీసుకొని రావడం చాల దారుణం. దీనివల్ల చాల తీవ్రమయిన నష్టంకలుగుతుందని నాకు ఉన్న అనుభవంలో అనేకమయిన విషయాలు చెబుతాను. వాటిని దృష్టిలో పెట్టుకున్నపుడు నేషనల్ ఎమర్జెన్సీ మనదేశంలో ఏమీలేదు. ప్రపంచయుద్ధ ప్రమాదం తక్షణమే ఏమికనిపించదు. ఇంకొక సారి అసెంబ్లీ తప్పక మీటవుతుంది. అలాంటి పరిస్థితిలో నిముషాలమీద జరిపించాలనకుండా మరొకసారి ఆలోచించాలని కోరుతున్నాను. చాలమంది కాంగ్రెసు సభ్యులు మాట్లాడుతూ ఆవేదన పడుతూ

చెప్పారు. కాంగ్రెసు పార్టీ శిక్షణ కోసం ఈ మాట చెబుతున్నా పున్నారు. మేము చెప్పిన అభిప్రాయమే కాకుండా ప్రభుత్వపక్ష సభ్యులు చెప్పిన అభిప్రాయాలను కూడా దృష్టిలో పెట్టుకుని తప్పకుండా దీనిని ఆలోచించవలసిన అవసరముంది ఈ బిల్లును సమర్థిస్తూ మాట్లాడిన కాంగ్రెసు సభ్యులు ఒక మాటచెబుతున్నారు. ప్లానింగుకు ఒనరులు చేకూరాలనే ఒకమాట చెప్పారు ప్రతిపక్షంవారు ఊరికనే చెబుతారు వారికి ప్లానింగు అక్కరలేదు, దేశం బాగుపడడం అక్కరలేదు, స్కూల్సు అవసరంలేదు, రోడ్లు అవసరంలేదు అంటారు ఆ విధముగా ఎందుకు presume చేస్తారో అర్థం కావడంలేదు దానికి ఇతరమార్గాలు అవలంబించాలి. డబ్బు సంపాదించాలి. పేదరైతుల ఆర్థికపరిస్థితి గమనించకుండా రైతుపైన పన్ను వేయడం తప్ప, కొరడాపేసి కొట్టడంతప్ప ఇంకోమార్గంలేదు మా డిక్షనరీలో అంటూ రేమో నాకు అర్థంకావడం లేదు. ఈరోజున యితర మార్గాలున్నాయి, ప్రొహిబిషను తీసిపారేయమంటే prestige అంటున్నారు. నెలరోజుల తరువాత మరల అసెంబ్లీ సమావేశం కూర్చోబెట్టండి, మూడు రోజులు కూర్చోబెట్టి యీ రోజు దుబారా ఎంత తీవ్రంగా ఉందనే దానిగురించి ఆలోచించండి. ప్రభుత్వం యొక్క head-weight machinery ని తగ్గించడానికి విధానం ఆలోచిద్దాం, దానికోసం యితర కార్యక్రమాలు అవలంబించుదాం అనే direction తీసుకోకుండా ఎంతసేపూ రైతుదొరికాడు కదా అని అమాయకుడు కాబట్టి, చేవరు చదవడు కాబట్టి, రేడియోవిన్పడు కాబట్టి, ఆందోళనలేదు కాబట్టి, మా ప్రాంతంలో పెద్ద ఊరేగింపులు జరగడంలేదు కాబట్టి వేస్తాం అనిచెప్పడం చాల ఆశ్చర్యకరంగా ఉంది వారూ ప్రజాస్వామిక వాదులే మేమూ ప్రజాస్వామిక వాదులమే. అందరు తమ తమ నియోజకవర్గాలకు వెళ్లి ప్రజలతో చర్చించి తరువాత సరియైన నిర్ణయం తీసుకొంటే బాగుంటుంది ఏమీ ఆందోళన లేదని అంటున్నపుడు వారు ఎందుకు భయపడాలో అర్థముకాకుండా వుంది. ప్లానుకు వనరులు చేకూర్చుకోవాలంటే అనేక మార్గాలున్నవి. ఇంతకుముందు సుందరయ్యగారు, ఇతర మిత్రులు చెప్పారు మా జిల్లాలో ఇవాళో రేపో ఆర్డర్సు పడబోతాయని నాదృష్టికి వచ్చిన విషయము చెపుతున్నాను. అనకాపల్లిలో గ్రామసేవిక ట్రైనింగు సెంటరును పెట్టారు దాని purpose అయిపోయింది. ఇప్పుడు ఏమి చేయాలనే సమస్యవచ్చినది. దీనికి కొంతడబ్బు కేటాయించుకొన్నారు. సెంట్రల్ గవర్నమెంటు గ్రాంటు కొంత, స్టేటు గవర్నమెంటు గ్రాంటు కొంత వుంది Concerned officer ను అడిగితే రైతుల పిల్లలకు వ్యవసాయము నేర్పించడానికి continue చేస్తాము అని చెప్పారు రైతులను వెళ్లగొట్టి 15 ఎకరాలను acquire చేసి మరొక 50 వేలు ఖర్చు పెట్టి continue చేస్తాము కాని విడిచి పెట్టము అని అన్నారు. రైతులకు నీరు కావాలి. చెరువులు మరమ్మత్తు చేయాలి. అనవసరమయిన కార్యక్రమాల పైన డబ్బు వృధా చేయడము న్యాయము కాదు. మా జిల్లా అనుభవము గురించి క్లుప్తముగా చెపుతాము. ఈ బిల్లు యొక్క effect మా జిల్లాపై ఏ విధముగా వుంటుందనేది ఆలోచిద్దాము. 83 లక్షల ఎకరాల విస్తీర్ణములో ఎక్కువ భాగము జమీందారీ, ఈనాముదారీ

ప్రాంతాలలో వున్నది అక్కడున్న చెరువులకు మరమ్మత్తులులేవు ఆ చెరువుల క్రింద పండేపంట చాల తక్కువ శ్రీరామమూర్తిగారు మాట్లాడుతూ Production పెరిగినది అని లెక్కలు చెప్పారు విజయనగరం, భీమిని పట్నం, శృంగవరపుకోట తాలూకాలకు వెళ్ళి కనుక్కోమనండి. ఏ మైన పంట పెరిగినదని అంటే నాకు అభ్యంతరము లేదు అక్కడ ప్రాజక్టులులేవు మా ప్రాంతమందు సవతి తల్లి ప్రేమ ఎందుకు చూపుతున్నారో తెలియదు. 3 ప్రణాళికలు అయినా ఒక్క ప్రాజక్టు కూడ ఇవ్వని జిల్లా మా జిల్లాయే అనుకొంటాను నదులున్నవి. చెరువులున్నవి. ప్రాజక్టులులేవు. మరమ్మత్తులులేవు. 7 వేల చెరువులుంటే 2 వేల చెరువులకు 15 సంవత్సరాల నుంచి మరమ్మత్తులు లేని పరిస్థితి వుంది. 3 లక్షలో, 4 లక్షలో జిల్లా పరిషత్తులకు ఇస్తాము అని అన్నారు. అదేకాకుండా మరొక 3 లక్షలు ఇవ్వండని recommend చేసాము ఆర్థికశాఖ వారు ఏమి చేస్తారో తెలియదని మంత్రిగారు అన్నారు అసలు మాజిల్లాలో వసూలుచేస్తున్న రెవెన్యూ ఎంతో అక్కడ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంత ఖర్చు పెడుతున్నారు. ఆ figures కనుక ఇస్తే సంతోషిస్తాము ఈ బిల్లు వల్ల 800 o/o వరకు పన్నులు పెరగడానికి అవకాశాలు కల్పిస్తున్నవి 800 o/o అని వట్టికే చెపుతున్నారు. ఆధారము లేదని నమ్మకపోవచ్చు. Inam Assessment Act క్రింద, Minor Inam Abolition Act క్రింద వచ్చిన ఈనాములలో ఎకరానికి రు 2/- రు 3/-లు వుండేది దానికి బదులు 1955లో రైత్వారీ అసెస్ మెంటు వేశారు. భూమి విస్తీర్ణము ఎంత, ఏతరము క్రిందకు వస్తుంది అనేది చూడకుండా settlement operations conduct చేయకుండా ప్రక్కవున్న రైత్వారీ అసెస్ మెంటుయొక్క highest rate: ను విధించారు. మెట్ట రేటు 13 అణాలుంటే ఇప్పుడు రు1-13-0 విధించారు. అంటేసుమారు 2, 3 రెట్లు పెరిగిందన్నమాట విస్తీర్ణము 1 ఎకరము వుంటే 2 ఎకరాలకు వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ప్రవేశ పెట్టిన బిల్లు వల్ల ఇంకొక 4 రెట్లు పెరిగింది అన్నమాట ఇది అన్యాయము Gross injustice rectify చేయాలని అంటే ఇప్పుడు ఏమీ చెప్పడానికి వీలు లేదని అన్నారు. Tanks గురించి చెప్ప వలసి వుంటుంది. 3 సెలల కంటె తక్కువ నీటి పారుదల వున్న చెరువుల లిస్టును సెలక్టు కమిటీలో మాకు supply చేశారు. నిన్న ఒక official amendment వచ్చింది. కలెక్టరు notification పైన appeal లేదని చెప్పారు. Rainfed tanks అనే దానికి definition ఇచ్చారు. నది నుంచి నీరు రాకూడదని అన్నారు. నది అంటే definition ఏమి అని సెలక్టు కమిటీలో అడిగాము వారికి తెలియదని అన్నారు. చోడవరం తాలూకాలోనే 884 చెరువులున్నవి. గడ్డల క్రింద వాగులక్రింద వున్నవి సుమారు 200 పైచిలుకు పోతున్నవి. దీనివల్ల ఈ 200 చెరువులు రు. 9/- ల limit లోకి పోతున్నవి. ఒక చేతితో ఇస్తున్నారు ఇంకొక చేతితో తీసివేస్తున్నారు ఇది న్యాయమా అని అడుగుతున్నాము. పెద్ద షెడ్యూల్ ఇచ్చారు అన్నీ ఒకే విధముగా వున్నవని అనుకొనడము న్యాయము కాదు. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి minor river system అనే అంశము వుంది. కృష్ణా, గోదావరి, పైజామసాగర్ వగైరా వున్నవనుకోండి. వాటితో

పాటు శ్రీ కాకుళం మైనరు రివర్ సిష్టమ్ కూడ చేర్చారు ఇది ఏమిటో తెలియదు. అది ఎ స్టేటు ప్రాంతము సరియైన ఆనకట్టలు లేవు First class sources లో చేర్చడము న్యాయము కాదు. అలాంటివన్నీ తొలగించడం న్యాయమని అనుకొంటూ ఈ అవకాశము ఇచ్చినందుకు ధన్యవాదాలు చెపుతూ విరమిస్తున్నాను

*శ్రీ యస్ జగన్నాధం (నరసన్నపేట) —అధ్యక్షా, చిన్న legal maxim వుంది. Judge has no eyes but has only ears అని చెప్పి వుంది. కాని Government has neither eyes nor ears అని అంటే చాల బాగుంటుందని నేను అనుకొంటున్నాను ఈ బిల్లును మంత్రిగారు మొట్టమొదట సారిగా ప్రవేశ పెడుతూ మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుచేసుకోవాలి కాబట్టి అదనముగా పన్నులు వేసుకోవాలని చెప్పారు. మంచిదే ఆర్థికముగా పరిస్థితి బాగు చేసుకోవాలంటే ఎట్లా? పన్నులు వేస్తేనే కాని ఆర్థిక పరిస్థితి బాగు కాదా అని అడుగుతున్నాను. 4 సంవత్సరాల క్రితము economy drive అని చెప్పి వందల గుమాస్తాలను. బంట్రోతులను తీసి వేశారు. ఆ సంవత్సరము లోనే కొన్ని లక్షలు ఖర్చు అయ్యే upper council ను సృష్టించారు. ఒక ప్రక్క national economy ని అభివృద్ధి చేయాలనిచెప్పి ఈవిధంగా చేయటం కాకులనుకొట్టి గ్రద్దలకు వేయటం అవుతుందేమో నాకు అర్థం కాకుండా వుంది కొన్ని వేలరూపాయలుతినే బంట్రోతులు, గుమస్తాలు పోతే కొన్ని లక్షల రూపాయలుతినే రాబందులు తయారవుతున్న పరిస్థితులలో ఆర్థిక పరిస్థితిని ఎలా బాగుచేసుకోవాలో తెలియటంలేదు ఈ సెషన్ అవుతున్న సమయంలో ఎన్నో డిన్నర్ పార్టీలు, టీ పార్టీలు, డాన్స్‌పార్టీలు జరిగాయి అలా ఇష్టం వచ్చినట్లు డబ్బు ఖర్చుపెడుతూ ఆర్థిక పరిస్థితిని బాగుచేసుకోవాలంటే ఇష్టం వచ్చినట్లు పన్ను వేయవలసి వస్తుంది. వున్నడబ్బును సక్రమంగా వినియోగిస్తే రైతులపై అధికభారం పడకుండా వుంటుందికనుక ఆవిధంగా ఎక్స్పెన్డిచర్ను మినిమైజ్ చేసుకొంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మంత్రిగారు సెలక్టు కమిటిలో బిల్లు క్షుణ్ణంగా పరిశీలింపబడిందని, దానిలో అనేక మార్పులు చేయ బడ్డాయని, ఆ మార్పులకు అపోజిషన్‌లో వున్న సుందరయ్యగారు, ఇతరులు ఆనందించారని, కాని ప్రజలు ఏమనుకొంటారో అని వారు ఆనందాన్ని బైట పెట్టలేక ఈ విధంగా ఎసంబ్లిలో మాట్లాడు తున్నారని సెలవిచ్చారు. అది ఎంతవరకూ నిజమో కాని కాంగ్రెసు శాసనసభ్యులే గత పదిహేను రోజులుగా పార్టీ సమావేశాలలోనూ, ఇతర రీతి కూడా ప్రభుత్వం ఈ విధంగా పన్నులు వేస్తున్నది. ప్రజలను మేము కల్సుకోగలమా లేదా అనే భయం ప్రకటిస్తున్న వారే ఎసంబ్లిలో ఈ బిల్లును సమర్థిస్తున్నారు. సెలక్టు కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి మంచి రిపోర్టును సమర్పించిందని మంత్రిగారు చెప్పారు. ఎసంబ్లికి సెలెక్టుకమేటికి తేడావుందో నాకు తెలియటంలేదు. 175 మంది కాంగ్రెసు సభ్యులువున్న ఎసంబ్లి వుంటూ సెలక్టు కమిటిలోకూడ పెద్దమెజారటి వుంచుకొన్నప్పుడు రిపోర్టు ఎలావుంటుందో మాకుతెలుసు. సెలక్టుకమిటీలో అధిక సంఖ్యవుంచుకొని అపోజిషన్

వారి సజిషన్‌ను వీక్ డౌన్ చేసి సెలక్టరిపోర్టు చాలాబాగుందని చెప్పటంలో నాకేమి అర్థంకన్పించడంలేదు. ఈతీరు నాకోసామెతను గుర్తుకు తెస్తోంది. చంటి బిడ్డను రెండోభార్యనుండి తీసుకువెళ్ళి ఉంపుడుకత్తె చేతిలోపెడితే ఆబాధ్యత ఎలాఉంటుందో సెలక్టుకమిటీ బాధ్యతకూడ అట్లాగే వుంటుందని చెప్పక తప్పదు. కాంగ్రేసువారు ఇక్కడ చెప్పక పోయినా చాలాచోట్ల దానిని పూర్తిగా బలపర్చ లేకపోతున్నాము, ప్రజలలోనికి పోలేకపోతున్నామని చెబుతున్నారు. ఈ house లో మాత్రం బలపరుస్తూ మాట్లాడుతున్నారు. వీరిధోరణి చూస్తేమొగుడు కొట్టినందుకు ఏడ్వటం లేదు తోడికోడలు నవ్వుటుందేమో, దెప్పుతుందేమో ననీ ఏడ్చినట్లువుంది ప్రజలు ఏమంటారో అని భయపడుతూ ఎసంబ్లీలో మంత్రులు ఏమంటారో అనే ఉద్దేశంతో బలపరుస్తున్నారు కాని వారి మనస్ఫూర్తిగా బలపర్చలేక పోతున్నారని నేను భావిస్తున్నాను. గోదావరి డెల్టాలోనికాంగ్రెస్ శాసనసభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మండలి ప్రెసిడెంటు, సమితి అధ్యక్షుడు నిన్ననే సంజీవ రెడ్డిగారికి ఒక మెమొరాండం సమర్పించినట్లు ఆంధ్రపత్రికలో చదివాను సెలక్టు కమిటి రిపోర్టు వచ్చింది. ఇక ఏమి చర్య తీసుకోలేమని వారుజవాబు ఇచ్చినట్లు ఆపత్రికలోనే చూశాను. అందుకే ఈమాటలు నేను చెప్పవలసి వచ్చింది. 15 సంవత్సరాల క్రితం స్టాటిస్టిక్స్ నేటిస్టాటిస్టిక్స్ తీసి కొని చూస్తే ఎంతవరకు రైతు బాగుపడ్డాడో తెలుస్తుంది. 1947 సంవత్సరానికి ముందు 10 ఎకరాలు గల ఆసామి తన జీవితం సాగిస్తూ, తన పిల్లలను చదివించుకొంటూ ప్రతి సంవత్సరం కొంతమిగుల్చుకొని మరో రెండు ఎకరాలు సంపాదించు కొనే పరిస్థితి కల్గివుండేవాడు ఈ నాడు రైతు ఆ పరిస్థితిలో లేడు. ఏ విధంగా 5—10 ఎకరాలుగల రైతు బాగుపడ్డాడో ప్రభుత్వం వివరిస్తే నేను సంతోషిస్తాను. ఒక ఎకరం భూమికి ఎంతఖర్చుపెట్టాలి, ఎంతరాబడి వస్తుంది. అనేదానికి నేను లెక్క ఒకటి తయారుచేశాను శ్రీకాకుళం జిల్లాలో వున్న భూములకు సంబంధించి కొలతలు మనవిచేస్తాను. ఒక ఎకరం భూమికి ఆకుమడి తయారు చేయటానికి, దుక్కి తయారుచేయటానికి కనీసం 5 కుంచాలు వుండాలి. ఆ plotకు ఎరువులు వేయటానికి 10 కుంచాలధాన్యం అవుతుంది. విత్తనాలు వేయటానికి 20 కుంచాలు కావాలి. ఆకుమళ్ళకు నీరుకట్టటానికి 5 కుంచాలు, మొత్తం ఈపనికి 40 కుంచాల ధాన్యం గావాలి. అయిదుఎకరాలు ఆసామి తన భూమిని దున్నటానికి 4 నాగళ్ళు కావాలి. దానికి 25 కుంచాలు ఖర్చు అవుతుంది. స్వంత లేబర్ అయినా లేక కూలి పెట్టిగాని గట్లు బాగుచేయించటానికి 5 కుంచాలు అవుతుందని ఆకు లేయటానికి 20 కుంచాలు ఊడ్వటానికి 20 కుంచాలు దానికి మొత్తం 70 కుంచాలు అవుతుంది. వీడింగ్‌కు 10 నుండి 20 కుంచాల వరకు అవుతుంది. ఎకరానికి నీరు కట్టటానికి 20 కుంచాలు, కోయటానికి 40 కుంచాలు, నూరి ధాన్యం తయారుచేసి ఇంటికితేవటానికి మొత్తం అంతాకలిపి 332 కుంచాలు ఖర్చుఅవుతుంది. రసాయినిక ఎరువులు వేయకుండా వుంచే ఎకరానికి 10 బస్తాలకంటే ఎక్కువ కావటం చాలా కష్టం. ఈ విధంగా చేస్తే 372 కుంచాల ధాన్యం రాబడి

వుంటుంది. అంటే శ్రీకాకుళం జిల్లాలో ఎకరానికి ఖర్చులుపోనూ 87 కుంచాల ధాన్యం మిగులుతుంది. అది ప్రభుత్వం శిస్తుగా తీసికొంటే ఇక రైతు ఏ విధంగా బ్రతకాలో తెలియటంలేదు. అటువంటి పరిస్థితులలో రైతువున్నప్పుడు అతని పరిస్థితిని బాగుచేయటానికే ఈ పన్నును వేస్తున్నామా అని ఆలోచించాలి. రూ 8 లు, రూ. 9 లు చేసినవాటిపై cent percent అంటూ మినిమమ్ 20, మాగ్జిమమ్ 28 రూపాయిలు, డబుల్ క్రాప్ అయితే 39 రూపాయిలు అని చేస్తే ఎంతపర్శంటు అవుతుందో ఆలోచించాలి. రు. 0-8-0, 1-0-0 పన్ను చెల్లించే రైతు ఈ నాడు 26 రూపాయిలు చెల్లిస్తున్నాడంటే 200 పర్శంటుపైగా అధనపు శిస్తు చెల్లించవలసి వస్తున్నదన్నమాట. షెడ్యూల్‌లో శ్రీకాకుళం జిల్లాలో మూడువేల చెఱువులు ఎసిమిది మాసాలకుపైగా నీటి సప్లయి చేసేవి వున్నాయని తెల్వారు. అచ్చన్నగారు, గోవిందరావుగారు చెప్పినట్లు అలాంటి చెరువు ఒక్కటైనా వున్నదా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇటువంటి cases ఎన్నింటినో కలెక్టర్ దృష్టికి తీసుకురావటంజరిగింది. వాటిని ఫైనలైజ్ చేయకుండా పెండింగ్‌లో వుంచారు. 8 మాసాలకంటే ఎక్కువ water supply చేసే చెఱువులు 8 వేల వరకు వున్నాయని మంత్రిగారు ఏ ఉద్దేశంతో చెప్పారో నాకు అర్థంకావటం లేదు. ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. కాన మాకు సర్వాధికారమున్నది, కాన పన్నులు వేస్తున్నామని చెప్పితే వారు చెప్పవచ్చు. అంత సాహసం, ధైర్యం ఉన్నచో ఈ విషయంమీద franchise పెట్టండి. అందులో మీకు మెజారిటి వచ్చినచో పన్నులు వేయండి. మేమంతా మా వ్యతిరేకతను withdraw చేసుకుంటాము. మెజారిటి రానిచో వారివి withdraw చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

*శ్రీ కె. అప్పారావు (కైకలూర్):— అధ్యక్షా! నేను గతములో రెవెన్యూ పద్దుమీద మాట్లాడినప్పుడు తర్వాత ఈ బిల్లుమీద సెలెక్టు కమిటి రిపోర్టు రాకముందు కొన్ని సూచనలు చేశాను. అప్పుడు మంత్రిగారు సెలెక్టు కమిటిలో అన్ని విషయాలు పరిశీలింపబడతాయని అన్నారు. ఇప్పుడు ఈ సెలెక్టు కమిటి రిపోర్టు చూచినమీదట కొన్ని అభిప్రాయాలు ప్రకటించవలసిఉన్నది. మా కైకలూరు తాలూకాలో కృష్ణాడెల్టాలోని మిగ్గిన ప్రాంతాలకంటె తక్కువ తరం రేట్లు ఉన్నాయి. ఇటీవల నేను కొంతసమాచారం సేకరించాను. రూ. 5-4-0, 5-15-0, 7-2-0, 8-4-0 తరాలు ఏనాటినుండో ఉన్నవి. క్రమేణ అనేక మార్పులువచ్చాయని మంత్రిగారన్నారు. నిజమే. ఎన్ని మార్పులు వచ్చినా అది శివారు ప్రాంతం. భూసారం saline nature. కొల్లేరు ప్రాంతం submersion ఉన్న ప్రాంతం. Submersion ఇంకా తొలగింపబడలేదు. కోటి రూపాయల ఉప్పుచేని స్కీములో కేవలం 4, 5 లక్షలు మాత్రమే ఖర్చు చేయబడింది. ఇంకా 90% పని జరుగవలసి ఉన్నది. భూమి స్వరూపాన్ని బట్టి main canals, submersion వగైరాలు బట్టి అక్కడ తరాలు ఏర్పాటు చేయబడివి. గోదావరి ప్రాంతం తర్వాతనే అక్కడ 1920-25 ప్రాంతంలో re-settlement జరిగింది. తరాల తేడాలను

దృష్టిలో పెట్టుకునే భూసంస్కరణలు అమలుజరుపుకున్నాం. అందువల్లనే భూమి నేవింగ్సు కొన్ని చోట్ల 30, 40, 50 ఎకరాలు ఉండుటకు ఆస్కారం ఏర్పడింది ఈ తరాలను పరిశీలించాలన్నచో కొంతవ్యవధి పడుతుందని మంత్రిగారన్నారు. నేను వెంటనే ఈ బిల్లులోనే వాటన్నింటినీ పరిశీలించి నిర్ణయం చేయాలని కోరుటలేదు. ఇదివరకు 30 % పెంచుకున్నాం, ఇప్పుడు 100 % పెంచుకుంటున్నాం. మొదట నేను ఈ 100 % హెచ్చింపుతో ఒక విధంగా సమస్య తీరిపోతుందని భ్రమపడ్డాను. కాని దురదృష్టవశాత్తు మా ప్రాంతంలో ఆ హెచ్చింపు 300 %, 400 % వరకు పోతున్నది. మాది పల్లపు ప్రాంతం Submersion ఉన్న ప్రాంతం, కొల్లేరు ప్రాంతం; భూమి saline nature కల్గినది, అంతేగాక ప్రభుత్వం రెమిషన్సు ఇచ్చు ప్రాంతంమాది. రైతులకు ఎన్నో బస్తాలు నష్టం వస్తే ప్రభుత్వం ఇచ్చు రెమిషన్ 5, 6 రూ॥లు మాత్రముంటుంది. గతంలో రూ. 5–4–0 ఉన్న తరం గతంలోచేసిన హెచ్చింపు ప్రకారం రూ. 7–2–0 అయినది అలాగే 5–15–0 తరం 8–3–0 అయినది Average చూచిన (5 రూ॥ల ను 9 రూ॥లు) 7–2–0 పౌతుంది. ఈ తరం భూమి దాదాపు 20 వేల ఎకరాలవరకు ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ 7–2–0 తరం ఈ నాడు 20 రూ॥లు minimum లోకి వస్తుంది. 5–4–0, 5–15–0, 7–2–0 తరాల రైతులు ఒక్కసారే రు 20 లు కట్టుట ఎంత కష్టమో యోచించాలి. క్రొత్తగా బారేజి కట్టిన చోట, నీరు కనబడి సాగుకు రానున్నచోట, సెటిల్ అయిన ఆయకట్టుఉన్నచోట ఈ మాత్రం పెరుగుదల ఎందుకు భరించకూడదని ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు చెప్పుతున్నారు. నిజమే బారేజెస్ కట్టించుటకు పూర్వం పదికోట్లు అయ్యేదానికి ఇప్పుడు, 40, 50 కోట్లు పెట్టుబడి పెడుతున్నాం. భూములను సాగులోనికి తెస్తున్నాం ఆ ప్రజలు మెరక శిస్తులు తప్ప మాగాణి శిస్తులు కట్టి ఎరుగరు. ఈ ups and downs చూడలేదు నేడు ఆ పెట్టిన పెట్టుబడులను దృష్టిలో పెట్టుకుని రేట్లు నిర్ణయించుట జరిగింది కాని లోగడ కృష్ణా ఆనకట్టకు పెట్టిన పెట్టుబడి వరుమానం వచ్చేసింది. అలాగే బ్యారేజికి పెట్టిన పెట్టుబడికూడ కొన్ని వేల ఎకరాలపై ఎకరాకు 150/–, 200/– betterment levy వేయుటద్వారా వచ్చింది మా ప్రాంతం శివారు ప్రాంతమైనందున నీరు సకాలంలో అందదు. బెజవాడ, గుడ్లవల్లేరు లాకులవద్ద జూన్‌లో ఊడ్పులు సాగితే మా దగ్గర ఈ రోజుకుకూడ సాగుతున్నవి. మాకు assured water supply ఉందంటున్నారు. కాని ఈ late transplantation వల్ల పది బస్తాలు పండవలసిన చోట 5, 6 బస్తాలకు మించి పండదు. ఐతే ఎకరాకు రెండు పుట్లవరకు పండే గ్రామాలు లేవని నేను అనను. ఏమైనప్పటికి ప్రతి సంవత్సరం మా ప్రాంతంలో కొన్ని వేల ఎకరాలకు రెమిషన్ ఇవ్వవలసి వస్తున్నది. మా ప్రాంతానికి రెండవ crops కు నీరు ఇస్తున్నామంటున్నారు. తుంగభద్రలో surplus water ఉన్నందున, తుంగభద్ర హైలెవల్ ఛానెల్ క్రింద సాగు కానందున, మాది పల్లపు భూమి ఐనందున, first crop పోయి రెమిషన్సు ఇస్తున్నందున, కొన్నివేల రైతులు బాధ పడుతున్నందున కృష్ణా డెల్టాలో

ముఖ్యంగా మా ప్రాంతానికి పెచ్చుగా రెండవ పంటకు నీరు సప్లై చేస్తున్న మాట యథార్థమే ఐతే submersion question, drainage question ఇంకా పరిష్కారం కాలేదు. కొన్ని మురికి కాల్వల మరమ్మతు జరిగినందున ముఖ్య మంత్రిని అభినందించి ఉన్నాను. ఈ silt clearance అన్నది day to day కు సంబంధించిన వర్కు. మేజర్ వర్కును గురించి తలపెట్టలేదు. కర్నూల్‌లో ఉన్నప్పుడు కొన్ని ప్రాజెక్టులు contemplation లో ఉన్నందున పన్నులు పెంచుట తప్పకపోయినా ప్రభుత్వం మేము మా కష్టాల గురించి చెప్పుకోగా 0-4-0 పెంచినా కొన్ని స్టేజ్‌లలో 0-2-0 మాత్రమే పెంచారు అది క్రమేపి 87½ పెరిగింది. మరల ఈనాడు దానిని 200/-, 300/- పెంచుట రైతులను చాలా ఇబ్బందులకు గురి చేస్తుంది కొన్ని వేలమంది రైతులు తమ కష్టగాధలను నన్ను చెప్పవలసిందని కోరారు. మనం కౌల్దారీ చట్టం చేసుకున్నాం అందువల్ల ఒకవంతు భూస్వామికి, 3 వంతులు కౌల్దారుకు పోతున్నది. భూస్వామికి వచ్చు ఆ రెండు, మూడు బస్తాలనుండి ఈ పెరిగిన శిస్తు కట్టుట తలకు మించిన భార మౌతుంది. సన్నకారు రైతులు అవసరం కొద్ది తమ ధాన్యాన్ని ఏ 20/- 21-/ రూ. లకో కళ్ళాలలోనే అమ్ముకోవలసిన పరిస్థితిలో ఉన్నారు. ఏ కొద్ది మందో నిలువ చేసుకుని 27/-, 28/- రూ. లకు అమ్ముకోగలుగుతున్నారు. ఈ పెరిగిన శిస్తుకు మరల సెస్సు కలుస్తుంది. సెస్సు తగ్గిస్తారో లేదో తెలియదు. 5/-, 7/- రూ. లు తరాలకు 20/- లు కట్టాలనే minimum limit తీసివేయాలని సవినయంగా కోరుతున్నాను.

*శ్రీ జె యల్ యన్. చౌదరి (చీరాల)—అధ్యక్షా, 5 కోట్ల రూపాయల పన్ను అదనంగా విధించడానికి మేము వ్యతిరేకులంకాము. కాని ఆ పన్నులు ఎలా వేయాలి, ఎవరిమీద వేయాలి అనేదే ఆలోచించవలసిన విషయం. అనేకమంది ప్రతిపక్షసభ్యులు, చక్కటి సూచనలు చేసినా, మంత్రివర్గం వాటిని వినలేదు. జనవరి నెలనుంచి వసూలుచేసే పన్నులకు, ఇప్పటినుంచి యింత తొందర ఎందుకో తెలియదు. చివరకు చర్చలుకూడ సమగ్రంగా జరుగకుండా, సరియైన time యివ్వకుండా చేయవలసినంత అవసరం ఎందుకువచ్చిందో తెలియదు. పంటలు పాడైపోతే శిస్తు రెమిషన్‌లు యిస్తామని నిన్న సంజీవరెడ్డి గారు తమ ప్రసంగంలో చెప్పారు. చట్టంలో రెమిషన్ గురించి ఉదహరించక, ఆఫీసర్ల దయాదాక్షిణ్యాలపై వదలిపెడితే, ఆ రెమిషన్లు ఎలా ఎవరికి అందుతాయో మనకు తెలుసు.

ముఖ్యంగా మా గుంటూరు ప్రాంతంలో 50, 60 lift irrigation societies ఉన్నాయి. ఇవి బాపట్ల, రేపల్లె తాలూకాలలో ఎక్కువగా వున్నాయి. ప్రభుత్వ సహకారం లేకపోయినా, ఎకరానికి 300 రూపాయలు చొప్పున వారు చందాలు రూపేణా వసూలుచేసి ఈ స్కీముక్రింద ఖర్చుపెట్టుకొంటూ వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకొంటున్నారు. ఇంతేగాక ప్రతిసంవత్సరం 30/- రూపాయల చొప్పున oil ఖర్చుక్రింద ఖర్చుపెడుతున్నారు. వారు స్వంతంగా వేసుకొంటున్నందుకు, ఈబిల్లుప్రకారం అదనంగా 28/- రూపాయలు చెల్లించు

కోవలసి వస్తున్నది ఇదివరలో 30/- రూపాయలు పన్నుక్రింద చెల్లిస్తూ ఉంటే, అదనంగా 26/-తో 56/- రూపాయలు కట్టుకోవలసి వస్తున్నది. ముఖ్యంగా ఈపన్నులు డెల్టా ప్రాంతాలలో అధికంగా పడుతున్నవని వేరుగా చెప్పనవసరం లేదు. ప్రభుత్వ సహకారం లేకపోగా, ఈవిధంగా lift irrigation పై అదనపు భారం మోపడం న్యాయంకాదని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. పూర్వం ఇంగ్లీషు దొరలు మాప్రాంతంలో భూమి తరాలను నిర్ణయించడానికై వచ్చి, మట్టిని నోటిలో వేసుకొని, ఆభూమిలో ఏ calcium nitrate ఉన్నదా అని భ్రమపడి 4 రూపాయల తరంక్రింద పరిహారు మొదలైనచోట్ల నిర్ణయించారు. మాప్రక్కన ఉన్న భూములకు 2½ రూపాయలే ఉన్నది. అవిధంగా ఆరోజులలో చవిటి నేలలు, ఉప్పునేలలు అయినవాటికి ఎక్కువవేయడం జరిగింది. జొన్న కూడ పండని ప్రాంతాలవారు, అధికంగా పన్నులు చెల్లిస్తున్నారు. ఇప్పుడు వారిపై రెట్టింపుపన్నులు అని అధికంగా పన్నులువేయుట న్యాయంకాదని, మంత్రిగారు ఈవిషయంలో తగుమార్పులు చేయాలని కోరుతున్నాను తాపీగా చర్చించడానికి, ఆలోచించడానికి అవకాశం యిచ్చినట్లయితే ఎన్నో చక్కటి సూచనలు చేయడానికి వీలుండేది. కాని ప్రభుత్వం అందుకు దోహదం చేయుటలేదు. కమ్యూనిస్టుపార్టీని, మిగత ప్రతిపక్షాలవారిని కేవలం ప్రతిపక్ష సభ్యులక్రింద జమకట్టి వారు చెప్పేదానిలో ఏమీఉండదు అన్న ఉద్దేశ్యంతో గాక, నిర్మాణాత్మకంగా మాసూచనలను పరిశీలించాలని కోరుతున్నాను. కేవలం ఈరోజున ప్రభుత్వానికి బలం ఉన్నదికదా అని ఈబిల్లును ప్రవేశపెట్టుట జరిగింది ప్రతిపక్షాలుగాని, కమ్యూనిస్టులుగాని ప్రజలను రెచ్చగొడుతున్నారని అనుకొనడం పొరబాటు. ఇప్పుడు వేసిన పన్నులలో అత్యధికభాగం పేదప్రజలపై పడుతున్నది అటువంటివారు, ఆభారాన్ని మోయలేక ప్రదర్శనలు చేయటలో తప్పులేదు. ఈ అవకాశమే ప్రతిపక్షాలవారికి యివ్వండి. మా సూచనల ప్రకారం బిల్లును సవరణచేస్తాము. అప్పుడు కాంగ్రెస్ వారు ప్రదర్శనలు చేయడానికి ప్రయత్నిస్తే, ఎంత ప్రజాదరణను పొందగలరో తేలుతుంది. ప్రభుత్వానికి కావలసిన 5 కోట్లే కాదు 10 కోట్లు రూపాయలు యివ్వడానికి మేము తయారుగా ఉన్నాము. దేశంలోగాని, రాష్ట్రంలోగాని కలవారిమీద పన్నులు ఎక్కువగా వేయండి దానిని మేము బలపరుస్తాము. కరాచీ కాంగ్రెస్ తీర్మానాలను అమలుపరచుటకు ప్రయత్నంచేయండి. వీనికి మా దోహదం తప్పకుండా ఉంటుంది. ఆతీర్మానాలకు ఎందుకు తిలోదకాలిస్తున్నారో తెలియడంలేదు. ప్రజలయొక్క అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడుతూ వారి క్షేమానికి తోడ్పడ్డమే ప్రతిపక్షాల విధిగా భావించి పనిచేస్తున్నాయని మంత్రిగారు గ్రహించాలని కోరుతున్నాను. ఎన్నికలలో ఏవేవో వాగ్దానాలు చేస్తారు. కాని ప్రభుత్వంలోకి వచ్చినతరువాత, పేదవారికి, సామాన్యులకు కొద్దిగా అయిన మేలుచేయడానికి ప్రయత్నించుట న్యాయం. సోషలిజం, సోషలిజం అని ఉపన్యాసాలు యిచ్చేవారు ఆచరణలో, ఆసోషలిజాన్ని కొంతవరకైనా ప్రవేశపెట్టుట న్యాయం. అభిమానం ఉన్నది అని చెప్పుకొన్నంత

మాత్రాన, కాంగ్రెస్ ప్రభుత్వం సోషలిజం వైపుకు నడుస్తున్నదని ఎవరూ అనుకోరు ఇక ఈ తరాల విషయం చూచినట్లయితే బ్రిటిష్ వారి కాలంలో 18 తరాలు ఉండేవి. ఈబిల్లులో వాటిని ఆరుతరాలక్రిందకు మార్చారు. Maximum, Minimum అని పేరుపెట్టి అన్నిభూములపై ఒకేరకమైన పన్నులు వేయడం న్యాయంకాదు ఈ వర్గీకరణల మూలాన తక్కువశిస్తు చెల్లిస్తున్న వారిపై ఎక్కువభారం మోపుతున్నారు. ఈ ఎక్కువభారంతోపాటు కొన్నికొన్ని ప్రాంతాలలో betterment tax అని, అదనంగా చెల్లించవలసి వస్తున్నది గుంటూరుప్రాంతాలలో ఈ tax ఎకరానికి 12½ రూపాయలు వరకు చెల్లిస్తున్నారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ —సమావేశం మధ్యాహ్నం 4 గంటలకు వాయిదా వేయబడింది.

1-30 P M The House then adjourned for lunch till Four of the clock.

The House reassembled After Lunch ,at four of the clock
(Mr Speaker in the chair)

Sri P. Sundarayya.—Sir, I beg to move "That the Bill as reported and amended by the Select Committee be circulated for eliciting public opinion"

Mr. Speaker·—Amendment moved.

Sri P. Sundarayya —Sir, I beg to move: "That the Bill be referred to the Select Committee to consider and report back on the 1st day of the next session of the Assembly".

Mr Speaker:—Amendment moved.

Sri T. Viswanatham.—Sir, I beg to move: "That the Bill be recommitted to the Select Committee.

Mr Speaker:—Amendment moved

Sri T Viswanatham.—Sir, I beg to move: "That the Bill be recommitted to a Select Committee.

Mr. Speaker:—Amendment moved.

Sri T. Nagi Reddy·— Sir, I beg to move, "That the Bill as reported and amended be recommitted to a New Select Committee consisting of 15 persons".

Mr- Speaker:—Amendment moved.

(శ్రీ) యస్. జయరాజు (ఆళ్లగడ్డ):— అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు ప్రతిపాదించినటువంటి ల్యాండు రెవిన్యూ బిల్లును నేను బలపరస్తున్నాను. మనకు స్వాతంత్ర్యము వచ్చిన తరువాత 2 ప్రణాళికలను అమలు జరుపుకున్నాము. ఆ ప్రణాళికలు మన పురోభివృద్ధికి ఎంతో తోడ్పడినాయి. ఈ రోజున మన

పొలాలకు పోవడానికి రోడ్డు సౌకర్యాలు కూడా మనకు కలిగినాయి. అంతే కాకుండా విద్యా సౌకర్యాలు సమకూర్చబడినాయి. కాబట్టి యిటువంటి సౌకర్యాలు మనకు ఎన్నో సమకూరుతున్నప్పుడు, ప్లానులు నిర్వహణకు అయ్యే ఖర్చును మన రాష్ట్రంలోనే పన్నులువేసి రాబట్టవలసివుంది గాని యితర రాష్ట్రాలవారి మీద పన్నులువేసి ఖర్చు పెట్టడానికి వీలవుతుందా? మన ప్రజలనుంచి తగినంత డబ్బును పన్నుల రూపాన రాబట్టుకొని ప్రణాళికలను తీసుకొని మన పిల్లల పురోభివృద్ధికి తోడ్పడాలి ఈనాడు మన ఆర్థిక దుస్థితిని తెలుసుకొనే పాకిస్తాన్ చైనావంటి దేశాలు మనతో యుద్ధానికి కాలుదువ్వుతున్నవి. అందు చేత మన ఆర్థికస్థితి బాగుపడాలంటె మనం పన్నులువేయక తప్పదు. అయితే ఇక్కడ ఒక విషయాన్ని జ్ఞప్తి యందుంచుకోవాలి. రాయలసీమ బాగా వెనుకబడిన ప్రాంతం అయినా అక్కడ 75% పన్ను ఎక్కువ చేశారు. దానిని కనీసం ఒక 50% వరకైనా తగ్గిస్తే బాగుంటుందేమో ఆలోచించమని కోరుతున్నాను అదేమి విచిత్రమోగాని వార్తా పత్రికలవారు కూడా ప్రతి పక్షం వారి ప్రసంగాలకు, వారి కార్యాలకే ఎక్కువ ప్రాధాన్యాన్ని యిచ్చి ప్రకటిస్తున్నారు. అందువలన ప్రజలలో ఒక విధమైన భీతి ఆవరించి చాలా ఆందోళనకర పరిస్థితులు ఏర్పడుతున్నవి అందుచేత ప్రజలలో కలిగిన యీ సంచలనాన్ని తొలగించడానికి ప్రభుత్వమే గట్టి చర్యలు తీసుకోవలసి వుంటుంది ఇందునిమిత్తం ప్రభుత్వం కొంత publicity చేయాల్సి వుంది. మొదటలో పన్నులు వేయాలనే ఉద్దేశ్యం ఉన్నప్పటికి సెలెక్టు కమిటీ దశలో వాటినితగ్గించి యిప్పుడు ఉన్న వేర్వేరు పన్నులన్నింటిని కలిపి కొంచెముగా పెంచు చేస్తున్నామేగాని ప్రతి పక్షాలు, పత్రికలు ప్రచారం చేసినట్లుగా విపరీతంగా పన్నులు వేయడం లేదని ప్రజలలో ప్రభుత్వం ప్రచారం చేయాలని మనవి చేస్తూ యీ అవకాశాన్ని నాకు యిచ్చిన అధ్యక్షులవారికి నా ధన్యవాదాలర్పిస్తు యింతటితో ముగిస్తున్నాను.

*శ్రీ కె వి నారాయణరెడ్డి (కమలాపూర్)—అధ్యక్షా! 10 సంవత్సరముల నుంచి ప్రణాళికలను వేసుకొని వాటిద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాగిస్తూనే ఉన్నాము. ఆ ప్రణాళికలు అమలుకు డబ్బు కావాలనే నెపంతో అదనంగా శిస్తులను యింక యితర పన్నులను విధిస్తున్నాము. ఇది మనకు క్రొత్త కాదు. గాని అదనంగా శిస్తులు పెంచడానికి కొన్ని principles అనే టటువంటివి వుంటాయి ప్లానింగు అమలు జరుపుకుంటున్నప్పుడు ఈ principles ను ఆచరించవలసిన అవసరం వుంది. ప్రతి దేశానికి కూడా యీ principles ముఖ్య అవసరము. ఒక్క మన దేశములోనూ, రాష్ట్రములోనూ కాక ప్రపంచంలోని సోషలిస్టు దేశాలలోనూ, అధికంగా వెనుకబడిన దేశాలలోనూ యింకా కొత్తగా స్వతంత్రం వచ్చిన దేశాలలోను యిటువంటి పన్నులు వేస్తే విప్లవాలు వస్తున్నాయి.

ఆ దేశాలలో పన్నులు అదనంగా వేసే ముందు ప్రజల ఆర్థిక పరిస్థితులు ఎట్లా ఉన్నాయి? వారి living conditions ఎట్లా ఉన్నాయి? మొదలగునవి

బాగా పరిశీలించి incidence of tax ఎంత వుండాలో ఆలోచించడానికి ప్రయత్నిస్తారు ఈ మధ్యనే అటువంటి పరిశీలన చేయడానికి యితర దేశాలలో ఒక కమిటిని వేసారు వారు ఒక భాగం రిపోర్టు యిచ్చారు. ఇంకా రెండవ పార్టు రావలసివున్నది ఆ రిపోర్టును కొంతవరకైనా study చేసే అవకాశం నాకు కలిగినది. ఒక భారత దేశంలోనే కాకుండా కొత్తగా స్వాతంత్ర్యము తెచ్చుకొన్న మిగతా అన్ని దేశాలలోనూ యీ Land Revenue అనేది ఒకే ఒక item ప్రభుత్వాలకు పెచ్చు డబ్బు సమకూరుస్తున్నది కాబట్టి ఆ Land Revenue పెంచిచేే ముందు బహు జాగ్రత్తగా పరిశీలన చేయవలసివుంటుందని ఆ రిపోర్టులో పెచ్చరించారు. నేను యిక్కడ ఆ portions చదవదలచుకోలేదు. ఆ రిపోర్టును పరిశీలించిన తరువాత ఏమి తెలుస్తున్నదంటే యీ అదనపు శిస్తులు పెంచడానికి కొన్ని principles అనేటటువంటివి వుంటాయని ఈ బిల్లుతో Statements of Objects and Reasons అనేది పెట్టారు. కాని దానిలో ఈ పన్నులు ఎందుకు పెంచుతున్నారో వ్రాయలేదు Equal consideration అనేది చాలా ప్రధానం. Tax ను reform చేసేటప్పుడు, దాని base ఎలా వుండాలి, దాని objects ఏమిటి? అనేది విచారణలోకి తీసుకోబడలేదు. Ability to pay అనేది ఆలోచించాలి, pay చేసే capacity ఎంత వుందో assertain చేయకముందే Tax ఇంత అని తీసుకొని రావడం పొరపాటు అని అనుకుంటాను. Tax వేయునప్పుడు ప్రజలలో సంచలనం ఎలాగుంటుందోకూడా కనుగొనవలసిన అవసరముంది ఇంకా Educational capabilities అని వున్నాయి. Educational level of the population ఏమిటి? అనేదికూడా చాలా ప్రధానం. చదువుకున్న వారికైతే ఎక్కువ ఆదాయం పెంచుకోడానికి అవకాశాలుంటాయి. Tax ఎంత వేసిన pay చేసుకోడానికి capacity వుంటుంది. ఆంధ్ర దేశములోనే గాక భారతదేశములోనే educational level ఎంత percentage పెరిగిందనేది చూసుకుంటే Tax పెంచడానికి వీలుండదనుకుంటాను ఇవి గాకుండా Tax పెంచునప్పుడు దానికి ఏమైన economic policy వుందా లేదా అనేది కూడా ఆలోచించవలసి వుంటుంది కేవలం అదనంగా పదికోట్ల రూపాయలు కావాలని ఇప్పుడున్న పన్ను మీద 100% పెంచితే, bargain చేస్తే 25% తగ్గినా, 75% అయినా వస్తుందనుకునేది principle కాదు. Permanent గా ఒక Economy Policy వుండాలి. ప్రభుత్వం Taxation Enquiry Committee అనేదానిని నియమించింది. దాని report ప్రకారం, మన రాష్ట్రములో ఎక్కువ ఆదాయం వచ్చే పన్నులు లేవని, అన్నీ కేంద్ర ప్రభుత్వ ఆధీనములోనే ఉన్నాయని, కాని రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలు చాలాఖర్చుతో కూడుకున్నవని, కాబట్టి Land Revenue, Betterment Levy పెంచాలని వుంది. ఈ report 1958 లో ఇవ్వబడినది. అన్ని రాష్ట్రాలలోకూడా ఈ Tax వేయాలనివుంది. ఆ report దృష్ట్యా 1960 లో National Development Council సమావేశం జరిగింది. అందులో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఆ సందర్భములో ఆయా ముఖ్యమంత్రులు వారి వారి రాష్ట్రాలకు అవసరపడు ప్రణాళికా ఖర్చుల

కోరకు (రాష్ట్రాల ఆదాయం సరిపోని యెడల) కేంద్రం assistance కోరి ఒత్తిడి తీసుకొనివచ్చినట్లయితే ప్రస్తుతం ఈ పన్నులభారం ఇంత వుండేదికాదు. N D. C. లోనే పన్నులు పెంచాలని pass చేసుకున్నారు. 1961-62 సంవత్సరం ఎన్నికల కాలం కాబట్టి పెంచలేదు 62-63 లో కూడా పెంచలేదు. 63-64 లో అవసరం వచ్చింది కాబట్టి పెంచుతున్నారు. అవసరంలేదని నేను అనను ఎందుకంటే కేంద్ర ప్రభుత్వ ఆదేశము ప్రకారం 3 వ పంచవర్ష ప్రణాళిక కోసము రాష్ట్రప్రభుత్వం 105 కోట్ల రూపాయలు సమకూర్చవలసి వుంటుంది. కాని 200 కోట్ల రూపాయలు కేంద్రము ఇస్తే, 105 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వము ఎక్కడ నుంచి సమకూర్చ వలసి వుంటుందో అప్పుడు ఆలోచించలేదు. Third Finance Commissionకు Finance Department నుండి submit చేసిన memorandum, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని, sales tax నుండి వచ్చే ఆదాయం తప్పితే, వేరే ఆదాయం అంతగా లేదని, పేర్కొనబడినది. ఆ report లోని 80 వ పేజీలో దిగువ ప్రకారంగా చాలా స్పష్టముగా తెలుపబడినది.

At page 80, it is said: "The taxation level in some of the States and particulary in Andhra Pradesh has already reached a very high pitch and the Third Five Plan is going to raise it still further The States do not possess any elastic source of revenue except perhaps sale tax.

మన ఆంధ్ర దేశం పారిశ్రామికంగానేగాక agricultural గా కూడా చాలా వెనుకబడి వున్నదని చెప్పబడినది. All India levelలో work out చేస్తే All India per capita income 20 రూపాయలుంటే, ఆంధ్ర ప్రదేశ్ per capita income 8 రూపాయలు వుంది.

"The per capita investment in industry is Rs. 10 68 as against Rs. 46 1 of Bombay, Rs 65 39 of West Bengal and Rs. 28 80 of Bihar. The per capita income is Rs 8 as against Rs 20 for All-India. Only 37 per cent of the population are economically active"

అంటే మిగతా వారంత idle గా ఉన్నారు ఆ report లో రాయలసీమ, తీరాంధ్రా ప్రాంతాలు వెనుకబడినవనే దృష్టితో 1957 సంవత్సరము నుండి remissions ఇస్తున్నట్లు పేర్కొనబడినది. పన్నులు పెంచడానికి అవకాశమే లేదని తెలుపబడింది. Revenue Minister గారు సరిగా ఆ రిపోర్టును మొదటి నుండి చివరివరకు చదువుకున్నట్లయితే, అనంతరామన్ కమిటీ రిపోర్టు చూపవలసిన అవసరముండదనుకుంటాను. మన State backward state గనుక Tax పెంచడానికి అవకాశం లేదు. Tax పెంచే విషయముపై Assembly లో చర్చలు జరిగాయి. State Committee లో కూడా నేను పాల్గొన్నాను మంత్రిగారు మాత్రం చాలా prompt గా పనిచేసి statistics తెప్పించారు కాని స్వపక్షీయులకుగాని, ప్రతిపక్షీయులకుగాని study చేయడానికి తగు సమయం యివ్వబడలేదు 2, 3 రోజులలో study చేయాలన్నారు. Tax ను పెంచాలనుకున్నప్పుడు village records ను base గా తీసుకోవాలి అసలు village offices వుండాలా? లేదా అని చాలా రోజుల నుండి తర్జనభర్జన జరుగుతోంది,

చివరకు Supreme Court నుండి village offices వంశపారంపర్య హక్కు చెల్లె నేరదని ruling కూడా వచ్చింది ఈ సమయములో village officers నుండి వెంటనే records తెప్పించుకోవడం కష్టం ప్రభుత్వములో సరైన records ను తెప్పించుకొన్న తరువాత ఈ tax reformation చేస్తే బాగుండేది. Revenue మంత్రిగారు అదనపు పన్నును పెంచడం అనేదానికంటే, దీనిని 'రిస్తు సంస్కరణ బిల్లు' అని అన్నట్లయితే ఇంత propaganda కాకపోయేది అనుకుంటాను తరువాత "objects and reasons లో దీనికి reasons చెప్పారు ఇది అసలు rationalisation of taxes, taxation ను reform చేశామని చెప్పారు మంత్రిగారు సెలవిచ్చినట్లు, తెలంగాణా region లో ఎన్నో anomalies ఉన్నాయి Settlement లో గాని, survey లో గాని, అటువంటి anomalies ఉన్నప్పుడు Select Committee stage లో గాని, ఇక్కడగాని, ఎంతవరకు ఈ anomalies తీసివేసి నాము అనే ప్రశ్న ఇక్కడ వస్తున్నది "Principles of settlement in Andhra area" అని Land Revenue Reforms Committee Report, p 62—85 లో చాలా బాగా వర్ణన చేశారు మనకు Select Committee లో కూర్చొన్నపుడు వాటిని మనం ఏమీ ఖాతరు చేయలేదు అంతేకాకుండా "Principles of settlement in Telangana area" అనేది p 27 of the same report లో ఉన్నది. దానిని మనం జాగ్రత్తగా పరిశీలించాలని కోరుతున్నాను. తరువాత "Methods of Irrigation in Andhra" అనేది page 309 of the same report లో ఉన్నది. అదికూడా ఏమీ చూచినట్లు కనపడదు తరువాత page 334 లో, "Methods of Irrigation in Telangana" అనే దానినికూడా చక్కగా పరిశీలించే అవకాశం దొరకలేదు Water rates in Andhra, and water rates in Telangana" ఇవి రెండు ముఖ్యమయిన విషయాలు తెలంగాణాలో మొత్తము Consolidated wet ఉన్నది. అక్కడ దానికి dry component ఇంత వున్నదని చెప్పి split చేసే అవకాశం కలగలేదు. చాలారోజులనుంచి అవి అట్లాగే వున్నాయి. తరువాత ఇపుడు కొత్తగా నిర్మించుకొన్నటువంటి ప్రాజెక్టు areas లో మాత్రము wet rate వేరే వున్నది, dry assessment వేరే ఉన్నది. మొత్తము తెలంగాణాలోనే కాకుండా, ఆంధ్రలోకూడా కృష్ణా, గుంటూరు ఇటువంటి డెల్టా areas లో consolidated wet అనేటటువంటిది దాదాపు 11 లక్షల ఎకరాల భూమి ఉన్నది, ఇప్పటికి మొత్తము ఆంధ్రలోవల అయితే taken over inams మాత్రము ఆంధ్రలో మొత్తము consolidated wet క్రిందనే ఉన్నాయి. ఇపుడు settlement, resettlement అవుతూవుంటే పన్నులు పెరిగిపోతున్నాయి, రేట్లు పెరిగిపోతున్నాయి అందుకొరకే ఇప్పుడు taken over inams ఏవైతే ఉన్నాయో వాటిలో ఈ consolidated wet మాత్రమే ఉన్నది. దాని dry component ఇంత వున్నది. దానిని split up చేయవలెనా లేదా అని దానిని split up చేసేటటువంటి అవకాశం Select Committee లో గాని, ఇక్కడగాని దొరకలేదు మరి Land Revenue Reforms Committee 1957 లోనో ఎప్పుడో చేశారు అది మూడు సంవత్సరాలు గవర్న మెంటుదగ్గర వున్నది 4, 5 మాసాలలో dry components విడదీయవచ్చు

నని ఆ report లో p 441—442 చెప్పారు Select Committeeలోను, అక్కడా ఇక్కడ కొంతమంది officials ఇది సాధ్యం కాదని అన్నారు గవర్నమెంటు మాత్రం ఒప్పుకొన్నది Dry component మాత్రం separate చేసి consolidated wet లేకుండా నే చేస్తే బాగుంటుందనిచెప్పారు. ఈreport లో p. 441, para 6 లో ఈ విధంగా వుంది.

" In the case of all lands in the Andhra region, the class and sort of soil is available for each field and applying the dry group of the village, the corresponding dry assessment of the land could be worked out The dry assessment of all the fields now registered as wet can be fixed by the revenue officers without any elaborate working In the Telangana region, the soil classification and milewar deductions are not available in the Sethwar or village settlement register, but they are available in the district offices As the 16 annas rates for dry and wet are available, the corresponding dry assessment for irrigated lands could be worked out on the basis of wet bhaganna value already fixed but excluding the milewar deduction There is also need to eliminate the milewar allowance given to all the lands because we feel that if the milewar concession, as it exists in Telangana is allowed to continue, without a corresponding provision for Andhra region, it only results in continuing the disparity in the incidence of the land revenue assessment The Director of Settlements and his Deputy who were examined by us stated that the dry assessment of all the lands in the Telangana region can be refixed on the principles recommended by us with the help of records available in the district offices without going to the field and that this work might engage the entire settlements staff for four months. We therefore think that the calculations to arrive at the dry component of the wet assessment on the wet lands on both the regions would not involve undue expenditure or labour, "

Wet assessment గురించి విచారించినప్పుడు, అసలు మేముpress చేసింది ఇదే. అప్పుడు మంత్రిగారు, అక్కడ కూర్చొని వున్నవాళ్లు, గవర్నమెంటు పక్షమున వున్నవాళ్లు అంతా ఒప్పుకొన్నారు Consolidated dry component కూడా consolidated wet assessment నుంచి split up చేయవలసిన అవసరం వున్నది కాని అది సాధ్యం కాదు, 4, 5 సంవత్సరాలు కావాలని official information వచ్చేసింది Land Reforms Committee లో కూడా ఇటువంటి suggestions చేసినారు దానిని ప్రభుత్వంవారు consider చేస్తారని భావిస్తున్నాను తరువాత ఇప్పుడు Select Committee లో వచ్చిన findings కు, amendmentsకు, original bill కు కొంత భేదము వున్నది. Original గా cent percent ఏదైతే increase చేస్తామని అనుకొన్నారో అది కాలేదు. అదివరకు dry lands లో ఒక రూపాయి అని చెప్పి ఉండిరి. ఇప్పుడు 50 nP. అని చేశారు. 50 nP. వల్ల కొన్ని ప్రాంతాలలో లాభము లేకపోవచ్చు. కొన్ని ప్రాంతాలలో చాలా లాభము వస్తుంది. అనంతపురం జిల్లాలో dry rate 0-8-0 వున్నది. అటువంటి ప్రాంతాలకు కొంత నష్టం జరుగుతుంది కాని తెలంగాణా area లో 0—11—0 కు తక్కువ లేదు. అటువంటప్పుడు, ఈవిధంగా 50 nP. minimum అవడంవల్ల కొంత లాభముంటుంది. కొంత

ఆశ్చర్యము అయినా, నష్టమైనా ఒక principle పైన వుండాలని మేము కోరాము. Dry land assessmentఅసలు ఉండవలెనా లేదా అనేఒక వాదముపూర్వమునుంచి వచ్చింది.1922లోనే1axation Reforms Enquiry Committeeచెప్పినారు.Note of dissent లో అవన్నీకూడా ఉన్నాయి దాంట్లో అసలు dry assessment అవసరం లేదని అన్నారు Dry assessment ను పెంచడం న్యాయం కూడా కాదని, మనము అదనపు పన్నులు వేసినాసరే, అది పెంచకూడదని అంతమంది reformers చెప్పారు కనుక దానికి ఒక principle ఉండాలని మేము చెప్పుతున్నాము. దానికి rainfall basis గా తీసుకొంటే బాగుంటుందని మేము సూచించినాము. 30 సంవత్సరాలు rain fall తీసుకోండి. Average taluk-wise rainfall 30 inches and below ఉన్నచోట 25 percent add చేయండి, 30 inches కంటె ఎక్కువగా ఉన్నచోట మాత్రము 50 percent ఎక్కువ చేయవచ్చును. కాని 5 రూపాయలకంటె ఎక్కువ పోవద్దని చెప్పాను కారణం, ఇప్పటికే dry assessment ఎక్కువగా ఉన్నది గుంటూరులో maximum dry assessment 10 రూపాయలు ఉన్నది. M nimum dry assessment అనంతపురంలో 12 నయాపైసలు ఉన్నది, maximum అక్కడ 2 రూపాయలు 18 నపై ఉన్నది. ఇట్లాగే రాష్ట్రములో చాలా disparities ఉన్నాయి. అయితే dry assessment చేసేటప్పుడు, minimum పెట్టారు గాని, maximum పెట్టలేదు. Maximum కూడా పెట్టితే బాగుంటుందని మేము సూచించినాము అయితే rainfall basis తీసుకోవాలని చెప్పాము. Rain fall work out చేసేది కూడా కష్టం కాదు మన దగ్గర ఇదివరకే ఎన్నో గ్రంథాలు, records ఉన్నాయి తరువాత wet assessment గురించి clause by clause లో చెప్పవచ్చును అనుకోండి. Dry Component మాత్రము consolidated wet లో నుంచి split చేసి, uniform wet rate ఒకటి ఉండాలని అంటే project areas అయితే ఇంత ఉండాలని, rainfed tanks కు ఇంత ఉండాలని, పరికాలవలకు ఇంత ఉండాలని మేము prescribe చేశాము. ఆ clause మాత్రం అందరూ ఏకగ్రీవంగా ఒప్పుకొని ఉంటే బాగుండేది. ఆ విధంగా అయితే Tax structure uniform గా ఉంటుంది ఇప్పుడు కాక పోయినా తరువాతనైనా దానిని తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని అనుకొంటున్నాను ఇప్పుడు alternative suggestions లేక పోలేదు. ఇప్పుడే ఈ బిల్లు తీసుకువచ్చి పెద్దగా విధించేది ఏమీలేదు. అయిదు కోట్ల రూపాయలు తీసుకోవాలని అనుకొన్నప్పుడు, ఈ concessions అన్నీ పెట్టితే, మూడుకోట్ల రూపాయలే వస్తుంది అంటారు. కాని మనము కొంత economy in expendi-ture చేయగలిగితే మూడుకోట్లు కాదు, పదికోట్లు మిగిలించవచ్చు. ఒక విషయం ఈ రోజు పత్రికలలో చూశాము. Council లో ప్రశ్నోత్తరములలో Irrigation Minister గారు ఒక ప్రశ్నకు reply ఇస్తూ Chief Minister గారు నాగార్జునసాగర్ ప్రాజెక్టును national undertaking గా తీసుకోవలెనని ఒక

సూచన చేస్తూ ఇదివరకే Government of India కు ప్రాశారని చెప్పారు నేను కూడా అదే suggestion ఇదివరకే చేసినాను ఇప్పుడుకూడా చేస్తున్నాను మనకు ఇదివరకే దానిమీది 50 కోట్ల రూపాయలు ఖర్చు అయినాయి అసలు national undertaking గా ఇది ఒకటే కాకుండా, పది కోట్లను మించిన అన్నిటినికూడా తీసుకొన్నట్లయితే, state కు భారము తక్కువ అవుతుందనిచెప్పుతున్నాను అదేకాకుండ లోన్సు సెంటరునుంచిచాలతీసుకొన్నాము 50 %, 80 % కొన్నిలోన్సు వడ్డీలేకుండ (free of interest) యిస్తే బాగుంటుంది ఇది, అన్ని స్టేట్సుకు సంబంధించినది కాబట్టి ముఖ్యమంత్రులంతా కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగితే బాగుంటుంది

Prohibition మన రాజ్యాంగచట్టంలో directive principle గా ఉండవచ్చును. అది కాంగ్రెసు గవర్నమెంటుయొక్క విధానం అయి ఉండవచ్చును కాని prohibition జయప్రదం కాలేదు మన స్టేట్‌లో అది తీసివేస్తే ఇంకా 15, 16 కోట్ల ఆదాయం వస్తుంది. మూడవ ప్రణాళికలో కాపోయినా నాలుగు, అయిదు ప్రణాళికలలో నయినా ప్రోహిబిషన్ తీసివేయవలసి వస్తుంది మనకు వేరే elastic revenue sources లేనేలేవు ప్లానింగ్‌లో priorities work out చేయవలసి వస్తుంది. Unproductive purposes కొరకు ఎంతో ఖర్చు చేస్తున్నాము. అవన్నీ scrutinise చేస్తే చాల మిగులుతుంది ఇప్పుడు Land Revenue assessment ద్వారా వస్తుందనే మొత్తంకంటే మూడింతలు ఎక్కువ సంపాదించగలుగుతారు. కనుక scrutiny చాల అవసరం ఇప్పటి కైనా పరిశీలించి ఎట్లా rationalise చేస్తారో ఆలోచించాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదములు తెలుపుతూ విరమిస్తున్నాను.

Sri P. Narasa Reddy (*Nirmal*) —Mr. Speaker Sir, the Select Committee report as presented by the hon Minister for Revenue definitely shows certain concessions over the Bill which was originally presented to this hon. House so far as the schedule is concerned and it is a matter for one's conjecture to know what the concession is Some hon Members were of the view that the entire land revenue should be abolished and they say that this bill should have been introduced before the elections So far as the land revenue assessment is concerned the opposition seems to be much affected It is equally a very paintaking measure for the Congress members as well to impose levies on the ryots and the agriculturists. So far as the concessions are conscerned, it is definitely a 50 per cent concession, in as much as about 75 per cent levy is being levied on dry and some concession has also been shown on the wet assessment as well. So far as the minimum assessment of 50 nP for dry land is concerned, for certain parts of Telangana such as Adilabad, it is definitely a boon because there are several types of land which have an assessment of one anna or two annas and if the clause as originally envisaged in the bill viz., of levying Re. 1, it would have worked a great hardship for certain parts in that

district So far as wet assessment in those parts viz ; Modhol and Ghanapur are concerned, it is nevertheless a burden upon those people, but in view of the ambitious plan that we have in view and our objectives, it is inevitable that the ryots have equally to bear the burden A proposition has been raised by certain members of this House that although 100 per cent has been increased on wet lands and 75 per cent on dry lands, on provision has been made for the benefit of ryots or for the agriculturists. If the planned scheme is perused, for agricultural programme, we had allotted about 37 crores in the Second plan and 73 crores have been allotted in the Third Five-Year Plan For irrigation and power considerable amounts have been allotted in the Third Year Plan For irrigation, in the Second Five Year Plan only 57 crores had been allotted and in the Third Five Year Plan, 76 crores have been allotted So far as power is concerned 38 crores were allotted in the Second Five Year Plan and about 65 crores in the Third Five Year Plan So to say that the ryot is burdened with such huge assessment without providing any amenities to him may not be correct in view of the schemes before us Another proposition that was put forth is that the Congress Government has come forward with this measure of taxation after the elections were over and that if such a measure were to be brought before the elections, the Congress party would not have been elected To those members I would only say that they may read the Congress manifesto wherein it has been clearly laid down that about 305 crores have been provided in the Third Plan and that in order that the Third Five Year Plan should succeed, they may vote for the Congress It was also mentioned that in order to raise this 305 crores, it may be necessary that people should share the burden by way of additional taxes. So the argument that this measure had been brought about stealthily is a belated one In a parliamentary democracy, it is but natural that the opposition may take advantage and make a fuss about it. So far as the levy of additional assessment is concerned, I would submit that certain aspects have to be taken into consideration It has been declared in clause 5 that certain wet lands would be declared as dry lands and if they take water from rivulets, rivers, channels etc. they are liable to a levy of about Rs. 4 per acre. This is a sort of concession to those landholders in Karimnagar district who cultivate under Maner system They are already registered as permanent double crop lands and they are paying that levy at present If this provision were to come into force, probably there may be a reduction of such landholders who are taking advantage of the Maner system and there is a probability that there might be a leakage of landholders owning less than 20 acres of land taking advantage at the expense of those who own more than 20 acres. So if this aspect is considered, some additional revenue may also be got.

(శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) .—అధ్యక్షా, ప్రతివక్షంవారు వాస్తవ విషయాలు చెప్పటంలేదని, ఏదో అవకాశం వచ్చింది కాబట్టి తమ పలుకు బడి పెంచుకోటానికి ప్రజానీకాన్ని రెచ్చగొడుతోందని, యీ బిల్లును ఏదోవిధంగా వ్యతిరేకించాలనే దృష్టితో వ్యతిరేకిస్తున్నారని, ఏ ప్రభుత్వమైనప్పటికీ పన్నులు

వేయకుండా ఎట్లా అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరుపుతుందనీ, ప్రభుత్వ పక్షీయులు చెబుతున్నారు. ఈ బిల్లు అమలుపర్చటంవల్ల— యీ బిల్లులో సూచించిన షెడ్యూల్ క్రింద ఏ జిల్లాలో ఏ నదులక్రింది, ఏ కాలవలక్రింద ఏ ఏ భూమికి ఎన్ని రెట్లు అదనంగా పన్ను పడుతుందో, ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారమే చెబుతాను మా పశ్చిమ గోదావరి జిల్లాలో భూమి చాలా సారవంత మైన భూమి అని అందరూ అంగీకరిస్తారు గోదావరి డెల్టాలో—భీమవరం తాలూకా బాగా పంటలు పండే తాలూకా అనికూడ అందరూ అంగీకరిస్తారు ఆ తాలూకాలో ఇప్పుడు ఏ భూమిపై ఎంత పన్ను ఉన్నదో, రేపు యీ బిల్లు పాసై అమలుజరిగిన తర్వాత, ఎంతపన్ను పెరగబోతుందో చెప్పదలచుకొన్నాను. ప్రభుత్వం ఎంతో తొందరచేసి, రష్ గా యీ శాసనసభలో ఒక చట్టం చేయటానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఆ చట్టంద్వారా ప్రజలపై పన్ను ఏ రూపంలో పడుతున్నదో ప్రజలకు తెలియజేయటం ఒక్క ప్రతిపక్షసభ్యుల కర్తవ్యమేనా? అది ప్రతి శాసనసభ్యుని కర్తవ్యము కాదా? అని నేను ప్రశ్నిస్తున్నాను. నిన్న కొన్నివేల మంది రైతాంగం తమ కష్టాలు చెప్పుకోటానికి మన శాసనసభకు వచ్చారు. వారిని ముఖ్యమంత్రిగారు అభినందించటంకూడ జరిగింది ఆ వచ్చినవారు ఏ కమ్యూనిస్టు పార్టీవారో, మరి ఏ ఇతర ప్రతిపక్షమునకు చెందిన పార్టీవారో రెచ్చగొడితే వచ్చినటువంటి వారు అని అనుకోంచే సాహసమే అవుతుంది. స్వరాజ్య పోరాటంలో తమ సర్వస్వం త్యాగంచేసి, జైళ్ళకువెళ్లి, ప్రాణాలుకూడ త్యాగంచేయటానికి సిద్ధపడినటువంటివారు నిన్న వచ్చినవారిలో ఉన్నారు. రామమూర్తిరాజు గారు ఎంతటి దేశభక్తులో అందరికీ తెలుసు. అలాగే సుబ్బతాతిరాజుగారు, భోగరాజు పేర్రాజుగారు స్వయంగా కాంగ్రెసు జండాలు పుచ్చుకొని రాజధానిలో రైతులముందు నిలబడి "ఈ భూమిశిస్తు పెంచింపుబిల్లు ఉపసంహరించుకోండి, భూమిశిస్తు పెంచించటం కాంగ్రెస్ ఉద్దేశంగాదు, మనం కోరిన స్వరాజ్యం ఉద్దేశ్యంకాదు" అని రాజధాని వీధులలో తిరిగి డిమాండ్ చేశారంటే- ఆలోచించండి మేము - కమ్యూనిస్టులం రెచ్చగొట్టినంతమాత్రమున వారు రెచ్చిపోయి, వచ్చేవారా? రెచ్చగొడితే రెచ్చిపోయే వ్యక్తులా వారు? వాళ్లు జైళ్లకు వెళ్లినవారు; ఎన్నో త్యాగాలు చేసినవారు, కాంగ్రెసులో వడబోసిన వ్యక్తులు. భీమవరం తాలూకాలో మొత్తం 11 తరాలు ఉన్నవి ఇప్పుడు ఒక తరానికి చెందిన భూములకు సెస్సులుగాక రు. 14-20 నయాపైసలు పన్ను ఉంది. రెండవతరానికి చెందిన భూములకు సెస్సులుగాక రు. 11-80 నయాపైసలు పన్ను ఉంది. మూడవతరానికి చెందిన భూములకు రు. 10-66 పన్ను ఉంది. ఆ పన్ను ఇప్పుడు యీ బిల్లుద్వారా రు. 21.20 అవుతుంది. నూటిని నూరుపాళ్లు మాత్రమే పెంచుతున్నామనే ప్రభుత్వం చెప్పేమాట భీమవరం తాలూకాలో యీ మూడవతరము పల్లపుభూములకే వర్తిస్తుంది నాలుగవ తరానికి చెందిన భూములకు రు. 9-50 పన్ను ఉంది. ఆ భూమి అక్కడ 15,600 ఎకరాలు ఉంది. ఇప్పుడు యీ బిల్లుద్వారా ఆ భూమిపై మినిమమ్ రేటు 20 రు. పన్ను పడుతుంది; సెస్సులుకాక, అంటే పన్ను 110 పర్సెంట్ పెరిగిందన్నమాట. ఐదవ

తరానికి చెందిన భూములకు రు. 8-25 పన్ను ఉంది ఆ తరానికి చెందిన భూమి 18 073 ఎ రాలు ఉంది, దానికికూడ 20 రు పన్ను పడుతుంది ఆ భూములపై 250 పర్సెంట్ పన్ను పెరిగింది ఆరవతరమునకు చెందిన భూములకు రు 7-12 పన్ను ఉంది ఆ భూములకు కూడ 20 రు పన్ను అవుతుంది, 275 పర్సెంట్ పెరుగుతోంది. ఏడవతరమునకు చెందిన భూములకు రు 5-90 పన్ను ఉంది. అదే యీ బిల్లుప్రకారం పెన్సులుగాక 20 రు లు అవుతుంది అంటే 360 పర్సెంట్ పెరిగింది ఎనిమిదవతరమునకు చెందిన భూములకు రు 6-25 పన్ను ఉంది. ఈ బిల్లుప్రకారం 20 రు లు పన్ను అవుతుంది ఆ భూములకు పన్ను 410 పర్సెంట్ పెరిగింది తొమ్మిదవ తరమునకు చెందిన భూములకు 4-70 న. పై. పన్ను ఉంది. ఆ తరానికి చెందిన భూమి 2,285 ఎకరాలు ఉంది ఆ భూములకు కూడ 20 రు.లు పన్ను పడుతుంది 414 పర్సెంట్ పెరిగింది పదవతరానికి చెందిన భూములకు రు 4-12 పన్ను ఉంది ఆ భూములకు కూడ 20 రు పన్ను పడుతుంది అంటే 500 పర్సెంట్ పన్ను పెరిగింది. 11 వ తరానికి చెందిన భూములకు రు. 3-50 పన్ను ఉంది. ఈ బిల్లుప్రకారం ఆ భూమిపై పన్ను 20 రు అవుతుంది. అంటే 660 పర్సెంట్ పెరిగినట్లు అవుతుంది గోదావరిడెల్టాను షెడ్యూల్‌లో చేర్చి, ఆ భూములపై భూమిశిస్తు నూటికి నూరుపాళ్లు పెంచటం జరుగుతున్నదని మంత్రి గారు చెప్పారు. కాని, వాస్తవానికి జరుగుతున్నదేమిటి? నూటికి నూరుపాళ్లే కాదు, నూటికి 500 పాళ్లుకూడ భూమిశిస్తు పెంచటం జరిగింది. ఐదవతరం మొదలుకొని పదకొండవ తరంవరకు యావరేజ్‌న ఒక ఎకరంలో ఆరు బస్తాలకంటే అక్కడ ఎక్కువ పండదు. అనే సార్లు ప్రభుత్వంవారు remission యిచ్చారు అది వాస్తవ పరిస్థితి, ప్రభుత్వంముందు లెక్కలు ఉన్నవి అటువంటప్పుడు వీరికి 660 % పెరుగుతుంది అనగా 8 రెట్లు పెరుగుతుంది 8 రెట్లు పెరుగుతున్నప్పుడు మనం సభ్యులుగా యిక్కడ ఉన్నప్పుడు ఈ చట్టం రీత్యా రైతాంగానికి యింత పెరుగుతుందని చెప్పకపోతే మనం వారి ఓట్లు తీసుకొని యిక్కడకువచ్చి కూర్చొన డంలో అర్థం ఏమి ఉన్నదని ప్రశ్నిస్తున్నాను. కమ్యూనిస్టులు రైతాంగాన్ని రెచ్చ గొట్టారు, తీసుకువచ్చారు అనేదానిలో అర్థం ఏమైన ఉన్నదేమో ఆలోచించండి. రైతులు 300 మైళ్ళ దూరంనుంచి 100 రూపాయలు ఖర్చుచేసుకొని వచ్చి యిక్కడ తిష్ట వేసుకు కూర్చున్నారు. ఈ చట్టంమీద ఏ పార్టీసభ్యుడు ఏమి మాట్లాడుతున్నది, ఇది వాస్తవానికి సంబంధించినదా కాదా, కేవలం ఊకదంపుడు ఉపన్యాసాలా అని పైనకూర్చుని watch చేస్తున్నారు వారే మనలను యిక్కడకు పంపించారు. అందుచేత యిది ప్రతిపక్షం కాంగ్రెసు పక్షం అనే సమస్య కాదు. ఈ చట్టం ద్వారా వారికి అన్యాయం జరుగుతోంది కనుకనే వారి కష్టాన్ని చెప్పుకోవడం కోసం రాజధానికి వచ్చారు. ఇది ఏదో మేము చెప్పుతున్నవికాదు. వారు యిచ్చిన లెక్కలు base చేసి చెప్పినటువంటి విషయం. ఇది వాస్తవం కనుకనే ఆ దేశ భక్తులు కాంగ్రెసు జండాలు పుచ్చుకొని రోడ్లమీద నిలబడి అన్యాయం జరిగింది సవరించండి అని చెపుతున్నారు అది ధర్మంకాదు. Prejudice కాకుండా

వాస్తవ పరిస్థితులను చూసి ఒకసారి ఆలోచించమని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వంవారు మాకు కొన్ని లెక్కలు యిచ్చారు అందులో పశ్చిమగోదావరి జిల్లాలో net income 23 రూపాయల 90 నయాపైసలు అని చెప్పారు. 11 వ తరంలో ఉన్న భూమికి ప్రభుత్వ లెక్క ప్రకారమే net income ఎకరానికి 23 రూపాయల 90 నయాపైసలు అయినప్పుడు పన్ను 30 రూపాయలు వేస్తున్నారు ఇది ఏమిదర్మం? ఇది socialistic pattern of Society యా? ఈ లెక్కలలో అనేక ఖర్చులు వ్రాశారు ఈ ఖర్చులేకాదు. మా పశ్చిమగోదావరి జిల్లాలో ఎలుకలు విపరీతంగా పంటను పాడుచేస్తున్నాయి 100 ఎలుకలకు 12½ రూపాయలు యిచ్చి పట్టిస్తున్నారు. ప్రభుత్వంవేసే పన్నుకాకుండా ఎలుకలు వేసే పన్ను కూడ రైతాంగానికి ఉన్నది అది ఈ లెక్కలలో ఎక్కడాలేదు. ఇన్ని బాధలు ఉన్నప్పుడు ఆలోచించకుండా hush up చేస్తున్నారు ఈ చట్టాన్ని వాయిదావేసి, పరిశీలనచేసి ప్రజాభిప్రాయానికి పంపించినట్లయితే, మిమ్మల్ని (కాంగ్రెసువారిని) నమ్మి ప్రేమించేవారుకూడ "అయ్యా, మీరుచేసే పనివల్ల నష్టం ఉన్నది నడుం విరిగిపోతున్నది. మేము భరించలేము, ఆలోచించండి" అని చెపుతారు అక్కడిదాకా పోనక్కరలేదు. ఇప్పుడు మాట్లాడిన ప్రతిసభ్యుడు తమ యొక్క అభిప్రాయాన్ని చెప్పారు చట్టాన్ని బలపరుస్తున్నారు ప్రభుత్వాన్ని బలపరుస్తున్నారు తమ నియోజకవర్గాన్ని, తమజిల్లాను అన్యాయంగా చేర్చారు ఇది తీసివేయండి కొల్లేరుకు పనికిరాదు. గుడివాడ ప్రక్కన ఉన్నకైకలూరుకు పనికిరాదు అది అధర్మం మోయలేరు అని ప్రతిసభ్యుడు కూడ ఆయా నియోజకవర్గం ప్రజలయొక్క అభీష్టానికి ప్రతిబింబంగా చెపుతున్నారు ప్రతిపక్షమేకాదు ఈనాడు మాట్లాడిన కాంగ్రెసుసభ్యులు ఒకరిద్దరు మినహాయిస్తే అందరు వాస్తవాన్నే చెప్పడం జరుగుతోంది, బలపరుస్తున్నారు తమకు ఉన్న బాధలు చెపుతున్నారు. మేము చెప్పిన మాటలు కాకపోయినా మీవాళ్లు (కాంగ్రెసువారు) చెప్పిన మాటలనైనా దృష్టిలో పెట్టుకొని ఈచట్టాన్ని ప్రజాభిప్రాయానికి పంపడంగాని లేక పరిశీలించడంగాని లేక ఉపసంహరించడంగాని చేసినప్పుడే ప్రజాస్వామ్యానికి ప్రజలయొక్క అభిప్రాయానికి తల ఒగ్గినవాళ్లం అవుతాము అసెంబ్లీ జరుగుతూండగానే తణుకులో రైతాంగం అంతా demand చేస్తూవుంటే వెళ్లాను అక్కడ జరిగిన విషయం చెపుతాను. మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో జైలుకుపోయి త్యాగమూర్తి అయినటువంటి, వృద్ధులైన చెరుకువాడ నరసింహం పంతులుగారిని ఎరగనివారు ఎవరూ లేరు. బహిరంగసభలో ఆయన ఉపన్యాసంలో ఒకమాట చెప్పారు. మేము స్వరాజ్య పోరాటంలో పాల్గొన్నప్పుడు రైతాంగంయొక్క అభీష్టానికి వ్యతిరేకంగా బ్రిటిష్ ప్రభుత్వం పన్ను వేస్తున్నదని దానిని పరప్రభుత్వం అని చెప్పాము ఈనాడు దేశంలో 100 కి 90 మందిగా వున్న రైతాంగంయొక్క అభీష్టానికి వ్యతిరేకంగా పన్ను వేస్తున్నారు కాబట్టి యిది మన ప్రభుత్వం అయినప్పటికీ పర ప్రభుత్వం అని నా నోటితో చెప్పవలసివస్తున్నదని ఆ వృద్ధ కాంగ్రెసు వాది చెప్పారు ఆయన కమ్యూనిస్టు కాదనే సంగతి అందరికీ తెలుసు. అది రైతులయొక్క వాణి. ఆ రూపంలో స్పష్టంగా కాంగ్రెసు నాయకుల ద్వారా

వస్తున్నదన్నమాట. ఇంకొక చిన్న విషయం చెప్పి ముగిస్తాను. Socialistic pattern of society లో ఒక అన్యాయం జరుగుతున్నది. నెమ్మది నెమ్మదిగా పైకి తీసుకువస్తామని చెపుతున్నారు. వర్తకులకు మూడు వేల రూపాయల ఆదాయం వస్తూవుంటేగాని income tax ఒక్కరూపాయి వెయ్యము. 2,999 రూపాయలు వచ్చినాయి అంటే—అతను income tax కట్టనక్కరలేదు. కాని రైతుకు net income 28 రూపాయల 90 నయాపైసలు వచ్చినది అంటే—అతను సంపాదించినది అంతా ప్రభుత్వానికి చెల్లించాలి అని చట్టం తీసుకువస్తున్నాము. ఇది ఏరూపేణ న్యాయం? Natural justice రూపేణా, లేక సాంఘిక ధర్మంగానా లేక కాంగ్రెసు ధర్మంగా న్యాయమా ఒకసారి ఆలోచించండి మూడువేల రూపాయల ఆదాయం రావాలంటే, మాగాణుకు తాలూకాలో నిక్కచ్చి అయిన భూమి 10 ఎకరాలు వుంటే అందులో చెరుకు పండిస్తుంటే సంవత్సరానికి 500 రూపాయలు నికరాదాయం రాదు. అనేక రకాల భూములు వున్నవి. పల్లపు భూములు, మెట్టభూములు వున్నవి. ఎంత భూమిని మినహాయిస్తే ఆ రైతు నిలబడగలడో ఆలోచించండి ప్రతిపక్షం విమర్శ చేసినదనే దృష్టితో కాకుండా, వాస్తవ పరిస్థితులు పరిశీలన చేయమని, time తీసుకోమని, మీవారందరు ఏమి చెపుతారో తెలుసుకోమని, వారిదగ్గర లెక్కలు తీసుకొని పరిశీలన చేయమని, రైతు ఎంత అప్పులపాలు అవుతున్నాడో, అసలు net income పెరుగుతోందా, తరుగుతోందా, చదువుభారం పెరిగిపోతోందా, వైద్యానికి భారం పెరిగిపోతోందా లేదా జీవితావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయా లేదా వచ్చే ఆదాయానికి పెట్టే ఖర్చుకు పోలిక వున్నదా లేదా అనే విషయాలను ఆలోచించి రైతుమీద అదనపు భారం మోపే ఈ చట్టాన్ని వాయిదా వేయవలెనని లేక ప్రజాభిప్రాయానికి పంపవలెనని సవినయముగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) వి. వి. కృష్ణం రాజబహదూర్ (తుని)—అధ్యక్షా, సభాపేదిక ముందు మన రెవిన్యూ మంత్రిగారు ప్రతిపాదించిన Andhra Pradesh Land Revenue Assessment Bill ను నేను సంపూర్ణంగా ఆమోదిస్తున్నాను. పన్నులు వేస్తున్నారు. రైతాంగం చాల ఆందోళనతో, ఆతృతతో ఉన్నారు. అట్టి పరిస్థితిలో సంపూర్ణంగా ఆమోదించడం ఏమిటి? అనే ఆశ్చర్యం కొందరు సభ్యులకు కలగవచ్చు. వాస్తవ పరిస్థితులను కూలం కషంగా చర్చించి, ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ కార్యక్రమాలు చేస్తూ ఉండేటప్పుడు అంత ఆశ్చర్యంగా చూడవలసిన పని లేదు. ఈ బిల్లులో యిదివరకు 22 of 57 Act ప్రకారం 100 కి 6 అణాలు వేసినదానిని కూడ తగ్గించారు. Commercial crops కు తగ్గించారు. Surcharge తగ్గించారు. ఈ రోజున వేసే పన్నులు 4 పద్ధతులుగా ఏర్పాటుచేశారు. డెల్టాలో double crop గా ఉండి దోఫసలీ రైట్ ఉన్నదానికి రు 30, 39 వేశారు. మొట్టమొదటి బిల్లులో 42 వరకు వేశారు. కృష్ణా, గోదావరి delta area లలో 100 కి 90 వరకు first crop ఉన్నది. ఎక్కడో అక్కడక్కడ గ్రామాలలో తప్ప అంతా double crop క్రింద లేదు. అట్టి పరిస్థితులలో దానివల్ల పెంచు ఎకరాలకు ఎక్కువ యిచ్చింది

కలగలేదు Most of the area first crop క్రింద ఉన్నది. దానికి ఉండే water supply ని బట్టి ఏర్పాటు చేయడం జరుగుతున్నది. 79 Sources ఉన్నాయి. చిన్న చిన్న వాగుకు, నదులు వగైరాలకు, శ్రీకాకుళం తూర్పు గోదావరి upland area, వైజాగ్ వగైరా చోట్లలో చాల మటుకు చెరువులు ఉన్నాయి. చాల చిన్న చెరువులు precarious sources కాబట్టి, వాటికి Select Committee లో కొంత సదుపాయం చేయడం జరిగింది. Dry land విషయంలో cent per cent అని చాలమంది చెప్పారు. మన State లో రెండు కోట్ల ఎకరం dry ఉన్నది. 45 లక్షల ఎకరం wet ఉన్నది. అలాంటప్పుడు dry కి ½ రూపాయి minimum ఏర్పాటు చేస్తున్నాము. తదుపరి ఉన్నట్లయితే 75% ఏర్పాటు చేస్తున్నాము అని చెప్పారు అనంతపురం వగైరా జిల్లాలో రెండు అణాలు, 4 అణాలు ఈ విధంగా ఉన్నమాట వాస్తవం లెక్కలు కూడ ఉన్నాయి. అది అందరికీ తెలుసు. సెలెక్టు కమిటీలో రెండు మూడు సార్లు ఆయా ప్రాంతాలలోని మంచిచెడ్డలగూర్చి చెప్పడం జరిగింది చాల సానుభూతితో విచారించడం జరిగింది. దానిగూర్చి ఆందోళన చెందవలసిన అవసరంలేదు మేము చెప్పిన విషయాలన్నింటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని యింకా కొన్ని సదుపాయాలు చేయడానికి అవకాశమున్నదని నేను అనుకుంటున్నాను. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరేగాక, శ్రీకాకుళం, యిచ్ఛాపురం మొదలైన కొన్ని ఏరియాలలోని చెయిలాండ్, సెలైన్ లాండ్స్ గూర్చి చెప్పాము. అవన్నీ చేకెనోవర్ ఎస్టేట్సు 1958 సెటిల్మెంటు లెక్కలప్రకారం చూస్తే ఎక్కువ భాగంలో 3, 4, 5 రూపాయలు వున్నమాట వాస్తవం. ఇప్పుడు ఈ బిల్లువల్ల 15 రూపాయిల వరకు అయిపోయింది ఈ విషయాన్ని సానుభూతితో చూస్తామన్నారు మేము యీ బిల్లు ఆమోదించడానికి అది ఒక కారణమని మనవిచేస్తున్నాను. ఇదివరకు సెటిల్మెంటు చూస్తే కర్నూలు ప్రాంతంలో 18 తరాలుగా వుంది. గుంటూరు ప్రాంతంలో 25 తరాలుగా వుంది ఎందువలన యీ తేడావస్తున్నది; Quality of the land, nearness to the market, యితర సదుపాయాలు యివన్నీ చూసి వాటిని నిర్ణయించడం జరిగివుంటుంది ఈ విషయంలో కొంతమందికి అభ్యంతరాలు, ఆందోళనవున్నప్పటికి, సాముదాయకంగా ఆలోచిస్తే మాత్రం వారు అనుకునేంత నష్టం వుండదని మనవిచేస్తున్నాను అంతేగాక, ఈరోజున రైతులు అప్పులతో వున్నారు, పన్ను భారం వొచ్చుగా వున్నదని ప్రతిపక్షంవారు చెబుతున్నమాట వాస్తవమే అయితే అదే సందర్భంలో యింకొకవిషయంకూడా ఆలోచించాలి. కమర్షియల్ క్రాప్స్, పసుపు, అరటితోట, చెరుకు, ఆనియన్స్ మొదలగువాటికి యిదివరకు అయిదు రూపాయలు వుంటే దీనిని మూడు రూపాయలు చేశారు ఆవిధంగా అక్కడక్కడ యీ బిల్లు వలన తగ్గే అవకాశాలు కూడా వున్నాయి ఈ రోజున రైతుకు వస్తున్న అప్పులగూర్చి చూడండి. సహకార సంఘాలద్వారా ఫీల్డు కో-ఆపరేటివ్ ద్వారా, ఆ మనీ బ్యాంకులద్వారా, long terms, short term loans లభిస్తున్నాయి. వికేంద్రీకరణ సిద్ధాంత ప్రాతిపదికపై యీరోజు

పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు ఏర్పడ్డాయి. వాటిద్వారా బావులు త్రవ్వుకొనడానికి సబ్సిడీలు, వాటర్ ఇంజన్స్, మోటార్లు లేదా పసువులు కొను కొనడానికి అప్పులు, భూమి సాగు చేసుకొనడానికి అప్పులు దొరుకుతున్నాయి. షావుకారు వద్దకు వెళ్లి ఎక్కువ వడ్డీలకు తెచ్చి బాధపడకుండా యీ సౌకర్యాలను ప్రభుత్వం రైతుకు కలుగజేస్తున్నది ఈ రోజున మనం వందల కోట్ల రూపాయిలు ఖర్చుపెట్టి పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టుకుంటున్నాం ప్రణాళిక బద్ధమైన పరిపాలన జరగాలనుకుంటున్నాం ఆ విధంగా దేశాన్ని ముందుకు తీసుకు పోవాలంటే, కేంద్రం యిచ్చే కొద్దో గొప్పో సహాయాన్ని సంపాదించాలంటే మనంకూడా కొంత ఖర్చు పెట్టవలసి వుంటుంది. ఇది ఎక్కడనో త్రవ్వితే రాదు ప్రజలనుండి డబ్బును అప్పుగా తెచ్చుకోవాలి ప్రజలకు సదుపాయాలు చేయాలి. ఆ విధంగా సదుపాయాలు చేయడానికే ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది ఈ సందర్భంలో తుని మొదలైన ఎస్టేట్సులో ఈ మద్య అయిన సెటిల్మెంటుగూర్చి మనవి చేస్తాను. తుని తాలూకాలో వెంకటాపురం, తొండంగి వగైరా గ్రామాలున్నాయి అక్కడ ఉప్పు చెరువు అనివుంది దానిక్రింద 4, 5 పన్నురూపాయిలు వున్నది.దానిగూర్చి మేము ప్రభుత్వాన్ని కోరాము పునరాలోచిస్తామన్నారు. రెవిన్యూ మంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు ఆ విషయాలు ఆలోచిస్తున్న మాట వాస్తవమే. ముఖ్యమైన విషయం— మన నాయకులందరూ రైతులే. అందుచేత రైతుల శ్రేయస్సుకు వారు కృషిచేస్తారు. మన రాష్ట్రం భారతదేశానికి ధాన్యాగారమనే ప్రతిష్టవుంది. దీనిని స్థిరపరచుకొనవలసివున్నది, అందువలన రైతులను క్రింగదీసే విధంగా వారు వ్యవహరించరు. అయితే విభిన్న రాజకీయ దృక్పథాలతో అనేక రకాలుగా మాట్లాడడం సహజం. వాటిని పట్టించుకొనవలసిన అవసరం లేదు. ఈనాడు పంచాయితీరాజ్యం అములులోనికివచ్చింది అలాగే మునిసిపాలిటీలున్నాయి. మునిసిపాలిటీలు పంచాయితీల ఆక్టు మద్రాసులో వచ్చింది. 1919 మేజర్ పంచాయితీల ఆక్టు ప్రకారం పంచాయితీలుకూడా టాక్సు వేసుకోవచ్చునన్నారు. తూర్పుగోదావరిలో ఎకరానికి మూడు రూపాయల చొప్పున వేశారు. అక్కడ లాండ్ రెవిన్యూ ఎకరానికి 8 రూపాయల వరకువుంది. అలాగే ప్రతి పంచాయితి టాక్సు వేస్తుంది. మునిసిపల్ ఆక్టు ప్రకారం ఎకరానికి 4, 5 రూపాయలు వేస్తున్నారు. దీని విషయంలో కూడా ప్రభుత్వం రైతుల పరిస్థితులు తెలుసుకుని చేయవలసి వున్నదని మనవి చేస్తున్నాను. ఇదివరకు రూపాయికి అర్ధరూపాయి చొప్పున సెస్సులు వేశాము. దానిని ఆరణాలుచేసి, తెలంగాణా ప్రాంతంలో పావలా వేస్తామని మంత్రిగారు చేస్తామన్నారు. రూపాయికి ఒక దమ్మిడి ఎక్కువ పడినప్పటికీ ఎక్కువ పడినట్లుగానే ప్రజలు భావిస్తారని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను సీలింగ్ ఆక్టు తీసుకువచ్చారు.standardisation of Land Cess Actతీసుకు వచ్చారు అన్నింటిని రిపీల్ చేశారు, ఒక్కటి మాత్రం చేయలేదు. దానిని కూడాచేసి, ఒక స్థాయిలో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయాలన్నీ ముఖ్యమంత్రిగారు, ఆర్థికమంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు తర్జన భర్జనలుచేసి ఆలోచిస్తున్నారు.

పార్టీలోను, జిల్లా వారీగా, ప్రాంతీయవారిగా, individual గా తప్పకుండా అన్ని విషయాలు ఆలోచిస్తామన్నారు, క్లాజువారీ వచ్చినప్పుడు యిది యింత కంటే సుముఖంగా వస్తుందని ఆశిస్తు నేను యింతటితో సెలవుతీసుకుంటున్నాను.

*శ్రీ ఎమ్ వీరరాఘవరావు (ప్రత్తిపాడు) —అధ్యక్షా, రైతు పండించే పంటకు బాగా ధరలు పెరుగుతున్నాయినీ, భూముల కిమ్మతు పెరిగిందనీ, అందువల్ల పెంచు పన్నులు వేస్తున్నామని చెప్పి, అతితొందరలో యీబిల్లు పాస్ చేయబోతున్నారు ఇప్పుడు 8 కోట్ల రూపాయలు రాబట్టడంకోసం రైతులమీద అదనపు పన్నులువేసి బాధపెట్టడంకంటే ప్రభుత్వంయొక్క వివిధ శాఖలలో జరిగే దుబారాను తగ్గించినట్లయితే బాగుంటుంది. ఈ విషయంలో సభ్యుల అభిప్రాయాన్ని, ప్రజాభిప్రాయాన్ని తీసుకొని వారి సలహాలను అమలులో పెట్టినట్ల యితే ఆరుకోట్లేకాదు, యింకా ఎక్కువ డబ్బు మిగులుతుందని అభిప్రాయ పడుతున్నాను ఈనాడు రైతు పెంచు పెట్టుబడిపెట్టి, ఎక్కువగా ఎరువులువేసి, కష్టపడి పండిస్తుంటే మంచి సారవంతమైన భూములలో ఎకరానికి 16–18 బస్తాలుకంటె ఎక్కువ పండడంలేదు. కాలమానపరిస్థితులు బాగుంటే పండే 16–18 బస్తాలలోను రైతుకువచ్చే లాభం స్వల్పం మాత్రమే ఆ 16–18 బస్తాలు కూడ రైతుకు లాభమనుకొని ప్రభుత్వంవారు లెక్కవేయడం న్యాయంకాదని మనవిచేస్తున్నాను చెరకు పంటమీద ఎకరాకు వేయి రూపాయలుకూడ వస్తుందని కొంతమంది సభ్యులు చెబుతున్నారు. ఎకరానికి సుమారు మూడువేల రూపాయ లైనా పెట్టుబడిపెట్టి, గాలివానలు వగైరాలులేక, దైవం మేలుచేస్తే ఎకరానికి 700 లేక 800 రూపాయల ఆదాయం రావచ్చు. రైతుకువున్న భూమినంతా ఆవిధంగా వ్యవసాయం చేయలేదు. మొత్తం పది ఎకరాలుంటే ఏ ఒక అర్థ ఎకరమో ఆవిధంగా క్రాప్ ప్లాన్ చేపనుకోసం వుంచి ప్రభుత్వంనుంచి బహు మతులు పొందడానికి చూస్తుంటాడుకాని మామూలు వ్యవసాయపద్ధతిలోవున్న భూమినంతా ఆవిధంగా చేస్తే ఎక్కువలాభం తీయలేడు. పెంచు పెట్టుబడిపెట్టి చెరుకువేస్తే, గాలివానలకు తట్టుకోలేక ఆతోట పడిపోతే ఎక్కువ నష్టం వస్తుంది ఎకరానికి 700, 800 రూపాయల ఆదాయం వస్తుందనుకున్నది రాక కంప్లీట్‌గా పోతుంది పెట్టుబడికూడ రాదు. ప్రభుత్వంవారు పంటల పోటీలు పెట్టడంవల్ల ఎకరంలో 80 బస్తాలధాన్యం, చెరకు అయితే 70–80 టన్నులు పండుతున్నట్లు రిపోర్టులు సేకరిస్తున్నారు. కాని యదార్థంగా ఆలోచిస్తే రైతు, డిమాన్‌స్ట్రేటర్సు కలిసి పోటీల సమయంలో ప్రక్కచేలోవున్న పంటనుకూడ తెచ్చి కలుపుకొని బహుమతులు పొందడానికి ప్రాకులాడడం జరుగుతోంది. కాని, యదార్థంగా అంత పంటపండడం లేదని నా స్వానుభవంమీద చెబుతున్నాను. పంటలు వచ్చిన మొదటిరోజుల్లో ధరలు చాలతక్కువగా వుంటాయి. కోతల అనంతరం ఏమార్చి, ఏప్రిల్ నెలల్లో అయితే 23, 24 రూపాయలు వుంటుంది, వెంటనే అయితే 18–21 రూపాయలకంటె ఎక్కువ వుండదు. నూటికి 80 మంది రైతులు పంటను కళ్లంలో నూర్చిన వెంటనే తక్కువ ధరకే అమ్ముకుంటారు. అందువల్ల వారు లాభం పొందలేకుండా వున్నారు. పెద్దవారు మాత్రమే ధాన్యాన్ని నిలవవేసి

24, 25, 28 రూపాయలకు అమ్ముకుంటున్నారు వారు బహుతక్కువ మందిగా వుంటారు. భూముల ధరలు పెరిగినందువల్ల పెచ్చు పన్నులు వేస్తున్నామని ప్రభుత్వంవారంటున్నారు. భూములమీద రైతులు పెద్దగా పెట్టుబడి పెట్టడంవల్ల, ఇది ఒడుదుడుకులు లేని వ్యాపారం కాబట్టి, పెద్దపెద్ద వ్యాపారాలు చేసేవారు, ప్రభుత్వంనుంచి కాంట్రాక్టులు పుచ్చుకొనేవారు, ఎక్కువ లాభాలు పొందేవారే భూములు కొనడానికి ప్రయత్నం చేస్తున్నందువల్ల భూముల ధరలు పెరిగాయి కాని కేవలం భూమిమీద వచ్చే ఆదాయాలవల్ల లాభాలు వస్తాయనే ఉద్దేశంతో ఎవరూ ఎక్కువ ఖరీదులపెట్టి భూములు కొనడంలేదని మనవిచేస్తున్నాను. ప్రజా ప్రతినిధులతో ప్రభుత్వం ఏర్పడివున్నది కనుక ప్రభుత్వం పన్నులు వేయబోయే ముందు ప్రజల అనుమతి తీసుకోకుండా, వారి అనుమతికి విరుద్ధంగా, దురుసు తనంగా పన్నులు వేస్తున్నందువల్ల దీని ప్రతిఫలం ఏమిటో ప్రభుత్వానికి త్వరలోనే అర్థమవుతుందని మనవిచేస్తున్నాను రైతులు ఆదాయాలు చాలక, ఇదివరకు అలవాట్లు మారి కొత్త అలవాట్లు వచ్చినందువల్ల, అప్పులపాలై బాధలుపడుతున్నారు నాగరికత పెరిగినందువల్ల ఖర్చులు పెరిగి, డబ్బు చాలక అప్పులపాలై పోతున్నారు వారిని ప్రభుత్వం యింకా పీడించడం, కృంగదీయడం న్యాయం కాదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వ శాఖలలోని దుబారా తగ్గించడానికి ఆలోచించాలి 1959 వ సంవత్సరంలో ప్రభుత్వపు జీపులు ఎన్ని వున్నాయో యిప్పుడు ఎన్ని జీపులున్నాయో చూస్తే కొంతవరకు అర్థమవుతుంది. ప్రతి సంవత్సరం కూడ ఒక్కొక్క జీపుకు నెలకు పెట్రోలు వగైరా ఖర్చుల క్రింద 600 రూపాయలు కేటాయిస్తున్నారు ఒక్కొక్క జిల్లాలో 20–25 సమితులున్నప్పుడు ప్రభుత్వంవారు ఎన్నో జీపులను మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. దీనివల్ల కొంత డబ్బు దుబారా అవుతోందని మనవిచేస్తున్నాను. ఒక్కొక్క జిల్లాలో యిప్పుడు 30 నుంచి 50 జీపులవరకు వుంటున్నాయి. వాటిని సగానికి సగం తగ్గిస్తే చాల డబ్బు కూడ పెట్టవచ్చు ఈ జీపులను మెయిన్‌టెయిన్ చేయడంవల్ల ప్రజలకంత ప్రయోజనంలేదు కాని యీవిధంగా తలవనితలంపుగా వచ్చే పన్నుల భారాన్ని తట్టుకోలేక రైతులు నాశనమైపోతున్నారు శాసనసభ్యులు, మంత్రివర్గ సభ్యులు అందరూ కలిసి ఏవిధంగా దుబారా తగ్గించి ప్రజల పన్నుల భారాన్నికూడ తగ్గించగలమో ఆలోచిస్తే మంచిదని మనవిచేస్తున్నాను. గిరిజనులగురించి యింత ఎరకు ప్రభుత్వం ఒక్కటికాని కూడ ఖర్చుపెట్టి సౌకర్యాలు కలిగించడంలేదు. ఈ అదనపు పన్ను వారిమీదకూడ వేస్తే వారు నాశనమైపోతారు.

(Mr. Deputy Speaker in the Chair)

వారు తినడానికి తిండిలేక మామిడికాయలోని జీడి తీసుకొని గంజికాచుకొని బ్రతాగి జీవితాలు గడుపుతున్నారు. అటువంటివారిమీద యీ అదనపు పన్నులు పన్నులు వేయడానికి వీలులేదని మనవిచేస్తున్నాను. కొండలమీద వర్షం కురిసి వచ్చినటికీ ఆ వర్షం క్రింది గ్రామాలకే వెళ్లిపోతుంది తప్ప ఆక్కడ వ్యవసాయం చేయడానికి వీలులేదు. ప్రస్తుతపాడు నియోజకవర్గంలో సుమారు 46 మాన్యం గ్రామాలు వున్నాయి. అక్కడ ప్రభుత్వంనల్ల కించిత్తు సహాయంకూడ దొరకడం

లేదు. వారిమీద అదనపు పన్నులు వేస్తే వారు ఏమవుతారో ప్రభుత్వమే ఆలోచించాలి అదేవిధంగా చిన్నరైతులమీద పన్నులు వేస్తే భరించలేరు. పెద్ద రైతులుకూడా వచ్చే ఆదాయానికి మించి ఖర్చులు కావడంతో అప్పులలోనే ఉన్నారు. ఈ పరిస్థితులలో ఈ బిల్లును ప్రజాభిప్రాయ సేకరణకు పంపడం చాలా అవసరమని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. రామారావు (చేవెళ్ల) – అధ్యక్షా, గౌరవనీయులైన రివెన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును నేను త్రికరణ శుద్ధిగా బలపరుస్తున్నాను. మూడవ ప్లాను నిర్వహణకు ఇది ముఖ్యమైనబిల్లు. ప్రతిపక్షంలోని మిత్రులకు ఒక్కటి చెప్పదలచుకున్నాను ప్రపంచంలో ఏదేశమైనా ఎల్లకాలం అప్పుల మీదనే ఆధారపడి ఉండదు. ప్రపంచ చరిత్రచూస్తే అమెరికా, రష్యావంటి దేశాలు కూడా వెనుకబడి ఉండగా ఇతర దేశాలనుండి అప్పుతీసుకుని అభివృద్ధి చెంది ఈనాడు ఇతర దేశాలకు అప్పులు ఇవ్వగలుగు తున్నారు. మనరాష్ట్రం అప్పులమీదనే ఎప్పుడూ ఆధారపడాలని కేంద్రంనుంచి డబ్బు రావాలనే అభిప్రాయం మంచిది కాదని నాఉద్దేశం భూమిమీద పన్ను వేయ కూడదని అనడం it is nothing but childishness అని లక్నోలో నెహ్రూ గారు చెప్పారు, ఒక proverb చెబుతాను — get peace and wealth if possible with grace, if not by any means get wealth in order to achieve our plan, ఈ బిల్లును తెచ్చినందుకు రివెన్యూ మంత్రి గారికి అభినందనలు తెలుపవలసి ఉంది. నూటికి నూరు పాళ్లనుంచి 50 పాళ్లకు తగ్గించినందుకు కూడా అభినందిస్తున్నాను. పంజాబులో ప్రతాప్‌సింగ్ కైరాన్ గారు 8½ కోట్ల రూపాయిలకు tax for Harijan welfare కై శాసనసభలో బిల్లు తెచ్చారు ఈ tax professions మీద entertainments మీద వసూలు చేయాలని చెప్పారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఏమైనాచేస్తే crush చేస్తాను అని చెప్పాడు, వారు ఒక కమ్యూనిటీ కొరకు 8½ కోట్లు పన్ను వేయదలచుకుంటే మనరాష్ట్రం మొత్తంమీద నాలుగైదు కోట్లు వేస్తే సగౌరవంగా అంగీకరించ వలసిన విషయం. నేనేదేశం, దేశమేకాను అని నినదించినవుడే ప్రజలు, రైతులు బాగుపడతారని ప్రతిపక్షంవారు గ్రహించాలని కోరుతున్నాను ప్రతిపక్షంవారు ప్రజానీక మంతా తమవెంబడే ఉన్నారని అంటున్నారు ప్రతిపక్షం మైనార్టీస్వపక్షం మెజార్టీ majority will be always authority to rule the minority on democratic principle మెజార్టీ రైతులు మెజార్టీ పక్షం వెంబడి ఉంటారు మైనార్టీరైతులు ప్రతిపక్షం వెంబడి ఉంటారు. ప్రతిపక్షానికి చెందిన రైతులు శాసనసభ వద్దకు వచ్చినపుడు మనరాష్ట్ర ముఖ్యమంత్రిపోయి మాట్లాడి వారికి ఒప్పించి ఉంటారంటే గొప్పసంగతి, ఇదివరకున్న ముఖ్యమంత్రు లెవ్వరు ఈవిధంగా పోయి వారికి కలువలేదు. ఈబిల్లును కూడా ఒక economic battle అనుకోవాలి Economic battle శురు చేస్తున్నట్లు అనుకోవాలి. అంతే కాని బీదప్రజలను పీల్చి పిప్పి చేయాలని కాదు ఈ బిల్లు background లో economic brains బాగా పనిచేస్తాయి. దీనితో సభ్యులందరు ఏకీభవించి బిల్లును పాస్ చేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

(శ్రీ) ఎ. రామచంద్రారెడ్డి (భువనగిరి).— అధ్యక్షా, ప్రభుత్వంవారు బిల్లు ప్రకటించారు దీనిపై చర్చ జరిగిన సందర్భంలో ప్రతిపక్ష నాయకులందరు ఐక్య కంఠంతో బిల్లునకు తమ అసమ్మతిని, నిరసనకు, వ్యతిరేకతను ఘాటైన పదాలతో తెలియచేశారు ఆ విమర్శలను ఆ అసమ్మతిని ప్రభుత్వం గమనంలోనికి తీసుకోలేదు. తొందరలో ఈచట్టం పాస్ చేయకుండా కనీసం రెండు మూడు మాసాలైనా ప్రజాభిప్రాయ సేకరణకు వ్యవధి నివ్వాలని ప్రతిపక్ష నాయకులు కనీసంగా కోరినా ప్రభుత్వం మొండి పట్టుదలతో ఈ సమావేశంలోనే దానిని చట్టం చేయాలని కుతంత్రంతో దుర్బుద్ధితో ఈబిల్లును సెలక్టు కమిటీకి పంపడానికి పూనుకున్నారు. ఈ సందర్భంలో ప్రతిపక్షం వారికి ఏమీ మార్గంలేక ప్రతిపక్షా లన్నీ walkout చేయడం తమరు గమనించిన విషయమే, సెలక్టు కమిటీలో ప్రతిపక్ష నాయకులు, శాసనసభ్యులు ఏదైనా కొంత ప్రయత్నంచేసి రైతాంగానికి మేలుకలిగించాలనే ఉద్దేశంతో అక్కడ వందలాది సవరణలు ఇచ్చినా అక్కడకూడా కాంగ్రెసు మెజార్టీయే ఉంటుంది కాబట్టి ప్రతిది ఓటింగ్ ద్వారా త్రోసిపారవేయడం జరిగింది, సెలక్టు కమిటీ ఆరుసార్లు సమావేశమైనది. అందులో మూడు సమావేశాలలో ప్రభుత్వం సమాచారమే అందించ లేదు. తుదిదశలో కూడా పూర్తిగా అందించలేదు, నేటివరకు కూడా అందించలేదు, అలాంటి పరిస్థితులలో ప్రభుత్వం తొందరగా ఒకే మాసంలో బిల్లుప్రకటించడం, సెలక్టు కమిటీకి పంపడం, సెలక్టు కమిటీ చర్చించి తిరిగి పంపడం, చట్టం కావడం అంటే చాలావిచారకరమైన విషయం. స్వతంత్రం వచ్చిన 15 సంవత్సరాలలో కేంద్రప్రభుత్వం కాని రాష్ట్రప్రభుత్వం కాని ఒక్కమాసంలో ఇలాంటి బిల్లును చట్టరూపంలో చేయలేదు ప్రజాస్వామిక పద్ధతులను కాలదన్ని ఒకేమాసంలో తేవడానికి కారణం ఏమిటి- ఏమైనా ప్రళయం వస్తున్నదా? లేదు జూలై 1 నుంచి అమలులోనికి వస్తుందని చెప్పారు. ఈ తొందరపాటునకు కారణాలు ఏమిచెప్పలేదు అయిను మాసాలక్రితమే ఎన్నికలు అయాయి. ఎన్నికలకు పూర్వమే ఆనాటి ప్రభుత్వ 7 కోట్ల రూపాయిల అదనపుపన్ను విధించడానికి కాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నట్లు ఆర్థికమంత్రిగారు చెప్పారు. ఆనిర్ణయాన్ని ఎన్నికలలో ప్రజలకు చెప్పిఉన్నట్లయితే ఈనాడు 180 మంది సభ్యులు ఆ side నకూర్చుని, 16 మంత్రులు పరిపాలన చేస్తూండే పరిస్థితి లేకుండే. ఆనాడు దాచిపెట్టారు ఎన్నికలైనతరువాత 178 మంది మెజార్టీవచ్చిన తరువాత ఎవరు 5 సంవత్సరాలవరకు కమ్ముగద్దె నుంచి దింపలేరుకదా అనే ఉద్దేశంతో తరతరాలునుంచి పేరుకున్న బకాయిలను వసూలు చేయడం, ఇటువంటి బిల్లును తీసుకురావడం న్యాయమైన విషయంకాదు. ప్రతిపక్షాలేకాదు, నాలుగు గోడలమధ్య శాసనసభ్యులేకాదు, ఆంధ్ర ప్రదేశ్ అంతటా ఒక ప్రజావెల్లువ, చరిత్రలో కనివిని ఎరుగని ప్రజావెల్లువ వచ్చి ప్రతిరోజు బహిరంగసభలు, ఉరేగింపులు, నిరసన ప్రదర్శనములు, టెలిగ్రాములు వచ్చి పడుతున్నాయి. మూడు లక్షల 50 వేల సంతకాలతో ముఖ్యమంత్రి గారికి మెమోరాండం సమర్పించినా ప్రభుత్వం ఏమాత్రం ఆలోచించడం లేదు. ఏమయినప్పటికీ మాకు బలం ఉంది కాబట్టి చేస్తాం అనే ధోరణి మానాలి. ఇప్పుడే

ఒక మిత్రుడు శ్రీ రామారావుగారు మాట్లాడారు. పూర్తిగా త్రికరణశుద్ధిగా మాట్లాడుతున్నాను అని బలపరుస్తూ మాట్లాడారు. వారి వారి నియోజకవర్గాలకు వెళ్ళి యిక్కడ యిచ్చిన ఉపన్యాసములను చదివి వినిపించండి. ప్రజలను అంగీకరించనివ్వండి. వారు అంగీకరించడానికి రెండు మాసాల వ్యవధి కావాలని మేము కోరుతున్నాం. ఎవరి వోట్లు తీసుకొని అధికారంలోకి వచ్చారో, శాసనసభలో కూర్చున్నారో వారితో, "ప్రభుత్వానికి ఆదాయం కావలసి ఉన్నది కనుక యీ బిల్లును తీసుకువచ్చింది. మీ అభిప్రాయం ఏమిటి?" అని ఓటర్ల అభిప్రాయం తెలుసుకోకుండా త్రికరణశుద్ధితో బలపరుస్తున్నామంటే వారి వారి నియోజకవర్గాలకు వెళ్ళజాలరు, మంచినీరు యిచ్చే దిక్కు ఉండదని హెచ్చరిస్తున్నాను. లోతుగా ఆలోచించి మాట్లాడడం మంచిది. శ్రీ సంజీవరెడ్డిగారు పార్టీ లీడరు Whip యివ్వబడింది అని ఆ దీక్షతో శ్రీ సంజీవరెడ్డిగారితో భయపడి మనస్సులో ఉండేది ఒకటి, బయట ఒకటి యీ విధముగా చెబితే వోటర్లు తగిన సమాధానం యిచ్చే రోజులు వస్తున్నాయి. ఇందాక శ్రీ గున్నయ్యగారు చాల వరకు చెప్పవలసిన సంగతులు చెప్పారు యదార్థమైన సంగతులు చెప్పేవారు కాంగ్రెసులో కూడ ఉన్నారు. అలాంటివారు జంకకుండా వోటర్లకు సమాధానం యిచ్చుకోవలసి వస్తుంది. 1967 ఎన్నికలు రాబోతున్నాయి. దానిని దృష్టిలో ఉంచుకొని దూరదృష్టితో మనస్సులోని మాటలు మాత్రం చెప్పవలసినదని మనవి చేస్తున్నాను. ఇప్పుడుసరే 175 మంది సంఖ్య ఉన్నారు సెలెక్టు కమిటీలో ఏ విధానం అవలంబించారో ప్రతిచోటా ఆ విధముగా అవలంబించి చట్టరూపంలో చేస్తే చాల ప్రమాద పరిస్థితులు వస్తాయి అమరజీవి పొట్టి శ్రీరాములుగారి త్యాగ ఫలితముగా ఆంధ్రరాష్ట్రాన్ని సాధించుకున్నాం కేంద్ర ప్రభుత్వం భాషా ప్రయుక్తరాష్ట్రాలువద్దని మొండిపట్టుదలతో ఉంటే అమరజీవి పొట్టి శ్రీరాములుగారి త్యాగ ఫలితంగా ఆంధ్రరాష్ట్రం యివ్వవలసి వచ్చింది తెలంగాణా సైతాంగం జరిపిన వీరోచిత పోరాటం ఫలితంగా నైజాం ప్రభుత్వం పడిపోవడం కొత్త ప్రభుత్వం రావడం జరిగింది. ఈ ప్రభుత్వం తెలంగాణా బాధలు, రాయలసీమ బాధలు, ఆంధ్ర ప్రజల బాధలు తెలుసుకోకుండా నూటికి నూరుపాళ్ళు భూమిశిస్తు పెంచితే అది ప్రజాస్వామిక పద్ధతులను కాలదన్ని నిరంకుశముగా బిల్లును తెచ్చి సంఖ్యా బలంతో పాసుచేసినప్పటికీ అవి ఆచరణలోకి రావు కాగితాలవైననే ఉంటుందని నేను ఘంటాపథంగా చెబుతున్నాను ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి ఉపసంహరించుకోవలసిందనీ, కనీసం రెండు మాసాల వ్యవధి అయినా యివ్వవలసిందనీ, ఈ రెండు మాసాలలో ప్రజాభిప్రాయం తెలుసుకోడానికి నియోజకాలకు వెళ్ళవలసిందనీ మూడు మాసాల తరువాత నవంబరులో కూర్చుని యిది చట్టం చేయడమో, మెరుగు పరచడమో, రద్దుపరచడమో ఒక నిర్ణయం తీసుకుందామనీ మనవిచేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ ఆర్. భావన్నారావు(పిఠాపురం):—అధ్యక్షా, ఈ బిల్లును ప్రతిపక్షాల వారు చాల విమర్శ చేశారు. ఆ విమర్శలగురించి యీ పక్షంవారు ఎక్కువ బాధపడడం లేదుగాని పెద్దలు పూజ్యులయిన శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు

Capacity to pay ఉందా అని అడిగారు. 1947 సంవత్సరంలో స్వరాజ్యం వచ్చిన తరువాత యిప్పటివరకు ధరలు ఏ విధముగా పెరిగాయి, ఏ విధముగా వ్యవసాయ పరికరాల సరఫరా ప్రభుత్వంద్వారా జరుగుతున్నాయి అన్నది చూసుకోవాలి. కాని పన్ను వేసినప్పటికీ ప్రతిఘటించడం ప్రజానీకానికి అలవాటు. capacity to pay ఉన్నదా లేదా, దీనితో రైతాంగం సర్వనాశనం అయిపోతుంది అన్నారు, నేనుకూడా రైతునే, కాబట్టి అంగీకరించలేను. వారు ఒకటి శలవిచ్చారు. పన్నులు వేయడానికి అంగీకారమే అయితే ఎవరిమీద పన్నులు వేయాలనే వారి అభ్యంతరం. ఆ విధముగా శ్రీ గొతులచ్చన్నగారికి పన్నులు వేయడానికి అభ్యంతరములేదు అన్నారు కమ్యూనిస్టు పార్టీవారు రైతుకి అనలు భూమిమీద అధికారం ఉందా లేదా, నేషనలైజేషను చేయవలసిన అవసరం కమ్యూనిస్టు చైనాలోగాని, రష్యాలోగాని ఉన్న విధానాన్ని అవలంబించే ఉద్దేశ్యంగలవారు ఈ బిల్లుద్వారా శ్రీ సంజీవరెడ్డిగారిని, శ్రీ రామచంద్రారెడ్డిగారిని అభినందించాలి నిజానికి వారియొక్క మనస్తత్వాన్ని ఒకసారి మార్చివేయగలిగారు. రైతాంగం అధోగతిపాలు అవుతున్నారని రైతులను వారు సపోర్టు చేశారంటే మంత్రివర్గాన్ని అభినందించాలి ఒక విషయం చెబితే అంగీకరించాలి వ్యవసాయపుటవసరాలుగాని, నీటిసరఫరాలోగాని రైతులు కోరినట్లు అభివృద్ధి అవుతున్నదా, లేదా అంటే అంగీకరిస్తాను. కాని ఇందులో చెట్టుముందా విత్తుముందా అన్న మాదిరి ఒక సమస్య ఉంది. పన్నులు యిచ్చినట్లయితే వ్యవసాయ పరికరాలకు, రసాయనిక ఎరువులకు, insecticides, pesticides వగైరా సౌకర్యాలు కలగడానికి సావకాశం ఉంటుంది. బడ్జెటు సమావేశంలో విన్నాం. ఎడ్యుకేషను దగ్గరనుంచి ఇరిగేషనువరకు, ఎలక్ట్రిసిటీ దగ్గరనుంచి సోషల్ వెల్ఫేరు వరకు డబ్బు తక్కువేనని ప్రతిపక్షాలవారు అన్నారు. కాని డబ్బు సరిపోయింది డబ్బు ఖర్చుపెట్టవలసిన అవసరంలేదు, సౌకర్యాలు అక్కరలేదు అని ఎవరూ చెప్పలేదు. మూడవ ప్రణాళిక 805 కోట్ల రూపాయలలో 105 కోట్ల రూపాయలు కావాలి దానిలో 45 కోట్ల రూపాయలు లోటు మనం వన్ను వేసుకోవలసిన అవసరాన్ని అంగీకరించినప్పుడు పన్ను ఎవరిమీదా వేయకుండా ఏ విధముగా సంపాదించాలి? సెలెక్టు కమిటీలో యోధానుయోధులు ఉన్నారు. నేను వన్నుల విధానం తప్పు అన్నప్పుడు కావలసిన అయిదుకోట్ల రూపాయలకు సూచించే మార్గాలు యివి అనిచెప్పిఉంటే ప్రభుత్వ పక్షంలోఉన్న మేము అందరం వారిని అభినందించి ఉండేవారము. 5 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి కావలసిన రివిన్యూ ఏ విధముగా వసూలుచేయాలి అనే సూచనలు ఎమీ చేయలేకపోయారు ఏ బిల్లు ప్రవేశపెట్టినప్పటికీ ఏ లోటుపాట్లూ లేవని ఎవరూ చెప్పలేరు. ఆ విధముగా ఈ బిల్లులోకూడా లోటుపాట్లు లేవని ఎవరు చెప్పగలరు ? వాటిని చూపించి సవరించడానికి తగిన విధముగా నచ్చచెప్పినట్లయితే లోటుపాట్లను సవరించడానికి అభ్యంతరం లేదు. శ్రీ వెంగళరావుగారుచెప్పారు మినిమం రేటులో, డైర్లాండ్ రేటు తగ్గించడంలోనేకాదు, 20 ఎకరాల ఆయకట్టు భూమికి తగ్గించడం వారికి ఆ రోజున ఉన్న అభిప్రాయాన్ని బ

తగ్గించుకొని వచ్చారు. అసెంబ్లీలో ప్రతిఘటిస్తాం అనడమేకాక రైతులందరూ దండెత్తుతారన్నారు నేనుకూడా రైతునే. నేను నా నియోజకవర్గంలో తిరిగి వచ్చాను. రైతులకు కావలసిన సౌకర్యాలు యితోధికంగా కలుగజేయడం లేదనే అభిప్రాయం నా నియోజకవర్గంలో ఉంది పన్ను యివ్వడానికి అభ్యంతరం లేదు. నేను పూర్వపు జమీందారీ ప్రాంతంవాడను 1949 లో ఎస్టేట్లు hand-over అయిన తరువాత పూర్వం రెండు రూపాయలు ఒక రూపాయి ఉన్న పన్నులు ఒకేసారి 1949 నుంచి 9 రూపాయలు వేశారు Surcharge రు 1-0-0, 0-6-0లు అన్నారు. ఇదివరకు అణా, అణ్ణర ఉండేది అర్ధ రూపాయి వేశారు. అదికాదుఖాధ. వారికి కావలసిన సౌకర్యాలు లేక, వారికి కావలసిన ఎరువులను బ్లాకు మార్కెట్టులో కొనుక్కోవలసివచ్చి, బండి పట్టాలు బ్లాకు మార్కెట్టులో కొనుక్కోవలసివచ్చి, నీటి వనరులు ఏ విధముగానూ అభివృద్ధి చేయకపోవడం గురించి బాధగాని పన్ను పది రూపాయలు యివ్వడానికి బాధపడే రైతులు చాల తక్కువ మంది ఉన్నారు. వ్యవధిలేక ఇంతటితో ముగిస్తున్నాను.

శ్రీ ఆర్ తిరుపతిరావు (కరప)– అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వము వారు ప్రవేశపెట్టిన ఈ Taxation Bill ను సమర్థిస్తూ కొన్ని అమెండుమెంట్సు అయినా ప్రభుత్వమువారు తీసుకొని రావలసినదిగా కోరుతున్నాను తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు ఎప్పుడో కాటన్ దొరగారు కట్టిన ఆనకట్ట తప్ప నేటివరకు రెవెన్యూ ఖాతానుంచి ఒక్క రూపాయి అయినా ఖర్చుపెట్టి రైతులకు ఉపయోగము అయిన పని చేయలేదని చెప్పడానికి ఏమీ సందేహము లేదు. పన్నులు పెంచు అవుతున్నవి అనే ఆదుర్దా కలుగుతోంది వారికి కావలసిన సదుపాయాలు, కనీసం drainage బాగు చేయకుండా వున్న పరిస్థితులలో ఈ పన్నులు పెంచు చేయడము వల్ల రైతులు ఎంతో బాధపడుతున్నారు. ప్రభుత్వానికి డబ్బు అవసరం కనుక ఎంతో కొంత పన్ను వేసుకోవలసిన అవసరము వుంది. డెల్టా ఏరియాలో 14 సంవత్సరముల వరకు భూములున్నవి. Estates abolish అయిన తరువాత ఈ భూములలో resettlement 1958 లో జరిగింది. ఏదో ఒక రేటు ప్రభుత్వము ఏర్పాటు చేసి 4 సంవత్సరాలు అయినది. 80 సంవత్సరాల క్రిందట settlement జరిగినది. ఇంతవరకు ఏ విధమైన పెంచు చేయలేదని రెవెన్యూ మంత్రిగారు చెప్పినారని అనుకొంటాను. మా జమీందారీ ఏరియాలో resettelement 1958 లో జరిగింది. అప్పుడు 12వ తరము వరకు రు. 4, రు 5, ల పన్ను వేశారు. ఇవాళ minimum పెట్టి రు. 20 లు చేయడము అంటే చాల కష్టమైన విషయము కాకినాడ, రామచంద్రపురం తాలూకాలు డెల్టాకు చివరగా వున్నవి. సముద్రమునకు దగ్గరగా వున్నవి. అక్కడ ఎకరానికి 5, 6 బస్తాల కంటె ఎక్కువ పండని భూములు చాల వున్నవి. అటువంటి భూములకు cess, పన్నులు కలిపి రు. 26 లు కట్టాలంటే ఎంతవరకు ప్రజలు భరిస్తారో ప్రభుత్వము గుర్తించాలని మనవి చేస్తున్నాను. ఊడ్చేటప్పుడే ఎకరానికి 16 బస్తాలు పండుతుంది. ఇంటిలో వచ్చిపడతాయి అని అనుకొనడము పొరపాటు అతివృష్టి, అనావృష్టి దోషాలవల్లగాని, గోదావరి ముంపువల్లగాని

దెబ్బతిన్నప్పుడు 2, 3 సంవత్సరాలవరకు తేరుకోడానికి ఎలాంటి అవకాశము వుండదు ఈ పరిస్థితులు ఆలోచించాలి. సముద్రపు పోటు ఎంతవరకు వుంటుందో అంతవరకు saline land గా గుర్తించి, వాటికి minimum అనేది తీసివేయాలి. 100% కాకుండా ఏ 50%, 75% మాత్రమే 5, 6, తరాలు దాటిన భూములకు పెంచాలని మనవి చేస్తున్నాను ఎనమండరం రైతులము. మనము అంతా రైతుల దగ్గరకు వెళ్లాలి. కాని అసెంబ్లీ అంతమంది సభ్యులు మనమంతా రైతులము రైతు బిడ్డలను అని చెబుతున్నారు నిజమే. మనమంతా రైతు బిడ్డలమే కాని రైతులం కాము పండిత పుత్రులలాంటి వాళ్లము. ఎందుచేత అంటే మనము రాజకీయాలలో ప్రవేశించిన తరువాత వ్యవసాయము అనేది మరచిపోయామేమోననుకొంటాను. నామట్టుకు నేను భూమి ఎక్కడున్నది మరచిపోయాను. ఇంటికి వెళ్లినపుడు డబ్బు తెచ్చుకొంటాను తప్ప ఆ భూములకు వున్న facilities ఏమిటి అని తెలుసుకొనే స్థితి నాలో పోయినది. ఆ విధముగా మన రైతులమని చెపుతూ ఉద్రేకపడి పన్ను హెచ్చు చేయడానికి ప్రయత్నము చేస్తున్నారు అనుకొంటాను కాబట్టి minimum అనేది తీసివేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) —అధ్యక్షా, సెలెక్టు కమిటీనుంచి వచ్చిన బిల్లుపైన మాట్లాడమంటే ఒకరోజు అంతా మాట్లాడవచ్చు కాని సెలక్టు కమిటీలో 3 రోజులు మాత్రమే దీనిమీద చర్చ జరిగింది. మొదటి రోజులలోను మాకు కావలసిన information అడిగాము. కొంత ఇచ్చారు. కొంత వారిదగ్గర లేదని అన్నారు. ఇంకా తెప్పించవలసి వుంటుందని అన్నారు. ఇది పరిస్థితి. సుమారు 2000 పేజీల information ఇచ్చారు. ఇవ్వలేదని నేను అనడములేదు. ఆ ఇచ్చిన 2 వేల పేజీల సమాచారముకూడ సమగ్రముగా లేదు ఒకదానికి ఇంకొక దానికి సంబంధంలేదు కొన్ని చూస్తూవుంటే ఇది వుంటుందా అని ఆశ్చర్యము వేస్తుంది ఇది ఏమిటని అడిగితే పైపిస్టు mistake లేక telegram లో వచ్చిన mistake అయివుండవచ్చు అని చెప్పడం జరుగుతూ వచ్చింది. ఈపన్ను ఎవరిమీద ఎంతపడుతుంది ఎంత భరించగలరు అనే విషయాలు సమగ్రముగా ఆలోచించే దానికి అవకాశము లేకపోయింది, మేము ఇచ్చిన సవరణలున్నవి. ప్రజాభిప్రాయానికి తిరిగి పంపించాలని తిరిగి సెలెక్టు కమిటీకి పంపించవలసి వుంటుంది. "ప్రజాభిప్రాయానికి వెళ్లితే ఏమి మీరంతా ప్రజాప్రతినిధులు కదా. కావాలంటే ప్రజల దగ్గరకు వెళ్లి వారి అభిప్రాయము తెలుసుకొని రండి. ఈ బిల్లు వచ్చినది కాబట్టి ఇక్కడ కూర్చొని పూర్తిచేస్తాము" అని అన్నట్లయితే మరల Select committee ని వేసి Select committee కి పంపించవలసిన అవసరము వున్నదని మేము గాఢముగా నమ్ముతున్నాము. దీనిలో అనేక అవకతవకలున్నవి. ఈబిల్లు పన్ను అధికముగా అవుతుందా, లేదా అనే సమస్యకాదు ప్రభుత్వానికి మెజారిటీవుంది కాబట్టి 5 కోట్లు కాకపోతే 50 కోట్లు అయినా వేసి వసూలు చేసుకొనగలరు. మేము చేయగలిగినది ఏమీలేదు. Land revenue విషయంలో గత 100, 150 సంవత్సరాలుగా అంగీకరించబడిన సూత్రాలన్నీ వమ్ము చేయ

బడినవి. భూమిశిస్తు విధానము మారాలి. తక్కువ ఆదాయము వచ్చేవారిని మినహాయించి ఎక్కువ ఆదాయం వచ్చేవారికి graded system పెట్టాలని ఈరోజున 1962 లో కమ్యూనిస్టుపార్టీ చెప్పినదికాదు దాదాభాయ్ నౌరోజీ కాలమునుంచి కాంగ్రెసు చెపుతున్న మాటలే ఇవి. 1930 లో కరాచీ కాంగ్రెసు చెప్పినదే కాకుండా 1948 లో ఫైజ్‌పూరు కాంగ్రెసుకూడ చెప్పినది. అనేక పర్యాయాలు కాంగ్రెసు తీర్మానాలు చేస్తున్నది. కాని ఆ సూత్రాలు ఈ రోజున వమ్ము చేయ బడినది. ఈ విషయము పదేపదే చెప్పినా ఏమీ ఉపయోగములేదు. కొంతమంది సభ్యులు మాట్లాడుతూ రైతులమీద పన్నుభారం పడినా సెలెక్టు కమిటీ చాల మార్పులు చేసినది. రైతాంగంమీద పన్ను తగ్గించే దానికి సూచనలు చేసినది అని చెబుతున్నారు. అవన్ని పొరపాటు అని చెప్పవలసి వుంటుంది. 10, 12 కోట్లు రూపాయలు పన్నువేసే బిల్లు తెచ్చి 1 కోటి కాకపోతే 2, 3 కోట్లు రూపాయలు తగ్గించి, మిగిలినది అదేరకముగా వుంచితే అది పెద్ద concession కాదని చెప్ప వలసి వుంటుంది.

ఈ సందర్భములో ఒకరిద్దరు కాంగ్రెసు సభ్యులు, ముఖ్యముగా గోపిడి గంగారెడ్డి గారు ప్రవర్తనాన్ని గురించి కొంత అపహేళనగా మాట్లాడారు గంగారెడ్డిగారు సోషలిస్టు పార్టీలో సభ్యులుగా బెంచీలలో కూర్చున్నపుడు వారు ఆరోజున చేసిన ఉపన్యాసాలు వేరు. He has become more loyal than king himself ఈ రోజు ఆ ప్రక్కకు చేరేటప్పటికి కాంగ్రెసు నాయకులు, కాంగ్రెసు మంత్రులు, కాంగ్రెసులోవున్న తనతోటి సభ్యులు చెప్పేదానికన్న ఆయన చాలా మాట్లాడారు. తన నిజాయితీని రుజువు చేసుకొనేదానికోసము, వారు చాల loyal congressman అని చెప్పే దానికోసము ఆ రకముగా చెప్పేరేమో అని నాకు అనుమానము వేసినది అనుకోండి కాని ఏమైనప్పటికి గౌరవ సభ్యులు వారి అభిప్రాయాలు వారు చెప్పుకొనవచ్చు కాని వచ్చిన ప్రజలు అంతా ఎవరో వెలివేస్తారని, కట్టు చేశారని అందుచేత అందరూ వచ్చారని ఈ రకముగా * * * * మాట్లాడడము మాత్రము న్యాయముకాదు ఎన్ని గ్రామాలనుంచి, ఎంత దూరమునుంచి, ఎంత వర్షములోవచ్చి కుల కట్టుబాటు పెట్టి వెలివేస్తామన్నంత మాత్రాన ఇన్నివేలమంది వస్తారని వారు ఊహించడము అన్నట్లయితే ఉప్మ్రపతి ఇసుకలో తలదూర్చి ఎవరూ చూడలేదని లేకపోతే తెలుగులో చెప్పాలంటే పిల్లి కళ్లుమూసుకొని కుండలోని పాలు త్రాగుతూ ఎవరూ చూడలేదని అనుకొన్న రీతిగా వుంది తప్ప ఇంకొకటికాదు అందుచేత వారు కాంగ్రెసులో వుండవచ్చు కాని ఈ రీతిగా పన్నులభారమును అధికముగా మోసే రైతాంగాన్ని తూలనాడడము మంచిది కాదని ఈశాసన సభలో చెప్పక తప్పదు. నేను మరో విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకు రాదలచుకొన్నాను. వచ్చిన రైతులంతా కమ్యూనిస్టు పార్టీవారు, కాని కమ్యూనిస్టు పార్టీ పలుకుబడి క్రిందవున్న వారని కాని నేను చెప్పటంలేదు. నిజంగా మాకు అంత పలుకుబడే వుంటే మేము చాలా సంతోషించి వుండే వాళ్లము. అప్పుడు మాబలం ఇక్కడ యింకా ఎక్కువగా వుండేది శాసన సభలో, రాత్రింబవళ్లు సెలెక్టు కమిటీలో వేద

*** Expunged as ordered by the hon. Speaker.

రైతాంగంమీద, కష్టపడి భూమిమీద పని చేసుకొనే రైతాంగంమీద అధికమైన, వారు మోయలేనిభారం వేయవద్దని చెప్పాము తిరుపతిరావుగారు మాట్లాడుతూ మనమంతా రైతు బిడ్డలమని చెప్పుకొంటున్నాము. మనం మాటలలోనే రైతు బిడ్డలం, మనం భూములు మర్చిపోయాం, వ్యవసాయం మర్చిపోయాం, రైతు బిడ్డలమని వేరు చెప్పుకొని గ్రామాలకు వెళ్ళి డబ్బు తెచ్చుకోవటం తప్పితే మనకు, రైతు బిడ్డలకు సంబంధంలేదు అని చెప్పారు. అది వాస్తమని నేను చెప్పక తప్పదు ఆవిషయం అలా వుంచండి. ఈ ఎసంబ్లీలో చాలా మంది కాగ్రెసు సభ్యులు తమ తమ నియోజక వర్గాలలో పన్ను ఏ విధంగా పెరుగుతుందీ, అక్కడ రైతాంగానికి వచ్చే నికరాదాయం ఏ విధంగా వుంటుందీ పన్ను ఎంత భారంగా వుంటుందీ చెప్పారు ఎటువంటి సూత్రమూ లేకుండా రైతాంగంపై వేయటం జరుగుతున్నదని సెలవివ్వటం జగిగింది వాటన్నింటిని మంత్రిగారు తీవ్రంగా ఆలోచించాలని కొరుతున్నాను

గున్నయ్యగారు,అప్పారావుగారు,తిరుపతిరావుగారు అదేవిధమైన అభిప్రాయాలను వెలిబుచ్చారు. మూర్తిగారు mandate ప్రకారం నేను చేయితోడు చేస్తాను కాని ఈ బిల్లు పూర్తిగా absute గా వుందని చెప్పారు అందువల్ల రైతులపై ఎంతో అదనపు భారాన్నివేసే ఈ బిల్లును పునరాలోచించాలి. కావాలంటే దీనిని యింకోసారి పంపించండి. పది, పదిహేను రోజుల్లో కావలసిన సమాచారాన్ని అంతా దగ్గర వుంచుకొని సెప్టెంబరు మొదటి వారంలో సెలెక్టు కమిటీని సమావేశపర్చండి అక్కడ మనకు కావలసిన అయిదు కోట్ల రూపాయలో, పది కోట్ల రూపాయలో ఎవరి నుండి వసూలు చేయాలి, ఏ ప్రాంతం వారిపై ఎంతవేయాలి అనే విషయాలన్నీ సమగ్రంగా పరిశీలించండి. అలా మేము చేయము, మాకు మెజారిటీవుంది కాబట్టి మా ఇష్టంవచ్చినట్లు మేము చేస్తామంటే ఆపగల్గింది, మేము చేయగల్గింది ఏమీ లేదు. కాని ఇది ఎన్నో అవకతవకలతోవున్న బిల్లు, ఏసిద్ధాంతాలకు కట్టుపడని బిల్లు, మంత్రిగారు తమ ప్రారంభోపన్యాసంలో ఈ బిల్లు land revenue ను రేషనలైజ్ చేస్తుందని చెప్పారు. ఇది లాండ్ రెవెన్యూను రేషనలైజ్ చేయటం లేదు ఇంకావున్న అవకతవకలను పెంపొందిస్తూవుంది. దాని వల్ల తక్కువ పంటలు పండించే వారిమీద, ఎక్కువ కష్టాలు పడి పండించవలసిన భూముల మీద ఎక్కువ పన్ను వేస్తున్నారు. ఎక్కువ భూములువున్నవారిపై, బాగా పంటలు పండే ప్రాంతాలలో ఏదో నామకః కొంత పెరగవచ్చు. అందువల్ల దీనిని రేషనలైజ్-అంటే మేము చదువుకొన్న అర్థశాస్త్రాలు మానవశాస్త్రాలు అన్నీ మర్చిపోవాలి. ఎవరు ఎంత బీదగావుంటారో, ఎవరు ఎంత వెనుకబడివుంటారో వారి మీదనే అదనంగా వేయటం మా సూత్రం అంటే ఆరకంగా రేషనలైజ్ చేస్తుంది కాని యింకో విధంగా కాదని చెబుతున్నాను 'గ్రామాలలో schools కావాలని, రైతులకు ఎరువులు ఇవ్వాలని ఎన్నో కోర్కెలు ప్రతిపక్షంవారు కోరతారు. కాని పన్నులు వేయకూడదంటారు, పన్నులు వేయకపోతే డబ్బు ఎలావస్తుంది, రైతులకు కావలసిన రోడ్లు, schools, ఎరువులు వగైరా సౌకర్యాలన్నీ కల్పిస్తే ఎకరానికి 160 రూపాయలు వేసినా

రైతు అభ్యంతర పెట్టడు అతనికి కావలసింది సౌకర్యాలు. కాని ఎంత పన్ను అనేదు కాదు' అని వారు చెప్పారు. నిజమే వారికి సౌకర్యాలు కలుగచేసి వారి ఆదాయాన్ని పెంచితే దానిలో కొంత భాగాన్ని ఇవ్వటానికి రైతు వ్యతిరేకించడు. కమ్యూనిస్టు పార్టీ పన్నులు వేయకూడదని చెప్పటంలేదు కాని ఎవరిపై వేయాలన్నదే సమస్య ప్రభుత్వం బీదవారిపై, వెనుకబడిన ప్రాంతాలలో పన్ను వేసి ఆదాయం బాగావచ్చే వారిమీద నామకః ఏదో వేసే విధంగా బిల్లును సవరించింది. వాటి గురించి వివరంగా మా డిప్యూటీ లీడర్ నాగిరెడ్డిగారు తమ ప్రారంభోపన్యాసంలో చెప్పారు. సర్చార్జిని రద్దు చేయబోతున్నామన్నారు. హైదరాబాదులోని ఎగ్రికల్చరల్ ఇన్‌కమ్‌టాక్స్ గురించి చెబుతూ అది వసూలు చేయటం కష్టం కనుక అది రద్దు చేశామన్నారు. మంత్రిగారు ప్రారంభోపన్యాసంలో ఈ బిల్లులో గ్రేడెడ్ పద్ధతి పెడితే ఆ ఎగ్రికల్చరల్ ఇన్‌కమ్‌టాక్స్‌కు పట్టిన గతే పడుతుందని చెప్పారు ఆ దృష్టితోనే సర్చార్జిని రద్దు చేశారు. అసలు సర్చార్జి 10 రూపాయలలోపు కట్టుకొనేవారికి ఏమీ లేకుండా 10 నుండి 100 రూపాయలవరకు కట్టేవారికి రూపాయికి రెండు అణాలు, 100 నుండి 800 రూపాయలవరకు కట్టేవారికి రూపాయికి పావలా, 500 రూపాయలు పైన కట్టేవారికి అర్ధ రూపాయి చొప్పున అని వుంది ఇప్పుడు దానిని రద్దు చేసి పెద్ద పెద్ద వారి వద్ద ఖచ్చితంగా వసూలు చేయికుండా లెక్కలు తయారు కాలేదని మూడు సంవత్సరాలు వాయిదావేసి ఎక్కడో కొన్ని చోట్ల వసూలుచేసి దాని వల్ల వచ్చింది 50 లక్షలని చెప్పి, దాని వల్ల లాభంలేకుండావుంది కనుక రద్దు చేసి కుంట భూమిగలవాడికి, వేయి ఎకరాలు గల ఆసామికి ఒకే రీతిగా వేసే ఒక కొత్త సూత్రాన్ని ఇప్పుడు తీసుకువస్తున్నారు. గ్రేడేషన్ పద్ధతి అసాధ్యం అని మంత్రిగారు అంటున్నారు ఎలా అసాధ్యం? వేయదలచుకొంటే అనేక మార్గాలు వున్నాయి సెలెక్టు కమిటిలో నేను అనేక విషయాలు చెప్పాను ప్రతి వారు తనపేర వుంచుకోకుండా భార్యపేర, పిల్లల పేర వ్రాస్తున్నారు, అప్పుడు 50 ఎకరాలువున్న ఆసామి 10 ఎకరాలు వున్నవాడుగా కన్పిస్తాడు. అప్పుడు slat పద్ధతి పూర్ణాటు కాదా' అని మంత్రిగారు అన్నారు. భార్యా, మైనర్ కొడుకు, పెండ్లికాని కూతురు, వీరి మీద ఆధారపడిన తండ్రి, వీరందరినీ కలిపి ఎగ్రిగేట్‌గా తీసి కొనటానికి Constitution అడ్డం వస్తుంది, Hindu law అడ్డం వస్తుందన్నారు. నేను పెద్ద లాయర్‌నుగాను ఎడ్వకేట్ జనరల్‌ను కాను. Highcourtలో judge గా పనిచేయలేదు అందువల్ల నాకు law point తెలియదు ఎవరైనా ఎకరానికి నాల్గు రూపాయలు కట్టుకోవాల్సి వస్తుందని తన భూమిని ఏరాయి వారికి ధారా దత్తం చేస్తారని నేను అనుకోవటంలేదు. తన కుటుంబంలోని వారికే వ్రాస్తాడు. ఒక కుటుంబంలో ఒక వాటా దారుకు ఒక ఎకరం వుంటే ఈ rate వుంటుంది, రెండు ఎకరాలు వుంటే ఈ రేటు వుంటుంది, అయిదు ఎకరాలు వుంటే ఈ rate వుంటుందని చేయవచ్చును. ఏ విధంగా పంపకం చేసుకున్నా తన బిడ్డల మధ్యనే పంచుకోవలసి ఉంటుంది.

కాబట్టి ఐదు ఎకరాలు ఉన్నవాడు తన భార్యా బిడ్డలమధ్య పంచుకున్నప్పుడు తలకు ఒక ఎకరం రావచ్చు. కాబట్టి ఆ ఐదు ఎకరాలను మినహాయించుటకు ఎందుకు అంగీకరించకూడదు? నేను ఒక సవరణనుకూడ ఇచ్చాను. తలకు ఒక ఎకరం, మొత్తం కుటుంబంలో ఐదెకరాలు ఉన్నచో దానిని పన్ను నుండి మినహాయించండి. ఆతర్వాత gradation ప్రకారం 15 ఎకరాలకు ఒక రకంగాను 20 ఎకరాలకు మరొక రకంగాను పడుతుంది. ఇది ఏ విధంగా చట్ట విరుద్ధం ఔతుంది? కాని వేలకొలది ఎకరాల భూములు కలిగిన వారిపై పన్ను భారం మోపదలచలేరు గాన ఈ graded basis ను అంగీకరించలేదు. అందుచేతనే సర్చార్జిని రద్దు చేసింది. వేలకొలది ఎకరాలలో బొగాకు, వేరుసెనగ పండించే రైతులమీద, మామూలు రైతులమీద ఒకే రేటు పన్నును విధిస్తున్నది.

ప్రభుత్వం అనంతరామన్ కమిటీ ఆధారంగా పంట ఉత్పత్తి పెరిగిందని అంటున్నారు. కాని పంటలతోపాటు వారి ఖర్చులుకూడ పెరిగినవి. సెలెక్టు కమిటీకి పంపినట్టి Director of Statistics లెక్కలను గౌరవసభ్యులు శ్రీ పాముమూర్తిగారు ఏమాత్రమూ విలువ ఇవ్వకుండా ప్రోసివేయుటకు ప్రయత్నించారు ఆ లెక్కలలో అవకతవకలున్నావని ఆర్థిక మంత్రిగారు, రెవెన్యూ మంత్రిగారు సెలెక్టు కమిటీలో చెప్పారు. జాగ్రత్తగా ఆలోచించినచో ఎలాంటి అవకతవకలు లేవని తెలుస్తుంది. చిత్తూరు జిల్లాలో నీటి శిస్తు, భూమి శిస్తు, ఇరిగేషన్ ఖర్చులు 130/- రూ॥ లు ఎలా ఔతుందన్నారు. నేను స్వయంగావెళ్ళి డైరెక్టరును విచారించగా ఆయన అది అగ్రికల్చరల్ డిపార్టుమెంటు వారు తయారుచేసిందని చెప్పారు. వారు వెంటనే phone చేసి కనుగొనగా అది forms లో oil engines పెట్టి చేయు ప్రదేశాలలోని average లెక్కలని చెప్పారట. కాబట్టి ఆ లెక్కలన్ని తప్పులు. బాధ్యత గలిగిన ప్రభుత్వం చెప్పవలసిందికాదు. కాబట్టి అలాంటి ఆయిల్ ఇంజన్లు పెట్టి వ్యవసాయంచేయు రైతుల భూములను మినహాయించండి ఆలాంటి ఖర్చులకయ్యే వడ్డీని మినహాయించిన వచ్చిను గోదావరి డెల్టాలోని భూములలో 20, 30 రూ॥ లు మిగలవచ్చు. కాని మామూలు భూమిని కొని పండించేవారు బాగుపడుతారు అనుకోవద్దు. వడ్డీ క్రింద 150/- నుండి 200/- రూ॥ లు, సూపర్ విజన్ అయ్యే ఖర్చులు మొత్తం దాదాపు 200/- నుండి 250/- రూ॥ ల వరకు ఔతుంది. అందువల్ల ఆదాయం ఏ మాత్రమూ పెరగకపోగా ధరలుమాత్రం విపరీతంగా పెరిగిన మాట వాస్తవం. పంటల విలువకంటె వస్తువుల ధరలు 20 రెట్ల వరకు పెరిగినవి. భార్యా భర్తలిద్దరు కష్టపడి, వారి శ్రమకు ఖర్చు వేసుకోకపోతే మాగాణిభూమిలో బాగా పండితే 200/- నుండి 300/- రూ॥ లు మంచి మెట్టలో 150/- నుండి 200/- రూ॥ లు; వనికిమాలిన మెట్ట లేక వర్షాకాల్వలక్రింద 50/- నుండి 100/- రూ॥ ల వరకు వస్తుంది. ఈ విషయం ఎవరు నిరాకరించలేరు ఆ ప్రకారం ఒక కుటుంబం బ్రతకాలంటే 500/- రూ॥ లు ఐనా కావాలి. కాబట్టి ఐదు ఎకరాలమ వస్తు నుండి మినహాయించుట న్యాయం. Land revenue ను rationalise చేశామంటున్నారు.

మేము సెలెక్టుకమిటీలో మొన్నిదవ తారీఖున కొన్ని లెక్కలు అడిగాం. ఆలెక్కలు రెవెన్యూబోర్డులోగాని, సెక్రెటేరియట్‌లోగాని లభించలేదు. తాసిల్‌దార్ల దగ్గరనుండి, కలెక్టర్ల దగ్గరనుండి తెప్పించవలసి వచ్చింది వాటిని ఎంతవరకు పిలైతే అంతవరకు తెప్పించి పెడతామన్నారు. టెలిగ్రాములు పంపించారు. కొంతవరకు తెప్పించారు కాని కొన్ని తాలూకాల, కొన్నిజిల్లాల లెక్కలే రాలేదు. కొన్ని తాలూకాల భూములు ఇచ్చారుగాని ఎంతపన్ను వసూలు చేయబడుతున్నదో ఇవ్వలేదు. చిత్తూరు జిల్లాలోని వాయల్పాడు తాలూకా చెరువుల లిస్టు ఇవ్వలేదు. ఈవిధంగా లెక్కలు చాలా అసమగ్రంగా మాకు ఇవ్వబడినవి. చెరువుల లిస్టు ఇచ్చిన ప్రాంతాలలో పన్ను రేటు ఏవిధంగా ఉన్నదీ తెలుపలేదు. ఇప్పటికి 22 రోజులైనా నేటికికూడ అన్ని వివరాలు రాలేదు. ఎందుకురాలేదని ప్రశ్నిస్తే ఆవివరాలు తాసిల్‌దార్ల దగ్గరినుండి కలెక్టర్లద్వారా రావలసి ఉంటుందని సమాధానమిస్తారు. 10 కోట్ల రూపాయలపన్ను రైతులమీద అదనంగా వేయదలచినప్పుడు కనీసం బిల్లును ప్రతిపాదించేముందు తన సెక్రెటేరియట్ ద్వారానో, రెవెన్యూ బోర్డు ద్వారానో ఇలాంటి సమాచార మంతా సేకరించి ఎక్కడెక్కడ ఎంత పన్ను రేటు ఉన్నదీ, దేనిమీద ఎంతపన్ను విధించవలసిందీ పరిశీలించి బిల్లును తయారుచేయవలసింది అలా ఒక రిపోర్టును ఆధారం చేసుకొని బిల్లును తయారుచేయకుండా నాగిరెడ్డిగారు చెప్పినట్లు దున్నపోతు ఈనిందంటే గాటనుకట్టండి అన్నట్లు దేనిమీద ఎంతపన్ను పడితే ఎంత percent పెరుగుతుంది అన్న ఆలోచన లేకుండా బిల్లును రూపొందించడం జరిగింది. సెలెక్టు కమిటీ విచారణ తర్వాత కూడా అదేపరిస్థితి ఉన్నది. Equitable గా పన్నులను పెంచామంటున్నారు . ఇప్పుడు కాంగ్రెసు సభ్యులు కొంతమంది సభ్యులు చెప్పినట్లు గోదావరి, కృష్ణా డెల్టాలలోని తేలాండ్ భూములు సముద్రం నీటిలో మునిగిపోయి saline nature కలిగిన కైకలూరు, నరసాపూర్, బందర్, అమలాపురం, రాజోలు అలాగే గుంటూరు జిల్లాలో రేవల్లి మొదలైన తక్కువ తరాలను కృష్ణా, గోదావరి నీరు అక్కడకూడ పారుతున్నదని ఇతర సస్యశ్యామలమైన ప్రాంతాలతోపాటు సమానంగా పెంచడం ఎలా న్యాయమనుపించు కుంటుంది. ఇదివరకు 8 లక్షలు కట్టు ప్రాంతంలో ఇప్పుడు 22 లక్షలు కట్టవలసి వస్తున్నది. అక్కడ పంట ఎంత పండుతున్నది? కృష్ణాజిల్లాలో గుడివాడ, గన్నవరం, పశ్చిమగోదావరి జిల్లాలో ఏలూరు మొదలైన తాలూకాలలో పండేపంట ఎంత? ఆపంటకు, ఈపంటకు పోల్చుకొన్నప్పుడు, పన్ను ఈరీతిగా ఉండకూడదు వేరే రీతిగా ఉండవలసి ఉంటుంది. కృష్ణా గోదావరి జిల్లాల మాదిరిగానే అన్ని ప్రాంతాలమీద 25, 26 రూపాయలు వేయడం న్యాయంకాదు. ఇక తెలంగాణాను తీసుకొందాము. తెలంగాణాలో మాగాణిరేట్లు ఎక్కువగాఉన్నాయి అడిషనల్ వెట్ అసెస్‌మెంటుతోబాటు తెలంగాణాలో మెట్టభూములమీద సర్చార్జీ వేశారు. మాగాణీ భూములమీద సర్చార్జీ వేయలేదు ఎందుకని వేయలేదు? తెలంగాణా ప్రాంతంలో నీటితీరువ యిప్పటికే ఎక్కువ ఉన్నది. అటువంటి దానిపై,

యిప్పుడు యింకా ఎక్కువ వేయడం న్యాయంకాదని మాత్రమే మినహాయించారు. తెలంగాణాలో యిప్పటికే చెరువులక్రింద ఉన్న భూములకు పన్నులు ఎక్కువగా ఉన్నదని, అదేన్యాయం కాదని అనుకొంటూ, ఈ బిల్లువల్ల 100% 200% పెంచడం న్యాయంకాదని మనవిచేస్తున్నాను. ఒక ప్రాంతంలో తక్కువఉంటే, ఎక్కువ ప్రాంతంలో ఉన్న రేటు ఆప్రాంతానికి వేస్తున్నారు. దేవరకొండలో తక్కువ ఉంటే, నిజామాబాదులో ఉన్న రేటును చూపించి ఆరేటు విధిస్తున్నారు. అందరికి, అన్ని ప్రాంతాలవారిపై సమంగా పన్నువిధించాలని సమాన దృక్పథం అవలంబిస్తున్నారు. ఇది ఏమిన్యాయమని అడుగుతున్నాను. ఇది రేషనలైజేషన్ ఏ విధంగా అవుతుందో నాకుతెలియదు ముఖ్యమంత్రిగారు నిన్న బహిరంగ సభలో మాట్లాడుతూ "మూడవ పంచవర్ష ప్రణాళికకు కేంద్రం 200 కోట్ల రూపాయలు యిస్తారు, 50 కోట్ల రూపాయలు మనం పన్నులద్వారా వసూలు చేసుకోవా"లని అన్నారు, అదే మనం 50 కోట్ల రూపాయల పన్నులు, అదనంగా వేసుకుంటేనే ఆ 200 కోట్లు, కేంద్రం యిస్తామని చెప్పినట్లుగా ధ్వనిస్తూ ముఖ్య మంత్రి మాట్లాడారు డబ్బుకావాలని అనుకొన్నప్పుడు, ఎవరిమీదపడితే వారిమీద గ్రుడ్డితనంగా పన్నులు పెంచడం న్యాయమా? నూటికి నూరుపాళ్లు పెంచాలి అనడం ఏ సూత్రప్రకారం న్యాయం? ఏవిధంగా Land revenue ను rationalisation చేయగలము? అనంతరామన్ కమిటీ రిపోర్టు అధారంగానే పన్నులను పెంచాలని సెలక్టు కమిటీలో అన్నారు. భూమిని నాల్గురకాలుగా వర్గీకరించాలని, నీటివనరులను ఆరు రకాలుగా వర్గీకరించాలని అనంతరామన్ కమిటీ సూచించింది భూమిమీద పన్ను 24 రకాలుగాఉండాలని ఆకమిటీ చెప్పింది. మెట్ట శిస్తును 8 రకాలుగా నీటివనరులను వాలుగురకాలుగా, ఈ బిల్లులో చేశారు. ఇలా వర్గీకరించడంవల్ల 20 ఎకరాలలోపు భూమి ఉన్నవారిపై ఎక్కువ భారం పడుతున్నది. దీనికి కావలసిన లెక్కలన్ని నేను బయటపెట్టగలను. కాని సమగ్రమైన సమాచారము ప్రభుత్వం ఇవ్వలేదు, పైపెముకూడాలేదు. చెరువుల క్రింద ఉన్నభూములపై, తుని, శ్రీకాకుళం, పెద్దాపురం, అదిలాబాదు, నల్లగొండ, కరీంనగరం మొదలైన ప్రాంతాలలో పెద్దభారం వేస్తున్నారు. ఇది చాలా అన్యాయం. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాల సమాచారం, దగ్గర పెట్టుకొని ఈ బిల్లుతయారు చేస్తే ఈ విధమైన అన్యాయాలు జరిగేవికావు. కాని మెజారిటి ఉందికాబట్టి ఏవిధంగా నైనా శాసన సభచేత ఆమోదింప చేయవచ్చు ననే ఉద్దేశ్యంతో తెచ్చిన బిల్లులా ఉన్నది, అధికారం ఉందికాబట్టి ఈ విధంగా చేయడం న్యాయంకాదు. అసలు ఈబిల్లు తయారుచేయుటలో, అధికవన్నులు విధించుటలో ప్రభుత్వానికి ఏదైనా ఒక సూత్రం అంటు ఉన్నదా అని అడుగుతున్నాను ఈ రోజున ప్రభుత్వం ఇచ్చిన లెక్కలను తీసుకొన్నట్లు అయితే ఈ పన్నులవల్ల 5 కోట్ల 40 లక్షల రూపాయలు ఆదాయంవస్తుందని చెప్పినది కాని వాస్తవంలో అదికాదు. మేము సెలెక్టు కమిటీలో అడిగాము. ఈ 5 కోట్ల 40 లక్షలలో irrigated dry అంటే మెట్ట భూముల క్రింద నమోదుఅయి, నీటిని

తీసుకొని పండిస్తున్న భూమి, ఇరిగేషన్ ఆక్టు క్రింద వస్తున్నటువంటిది ఎంతఉంది అంచే మాకుసరియైన సమాధానంరాలేదు Land revenue additional assessment లో గాని ఇరిగేషన్ సెస్సుక్రింద యిచ్చిన లెక్కలలోగాని తాలూకాల వారీగా భోగట్టాయివ్వలేదు ఈ రోజున మేము అడిగితే తాలూకాలవారిగా లేవు, వ్యవధి కావాలని అంటున్నారు తెలంగాణా ప్రాంతంలో నీటిని తీసుకొని, మెట్టభూములు సాగుచేసుకొనే అవకాశంలేదు Consolidated wet ఉంది. ప్రభుత్వ రిజార్డులో cosolidated wet అన్నపదమే ఉన్నది. అంచే వర్షాలు బాగాపడినప్పుడు ప్రభుత్వానుమతితో అదనంగా సాగుచేసే భూములు ఆ విధంగా వారు సాగుచేసుకొంటున్నారు దీనిమీద మామూలుగా పన్నులు పడతవి. ఇప్పుడు అదనంగా దానిమీద పన్నులు వేస్తున్నారు Irrigated dry నీటితీరువ 16 లక్షల ఎకరాలు ఉంది, 82 లక్షల రూపాయలు వస్తుందని ఎపెండెక్సు రెండులో అన్నారు. మేము మా మినిట్సు అండ్ డిస్సెంటులో ప్రాశాము అసలు తెలంగాణాలో లేనేలేదని. Consolidated wet కాకుండా, అదనంగా సాగు అయ్యే భూములు ఏమీలేవని మేము చెప్పాము మా సభ్యులేకాకుండా, కాంగ్రెస్ సభ్యులుకూడ ఆ విషయం చెప్పేరు మరి దీనికి యేరేటు పడుతుందో తెలియదు, Consolidated wet మీద ఒక కోటి రూపాయల ఆదాయం వస్తుంది. దీని లెక్కలు ఈ బిల్లులో చేర్చలేదు ఆ అయిదు కోట్లు చిల్లర ఈ ఒక కోటి కలుపుకొంచే ఆరు కోట్లపైచిల్లర అవుతుంది, వీటిపై సెస్సులు— ఆంధ్ర ప్రాంతానికి ఎనిమిదణాలు, తెలంగాణాకు అయిదణాలు అదనంగా చెల్లించుకోవలసి ఉంటుంది. పోనీ భూమి రెండు సమానంగా ఉన్నదనే ప్రాతిపదికపై ఆరు అణాల చొప్పున వేస్తే ఆరు కోట్ల ఆదాయం రావచ్చు "సెస్సులు ఈ యాక్టు క్రిందకురావు. District Boards Acts క్రిందకు వస్తాయి." అని ప్రభుత్వం అంచే అనవచ్చు. కాని మొత్తంమీద ఏ రూపంలో ఉన్నా, ఏ పన్ను పేరుతో వేసిన రైతే చివరకు చెల్లించుకోవలసి ఉంటుంది ఆ విధంగా చెల్లించకపోతే ఆ రైతు యొక్క ఆస్తులు జప్తు చేసి వసూలుచేస్తారు. ఈ సెస్సులతో మొత్తం 8 కోట్లు వస్తుందని ప్రభుత్వ లెక్కలవల్లే తెలుస్తుంది. సెస్సులను పెంచుతామని నోటిఫికేషన్ యిచ్చారు. నీటితీరువను పెంచుతున్నారు, అలాగే మెట్ట భూముల నీటితీరువను పెంచుతున్నారు. మెట్ట శిస్తునూటికి 70 % పెంచుతామని అన్నారు. దానికి ఏ రేటు వేస్తారు? నీటితీరువను నూటికి నూరుపాళ్లు పెంచారు. పెంచినచోట్ల 15 రూపాయలు కన్న పెంచకూడదని అన్నారు. అందులో ఒక చిక్కు ఉన్నది. ఒకే కృష్ణకాలువ క్రింద భూములలో కొన్ని చోట్ల బాగా పండుతాయి. కొన్ని చోట్ల పండవు. కాని ఈ రోజున కృష్ణా గోదావరి అన్న పేరు ఉంచేచాలు, పన్నులు వేయండి అనే పంధాలో ప్రభుత్వం ఉన్నది. కాని ఆ సిద్ధాంతం మాత్రం మంచిదికాదని ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను. ఒకే గ్రామంలో consolidated wet ఉంటుంది. అక్కడే irrigated dry కూడ ఉంటుంది. అలా ఉన్నప్పుడు వారు 20

రూపాయలు కాక 26/- కట్టుకోవాలని అంటున్నారు. ఇది ఏమి నేషనలైజేషనో తెలియదు పేరువింటినే ఆశ్చర్యంగా ఉంటోంది. అందరికి Uniform చేయ్యాలి కాబట్టి Dry Irrigation కు Minimum rate పెట్టుతామని చెప్పవచ్చును. గాని వారు యిచ్చిన లెక్కలే మంత్రిగారి దృష్టికి మరొక పర్యాయం తీసుకొని వస్తున్నాను. ఈ లెక్కలు ఆధారంగా చేసుకొని ఏమి చేయ్యమంటారో చెప్పండి మేము ఏమి సలహాలు యివ్వగలమో చెప్పండి శ్రీకాకుళం జిల్లాలో 40 వేల ఎకరాల irrigated dry వున్నది. దానిపై 69 వేల 178 రూపాయలు ఎసూలు చేస్తున్నామని చెప్పారు. ఎకరాకు ఎంతో లెక్క కట్టితె 1-8-0 పడినది. మరి యీ లెక్కలు ఎట్లా సరిపోయాయో చెప్పండి. 1-8-0 చొ॥ శ్రీకాకుళం జిల్లా అంతటికి సగటున పడింది. అంటె కొన్ని చోట్ల 5 రూ. చొ॥ వసూలు చేస్తే మరికొన్ని చోట్ల 0-5-0 వసూలు చేయాలన్న మాట. తరం rates, water rates కూడా యిచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో ఏమూల చూసుకున్నా 1-8-0 కు తగ్గలేదు. Average ను work out చేసి 1-8-0 వచ్చిందని చేసే లెక్కలు కుర్ధ తప్పు అని భాయం అవుతుంది. అదే రీతిగా అనంతపురం జిల్లాలో 52 వేల 588 ఎకరాలు వున్నాయి. ఆ భూములపై £2 వేల 480 రూపాయలు వసూలు చేస్తున్న ఇట్లు చెప్పారు సగటు లెక్క కట్టితే 62 నయాపైసాలు అయింది అంటె కొన్ని భూములపై 10 నయాపైసాలు చొ॥ కొన్నింటిపై 1-0-0. 1-8-0 వసూలు చేయాల్సివుంది. ఇవన్ని చూస్తె యీ లెక్కలు చాలా fantastic గా కనబడుతున్నాయి తప్పితె యింకేమి కనుపించడం లేదు. పోతె యీ లెక్కలు తాలూకావారీగా యివ్వండి అంటె యింతవరకు మాకు ఆ లెక్కలు యివ్వలేదు. ప్రస్తుతం యిక్కడవున్న లెక్కలు చూస్తే యిందులో ఎనైన్నా తప్పులు వెదకవచ్చును. ఏరేటు ఎక్కడపడుతుందో చెప్పడం కష్టంగా వున్న పరిస్థితి ఏర్పడుతుంది మాకు. ఆర్థికమంత్రిగారు సెలెక్టుకమిటీలో పెద్ద మార్పులుచేశాము కాబట్టి మినహాయించము అని అంటున్నారు. వారు ఏ విధంగా చెప్పుకున్నా మాకునిమిత్తంలేదు గాని మేము చెప్పేదిమాత్రం చెప్పకమానము. షెడ్యూలులో 79 చెరువులు మాత్రమే నీటివనరులుగా పేర్కొన్నామని అంటున్నారు నిజమే 79 వున్నాయి మొదటవున్న బిల్లు ప్రకారం 8 నెలలకు మించిన నీటివనర్లుకల భూములపై (అంటె చెరువులుగాని, నదులుగాని, ప్రాజెక్టులుగాని, ఏదైనాసరే) ఎకరాకు 25-26 రూ॥ ల వరకు కిస్తువుండాలని అన్నారు. ఈ sheduled లో కూడా చాలా అవకతవకలు వున్నాయి. అపంగతి వేరే చెప్పుతాను. నేను అన్నింటిని work out చేయలేకపోయాను. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతం అంతటికి workout చెయ్యాలంటె అది ఒక్కరివల్ల సాధ్యంఅయ్యే పని కాదు. అసలు ఎక్కడనుంచి work చెయ్యాలో కొన్నిరోజులు కాగితాలు తిరగ వేస్తేగాని సాధ్యంకాలేదు గాని నేను work-out చేసినంతవరకు మీదృష్టికి తెస్తున్నాను. మాముందు వుంచిన statement లో 8 నెలలు water sources గలిగి సాగుఅయ్యే భూముల వివరాలు వున్నాయి. ఆంధ్రప్రాంతానికి సంబంధించి

నంతవరకు 8 నెలలకు మించినటువంటి నీటివనర్లుగల భూములన్నింటిని First class water sources క్రింద జమకట్టి Collectors notify చేశారు ఆ లిస్టు కూడా మాముందు వుంచారు. విశాఖపట్టణం జిల్లాకు సంబంధించిన సమగ్రమైన లిస్టు యివ్వవలసిందని (1959-60-61 సంవత్సరములకు) అడిగితె టెలిగ్రాములు పంపించి తెప్పిస్తామని చెప్పారేగాని యివ్వలేదు. ముందుగా 8 నెలలు water sources వున్న భూములనితేల్చివేసి 20 రూపాయలు పన్ను వేసిన తరువాత మినహాయించమని కోరితె ఏమిప్రయోజనం? అందుచేత యీ బిల్లు రాకముందే అసలు ఏ భూములను 8 నెలలు water sources గల వాటిగా పరిగణిస్తారో Collectors ముందుగానే notify చేయాలని కోరాంగాని అలాగచెయ్యలేదు. అసలు యీ కలెక్టర్లు ఏ సూత్రము అనుసరించి ఫలానా భూములు 8 నెలలు water sources గల వాటిగా notify చేశారో చెప్పమని కోరుతున్నాను. P.W.D. Executive Engineers యిచ్చిన లెక్కలప్రకారం notify చేశామని చెప్పవచ్చును గాని కలక్టర్లే స్వయంగా ఆ చెరువులుఉన్న గ్రామాలకుపోయి ఆవి ఎన్ని నెలలు నిండుగా వుంటాయో తెలుసుకోడానికి ప్రయత్నించలేదుకదా? ఆ Executive Engineers అయినా ఏ సూత్రంప్రకారం ఆ లెక్కలు యిచ్చారో చెప్పమని కోరుతున్నాను ఒకచెరువు ఒకపర్యాయం నిండితె యిన్ని ఘ. అ. నీరు వుంటుందని సంవత్సరానికి 30" వర్షం పడితె మూడు పర్యాయాలు నిండుతుందని గాని లేక June నుంచి December వరకే వర్షాలు పడితె 2 పర్యాయాలె నిండి ఒకపంటమాత్రం పండుతుంది అని అంచనాలు ఏదైనా వేశారా? అని అడిగితె బహుశా ఆవిధంగానే చేసివుంటామని మంత్రిగారు సమాధానం యిస్తారు ఒకవేళ ఆ విధంగా చేస్తే ఆ భూములను మాముందు పెట్టమన్నాము. గ్రామాధికార్లు ఏ రిపోర్టులు అయితె యిస్తారో వాటిని ఆధారం చేసుకొని, ఇంజనియర్లు తమ technical knowledge ను ఉపయోగించి యీ లిస్టులను తయారు చేశారని చెప్పడం న్యాయంకాదని నేను మనవి చేస్తున్నాను. ఇక యీ Minor Irrigation sources నిర్ణయించడానికి కలెక్టర్లకు అధికారాలు యివ్వబోతుమన్నారు. ఇందుకోసం కొన్ని సూత్రాలను నిర్వచించి Act లో పెట్టండని కోరుతున్నాము. కలెక్టర్లు ఆ సూచనలకు మించి ఏమీ చేయకూడదని స్పష్టం అందులో పొందుపరచాలి. ఆ విధంగా కాక Collector యిచ్చిన తీర్పు final అంటె రైతులు కోర్టుకు పోయి తమ హక్కులను రక్షించుకోడానికి వీలుండదు. ఇక ప్రతివారు Court కు పోతె ప్రభుత్వానికి పన్నులు వసూలుకావు. అసలు యీ రైతులపై యీ రకంగా పన్నులువేసేకంటె Motor Vehicles taxes evasion కొన్ని కోట్ల రూపాయలవరకు వుండగా ఆ డబ్బును వసూలు చేయడానికి ప్రభుత్వం ఏమిచేయలేక పోయింది. కాని రైతాంగానికి మాత్రం కోర్టుకు పోయే హక్కు కలుగజేయడానికి ప్రభుత్వం నిరాకరిస్తున్నది. శ్రీకాకుళం జిల్లాలో 877 నీటివనర్లు 8 నెలలకు మించినదని notify చేసారు. గాని ఆ నీటివనర్లు క్రింద ఎంత సాగవుతున్నదో తెలియపరచలేదు వీటి అన్నింటి క్రింద 8 నెలలకు మించి నీరు వుంటుందా? బ్రహ్మాండం అయిన నీటివనర్లు వున్న

ప్రాంతం అనిచెప్పుకొనే గోదావరి జిల్లాలలోనే మూడవ పంటకు నీరు ఇవ్వడం లేదు. కొన్ని ప్రాంతాలలో రెండవ పంటకే నీరు యివ్వలేదు అలాంటప్పుడు శ్రీ కాకుళం జిల్లాలో 8 నెలలు కల నీటివనర్లు 877 వున్నాయని చెప్పడం నిజంగా సాహసమే అనిపించకుంటుంది. అదేవిధంగా విశాఖపట్టణం జిల్లాలో 277 వున్నాయని లిస్టులో చూపబడింది. మా పార్టీ సభ్యులు అయిన శ్రీ గోవిందరావుగారు ఆ ప్రాంతంనుంచే వచ్చారు. వారు చెప్పింది ఏమంటే 1959, 60, 61 సంవత్సర పంటలలో estates లో ప్రతి చెరువుకు కొంత మట్టి వేసి దానిని 8 నెలలు పారే చెరువు అని declare చేసినటువంటివి కొన్ని వందలు వున్నాయని. ఆ లిస్టు యిమ్మంటే యివ్వలేదు. అంతే కాదు, East Godavari లో 1080 చెరువులు వున్నాయని అన్నారు Minor Irrigation క్రింద జమకట్టి 8 నెలలు లోపల పారే చెరువులు ఎన్నో నేను లెక్కకట్టగా 1348 చెరువులు ఉన్నాయని తేలింది. రామచంద్రపురం తాలూకా రాజోలు, కొత్తపేట, అమలాపురం కాకినాడలలో ఎంతభాగం కాల్వలక్రింద సాగవుతున్నాయో అది వేరే చెప్పాను. మెట్ట తాలూకాలనుకున్న వాటిల్లో 1060 చెరువులలో 8 నెలలకు పైబడినీరు వుంటుందని అంచనా వేసి కలెక్టర్లు రైతులపట్ల న్యాయంగా ప్రవర్తిస్తున్నారా లేదా అనిపిస్తుంది. ఇక పన్నులు వసూలు న్యాయంగా జరుగుచున్నదా అని చూచుకొంటే కొంతమంది కలెక్టర్లు (వారి పేర్లు కూడా చెప్పగలను) న్యాయంగానే పన్నులు వసూలు చేస్తున్నారు కొంతమంది కలెక్టర్లు వ్యక్తిగతంగా నిష్పక్షపాతబుద్ధి గలవారే. వారుకూడా యీ లిస్టులపై గుడ్డిగా ఎలాగ సంతకాలు చేసారా అని నాకు ఆశ్చర్యం కలుగుతోంది మెట్ట తాలుకాలు అనుకున్నటువంటి యీ నాలుగు తాలుకాలలో 1060 చెరువులు 8 నెలలు పైబడి నీరు వున్నటువంటివి గాను 8 నెలలు లోపల నీరు వున్నటువంటివి 1668 అని నిర్ణయించారు. పెద్దాపురం తాలూకాలో 328 చెరువులు వున్నాయి. మంత్రులు యింకా యితర కాంగ్రెసు నాయకులు కూడా తాము రైతులమనే చెప్పుకోవచ్చు.

శ్రీ రాపుభావనరావు —అధ్యక్షా, మనము develop కావాలంటే పన్నులు భరించాలి 1947 నుంచి చూచుకుంటే 1961 వచ్చేటప్పటికి మనం ఎంతగానో అభివృద్ధి చెందాం. అనేకరకాలుగా 2 రు. లు గురించి 9 రు. లకు 9 నుంచి 17 రూపాయలకు పన్నులు కట్టాం. ఇప్పుడు 23 రూపాయలు కట్టబోతున్నాం. నేను చెప్పేదేమంటే మనకు ఏవిధంగా యిప్పుడు development కనబడుతున్నదో ఆ విధంగానే రైతు పన్ను యిచ్చుకోడానికి బాధపడడు.

శ్రీ పి. సుందరయ్య — నరేనను కోండి. వారికి తిరుపతిరావు గారు సమాధానము యిచ్చారు. వారు కూడా పిఠాపురం ప్రాంతం నుంచి వచ్చారు కాబట్టి వారికి తెలుసును వారి ప్రక్కనే వున్న పెద్దాపురం తాలూకాలో 8 నెలలకు మించి నీరు గల చెరువులు 328 అని కలెక్టరు గారు declare

చేశారు ఇది న్యాయమేనా ఆలోచించమని కోరుతున్నాను. ప్రత్తిపాడు తాలూకాలో 171 చెరువులు వున్నాయి. రాజమండ్రి తాలూకాలో 425 చెరువులు వున్నాయి. పిఠాపురంలో 22 చెరువులు వున్నాయి. అదే విధంగా ఎల్లవరంలో 125 చెరువులు వున్నాయి ఇవన్నీ 8 నెలలు మించి పారుతాయి. అంటే చాలా ఆశ్చర్యం వేస్తుంది ఎల్లవరంలో 102 ఉన్నాయని, west గోదావరిలో 95, కృష్ణాలో 95, గుంటూరులో (8 నెలలకు లోపు ప్రవహించే చెరువులు 149 వుంటే) 160 ఎనిమిది నెలలకు మించి ప్రవహించే చెరువులని వేరొక్కన్నారు. నెల్లూరులో 268 minor చెరువులు 128 8 నెలలకు మించి ప్రవహించే చెరువులని' కర్నూలులో 65, కరువుతో బాధపడుతున్న అనంతపురంలో సంవత్సరానికి ఎనిమిది నెలలు guarantee గా నీరు ప్రవహించేవి 40 చెరువులని చిత్తూరులో 302 చెరువులని listలో వేరొక్కన్నారు. ఇక తెలంగాణాకువస్తే, మెదక్‌లో 895 చెరువులు, నిజామాబాదులో 164, నల్లగొండలో 95, హైదరాబాదులో 16 అ ని వే రొ క్కా న బ డి న వి ఏ సూత్రాన్ని అనుసరించి యిదివరలో, కలెక్టర్లకు అధికారం యిచ్చినప్పుడు, వారు వేలకొలది చెరువులను ఎనిమిది నెలలకు మించి నీరు నిలువవుండు చెరువులుగా declare చేశారో, ఇప్పుడు కూడా ఆ కలక్టర్లు యిచ్చిన schedule లో ఆ విధంగానే వుంది. రెండవ రకం అని చెప్పి 9 నుండి 15 రూపాయలవరకు విధించబడుతున్న చెరువులలో నీరు ఆ రకంగా ఉండడం లేదు. అట్లా పన్ను వేయడం న్యాయంకాదు ఈ లెక్కలు ఎంత దారుణంగా వున్నాయో తెలుపడానికి యిదంతా చెప్పుతున్నాను తిరిగి జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుంది. తెలంగాణాకు సంబంధించి కొన్ని లెక్కలు మీముందు పెట్టక తప్పదు కరీంనగరం జిల్లాలో మూడువేల పా రే (perennial) చెరువులున్నాయని list యివ్వబడినవి Sultanabad తాలూకాలో సుమారు 800 చెరువులున్నాయని వేరొక్కన్నారు. వాటి క్రింద సగటున 5 ఎకరాల నుండి, పది ఎకరాల భూమి వుంటుంది. వీటిని 'కుంటలు' అంటారు. మూడు నెలలకంటె ఎక్కువ నీరు నిలువ వుండదు. ఏ చెరువుక్రింద కూడా 10 ఎకరాల భూమి కంటే ఎక్కువ వుండదు కాని శిస్తు ఎంత వేయబడుతుంది? ఏడు రూపాయల కంటే తక్కువ ఏ చెరువుక్రింద వేయబడలేదు 12, 13 రూపాయలు కూడా వేయబడింది. ఈ చెరువులన్నీ మూడు నెలలకంటే ఎక్కువ నీరు వుండేవి కావని మీరే చెప్పారు అంటే ఏ పంట కూడా పండించుకోడానికి వీలుండదు రాగులు, సజ్జలు లేక యింకా ఏ మెట్ట పంటలు వేసుకోవాలి. బావి త్రవ్వుకొని కష్టపడితే వరి పండుతుంది ఇది ఏమి న్యాయం? తెలంగాణాలో వున్న యింకొక వైపరీత్యాన్ని గురించి చాలా కాలం నుంచి సూచన చేస్తున్నాము— మూడు నెలలు నీరు వుండే చెరువులక్రింద 7 రూపాయల నుండి 10 రూపాయల పన్ను వుంటుంది. మూడు నెలలనుంచి అయిదు నెలలవరకు నీరు వుండే చెరువులక్రిందా 7 రూపాయల నుండి పది రూపాయలుంటుంది. అయిదు నెలల నుంచి ఎనిమిది నెలలవరకు నీరు వుండే చెరువులక్రింద మరి ఎనిమిది నెలలు దాటి

నీరు వుండే చెరువుల క్రింద కూడా 7 రూపాయలనుండి పది రూపాయల పన్నే వుంటుంది భూమినిబట్టి 12 రకాల పన్ను వుందని అన్నారు. కాని ఆచరణలో మాత్రము మూడు నెలలు నీరువుండే చెరువు క్రింద, ఎనిమిది నెలలు నీరు వుండే చెరువు క్రింద ఒకే rate న పన్ను వుంటుంది. కరీంనగరంలో, హైదరాబాదులో మరియు నల్లగొండలో యిదే పరిస్థితి వుంది. కాదటారా మంత్రిగారు? నేను అన్ని work-out చేయలేదు. చేసినంతవరకు చెబుతాను. హైదరాబాదు జిల్లాను గురించి వుంది. మూడు నెలలు నీరు వుండేవి (పది ఎకరాలలోపు వున్న భూమి) 571 చెరువులు వుంటే, వాటి rate , పది రూపాయల నుండి 15 రూపాయలు, 12 రూపాయల నుండి 22 రూపాయలు, ఏడు రూపాయలనుండి 15 రూపాయలవరకు వుంది చేవెల్లా అనే తాలూకాలో అటువంటివే 48 చెరువులుంటే, 12 రూపాయలనుండి 24 రూపాయలు వుంది. అట్లాంటివే, పర్గీలో 180 వుంటే, ఏడు రూపాయల నుండి 17 రూపాయలు వికారాబాదులో 82 వుంటే, పది రూపాయల నుండి 17 రూపాయలు వున్నాయి. 10 నుంచి 30, 50 నుంచి 100, 100 నుంచి 150 దాకా కూడా వున్నది అయిదు నెలల నుంచి ఎనిమిది నెలలవరకు నీరు వుండే చెరువుల విషయంలోకూడా rates ఇలానే వున్నాయి. ఇంకా ఒక వారం రోజుల సమయంఇస్తే, తాలూకావారీగా, గ్రామవారీగా అవసరమైతే చెరువు, చెరువునుబట్టి పన్ను ఏవిధంగా పడుతున్నదీ చూపించగలను. మీరు ఇచ్చినలెక్కలు అన్ని తప్పు అని నేను చెప్పలేను. Type mistakes వుండవచ్చు కొన్ని చెరువులు ఇటు, అటు పోవచ్చు. మెరక అయితే 100 కి 75 పాళ్లు, మాగాణి అయితే 100 కి 100 పాళ్లు పన్ను పెంచాలి అనే ఒక బండ సూత్రాన్ని అవలంభించడం తప్పితే, ఇదివరకే మోయలేక మోస్తున్నవాడిపైన 100 కి 100 పాళ్లు పెంచితే న్యాయంకాదనేది ప్రభుత్వం ఆలోచించడంలేదు. ఆంధ్రలోగాని, తెలంగాణాలో ఎక్కడ ఏపంట పండుతుందీ ఎంత ఆదాయం వస్తుందీ అనేది చూసుకొని పన్ను వేయకుండా rationalise చేశాము అంటే, దానికి ఏమి విలువ వుంటుంది? కాబట్టి కాంగ్రెస్ మంత్రివర్గం ఆలోచించాలి. పది కోట్ల రూపాయలు కావాలని majority తో బిల్లు pass చేసుకోవాలనుకున్నప్పటికి మీరుకూడా కొన్ని న్యాయసూత్రాలు అవలంభించాలి. ఇదివరకే ఎక్కువ పన్ను కడుతున్న వారిపైన ఇప్పుడు ఎక్కువగా పెంచి, ఇదివరలో తక్కువగా కడుతున్న వారిపైనకూడా బాగా పెంచడం న్యాయంకాదు. వారికి 100 పాళ్లు, వీరికి 100 పాళ్లు అనే సూత్రం న్యాయమైనదికాదు Rationalisation అంటే ఏమిటీ? ఇప్పుడు మాకు ఇవ్వబడిన దానిలో ("Extract Para 75 of the Mannual of Revenue Settlement Department, classification of Irrigation sources") ఉన్న సూత్రాలను మీరు అవలంభించారా? ఈ సూత్రాలను గనుక నాకు Select Committee లో ఇచ్చినట్లయితే కనీసం ఒక ఆశవుండేది ఇప్పుడు ఆశపెట్టుకోవడం లాభం లేదేమో. మీరు చేస్తున్న classifications, మీరు అంగీకరించిన సూత్రాలు, British సామ్రాజ్యకాలములో వారు అంగీకరించిన సూత్రాలకు కూడా భిన్నంగా

వున్నాయి. మన కాంగ్రెస్ ప్రభుత్వం, స్వరాజ్య ప్రభుత్వం ఆ విధంగా పోతుంది. మీరుచేసిన classification ఏ విధంగాకూడా justify కాదని వారించడానికి నాకు బలమైన ఆయుధంగా వుండేది.

ఇదంతా కూడా ప్రచారంకోసం చెప్పుతున్నారు. ప్రదర్శనలు చేశారు కాబట్టి, Select Committee report వచ్చింది కాబట్టి, మార్చుకొంటే మా ప్రతిష్ట పోతుంది. కాబట్టి మేము మార్చుకోము అని మొండికి వేయకండి అని చెప్పుతున్నాను. మేము ఎందుకు Select Committee కి వచ్చాము? మాకు majority ఉంది, Select Committee లో దీనిని తలక్రిందులు చేస్తామని కాదు ప్రజలలో లేకుండా, గందరగోళము లేకుండా రహస్యంగా కూర్చొని ఈ విధంగా అన్యాయం జరుగుతూ ఉంది, మీరు అనుసరించే సూత్రాలకే భిన్నంగా జరుగుతున్నదని, మీ సూత్రాల ప్రకారమే చేయమని కోరడానికి వచ్చాము అధ్యక్షా, ఇప్పుడు నేను ఒకటి చెప్పుతున్నాను. ఇప్పుడు వారు చెప్పిన లెక్కప్రకారమే, Schedule లో వచ్చేటటువంటివి all irrigations under perennial rivers such as Koveri, Godavari, Thungabhadra and the like — అంతేగాని గడ్డలు, వాగులు, చెరువులు, ఇటువంటివన్నీకాదు వారు I class అని చెప్పండి In grouping under this clause the channels issuing from the rivers like the above, the advantages of irrigation and drainage should be carefully considered" ఊరికే కృష్ణా, గోదావరి పేరు చెప్పి నీళ్లు ఇస్తున్నామంటే కాదు. ఆనీరు guarantee గా పారుతుందా, ఈ పారిన నీరునుంచి, మురుగు పోతూ ఉన్నదా అనేది చూడవలసి యుంటుంది ఈ సౌకర్యాలన్ని ఉంటేనే, అవి I class క్రింద పెట్టవలసి యుంటుంది. "Channels possessing these advantages should be placed in the I class" అందులో కావేరి కృష్ణా, గోదావరి, తుంగభద్రా ఇటువంటి జీవనదులే వస్తాయి వెన్న కలవలేను" మూసీనది కలవలేదు, పంచానది కలవలేదు ఇవి I class resources అని చెప్పలేదు. "Channels possessing these advantages should be placed in the first class, the others being grouped in the lower classes, which may be raised when the defects are removed" ఇది ప్రత్యేకంగా మంత్రిగారు గుర్తించాలని కోరుతున్నాను కొత్త projects కడుతూ ఉన్నప్పుడు, ఒక 50/— రూ లు వేయండి అంటే లాభంలేదు. నీరు guarantee గా పారుతున్నప్పుడు మురుగుపోయే దానికి అవకాశం ఉన్నప్పుడు I class అని పెట్టండి. లేకపోతే 4వ తరములోనో, 5వ తరములోనో పెట్టమని clear గా instructions ఉన్నాయి. ఆ instruction ను అయినా follow అవుతున్నారా? అట్లా అయితే, tai lends I class లోకి ఎట్లా వస్తాయి? అక్కడ మురుగుపోయే సౌకర్యాలు లేవు. అదే రీతిగా కొత్తగా వచ్చిన ప్రాజెక్టులు అనేకము ఉన్నాయి. రాయలసీమలోను, తెలంగాణాలోను ఇంకా వాటి క్రింద ఆయకట్టు develop కాలేదు. పంటలు కూడా బాగా పండడంలేదు. కాబట్టి వాటిని కూడా ఈరోజు మొదటి తరగతిలో వేసి, 20, 26 రూపాయలు వేయడం న్యాయంకాదు పోనీ, మీరు అనుకొన్న ప్రకారమే ఇప్పుడు వాటికి 9, 10 రూపాయలు వేసి ఇంకోక 4, 5 ఏళ్ల తరువాత

మొదటి తరగతి క్రింద వేస్తామని అనుకొన్న దానిని ఈ రోజునుంచే వేస్తామంటే ఆ సూత్రాన్ని అమలుపరచినట్లేనా ?

The facility of moving up wet lands from a lower to a higher group, without which irrigation schemes might prove a failure from the financial point of view, is the important consideration in adopting this method of discrimination The right to do this should have been reserved in settlement notifications

దీనిని దృష్టిలో పెట్టుకొని ఈరోజు మూసీ ప్రాజెక్టుకో లేకుంటే పెన్నారు —కుముద్వతి ప్రాజెక్టుకో భవిష్యత్తులో 26 రూపాయలు వేసుకోవచ్చుగాని, ఈ రోజు వాటికి 5, 10 కంటె ఎక్కువగా వేసేదానికి వీలులేదు అని ఒకటి పెట్టి పంటలు పెరిగే కొద్ది ఎక్కువ వేసుకొంటామంటే ఎవరికేమి అభ్యంతరం ఉంటుంది ! ఈ first principle ను వారు త్రోసిపారేశారు. "Rain fed tanks containing a supply of not less than 8 months. ఇది న్యాయంగా లేదని ఇందాకనే చెప్పాను తరువాత మూడవ తరగతి minior river channels, spring channels of the same capacity as the river channels placed in the first class and rain fed tanks containing from 5 to 8 months supply"— అందుచేత మొదటి తరగతిలో ఉన్నటువంటి river channels develop కాక పోయినప్పుడు మూడవ తరగతిలో పెట్టాలని అన్నారు. Spring channels కూడా, అటువంటి పెద్ద నదులనుంచి వచ్చేటటువంటి కాలవలు guarantee గా నీరు ఉండేటటువంటివి మాత్రమే, అటువంటి guarantee గా వచ్చే springs చెరువులకు వస్తే, వాటిని కూడా మూడవ తరగతిలో పెట్టమని అన్నారు. మిరి ఆ రకంగా పెట్టరా అని అడుగుతున్నాను. లేదు నాల్గవ తరగతిలో spring head in other channels yielding a good supply of water which require much labour in clearing చాలా కష్టపడి నదినుంచి కాలవలు త్రవ్వినిదే నీరు రానటువంటి వాటిని నాల్గవతరగతిలో పెట్టామని అన్నారు "and rain fed tanks from three to five months capacity" ఇవికూడా నాల్గవ తరగతిలో పెట్టమని అన్నాము. అన్నిటికంటె నా main point ఒకటి ఉన్నది. 5వ point చూడండి. మొదటి point లో పొరబాటుచేశారు. 5వ point కూడా పోయింది.

In the course of settlement of Bellary and Anantapur Districts it was found necessary to have a fifth class and all irrigation under small jungle streams with precarious water supply as well as under rain-fed tanks of less than three months capacity was placed in the 5th Class. అనేది ఉన్నది. చిన్నచిన్న పర్రెకాలవలు, ఊటకాలవలు, spring channels, పటికాలవలు, వీటన్నింటిని మేము 5వ category క్రింద పెట్టామని, 7 రూపాయలకంటె ఎక్కువగా లేకుండా చేశామని అన్నారు. ఇప్పుడే 11 రూపాయలు కొన్ని ప్రాంతాలలో వసూలుచేస్తున్నారు. 7 రూపాయలకంటె ఎక్కువ వసూలు చేయము అని వీరు అంటున్నారు, బాగానేఉంది. అయితే మూడునెలలకన్నా తక్కువ నీరు వచ్చేటటువంటి rain fed tanks కూడా దీనిక్రిందికే రావాలి. అదేరీతిగా అడవులనుంచి, చిన్న

చిన్న వాగులనుంచి వచ్చేటటువంటి small jungle streams ఇటువంటివన్నీ ఈ category క్రింద రావాలి అన్నప్పుడు 20 ఎకరాలకు లోపు ఆయకట్టు ఉండేటటువంటి tanks అన్నీకూడా 6-12 రూపాయల category క్రింద పెడుతున్నారేగాని ఈ పర్రెకాలవల category లో పెట్టలేదే! ఇదేమి న్యాయము? బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అంగీకరించిన సూత్రాలను కూడా అనుసరించడం లేదే! దీన్నిగురించి ఈరోజు మళ్లీ ఆలోచన చేయాలంటే చాలా కష్టము. సరే, నేను schedule I కి ఇవ్వడేరాను. క్రిందనుంచి వెళ్లుతాను. కొంతమంది గౌరవసభ్యులు, ఈ పర్రెకాలవలు వీటన్నిటిక్రింద మెట్ట శిస్తును నూటికి 75 పాళ్ళు పెంచి ఎకరాకు 4 రూపాయల చొప్పున నీటి తీరువా కట్టుకోవాలని, ఈ మొత్తం అంతా కలిపి 7 రూపాయల కంటె ఎక్కువగా ఉండకూడదు అని అన్నారు. అందరుకూడా ఏకగ్రీవంగా అంగీకరించారు. అయితే ఏరకంగా ఏకగ్రీవత వచ్చింది? పన్ను ఎట్లాగు వేస్తున్నారు. అంతవల్ల మెట్టశిస్తు ఇదికలసి 5 రూల కంటె ఎక్కువ ఉండకూడదని చెప్పాము ఈ పర్రెకాలవలు చాలా కష్టపడి త్రవ్వినిదే నీరురాదు కాబట్టి, వీటికి వేరే Category ఇవ్వమని 5 రూపాయల కంటె ఎక్కువ ఉండకూడదని dry and wet combine చేసి 5 రూలకు ఎక్కువఉంటె, తగ్గించాలని మేము చెప్పాము. అయితే అది కాదన్నారు అయిదు రూపాయలచొప్పున అదనంగా వేసి 8 రూపాయల వరకు పోవచ్చునని అన్నాను. దానిమీద గట్టిగా దెబ్బలాడుతూఉంటె, రెవిన్యూ మంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు వచ్చి అట్లయితే 4 రూపాయలు వేస్తాము, 7 రూపాయలకు మించకుండా ఉండేవిధంగా అన్నారు. అటువంటప్పుడు, వాళ్ళు ఎంతవరకు దయదలిస్తే అంతవరకే లభిస్తుందని సరే అన్నాము. అంతేగాని, అది మాయొక్క majority తో కాదు అది అంగీకరించింది మేము ఆవిషయంలో ఎక్కువ వేయకూడదని దెబ్బ లాడుతూ ఉంటె కాదు, మేము ఇంతవరకే చేస్తాము అంటె, సరే మీదయ చేయండని చెప్పాము. తరువాత ఈరోజున 20 ఎకరాలు లోపుఉండే కుంటలకు మేము 6 రూపాయలనుంచి 12 రూపాయలదాకా చేశామని అన్నారు కాని మూడునెలలకు లోపుగా ప్రవహిస్తున్నటువంటివని మీరు చెప్పేటటువంటి చెరువులన్నీకూడా దేనిక్రిందరావాలి అనేది చెప్పేను. ఈ tanksలో నీరు guarantee లేదు. Precarious tanks with less than three months water supply-వీటిలో ఏమాత్రము నీరు వస్తుందని guarantee లేదు. పర్రెకాలవలలోనైనా, వాటిని కష్టపడి త్రవ్వుకొంటె నీరు వచ్చి వంట పండుతుందిగాని ఈ చెరువులకు ఆ guarantee కూడా లేదు. అందుచేత వాటినికూడా వీటితోచేర్చి, 5 రూపాయల కంటె ఎక్కువ పెట్టకూడదు అన్నట్లయితే కొంపలు మునిగిపోతుంది. మేము చర్చలలో దానిని 30 ఎకరాలకుచేసి, ఈ category లో పెట్టమని అన్నాము. ఎన్ని చెరువులు ఉన్నవో లెక్కచెప్పమన్నాము. 30 ఎకరాలలోపు చెరువు అని లేదని, 8 నెలలలోపు చెరువులు ఆంధ్రప్రాంతంలో 18,340 చెరువులు ఉన్నవని, తెలంగాణాలో 16,400 చెరువులు ఉన్నవని మొత్తం 35 వేల చెరువులు ఉన్నవనే,

వాటన్నింటిని మినహాయిస్తే ఇంకేముంటుందని అన్నారు. మళ్ళీ ఆలోచించి 20 ఎకరాలలోపు చెరువులను మినహాయిస్తామునాని 6 to 12 కేటగిరీగా పెడతా మన్నారు ఆ 20 ఎకరాలను 30 ఎకరాలుచేసి 5 రూపాయలకన్న ఎక్కువ వేయవద్దన్నాము. ప్రత్యేకాల్వక్రింద వారిచ్చిన లెక్కప్రకారం 1 లక్ష ఎకరాలే ఉన్నది, మేము చెప్పిన ఈ 30 ఎకరాలలోపు చెరువులు మినహాయిస్తే బీదవారికి కొంతవరకైనా లాభంగా ఉంటుంది అని అంశే సనేమిరా అని వినలేదు. వారిచ్చిన లెక్కలనుబట్టి 3 నెలలలోపు చెరువులు 35 వేలుగాని, మొత్తం సాగయ్యేది 6 లక్షల ఎకరాలకంటే ఎక్కువలేదు 20 ఎకరాల కుంటలు అని చెప్పే వాటిక్రింద సగటున 3 రూపాయిల రేటు ఉన్నది నూటికి 50 పెంచితే ఎక్కువ ఉన్నవానికి 12 వరకు పోతుందని, పెద్ద నష్టంలేదని అంగీకరించిన సూత్రంతప్ప ఇంకేమీకాదు ఆ కాస్త concession అయినా కుడిచేతితో ఇచ్చి పుర్రచేతితో లాక్కొనేరీతిగా definition ఒకటి తగిలించారు. 20 ఎకరాలలోపు కుంటలు కలెక్టరు ప్రకటించాలన్నారు, లేకపోతే దీనిక్రిందకురావు. కలెక్టరు ప్రకటించకపోతే ఇక దిక్కులేదు. కలెక్టరు ప్రకటించేటప్పుడు అవి rain-fed tanks అని ఉండాలి, నదినుంచి నీరు రాకుండ ఉండాలి నది అంశే వాగా, స్ప్రింగ్ ఛానెలా, గడ్డా, వంపా? ఏమిటి? ప్రతిది నది అంశే కొంప ముణుగు తుంది. నది అంశే—కృష్ణా, గోదావరి, తుంగభద్రలాంటివి. మిగిలినవి minor rivers క్రింద పెట్టారు. Major rivers క్రింద పెట్టలేదు. మిగిలినవి spring channels తో equate చేశారు కొండవాగులు 5వ కేటగిరీక్రింద పెట్టారు; ప్రత్యేకాల్వక్రింద పెట్టారు ఆ definition అంగీకరించి ఇందులో incorporate చేస్తారా? చేయరు. అందువల్ల 20 ఎకరాలలోపు కుంటలు—6 to 12 రేటు ఉన్నది ఆచరణలో ఎంతవరకు వస్తుంశో మాకు నమ్మకంలేదు. 6 to 12 కూడ ఎక్కువే. వారే అంగీకరించారు—3 నెలలలోపు నీరు లేదన్నారు. 3 నెలల నీరుకూడ ఇవ్వకుండ 6 to 12 రేటు వేసామంశే ఎవరిని ఉద్ధరించినట్లు? అందు వల్ల 6 to 12 రేటు వేయటంకూడ న్యాయంకాదు మేము చాల సవరణలు పెట్టితే తీసేశారు. మిగిలిన చెరువులకు 9 to 15 వరకు వేయటంకూడ న్యాయం కాదు. ఇదివరకు 7, 8, 10 వరకు కట్టుకొంటున్నవారిని సరాసరి 15 రూపా యలు కట్టమంశే న్యాయమా? 20 ఎకరాలనుంచి 50 ఎకరాలు పారే చెరు వులు, 50 నుంచి 100 ఎకరాలు పారే చెరువులు—ఒక సంవత్సరం పారితే మరు సటి సంవత్సరం ఎండిపోయే చెరువులు వీటన్నింటికీ 15 కట్టమనడం న్యాయమా? నావద్దఉన్న లెక్కలనుబట్టి ఆంధ్రప్రాంతంలో 3 రూపాయలలోపు శిస్తుకట్టే చెరు వుల క్రింద. (చెరువులో ఏటికాలవలో చెప్పటం కష్టం) 4 లక్షల ఎకరాలు, 3 నుంచి 4½ నెలలు నీరుయిచ్చే చెరువులక్రింద 6 లక్షల ఎకరాలు - మొత్తం 10 లక్షల ఎకరాలు షుమారు ఉన్నవి. వాటన్నింటిమీద రు. 3 నుంచి 9 వరకు చేయటం 100% అవుతుందా? కృష్ణా, గోదావరి, నిజాంసాగర్, పాలేరు, వైరా, రాళ్ళపాడు, - వాటన్నింటికి రు. 20 లకు పెంచుతున్నారు. మూడు రూపాయలనుండి 9 రూపాయలు చేయటం, 4½ నుంచి 20 చేయటం 100%

అవుతుందా ? కొంతమంది సభ్యులు minimum తీసివేయమన్నారు కానిslab rate పెట్టాలి, minimum తక్కువ పెట్టండి, maximum తక్కువ పెట్టండి Maximum ఎంతైనా పెట్టండి అంటే ఉపయోగంలేదు ఎక్కువ ఇచ్చేవానికి తగ్గించటానికి ఆలోచించకపోతే ఏమిటా లాభం అని అడుగుతున్నాను. మధ్య ఇంకొక కేటగిరీ పెట్టారు. 20 ఎకరాలలోపు చెరువులు అనేది 30 ఎకరాలు చేయమంటే అంగీకరించలేదు. ఆ కేటగిరీ 100 ఎకరాలవరకు పెట్టేసి, 100 ఎకరాలనుంచి 500 ఎకరాల వరకు, 100 నుంచి 1000 ఎకరాలు ఆయకట్టుఉన్న చెరువులు షెడ్యూలు I లో చేర్చినవాటికి ఇంకొక రేటు చేయాలి, షెడ్యూలు I లో అనవసర చెరువులు చేర్చారు, వాటిని దీనిలో తెచ్చి 9 నుంచి 15 రేటు కాకపోతే 5 నుంచి 10, 6 నుంచి 12, యో మెజారిటీ ఎంతవరకు అంగీకరిస్తుందో, ఇంకొక కేటగిరీగా పెట్టండి. 20 ఎకరాలనుంచి వెయ్యి ఎకరాలవరకు పారే చెరువులకు ఒకటే అంటే ఏమిసూత్రం ? ఇదివరకు ఎక్కువ ఉన్నవారికి నూటికి నూరువాళ్లు పెరగాలనేది ఏమిసూత్రం ? — ఇది సీరియస్‌గా consider చేయాలి షెడ్యూలు I ఇచ్చారు. ఒక కొత్తసూత్రం బాగానే ఉన్నది కలెక్టర్లు వారి ఇష్టమువచ్చినట్లు చేయకుండ 20-26, 15-20, 10-15—ఏరేటు క్రిందకు వచ్చే నీటివనరులయినా మన శాసనసభ అమోదించి పెంచటం జరుగుతుంది ఈ షెడ్యూలులో వస్తుందనేది మంచిసూత్రం. దానికి stick on అయి ఉంటుందని అనుకొంటాను. కొల్లిమొగలవాగు అని కర్నూలుజిల్లాలో ఒక చెరువు ఉన్నది పాణ్యం దగ్గర కట్టారు. పదేళ్ళయినా ఆ చెరువు నిండలేదు, దానిక్రింద సాగుకావటంలేదు. ఆ ప్రాంతంలో ఉండేవారు, చూచినవారు చెప్పినది—ఆ చెరువు నిండలేదు అన్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— సభ తిరిగి రేపు ఉదయం 8-30 గంటలకు సమావేశం అవుతుంది.

7. P. M. The House then adjourned till Half Past Eight of the Clock on Wednesday the 1st August, 1962